SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

లక్ష్మీనారాయణ, పొక్కులూరి

ఆలీసోదరుల విచారణ

కాకినాడ, 1923

Record no. 373

Lakṣmīnārāyaṇa, Pokkulūri

Ālīsōdarula vicāraṇa

Kākināḍa, 1923

Record no. 373

Bibliographic Record Target

లక్ష్మీనారాయణ, పొక్కులూరి.
ఆలీసోదరుల విచారణ / గ్రంథకర్త పొక్కులూరి లక్ష్మీనారాయణగారిచే రచింపఁబడినది.- 1. కూర్పు.- కాకినాడ : కాకినాడ ముద్రాక్షరశాల, 1923.
(2), 2, (1), 286 p. ;17 cm.
Record no. 373

Lakṣmīnārāyaṇa, Pokkulūri.
Ālīsōdarula vicāraṇa / granthakarta Pokkulūri Lakṣmīnārāyaṇagāricē racimpam̐baḍinadi.- 1. kūrpu.- Kākināḍa : Kākināḍa Mudrākṣaraśāla, 1923.
(2), 2, (1), 286 p. ;17 cm.
Record no. 373

కరణము]

బ్రహ్మశ్రీ పొమ్మలూరి లక్ష్మీనారాయణగారిచే

రచింపఁబడినది.

శ్లో॥ శ్రేయాన్ స్వధర్మో విగుణః । పరధర్మాత్స్వనుష్ఠితాత్
స్వధర్మే నిధనం శ్రేయః । పరధర్మో భయావహః॥

[భగవద్గీత]

మొదటికూర్పు 1000 ప్రతులు.

కోటమర్తి చినరఘుపతిరావుగారిచే
కాకినాడ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె.

కాకినాడ.

౧౯౧౩.

వెల రు ౧-౦-౦ మాత్రమే]

Cocanada Printing Works,

BANK ROAD,

COCANADA.

విజ్ఞప్తి.

మహాజనులారా!

మహాపురుషుల పావనచరిత్రములు చిరస్మరణీయములును, సర్వజనాదర్శములు నగుటంజేసి యీకరాచీ విచారణను నాయోపినరీతి నాంధ్రీకరించి యాంధ్రలోకమునకు సమర్పించితిని. భాషాంతరీకరణంబున ప్రమాదములున్న భాషాభిజ్ఞులు మన్నింతురుగాక! నాకీపొత్తమును వ్రాయుటకును, ముద్రింపించుటకును సర్వవిధములం దోడుపడిన మన్మిత్రులగు బ్రహ్మశ్రీ సోమంచి సూర్యనారాయణ శర్మగారికిని శ్రీ దామెర వేంకట మాధవరావుగారికిని నాకృతజ్ఞతాపూర్వక వందనములు సమర్పించుచున్నాఁడ.

ది ౧-౧౦-౨౩.
కరప,
కాకినాడ తాలూకా.

విధేయుఁడు,
పొక్కులూరి లక్ష్మీనారాయణ.

పీఠిక.

దేశాభిమానులారా,

అనువాదకులగు బ్రహ్మశ్రీ లక్ష్మీనారాయణ గారు మొదటినుండియు హిందూమతమందును, సనాతన ధర్మములందును గట్టి యభిమానముగల యువకులలో నొకరు. వీరు వెనుక 1917, 18, 20 సంవత్సరములలో గోదావరి హిందూ సమాజమువారిచే నేర్పరుపఁబడిన భగవద్గీతా పరీక్షలందు మొదటి తరగతిలో నుత్తీర్ణులై బహుమానములఁ బడసిరి. కర్మవీరుఁడగు గాంధీ మహాత్ముఁడు సహాయనిరాకరణ సిద్ధాంతము నమలులో బెట్టినపుడు సెకండరీ ట్రెయినింగు అగుచు పేదలయ్యు కళాశాలను పరిత్యజించిరి. వీరి దేశాభిమానమునకును, మతాభిమానమునకును తార్కాణముగ నిప్పుడీ భాషాంతరీకరణముగావించి యాంధ్ర లోకమున కర్పించిరి. విశేష శరీరారోగ్యముగలవారు కాకుండుటచే రెండవభాగము ప్రస్తుతమనువదింప, జాలకపోయినను ముందైనను వీరట్లొనర్చుటకు దైవము తోడ్పడుగాక.

ఇయ్యది తెలుగుభాషఁ జదువ నేర్చిన ప్రతి యాంధ్రునకును, ముఖ్యముగా నాంగ్లము నెఱుగని ప్రతి ముసల్మానునకును స్వాతంత్ర్యభావముల నాటుటకును, ఇస్లాము ధర్మములను స్పష్టముచేయుటకును ప్రయోజనకారి కాగలదు. ఆంధ్ర ముసల్మాను సోదరులెల్లరుఁ జదివి తమ నాయకుల మహోత్కృష్టతను, ధీరవర్తనమును గ్రహింతురుగాక!

క త ప,
2—11—23.

సోమంచి సూర్యనారాయణశర్మ.

విషయసూచిక.

విషయము.

విషయము.

ఉపోద్ఘాతము.

భారతదేశ మందలి యిక్కాలపు విచారణ లన్నిటిలో, కరాచీ యసహాయవాదుల విచారణ మిక్కిలి ప్రధానమగు వానిలో నొక్కటిగఁ బరిగణింప బడుననుట నిస్సందేహము. విచారణ గ్రంథ మొకచిన్న పొత్తముగా నుండినఁ బ్రజలకు సుగమము కాగలదు. తెలిసినంతవఱకు న్యాయాధికారియు కరాచీ కేసు విచారణచేసిన న్యాయాధికారివలె (ముద్దాయీల వలన) స్పష్టమగునట్టియు నుద్దేశపూర్వక మగునట్టియు తిరస్కారమును పొంది యుండలేదు. ఈ విచారణ ప్రస్తుత విధానాంతమునకు ప్రారంభ సంజ్ఞయని నాకు తట్టుచున్నది. ఖైదీలకు దర్జా లేకపోవచ్చును. వారు దయకు పాత్రులు కాకపోవచ్చును; కాని నిశ్చయముగ ధైర్యమును, సత్యమును విడనాడలేదు. వారు తమ ఆలోచనలను బహిరంగముగ చేయ సాహసించిరి. మనము కఠినుల మనిపించుకొనవలసి వచ్చినను, సత్యమును నిర్భీతియు విడనాడరాదు. మనము సత్యమును పరిత్యజించమేని యుద్దేశ పూర్వకముగనో, ఉద్దేశ విరహితముగనో కఠినత్వ మంతరించుట నిశ్చయము.

బొంబాయి,
౨౦ అక్టోబరు ౧౯౨౦.

యం. కే. గాంధి,
(ఆంధ్రీకరణము.)

ఆలీసోదరుల విచారణ.

పోలీసువారి ఫిర్యాదు.

కరాచీ సిటీ మేజస్ట్రేటువారి కోర్టులో—

ఫిర్యాదీ:—జమాల్ షా. తండ్రి మహబూబుషా. పోలీసు డిప్యూటీ సూపర్నెంటు సా॥ కరాచీ.

ముద్దాయీలు:—1. మహమ్మదాలీ సా॥ రాంపూర్.

2. మౌల్వీ హుస్సేన్ అహమద్ సా॥ (డియోబాండ్.)

3. డాక్టరు సైపుద్దీన్ కిచ్లూ సా॥ (అమృతసర్.)

4. పీర్ గులామ్ ముజ్జిద్ సా॥ (మాటియారి.)

5. మౌల్వీ నిజర్ అహమద్ సా॥ (కానుపూరు.)

6. భారతి కృష్ణతీర్థాజీ అనే (వెంకటారామన్.)

7. షౌకతాలీ సా॥ రాంపూరు.

పైన ఉదహరింపబడిన ఫిర్యాదీ చెప్పుకొనున దేమనగా:—

1. ఈ ఫిర్యాదునందు ఇం. పీ. కో. 505 శెక్షనుకు సంబంధించినంతవఱకు ది 31 ఆగస్టు 1921 సం॥రం తేదీని యీపట్టణ ప్రభుత్వమువారిందునిమిత్తమిచ్చిన అధికారముమీదను, కరాచీపోలీసు జిల్లా సూపరెంటెంటు యీ శెక్షనుక్రింద ఫిర్యాదు చేయుమని యిచ్చిన ఆజ్ఞతోను యిది దాఖలు చేయడమైనది.

2. ది 9 జూలై 1921 సం॥రం తేదీని కరాచీలో 1 వ ముద్దాయీ అఖిలభారత ఖిలాఫతు మహాసభయందు రమారమి రెండువేలమందిసభ్యులలో యిందుతో దాఖలుచేసిన బొంబాయి ప్రభుత్వమువారి యుత్తరువునందు పూర్తిగా నుదహరింపఁబడిన తీర్మానమును ప్రవేశపెట్టెను. చాలమంది ఉలేమాలు సభయందున్నారు. హాజరైన సభ్యులలో ఎక్కుడు మంది మహమ్మదీయులు.

3. ఈ తీర్మానము తెలుపున దేమనగా:—

"మహమ్మదీయునికి ప్రస్తుత సమయమున బ్రిటీషు సైన్యమందుండుటగాని, సైన్యమందు ప్రవేశించుటగాని, యితరులను సైన్యములో చేరుమని ప్రోత్సహించుటగాని అన్ని విధములను మత విరుద్ధము. ఇదేగాక దరహాముమీద మహమ్మదీయులెల్లఱును ముఖ్యముగా ఉలేమాలును ఈవిషయము సైన్యమునందలి ప్రతి మహమ్మదీయునికిని స్పష్టపఱచుట విధియైయున్నది." అని యీసభవారు స్పష్టముగా ప్రచురపఱచుచున్నారు.

4. 1 వ ముద్దాయి యీ తీర్మానమును ప్రవేశపెట్టినప్పుడు అది మిక్కిలి ముఖ్యమగు తీర్మాన మనియు సభ్యులు దానినే సభయొక్క సారాంశముగ తప్పక గ్రహింపవలెననియు చెప్పెను.

5. 2 వ ముద్దాయి యీ తీర్మానము నుపపాదించి దానిని బలపఱచుచు మాట్లాడెను. 4 వ ముద్దాయి తీర్మానమును సింధిభాషలోనికి మార్చి దానిని బలపఱచెను. 3 వ ముద్దాయి యీ తీర్మానమును ముందుగ బలపఱచెను. 5, 6 ముద్దాయీలుకూడను తీర్మానమును బలపరచుచు మాట్లాడిరి.

6. ఈ వక్త లుపన్యసించిన పిదప 1 వ ముద్దాయి మరల తీర్మాన ప్రాముఖ్యతను నొక్కిచెప్పి అందులకు సమ్మతించిన వారి నందఱను నిలుచుండగోరెను. అందుపై సభ్యులందరును 7 వ ముద్దాయీసహా నిలువబడిరి. 1 వ ముద్దాయీ అప్పుడు సభవారిని ప్రోత్సహించెను.

7. 7 వ ముద్దాయి యీ తీర్మాన ముపపాదింపబడినప్పుడును, దానిని బలపరచు నుపన్యాసములు జరిగినప్పుడును, ఉపన్యాసవేదికపై కూర్చుండి నిలుచుండుటవలనను, దాని కనుకూలముగా వోటిచ్చుటవలనను తన సమ్మతిని వెలిబుచ్చెను.

8. 7 వ ముద్దాయి యింకను ఇతర పనులమూలమున సైనికులను తమ ధర్మమునుండి తొలగించు క్రిమినలు కృత్యములకు బాధ్యుడైనట్లు కనబడును.

9. ముద్దాయీలు 120 బి, 131 ఇం. పీ. కో. శెక్షనుల క్రింద నేరము చేసిరి. వారింకను 505 శెక్షనుక్రింద గాని, 505, 114 ఇం. పీ. కో. శెక్షనులక్రిందగాని, 505, 117 శెక్షనులక్రింద గాని నేరమును జరిగించిరి.

కాబట్టి ముద్దాయీలను న్యాయప్రకారము శిక్షించుటకు ఫిర్యాది ప్రార్థించుచున్నాడు.

కరాచీ,
8 సెప్టెంబరు 1921. } (సం) జమాన్ షా, డిప్యూటీ సూపర్నెంటు పోలీసు.

ఈక్రింది సాక్షులను సాక్ష్యముకొఱకు సమను చేయగోరెదను.

(సాక్షిలిస్టు వ్రాయబడినది.)

బొంబాయి ప్రభుత్వమువారి ఆర్డరు. (Ex. 2.)

1898 సం॥రపు క్రి. ప్రొ. కో. 190 శెక్షను ననుసరించి సభాయుతులగు గవర్నరుగారు కరాచీ జిల్లాపోలీసు సూపర్నెంటునకు, 10 జూలై 1921 సం॥రం తేదీని కరాచీయందు జరిగిన అఖిల భారత ఖిలాఫతు మహాసభలో నీక్రింద నుదహరింపబడిన ఆరవ తీర్మానము నుపపాదించుటవలనను, బలపరచుటవలనను, ఆమోదించుటవలనను, ఈదిగువ ముద్దాయీలపై 1860 సం॥రపు ఇం. పీ. కో. 505 శెక్షనుక్రింద ఫిర్యాదు దాఖలుచేయుటకు అధికార మిచ్చుటయైనది. (1 మొదలు 7 ఆఖరువఱకు ముద్దాయీల పేరులున్నవి.)

తీర్మానము.

ఈఅఖిలభారత ఖిలాఫతు మహాసభవారు ఘాజీముస్తఫా కెమాల్ పాషాగారిని, అంగోరా ప్రభుత్వమువారిని, యిస్లాము మతసిద్ధాంతములను నిలువబెట్టుటకు జేసిన స్వార్థత్యాగయుత ప్రయత్నములకును, వారిఘన విజయములకును హృదయపూర్వకముగా నభినందించుచున్నారు. ఈసభవారు తుర్కీ-రాజ్యములోని అన్నిమూలలనుండియు ఫరంగీప్రభుత్వముల సైన్యములను వారు శీఘ్రముగ పారద్రోలగలందులకు సర్వశక్తివంతమగు నీశ్వర ప్రభుత్వమును ప్రార్థించుచున్నారు. ఇంతేగాక ప్రస్తుత సమయమందు మహమ్మదీయునికి బొంబాయి సైన్యమందుండుటగాని, సైన్యమందు ప్రవేశించుటగాని, ఇతరులను సైన్యములో చేరుమని ప్రోత్సహించుటగాని, యన్నివిధములను మతవిరుద్ధమయియున్నది. దరహంమీద మహమ్మదీయులందఱకును ముఖ్యముగా ఉలేమాలకును, సైన్యమందున్న ప్రతిమహమ్మదీయునికిని యీమత ధర్మములు స్పష్టముగ తెలియబరచుట విధియైయున్నది. ఇంతియగాక అంగోరా ప్రభుత్వము వారిపైని బ్రిటిషు ప్రభుత్వమువారు బహిరంగముగగాని, ప్రచ్ఛన్నముగగాని యేవిధమగు సైనికాధికారము చలాయించినను హిందూదేశమందలి మహమ్మదీయులు శాసన తిరస్కారమును ప్రారంభించుటకు బలవంతపెట్టబడుదురనియు శాసన తిరస్కారమనగా—అఖిలభారత మహాసభ యనుమతిప్రకారము రాబోవు

సంవత్సరపు అహమ్మదాబాదు కాంగ్రెసు కమిటీలో భారతదేశ సంపూర్ణ స్వాతంత్ర్యమును, ప్రజాపరిపాలనా స్థాపనమును జరుగగలదనియు యీసభవారు ప్రకటించుచున్నారు.

పూనా ది 31 అగస్టు 1921

పోలీసు డిస్ట్రిక్టు సూపరింటెంటు ఆర్డరు. (Ex. 3) ది 31 ఆగస్టు 1921 సంవత్సరము తేదీని మహమ్మదాలీ సా॥ రాంపూరు మీదను ఆర్డరులో వ్రాయబడిన మతి ఆరుగురి మీదను ఇం. పీ. కో. 505 శెక్షనుప్రకారము కరాచీ డిస్ట్రిక్టు పోలీసు సూపరింటెంటుగాని, ఆతడధికారమిచ్చిన యేపోలీసు ఉద్యోగినిగాని ఫిర్యాదు దాఖలు చేయుమని బొంబాయి ప్రభుత్వము వారుయిచ్చిన ఉత్తరువు ప్రకారము కరాచీ డిస్ట్రిక్టు పోలీసు సూపరింటెంటు యిందుమూలమున పోలీసు డిప్యూటీ సూపరింటెంటుగు జమాల్‌షా మహబూబుషాగారిని ప్రభుత్వమువారి పైయుత్తరువుప్రకారము 505 శెక్షనుక్రింద కరాచీడిస్ట్రిక్టు మేజిస్ట్రేటువారియెదుట ఫిర్యాదు దాఖలు చేయుటకు నియమించ డమైనది.

పైనుదహరింపబడిన ప్రభుత్వపు టుత్తరువును యిందు తోజతపరచడమైనది.

కరాచీ. 6 సెప్టెంబరు 1921	}	(సం) పోలీసు, జిల్లాసూపరింటెంటు కరాచీ.

అరెస్టు వారంటు.

ఇం. పీ. కో. 120 బి 131, శెక్షనుల ప్రకారము మహమ్మదాలీ సా॥ రాంపూరును సైన్యములోనుండి సైనికులను తమపనులనుండి తొలగవలసినదని చేసెడి కుట్రప్రయత్నముచేతను 505 శెక్షను ప్రకారము సిపాయిలను తమధర్మమును నెరవేర్పకుండ జేయును అనితోచు వ్రాతమూలమును ప్రచురించుట అను నేరమునకును పైప్రకారము 10 మంది మనుష్యులకంటె యెక్కువమందిని ఆనేరమునే చేయునట్లు చేయుటచేతను ఇం. పీ. కో. 505, 117 శె॥ ల ప్రకారము ఛార్జిచేయడమైనది.

నీవు ఇందుమూలముగా మహమ్మదాలీ సా॥ రాంపూరును అరెస్టుచేసి నాయెదుట హాజరు పెట్టవలసినది.

పీర్ గులామ్ మజిద్‌నకు అరెస్టువారంటు.

తహల్‌రామ్ ధర్మదాస్ పోలీసు డిప్యూటీ సూపరింటెంటు హైదరాబాదుకు. పీరుగులామ్ మజిద్ సా॥ మాటియారిని సైన్యములోనుండి సిపాయీలను తొలగించుటకుచేయు కుట్రప్రయత్నముచేత ఇం. పీ. కో. 120 బి, 131 శెక్షనులప్రకారమును మహమ్మదాలీ సా॥ రాంపూరునకు సైనికులను సేనలోనుండి తొలగునట్లు చేయునని తోచు వ్రాతమూలమును ప్రచురించుటకు తోడ్పడుట చేతను ఇం. పీ. కో. 505, 114 శె॥ల ప్రకారమును, పదిమందికంటె యెక్కువమంది పైనేరమునే చేయునట్లు చేసినందున ఇం. పీ. కో. 505 ప్రకారమును ఛార్జిచేయడమైనది.

పైన ఉదహరించిన పీరుగులామ్ ముజిద్ సా॥ మాటియారిని నీవు అరెస్టుచేసి నాయెదుట హాజరు పెట్టవలసినది.

12 సెప్టెంబరు 1921 (యిటువంటి వారంట్లే తక్కిన ముద్దాయీలపైనను అమలు జరుపబడినవి)

మొదటిదినము విచారణ.

(కరాచీ, సోమవారము 26 సెప్టెంబరు 1921)

ఉదయము గం 11-5 లకు బందరురోడ్డునున్న ఖాలిక్ డినాహాలులో కరాచీ ఆక్టింగు సిటీ మేజిస్ట్రేటు యస్. యమ్. టాలతీగారి యెదుట ఇం. పీ. కో. 120 బి 131. 505 సె॥ల ప్రకారము మౌలానా మహమ్మదాలీ, మౌలానా షౌకతాలీ, శ్రీ శంకరాచార్యులు, డాక్టరు కిచ్లూ, మౌలానా హుస్సేన్ అహమద్, మౌలానా నిజర్ అహమద్, పీర్ గులామ్ ముజిద్ సా॥ సింధుగార్లు యేడుగుర నాయకులపైనను తేబడిన కేసుయొక్క చారిత్రికమగు విచారణ ప్రారంభమయ్యెను.

విచారణ చూచుటకు ప్రజలాతురులై యుండిరి. చాల గుంపులు చూచుటకువచ్చునని తోచెను. విచారణ చూడ కుతూహలురగు 500 మంది పెద్దమనుష్యులకు మాత్రమే కరాచీజిల్లామేజిస్ట్రేటు చూచుటకు ఉత్తరువుల నిచ్చెను. ఆయనయును పోలీసుజిల్లా సూపరింటెండును సగోవిధముగా ప్రజలకు కొన్ని నిబంధనలతో కూడిన ప్రచుర పత్రికలను జారీచేసిరి. అవి ఆత్మగౌరవభంగకరములని అసహాయవాదులు ఆక్షేపణగా తలచిరి.

కనుక వారు విచారణ ప్రారంభదినమునకు తొలిరోజుననే కోర్టునకు పోగూడదని నిశ్చయించుకొనిరి. ఈవార్త పట్టణమంతయు వ్యాపించుటచేత ప్రజలు రాలేదు. బైటనుండుననుకొన్న జనసంఘము లేదు. ఐనను 7 గురు నాయకులను మూయబడిన ఖైదీల పెట్టెలో ఖాలిక్ డినాహాలువద్దకు గం. 11 లకు తీసికొని వచ్చుసరికి రమారమి 2000 ప్రజలు హాలుబైట గుమికూడిరి. అసహాయవాదులు రాలేదు. పత్రికా ప్రతినిధుల సహితము 200 మందిమాత్రమే హాలులో హాజరైరి. ఉదయమునుండి 150 గురు పోలీసు దళము హాలునకు కాపలాగానుండిరి. బందరురోడ్డునంటియున్న చిన్న కాంపౌండు గోడవెనుక ముండ్ల తీగెలు వేయబడినవి. ఖాలిక్ డినాహాలును కలిసియున్న బందరురోడ్డు భాగమున నెక్కడచూచినను పోలీసులే. హాలుయెదుటి మార్గమున రాకపోకము లేకుండ గుంపులను వెనుకకు ఆపుటకు గుఱ్ఱపు సవారులుండిరి. ఉదయము సుమారు గం 8 లకు బలమగు యూరపియనులతోను, ఇండియనులతోను కూడిన 250 మంది మిలిటరీ దళము ఆయుధపాణులై తుపాకులతో హాలు వెనుకభాగము నాక్రమించిరి. అక్కడనే ఒక మరఫిరంగి సిద్ధముగా నమర్పబడియుండెను. ఖటాపటీగా 2000ల మందికి మాత్రము [illegible]గల హాలులో బందరురోడ్డువైపు దక్షిణముఖముగ తిరిగి ఉత్తరభాగమందున్న మండపముమీద మేజిస్ట్రేటు కూర్చుండెను. ఆయన యెడమచేతివైపున గవర్నమెంటు

షార్టుహ్యాండు రిపోర్టరులును, కుడిచేతివైపున శిరస్తాదారును, ఒకగుమాస్తాయు, నొకఉరుదూ-యింగ్లీషు ట్రాన్సులేటరు నుండిరి. వేదికకు దిగువగా యెదుట మేజిస్ట్రేటునకు కుడివైపున పత్రికాప్రతినిధులు కూర్చుండిరి. పబ్లీకు ప్రాసిక్యూటరును సి. ఐ. డి. సూపర్నెంటును యెదుట కూర్చుండిరి. 7 గురు ముద్దాయీలును ఎడమచేతివైపున ముందువరుసలో నల్గురును వెనుక ముగ్గురును ఉండిరి. మొదటివరుసలో మౌలానా మహమ్మదాలీ, మౌలానా హస్సేను అహమద్, డాక్టరు కిచ్లూ, శ్రీశంకరాచార్యులవారును, రెండవవరుసలో మౌలానా నిజర్ అహమద్, మౌలానా షౌకతాలీ, పీర్ గులామ్ మజిద్ గార్లును ఉండిరి.

ప్రభుత్వము వారితరఫున పబ్లిక్ ప్రాసిక్యూటరు టి. జి. యెల్ఫిన్‌స్టను బార్ ఎట్‌లా గారుండిరి. వారికి సింధు సి. ఐ. డి. సూపర్నెంటు జే. సి. కర్రేగారు విషయములను చెప్పుచుండిరి. పరశురామ్ టోలారామ్, బి. ఏ. యల్. యల్.బి. గారు (అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు) సహాయుడుగానుండెను. ముద్దాయీలు ప్రతివాదము చేయలేదు. వారికి వకీలును లేదు.

నాయకులు కూర్చున్న మూయబడినబండి ఖాలిక్ డినాహాలువద్దకు గం 11 లకు వచ్చుసరికి దానిముందు సుమారు 50 మంది పోలీసులుగల మోటారుబండియుండెను. వెనుకయూరపియను సైనికులతోనిండిన రెండు మోటారుబండ్లువచ్చెను. బండిచేరుసరికి బందరు రోడ్డుమీదనున్న ప్రజలగుంపులోనుండి

'అల్లాహూ అక్బర్, వందేమాతరం" అనునినాదములు బయలువెడలెను. ఆవిచారణ దినమందును తరువాత దినములందును మిగులశాంతముగను కట్టుబాటుగను ఉండెను.

నాయకులు పోలీసు మిలిటరీ ఉద్యోగస్థులచే చుట్టబడి హాలులో ప్రవేశించునపుడు అచ్చటనున్నవారు వారిగౌరవార్థమై లేచినిలబడి హృదయపూర్వక వందనముల నర్పించిరి. నాయకులు తిరుగనమస్కరించి వారికి చేతులతో సంజ్ఞచేసిరి. నాయకులు కుర్చీలలో నాసీనులగువఱకును వారుతమ స్థానములయందు కూరుచుండలేదు.

ఖాలిక్ డినాహాలు మొదలు జైలువఱకును పోలీసువారివలనను గుఱ్ఱపుదళముచేతను రోడ్డంతయు కాపలాలోనుండెను. బ్యాంకిగల ప్రదేశమును ఆయుధపాణులు కాచుచుండిరి.

గం 11—5 లకు మేజిస్ట్రేటు హాలులోనికి వచ్చివాఙ్మూలమును పుచ్చుకొనుట ప్రారంభించెను.

(విచారణప్రారంభము)

మేజిస్ట్రేటు ముద్దాయీల నందఱను వారిపేరులను చెప్పుమనెను. వారంటులు మేజిస్ట్రేటు వద్దనేయున్నందున తమకువారిపేర్లు బాగుగ తెలిసియే యున్నవని మహమ్మదాలీగారు చెప్పిరి. అంతియగాక తాము అసహాయవాదులగుటచే కోర్టువారికెట్టి సాయమును చేయమనిరి. ఇతరులు జవాబుచెప్పలేదు. వారితండ్రులపేళ్లనుగూర్చి మేజిస్ట్రేటు వాకబుచేయగా

శ్రీశంకరాచార్యుల వారుమాత్రము సన్యాస ధర్మము ననుసరించి పూర్వాశ్రమ జీవితమునుగుఱించిగాని అప్పటితండ్రిపేరుగాని చెప్పరాదనియు తమఆధ్యాత్మిక సంబంధముగల తండ్రిపేరు స్వామిప్రీతందేవులనియు జవాబుచెప్పిరి. ఆయనవయస్సునుగూర్చియు నిట్టి సమాధానమునే యిచ్చిరి.

(ప్రభుత్వము వారి తరఫుసాక్ష్యములు)

జమాల్ షాహష్మిగారి వాఙ్మూలము(EXI)

ప్రభుత్వమువారి పబ్లికుప్రాసిక్యూటరగు టి. జి. ఎల్ఫిన్‌స్టను బారిస్టరుగారు కరాచీ పోలీసు డిప్యూటీ సూపర్నెంటగు 40 సం॥ల వయస్సుగల జమాల్ షాహష్మిగారిని పిలిచెను.

ప. ప్రా—మీరీకేసులో ఫిర్యాదీకాదా ?

సాక్షి—నేనే.

ప. ప్రా—మీవద్దప్రభుత్వము వారిచ్చిన యధికారమున్నదా ?

సాక్షి—అవును. నేనుయీఫిర్యాదును ప్రభుత్వము వారి యుత్తరువు ప్రకారమును కరాచీపోలీసు జిల్లాసూపర్నెంటు వారియుత్తరువు ప్రకారమును దాఖలు చేసితిని.

ప. ప్రా—ఆర్డర్లను చూపుడి.

సాక్షి—రెండు ఉత్తరువులను చూపించెను. (వరుసగా Ex. 23)

ప. ప్రా—గతజూలై 7 వ తేదీని క్వెట్టామెయిలు వచ్చుసరికి మీరు కరాచీ సిటీస్టేషనులో నుంటిరా ?

సాక్షి—అవును.

ప. ప్రా—మీరు యీముద్దాయి లెవరైన రైలుదిగుటచూచిరా ?

సాక్షి—అవును. మహమ్మదాలీ, షౌకతాలీ, శంకరాచార్యులు.

ప. ప్రా—వారువచ్చిన తర్వాత నేమిజరిగెను ?

సాక్షి—వారినొక యుత్సవములోనికి గొంపోయిరి.

ప. ప్రా—ఎవరిని ?

సాక్షి—ఈముద్దాయీల ముగ్గురిని.

ప. ప్రా—ఆలీసోదరు లిద్దరు ఎక్కడకు వెళ్లిరి ?

సాక్షి—వారు తహిల్రామ్‌గారి ముసఫర్ ఖానావద్దనున్న కన్యాపాఠశాలకుపోయిరి. డాక్టరు కిచ్లూకూడ అక్కడనే బసచేసెను.

ప. ప్రా—ఇంకను ఇతరముద్దాయీ లెవరైన నక్కడ బసచేసిరా ?

సాక్షి—లేదు.

ప. ప్రా—సభజరిగిన చోటికి ప్రదేశము చేరువగా నున్నదా ?

సాక్షి—చేరువగానున్నది.

ప. ప్రా—ఏయే తేదీలను ఖిలాఫతుమహాసభ జరిగెను?

సాక్షి—జూలై 8, 9, 10 తేదీలను.

ప. ప్రా—మహాసభ కూడినపుడెల్ల మీరు హాజరైనారా?

సాక్షి—అవును.

ప. ప్రా—మొదటిరోజున కార్యక్రమమెప్పుడు ప్రారంభమైనది.

సాక్షి—సాయంకాలము 5 గంటలు మొదలు 10 గంటలవఱకు జరిగినది.

ప. ప్రా—ముద్దాయిలలో నెవ్వరైన మొదటి దినమున జోక్యము తీసికొనిరా?

సాక్షి—అవును. మహమ్మదాలీ తన అధ్యక్షకోపన్యాసము నిచ్చెను.

ప. ప్రా—అతని అధ్యక్షకోపన్యాస మైనపిదప సభ్యుల కాతడేమైన చెప్పెనా?

సాక్షి—అధ్యక్షకోపన్యాస మైనపిదప విషయనిర్ణయ సభ చేయబడునని చెప్పెను.

ప. ప్రా—కూడుననియా చేయబడుననియా?

సాక్షి—కూడునని.

ప. ప్రా—ఎందఱు కూడవలెనో ఏమైన చెప్పెనా?

సాక్షి—అవును. ప్రతిరాష్ట్రమునుండియు నైదుగురును,

బొంబాయి సింధు రాష్ట్రములనుండి 10 మంది చొప్పునను కేంద్రఖిలాఫతు సంఘమువారందఱును.

ప. ప్రా—7 వ ముద్దాయీ షౌకతాలీకి కేంద్రఖిలాఫతుసంఘముతో నేమైన సంబంధముకలదా?

సాక్షి—అవును అతడు గౌరవకార్యదర్శి.

ప. ప్రా—మీరు కన్యాపాఠశాలయొద్ద నెవరినైన మనుష్యుల నుంచిరా?

సాక్షి—అవును నలుగురు మనుష్యులను.

ప. ప్రా—వారెవరు కన్యాపాఠశాలలో బసచేసినదియుదెల్పిరా?

సాక్షి—అవును. మహమ్మదాలీ, షౌకతాలీ, కిచ్లూ, మఱికొందఱును.

ప. ప్రా—విషయ నిర్ణయసభ ఎప్పుడు యెక్కడకూడినదియు మీకేమైన రిపోర్టు వచ్చినదా?

సాక్షి—అవును. 9 వ తేదీని ఉదయము 9—11 గంటలమధ్యను కూడినది.

ప. ప్రా—తిరిగి యెప్పుడు?

సాక్షి—సాయంత్రము 7 గంటల ప్రాంతమున.

ప. ప్రా—ఎక్కడ సభలు కూడినవి?

సాక్షి—కన్యాపాఠశాలలో.

ప. ప్రా—9 వ తేదీ సాయంత్రము 6 వ తీర్మానము

ఆమోదింపబడినపుడు మీరు సభయందుంటిరా ?

సాక్షి—అవును. నేనుంటిని.

(గవర్నమెంటు ఆర్డరులోని తీర్మానముల తర్జుమాసరిగా నున్నదాయని ఫిర్యాదీకి చూపబడినది.)

మహమ్మదాలీగారు—నేను తీర్మానపు తర్జుమా చూడవచ్చునా ?

మేజిస్ట్రేటు—చూడవచ్చును. (ఆయనకు చూపబడినది)

ప. ప్రా—ఆతీర్మానము సభ్యులకు చదివివినిపించిరా?

సాక్షి—అవును. మహమ్మదాలీగారు దానిని చదివిరి.

ప. ప్రా—ముద్దాయి యీతీర్మానమును చదివినప్పుడు ఈతీర్మానము ముఖ్యమయినదనియు మహాసభయొక్క సారాంశముగా తెలిసికొనవలెననియు చెప్పుట నిజమా ?

సాక్షి—అవును. నిజమే.

ప. ప్రా—ఎవరు దానిని ప్రవేశపెట్టిరి ?

సాక్షి—రెండవ ముద్దాయీ హస్సేన్ అహమ్మద్.

ప. ప్రా—అతని యుపన్యాసము సంక్షేపలిపిలో వ్రాయబడినదా ?

సాక్షి—అవును. వ్రాయబడినది.

ప. ప్రా—ఎవరివల్ల ?

సాక్షి—ఇన్స్పెక్టరులు లఖిట్ హుస్సేను, షామ్ బహదూరులవలన.

ప. ప్రా—రెండవముద్దాయీ మాట్లాడినవెనుక నేమి జరిగెను?

సాక్షి—పీర్ మజిద్ దానిని సింధీభాషలోనికి తర్జుమా చేసి దానినిగూర్చి మాట్లాడెను.

(యమ్. హస్సేను అహమ్మద్:—మీరింగ్లీషులో నేమిచెప్పిరో ఉరుదులో నాకుచెప్పండి)

మేజిస్ట్రేటు తాను మౌ. హస్సేన్ అహమద్ తీర్మానముపపాదించెనని చెప్పినాడని చెప్పెను.

ప. ప్రా—"Unlawful t) remain in the army" (సైన్యములో నుండుట న్యాయవిరుద్ధము) అనుమాటలెట్లు తర్జుమాచేసెను ?

సాక్షి—ఆమాటలకు "ఫౌజ్ మినౌక్రి కరాన్ హరాహె" అనితర్జుమాచేసెను.

ప. ప్రా—తర్జుమాకాక యింకేమైనను మాట్లాడెనా?

సాక్షి—అవును. ఆయనమాట్లాడెను కూడను.

ప. ప్రా—(సంక్షేప లిపి) ఎవరువ్రాసిరి ?

సాక్షి—ఇన్స్పెక్టరు కరంచందు, సబ్ ఇన్స్పెక్టరు అబ్దుల్లా.

ప. ప్రా—ఆయన తర్వాత నెవరుమాట్లాడిరి ?

సాక్షి—డాక్టరు కిచ్లూ మాట్లాడెను.

ప. ప్రా—ఆయన యేభాషలోమాట్లాడిరి ?

సాక్షి—ఉరుదు భాషలో.

ప. ప్రా—ఈతీర్మానములైన తర్వాత ఎవరు మాట్లాడి బలపరిచిరి ?

సాక్షి—నిజర్ అహమద్.

ప. ప్రా—ఏ భాషలో.

సాక్షి—ఉరుదు భాషలో.

ప. ప్రా—డాక్టరు కిచ్లూ, నిజర్ అహమద్ గార్ల యుపన్యాసములను సంక్షేపలిపిలో నెవరైనను వ్రాసిరా ?

సాక్షి—లుఖట్ హంస్రేజ్, షామ్ బహదూరుగార్లు.

ప. ప్రా—అతని వెనుక ఎవరుమాట్లాడిరి ?

సాక్షి—శంకరాచార్యులు.

ప. ప్రా—ఏ భాషలో ?

సాక్షి—ఇంగ్లీషులో.

ప. ప్రా—సంక్షేపలిపిలో వ్రాయబడినదా ?

సాక్షి—అవును.

ప. ప్రా—ఎవరు వ్రాసిరి ?

సాక్షి—తోపాకీదాసును, బోసర్ మాలును.

ప. ప్రా—ఆయన మాట్లాడినవెనుక యేమిజరిగెను ?

సాక్షి—మహమ్మదాలీ కొంచెముమాట్లాడి చర్చను ముగించి ఆతీర్మానమును బలపరచు వారందఱను లేచినిలుచుండుమనెను.

ప. ప్రా—అక్కడనున్న వారందరు నిలబడిరా ?

సాక్షి—అవును. నిలువబడిరి.

ప. ప్రా—ముద్దాయిలు షౌకతాలీగా రప్పుడక్కడనున్నారా ?

సాక్షి—అవును. ఉన్నారు.

ప. ప్రా—ఆయన యెక్కడనుండిరి ?

సాక్షి—ఆయన యుపన్యాస వేదికపైనుండిరి.

ప. ప్రా—మఱియేతీర్మానమునైన నామోదించుటకు సభికులను నిలబడుమనిరా ?

సాక్షి—లేదు.

ప. ప్రా—ఇంచుమించుగా నెందఱు హాజరైనారు ?

సాక్షి—ఇంచుమించు 2 వేలమంది.

ప. ప్రా—అక్కడ నేయేజాతుల వారుండిరి ?

సాక్షి—మహమ్మదీయులు, హిందువులు, కొంతమంది పఠానులును, సిక్కులును.

ప. ప్రా—అక్కడ మౌల్వీ లెవరయిన నుండిరా ?

సాక్షి—అవు ఉండిరి.

ప. ప్రా—ఉన్నవారి పేర్లేవియైన చెప్పండి.

సాక్షి—మౌల్వీ లూబ్ మహమ్మద్ సా॥ అమరాత్, పీర్ అబ్దుల్ షా, మౌలానా అబ్దుల్ బారీ యింకను కొందఱు.

ప. ప్రా—సింధు దేశపు మతగురువులు (పీరులు) ఎవరైన అనుచరులను తోడ్కొని వచ్చిరా?

సాక్షి—అవును. పీర్ తురబ్ ఆలీషా. ఇతరులు, సర్ హింద్, రష్డీ పీరులు.

ప. ప్రా—హిందూదేశమందలి యితర భాగములనుండి ప్రేక్షకులు వచ్చిరా?

సాక్షి—బంగాళాదేశముగాక అన్ని భాగములనుండి వచ్చిరి.

ప. ప్రా—విద్యార్థులెవరైనను వచ్చిరా?

సాక్షి—అవును. కొందరు ఆలీఘరు విద్యార్థులు.

ప. ప్రా—ఉపన్యాసము సభికుల కుద్రేకము కలిగించెనా?

సాక్షి—అవును. కలిగించెను.

ప. ప్రా—పట్టణమందలి పత్రికా ప్రతినిధులుండిరా?

సాక్షి—అవును. ఉండిరి.

ప. ప్రా—ఏపత్రికలైనను జరిగిన గ్రంథమును బ్రకటించెనా?

సాక్షి—అవును. ప్రకటించెను.

ప. ప్రా—వాని పేర్లు చెప్పండి.

సాక్షి—కరాచీలో ప్రచురింపబడు "న్యూటైమ్సు" "డెయిలీ గెజెట్" "సింధుఅబ్జర్వరు"

ప. ప్రా—మీరు ముటాఫికా ఫత్వాను చూచితిరా?

సాక్షి—అవును. చూచితిని.

ప. ప్రా—దాని నకలేదైన మీవద్ద నున్నదా?

సాక్షి—అవును. ఉన్నది. (Ex. 4)

(మహమ్మదాలీగారు—ఫత్వానకలు నాకొకటి నిచ్చిన బాగుండుననియు, మామిత్రులవద్దనుండి మాకొకనకలు నిప్పించుమనియు, అది మాస్టేటుమెంట్లు వ్రాయుటకు జైలులో సహకారి యగుననియు జిల్లామేజిస్ట్రేటుగారి నడుగగా నది బహిష్కరింప బడినదని వారు నిరాకరించిరి. ఎట్లయినను కోర్టులో మీవలన మాకు సందర్భమగునని వారెఱుగుదురు.)

మేజస్ట్రేటు—అవును. మీరు దానిని చూడవచ్చును.

ప. ప్రా—అది మీకెప్పుడు దొరకినది?

సాక్షి—1921 అగస్టు నెలలో.

ప. ప్రా—అంతకుముందు మరేదైన నకలు దొరకినదా?

సాక్షి—అవును. మరియొకటియు.

ప. ప్రా—ఎప్పుడు?

సాక్షి—మార్చి నెలలో దొరకినది. (EX5)

ప. ప్రా—మార్చి నెలలో మీకెన్ని నకళ్ళు దొరకినవి?

సాక్షి—రెండునకళ్లు.

ప. ప్రా—ఎక్కడనుండి వచ్చినవి?

సాక్షి—కరాచీలోని యొకపఠాను వద్దనుండి.

ప. ప్రా—మీకు మార్చిలో దొరకిన నకళ్లలో ముద్దాయీల పేర్లేమైన నున్నవా ?

సాక్షి—అవును. రెండున్నవి. హస్సేన్ అహమద్, నిజర్ అహమద్.

ప. ప్రా—క్రిందటి నెలలోని నకలెచ్చట దొరకినది ?

సాక్షి—సబ్ యిన్స్పెక్టరు అబ్దుల్ గఫూర్ వద్ద.

ప. ప్రా—దానిమీద ముద్దాయీల పేర్లేమయిన నున్నవా ?

సాక్షి—అవును. పీర్ మజిద్, నిజర్ అహమద్, హస్సేన్ అహమద్ గార్లు ప్రభుత్వము వారితరపున ఉరుదుభాషలో వాఙ్మూలమును వ్రాయుచున్న ఇన్స్పెక్టరు ముద్దాయీలకు వాఙ్మూలమును వినిపించెను.

మేజస్ట్రేటుగారు ముద్దాయిలలో నెవరైన సాక్షిని ప్రశ్నింతురాయనియడుగ వారునిరాకరించిరి. ఈసాక్షినిగాని, యితరసాక్షులనుగాని, వారేమియు ప్రతిప్రశ్నలు వేయలేదు.

మహమ్మదు బక్సుగారి సాక్ష్యము. (Ex. 6)

ఈసాక్షిచేత ప్రమాణముచేయింపలేదు.

రెండవ సాక్షి మహమ్మదుబక్సు, ఇల్లాహిబక్సు షేక్ వయస్సు 30సం॥లు. హాలాడివిజన్ డిప్యూటీకలెక్టరు (సింధుజిల్లాలోని హైదరాబాదులోనిది.)

ప. ప్రా—జూలై 9 తేదీ సాయంకాలము ఇక్కడ కరాచీలో జరిగిన అఖిలభారత ఖిలాఫతు సమావేశమునందు మీరుంటిరా ?

సాక్షి—అవును. నేనుంటిని.

ప. ప్రా—ఆసభలో నేతీర్మానములు ప్రవేశపెట్టబడినవి ?

సాక్షి—ఐదవదియు, నారవదియును.

ప. ప్రా—(కోర్టువారితో) దయచేసి సాక్షికి గవర్నమెంటువారి ఆర్డరునుచూపండి. (చూపించినారు.)

అందలి ఆరవతీర్మానముయొక్క తర్జుమా సరిగానున్నదా ?

సాక్షి—(కొంచెము సేపైన పిదప) అవును. సరిగానేయున్నది.

ప. ప్రా—ఆతీర్మానమును సభికులకెవ్వరు చదివిరి ?

సాక్షి—మహమ్మదాలీగారు.

ప. ప్రా—అది యెవరిచే నుపపాదింపబడెను.

సాక్షి—రెండవముద్దాయీ హస్సేన్ అహమద్.

ప. ప్రా—దానినిగూర్చి తరువాత నెవరుమాట్లాడిరి ?

సాక్షి—పీర్ మజిద్ దానిని సింధిభాషలో మొదట బలపఱచెను.

ప. ప్రా—అతనితర్వాత నెవరుమాట్లాడిరి ?

సాక్షి—డాక్టరు సైఫుద్దీనుకిచ్లూ.

ప. ప్రా—తర్వాత నెవరుమాట్లాడిరి ?

సాక్షి—అయిదవముద్దాయీ నిజర్ అహమద్ అను కొందును.

ప. ప్రా—తర్వాత నెవరు ?

సాక్షి—ఆరవముద్దాయి శంకరాచార్యులు అని పేరు పెట్టుకొన్న పెద్దమనుష్యుడు.

ప. ప్రా—6 వముద్దాయిమాట్లాడిన వెనుక నేమిజరిగెను.

సాక్షి—మహమ్మదాలీగారు వోటుకుపెట్టు తీర్మానము ను అంగీకరించుటకు సభికులను నిలువుడని చెప్పెను.

ప. ప్రా—అప్పుడేమి జరిగెను ?

సాక్షి—అందఱును లేచినిలుచుండిరి.

ప. ప్రా—అప్పుడు 7వ ముద్దాయీని మీరుచూచిరా?

సాక్షి—చూచితిని.

ప. ప్రా—ఆయన యెచ్చటనుండిరి ?

సాక్షి—ఉపన్యాస వేదికవద్ద.

ప. ప్రా—ఆయన నిలుచుండిరా ?

సాక్షి—అవును. ఇతరులతోపాటు.

ప. ప్రా—ఇచ్చట జరిగిన అఖిలభారత ఖిలాఫతు మహాసభా సమావేశములన్నిటికిని మీరు హాజరైరా ?

సాక్షి—అవును. హాజరైతిని.

ప. ప్రా—సభికులు యేయితర తీర్మానమున కైనను నిలుచుండి సమ్మతిని దెలిపిరా ?

సాక్షి—లేదు.

ప. ప్రా—తీర్మానమును వోటుకు పెట్టినపు డించుమించుగా నెంతమంది సభ్యులున్నారు ?

సాక్షి—ఇంచుమించు 3000 ఉందురను కొనెదను.

ప. ప్రా—హిందువులెక్కువగా నున్నారా ? మహమ్మదీయులా ?

సాక్షి—నిస్సందేహముగా మహమ్మదీయులే.

ప. ప్రా—ఉలేమా లెవరైననుండిరా ?

సాక్షి—ఉండిరి.

ప. ప్రా—ఈయులేమాలుకూడ ననుచరులను తీసికొని వచ్చిరా ?

సాక్షి—నేను చెప్పజాలను.

ప. ప్రా—ఈతీర్మానము గూర్చిన యుపన్యాసములు సభికులలో మిగులఉద్రేకము గలిగించెనా ?

సాక్షి—అవును. కలిగించెను.

ముద్దాయీలకు ఉరుదు తర్జుమా చేసిన వాఙ్మూలము ను వినిపించిరి.

కేశవలాలుగారి సాక్ష్యము. (Ex 7)

కేశవలాల్ మాధవదాస్ గోసాయీ, వయస్సు 30 పోలీసు హెడ్ కానిస్టేబిల్ సా॥ కరాచీ.

మూడవసాక్షి వాఙ్మూలము—కరాచీలో అఖిలభారత ఖిలాఫతు మహాసభ జరిగినపుడు గతజూలైలో నేను కరాచీలో నుంటిని. మహమ్మదాలీ, షౌకతాలీ, డాక్టరుకిచ్లూగార్లు కన్యాపాఠశాలవద్దబసచేసిరి. 7వ తేదీని గం 11 ల రాత్రివఱకును 8 వ తేదీ పగలు 11 గంటలవఱకును పనిమీదనుంటిని. జూలై 8 వ తేదీ ఉదయము గం 8_30 లకు ముద్దాయీలు మహమ్మదాలీ, షౌకతాలీగార్లు కన్యాశాలను విడిచివెళ్ళి తిరుగ 11 గంటలకువచ్చుట నేనుచూచితిని. తిరుగ 1 గంటకు మహమ్మదాలీ, షౌకతాలీ డాక్టరు కిచ్లూగార్లు కన్యాశాలనుండి వెడలుట నేను చూచితిని. నేను 1 గంటకు వెళ్ళి మరలపనిమీద 3 గంటలకు వచ్చితిని. వారందఱును గం 3లకు తిరిగి కన్యాశాలకు వచ్చుచుండిరి. 4 గంటలకుమరలవారు వెడలుటచూచితిని. జూలై 8 వ తేదీని 9 గంటలరాత్రికి నాబీటు అయిపోయినది. 9 వ తేదీనికూడ ఉదయం 7 గంటలు మొదలు 10 గంటలవఱకును నేను కన్యాశాలవద్ద పనిమీదనుంటిని. నేను మౌలానా మహమ్మదాలీ, డాక్టరు కిచ్లూగార్లు ఒకవైపునకు వెళ్ళుటయు మరి 5 నిమిషములకు షౌకతాలీగారుకూడ మోటారు బండిలో వెళ్ళుటయు చూచితిని. వారుతిరుగ 9 గంటలకు వచ్చుచుండుట చూచితిని. షౌకతాలీ, డాక్టరు కిచ్లూగార్లు ముందుగా నొకమోటారులోను వెనుక మహమ్మదాలీగారు మరియొక మోటారుబండిలోను వచ్చిరి. ఇంకను వీరుముగ్గురునుగాక నితరులు యీముద్దాయీలు

వచ్చుటకు ముందును వెనుకను తిరిగివచ్చిరి. నేను 10 గంటలవఱకును పనిమీదనుంటిని. తిరుగ 2 గంటలకు పనిమీదవచ్చితిని. గం 2_15 లకు వారు మహాసభా మంటపమునుండి కన్యాశాలవద్దకు తిరిగివచ్చుటను చూచితిని. నేనాదినము గం 2 ల మొదలు రాత్రి గం 9 లవఱకు పనిమీదనుంటిని. ఆదినమున సాయంకాలము గం 5 లకో గం 7 లకో చాలమంది కన్యాశాలకు వచ్చుటనునేను చూచితిని. ఆమనుష్యులు గం 8_30 ల రాత్రికి వెడలిపోయిరి. ఈముద్దాయీలు తిరుగ రాత్రి గం 8_30 లేక 8_40లకు కన్యాశాలను విడుచుట చూచితిని.

ఫతేబహదూరు వాఙ్మూలము (Ex. 8)

నాల్గవసాక్షి ఫతేబహద్దూరు లక్ష్మణకాయస్థ. వయస్సు 30. సి. ఐ. డి. హెడ్ కాన్‌స్టేబిలు సా॥ కరాచీ

నేను గతజూలైలో కరాచీలో నుంటిని. అఖిలభారతఖిలాఫతు మహాసభ జరుగునపుడు మహమ్మదాలీ, షౌకతాలీ, డాక్టరుకిచ్లూగార్లు కన్యాశాలవద్దబసచేసిరి. జూలై 9వ తేదీ ఉదయము గం 8_30లగాయతు మధ్యాహ్నము 12 గం॥ వఱకు కన్యాశాలవద్ద నేను పనిమీద నుంటిని. ఉదయం గం 9_30 లకు ముద్దాయీలు డాక్టరుకిచ్లూ షౌకతాలీగార్లు ఒకమోటారుబండిలోను వారివెనుక మహమ్మదాలీగారు మరియొక మోటారు బండిలోను తిరిగి వచ్చుట నేనుచూచితిని. వీరుగాక చాలమంది యితరప్రేక్షకులును గం 9_30లకు గం 11 లకు మధ్యకాలమున

వచ్చుట నేనుచూచితిని. భారతికృష్ణతీర్థాకూడ వారిలో నుండిరి. షౌకతాలీగారు గట్టిగా మాట్లాడుటచేత ఆయనధ్వని నేను వినగలిగితిని. కాని స్పష్టము గాకపోవుటచే నాకర్థముకాలేద
9 వ తేదీ ఉదయము గం 11లకు ప్రేక్షకులు కన్యాశాలలో జరిగినసభనుండి వెడలి పోయిరి. గం 11-15 లకు మహమ్మదాలీ, షౌకతాలీ, డాక్టరుకిచ్లూ గార్లుకూడ మహాసభా మంటపమునకు పోవుటను చూచితిని. నేను తిరుగ రాత్రి 12గంటలకు పనిమీద వచ్చితిని. యీముద్దాయిలందఱు రాత్రి గ 1-30 లకు తిరుగ వచ్చుట నేనుచూచితిని.

మహమ్మదుస్మాన్‌గనీ వాఙ్మూలము. (E.X9)

5 వ సాక్షి మహమదుస్మాన్‌గనీ మహమ్మదు యిస్మాయిల్ షేక్ వయస్సు 28. సి. ఐ. డి. హెడ్‌కానిస్టేబిల్ సా॥ కరాచీ.

గత జూలై లో ఖిలాఫతు మహాసభ జరిగెడుకాలములో నేను కరాచీలోనుంటిని. మహమ్మదాలీ, షౌకతాలీ, డాక్టరు కిచ్లూ గార్లు కన్యాశాలవద్ద బసచేసిరి. మహాసభ జరిగినంత కాలమును వారక్కడనే బసచేసిరి. జూలై 9 వ తేదీని ఉదయము 6 గంటలు మొదలు మధ్యాహ్నం 12 గంటలవఱకు నేనుకన్యాశాలవద్ద పనిమీద నుంటిని. 9 వ తేదీని ఉదయము గ 8-30 లకు ఈముగ్గురును బయటకు వెడలుట చూచితిని. మహమ్మదాలీ, డాక్టరు కిచ్లూ గార్లు ఒకమోటారులోను, షౌకతాలీగారు

వేఱొక మోటారులోను వెడలిరి. ఉదయము గం 9-30 లకు కిచ్లూ, షౌకతాలీగార్లు ఒకమోటారులోను, మహమ్మదాలీగారు మఱియొక ధాసిలోను తిరిగివచ్చుట చూచితిని. ఉదయము చాలమంది ఇతరులు కన్యాశాలకు వచ్చుటచూచితిని. వారిలో వెంకట్రామన్‌గారు నుండిరి. ఆయితరులు గం 11-15 లకు గం 11-30 లకు మధ్యను వెడలిపోయిరి. సమావేశము 11 గంటల వఱకు జరిగినది. విషయనిర్ణయసభలో నేమిచెప్పిరో నాకు తెలియదు. కాని షౌకతాలీగారి కంఠధ్వని మాత్రము వింటిని. ఉదయము గ 11-15 లకు మహమ్మదాలీ, షౌకతాలీ, డాక్టరు కిచ్లూగార్లుకూడ కన్యాశాలను విడుచుట చూచితిని. నేను తిరుగ సాయంత్రము గ 6 లకు పనిమీద వచ్చితిని. సాయంకాలము 6 గంటలకుపిదప నెవరు నక్కడకు వచ్చుట చూడలేదు. (పబ్లిక్ ప్రాసిక్యూటరు సాక్షిని యీవిషయమును గూర్చియే మఱియొకప్రశ్న వేయగా తిరిగి సద్దుకొని మహమ్మదాలీ, షౌకతాలీ, డాక్టరు కిచ్లూగార్లును మఱికొందఱును గ 8-30 లకు వచ్చిరని చెప్పెను.)

మహమ్మదాలీగారు—సాక్షి మొదట 6 గంటలకు పిదప కన్యాపాఠశాలకు ఎవ్వరును రాలేదనిచెప్పెను, కాని తమరేమి వ్రాసిరో తెలియగోరెదను.

సాక్షి తానుచెప్పినది తిరుగ సరిగా మాత్రమేచెప్పెనని మేజస్ట్రేటు పలికెను.

మహమ్మదాలీగారు—తనంతతా నేసరిచేసికొనెనా లేక పబ్లిక్ ప్రాసిక్యూటరు మఱియొక ప్రశ్న వేసి కావలసిన సమాధానమును రాబట్టెనా ?

మేజస్ట్రేటు— పబ్లిక్ ప్రాసిక్యూటరు ఆప్రశ్న నే మరల నడిగెను.

మహమ్మదాలీగారు—ఆప్రశ్న నే మరల నడిగెనా లేక మీరు మొదటిప్రశ్నకుజవాబు వ్రాసికొనునంతలో మఱియొక ప్రశ్న నడిగెనా ?

మేజస్ట్రేటు—లేదు. ఆప్రశ్నయే తిరిగి యడిగెను.

మహమ్మదాలీగారు—ఆమాటలలో నేనా ?

మేజస్ట్రేటు—అవును.

సాక్షితరువాయిచెప్పెను—ముద్దాయీలతో నింకెవరును బయటికి వెళ్ళలేదు. రాత్రి × 8-30 లకు ముద్దాయీలు వెళ్ళిన కొంతసేపటికి యితరులు వెడలుట నేనుచూచితిని. వారు పాఠశాలలో సమావేశమగుట నేనుచూచియుండలేదు. సమావేశమందు షౌకతాలీగారి కంఠధ్వని నాకువినిపించెను.

అబ్దుల్ గఫూర్ లడార్ ఖాన్ సాక్ష్యము. (Ex10)

అబ్దుల్ గఫూర్ లడార్ ఖాన్, పఠాన్, వయస్సు 38 సి. ఐ. డి. సబ్ యిన్స్పెక్టరు.

ప. ప్రా—9 వ తేదీని మీరు కన్యాపాఠశాలకు వెళ్ళిరా ?

సాక్షి—ఔను.

ప. ప్రా—మీరు యితరులనెవరినైన నక్కడ పనిమీద నుంచిరా ?

సాక్షి—అవును. ఇద్దరు హెడ్ కానిస్టేబిలులు. ఫతేబహదూరు, ఉస్మాన్ గనీ.

ప. ప్రా—కన్యాపాఠశాలలో నేమిజరుగుచున్నదియు మీకు వారేమైనచెప్పిరా ?

సాక్షి—అక్కడ విషయనిర్ణయసభ జరుగుచున్నదని వారునాతో చెప్పిరి.

ప. ప్రా—మీ కెవ్వరి స్వరమైనను వినిపించెనా ?

సాక్షి—షౌకతాలీగారి కంఠధ్వని నేనువింటిని.

ప. ప్రా—ఎప్పటినుండి యెప్పటివఱకు మీరక్కడ నుంటిరి.

సాక్షి—ఉదయము × 10 ల మొదలు × 11—15 లవఱకు.

ప. ప్రా—సమావేశ మెప్పటి కంతమైనది ?

సాక్షి—× 11—15 లకు.

ప. ప్రా—మీరక్కడకు తిరిగి వెళ్ళితిరా ?

సాక్షి—అవును. సాయంత్రము × 7—30 లకు × 8 లకు మధ్య.

ప. ప్రా—అక్కడ ఎవ్వరైనను కానిస్టేబిల్ పనిమీద నుండెనా?

సాక్షి—అవును. ఉస్మానగనీయును బహదూరును.

ప. ప్రా—అక్కడ నేమి జరుగుచున్నది వారుమీకు నివేదించిరా?

సాక్షి—కన్యాశాలవద్ద ప్రజలు కూడుచున్నారనియు ఒకసమావేశము జరుగుచున్నదనియు చెప్పిరి.

ప. ప్రా—ముటాఫికాఫత్వాను మీరుచూచితిరా?

సాక్షి—అవును. చూచితిని.

ప. ప్రా—మీకెన్నడైన దానినకలుచేరినదా?

సాక్షి—అవును. నాకు అగస్టులో 1టి దొరకినది. దానిని జమాల్షాగారికిచ్చితిని. (అప్పుడు జమాల్షాగారివద్దనున్న నకలొకటి యాయనకుచూపబడినది. సాక్షి అదియే తానిచ్చినదని చెప్పెను (Ex4.)

ప. ప్రా—దానినిమీకెవరిచ్చిరి?

సాక్షి—ఒకపఠాను.

ప. ప్రా—అతడేమని చెప్పెనా?

సాక్షి—అవును. నేనుపోలీసు శాఖలో పనిచేయుటచేత ఉలేమాలయొక్క ఫత్వాను నేనుచూచుటమంచిదని అతడు చెప్పెను.

ప. ప్రా—మీరు ఫత్వానేమిచేసిరి?

సాక్షి—నేను దానినిచదివి డిప్యూటీసూపర్నెంటు జమాల్షాగారికిచ్చితిని.

ప. ప్రా—మీకదియెక్కడ నీయబడినది?

సాక్షి—కరాచీపట్టణమునందు.

లఖట్ హుస్సేన్ సాక్ష్యము(Ex.11.)

లఖిట్‌హుస్సేన్ యన్. డల్. హుస్సేన్ సి. డి. ఐ. ఇన్స్పెక్టరుసా॥ అలహాబాదు.

ప. ప్రా—గతజూలైలో కరాచీలోజరిగిన ఖిలాఫతు మహాసభకుమీరు సి. ఐ. డి. రిపోర్టరుగావెళ్లిరా?

సాక్షి—అవును. వెళ్లితిని.

ప. ప్రా—ఉరుదూ భాషలో సంక్షేపలిపి (షార్టు హ్యాండు) వ్రాయుట మీకలవాటేనా?

సాక్షి—అవును. అలవాటే.

ప. ప్రా—జూలై 8వ తేదీని మహాసభా సమావేశమునకు మీరు హాజరైరా?

సాక్షి—అవును. హాజరైతిని.

ప. ప్రా—ఆదినమున మహమ్మదాలీగారుమాట్లాడిరా?

సాక్షి—అవును. ఆయనఅధ్యక్షులు. అధ్యక్షకోపన్యాసమిచ్చెను.

ప. ప్రా—ఆయన ఉపన్యాసమును ముగించిన పదప విషయనిర్ణయసభనుగురించి యేమైనను చెప్పిరా?

సాక్షి—అవును. చెప్పిరి.

మేజిస్ట్రేటు—ఏమిటి ?

ప. ప్రా—మీరు ఆయన చెప్పినవిషయములనుసంక్షేప లిపిలో వ్రాసికొంటిరా ?

సాక్షి—అవును. నేనువ్రాసికొంటిని.

ప. ప్రా—విషయ నిర్ణయసభనుగూర్చి మహమ్మదాలీ గారేభాషను మాట్లాడిరి ?

సాక్షి—ఉరుదులో.

ప. ప్రా—ఆయన చెప్పిన సంగతులను మీరు వ్రాసితిరా ?

సాక్షి—అవును. ఉరుదులో.

ప. ప్రా—సరిగా నేనా ?

సాక్షి—అవును. సరిగానే.

ప. ప్రా—మీరు వ్రాసినదేనా సరిగా మహమ్మదాలీ గారు చెప్పినది ?

సాక్షి—అవును. అదే.

ప. ప్రా—దానిని నిదర్శనమునకు దాఖలు చేయండి.

సాక్షి—(అది నిదర్శనమునకు E.X 12 గా దాఖలు చేయ బడినది.)

ప. ప్రా—జూలై 9వ తేదీని 6వ తీర్మానముపపాదింప బడినపుడు మీరు మహాసభయందుంటిరా ?

సాక్షి—అవును. ఉంటిని.

ప. ప్రా—తీర్మాన మెవ్వరు చదివిరి ?

సాక్షి—మహమ్మదాలీగారు చదివిరి.

ప. ప్రా—ఆయనయేమైన ప్రారంభోపన్యాసమిచ్చిరా ?

సాక్షి—అవును. స్వల్పముగా చెప్పిరి. (కొంచెము సేపాగి) రెండు మూడు పంక్తులు మాత్రమే.

ప. ప్రా—ఆప్రారంభోపన్యాసమును తీర్మానమును మీరు సంక్షేపలిపిలో వ్రాసిరా ?

సాక్షి—అవును. వ్రాసితిని.

ప. ప్రా—ఆయన ఉరుదులో మాట్లాడిరా ?

సాక్షి—అవును.

ప. ప్రా—మీరు ఉరుదు సంక్షేపలిపిలో తప్పులు లేకుండ వ్రాసిరా ?

సాక్షి—నాకు శక్యమైనంత బాగుగా వ్రాసితిని.

ప. ప్రా—ఆవ్రాతప్రతి మీవద్ద నున్నదా ?

సాక్షి—అవును. ఉన్నది.

ప. ప్రా—సరిగ మహమ్మదాలీగారు చెప్పినదే మీరు వ్రాసిరా ?

సాక్షి—అవును. (అప్పుడది E. x. 13. గా దాఖలు చేయబడినది.)

ప. ప్రా—తీర్మాన మెవరుపపాదించిరి ?

సాక్షి—మౌల్వీ హాస్సేను అహమద్ (2వ ముద్దాయి) దానిగూర్చి మొదట మాట్లాడెను.

ప. ప్రా—ఆయన యేభాషలో మొదట మాట్లాడిరి?

సాక్షి—ఉరుదులో.

ప. ప్రా—మీరు దానిని సంక్షేపలిపిలో వ్రాసిరా?

సాక్షి—అవును. వ్రాసితిని.

ప. ప్రా—మీరు దానిని తిరుగ ఉరుదు భాషలో వ్రాసితిరా?

సాక్షి—అవును. వ్రాసితిని. (అది Ex. 14. గా దాఖలు చేయబడినది.)

ప. ప్రా—సరిగా ఆయన చెప్పినదే మీరు వ్రాసిరా?

సాక్షి—అవును. అదే.

ప. ప్రా—హాస్సేన్ అహమద్‌గారు మాట్లాడిన పిదప నెవరు మాట్లాడిరి?

సాక్షి—(ఆయన నోటుబుక్కులో జూచి) పీర్ గులాము మజిద్‌గారు సింధిలో మాట్లాడిరి.

ప. ప్రా—ఆయన తర్వాత నెవరు మాట్లాడిరి?

సాక్షి—డాక్టరు. కిచ్లూ

ప. ప్రా—ఏ భాషలో.

సాక్షి—ఉరుదులో.

ప. ప్రా—మీరు సంక్షేపలిపిలో దానిని వ్రాసిరా?

సాక్షి—అవును. వ్రాసితిని.

ప. ప్రా—దాని సరియగు వ్రాతమూలము మీయొద్ద నున్నదా?

సాక్షి—అవును. ఉన్నది. (అది E. x. 15 గా దాఖలు చేయబడినది.)

ప. ప్రా—సరిగా డాక్టరు కిచ్లూగారు చెప్పినదే మీరు వ్రాసిరా?

సాక్షి—అవును. అదే.

ప. ప్రా—డాక్టరు కిచ్లూగారి తరువాత నెవరు మాట్లాడిరి?

సాక్షి—మౌలానా నిజర్ అహమద్ గారు.

ప. ప్రా—ఏ భాషలో.

సాక్షి—ఉరుదులో.

ప. ప్రా—అది సంక్షేపలిపిలో వ్రాసిరా?

సాక్షి—అవును. వ్రాసితిని.

ప. ప్రా—మీరు వ్రాసిన దానికి సరియగు వ్రాతమూలమును తయారుచేసిరా?

సాక్షి—అవును. తయారు చేసితిని.

ప. ప్రా—మీరు వ్రాసినదే సరిగా ఆయన చెప్పెనా?

సాక్షి—అవును. అది దాఖలు చేయుచున్నాను (E x. 16.)

నిధులసంఖ్యను వ్రాసికొంటిని.

ప. ప్రా—జూలై 9 వ తేదీ సాయంత్రము మీరక్కడనుంటిరా ?

సాక్షి—అవును. ఉంటిని.

ప. ప్రా—6 వ తీర్మానము నెవరుచదివిరి ?

సాక్షి—హాస్సేన్ అహమ్మద్ గారు.

ప. ప్రా—మొదట ఎవరు చదివిరి ?

సాక్షి—మౌలానామహమ్మదాలీగారు.

ప. ప్రా—మీరు సంక్షేపలిపిలో వ్రాసిరా ?

సాక్షి—అవును. వ్రాసితిని.

ప. ప్రా—మహమ్మదాలీగారు ప్రారంభోపన్యాస సందర్భమున చెప్పిన సంగతులేమైనను సంక్షేపలిపిలో మీరు సంగ్రహముగా వ్రాసిరా?

సాక్షి—అవును. వ్రాసితిని.

ప. ప్రా—వ్రాతప్రతిని చూపించండి.

మేజిస్ట్రేటు—అదిసరిగా నున్నదాయని అడగండి.

ప. ప్రా—అది సరియగు వ్రాతప్రతియేనా?

సాక్షి—అవును. సరిఅయినదే.

ప. ప్రా—మహమ్మదాలీగారు చెప్పినదే మీరు వ్రాసితిరా?

సాక్షి—అవును. అదే.

(అది Ex. 19 గా దాఖలుచేయబడినది)

ప. ప్రా—మహమ్మదాలీగారి యుపన్యాసమైనపిదప తీర్మానము నెవరుపపాదించిరి?

సాక్షి—మౌలానా హాస్సేన్ అహమద్ గారు.

ప. ప్రా—ఏ భాషలో?

సాక్షి—ఉరుదూలో.

ప. ప్రా—దానిని మీరు సంక్షేపలిపిలో వ్రాసిరా ?

సాక్షి—అవును. వ్రాసితిని.

ప. ప్రా—మీరువ్రాసిన సంక్షేపలిపికి సరియగు వ్రాతప్రతిని తయారుచేసిరా ?

సాక్షి—అవును. వ్రాసితినండి.

ప. ప్రా—మీరువ్రాసినదేనా సరిగా హాస్సేన్ అహమ్మద్ గారు చెప్పినది ?

సాక్షి—అవును. అదే. (అది Ex. 20 గా దాఖలుచేయబడినది.)

ప. ప్రా—హాస్సేన్ అహమ్మద్ గారి యుపన్యాసమైన పిదప నేమిజరిగెను ?

సాక్షి—డాక్టరు కిచ్లూగారు మాట్లాడిరి.

ప. ప్రా—ఇంకను ఇతర యుపన్యాసము లేవైన జరిగినవా ?

సాక్షి—అవునండి. సింధిలోను, యిఙ్గ్లీషులోను మరి

కొన్ని జరిగినవి.

ప. ప్రా—డాక్టరుకిచ్లూగారి యుపన్యాసమును మీరు ఉరుదూ సంక్షేపలిపిలో వ్రాసిరా?

సాక్షి—అవును. వ్రాసితిని.

ప. ప్రా—మీరుదానికి సరియగు వ్రాతప్రతిని తయారు చేసిరా?

సాక్షి—అవును. తయారుచేసితిని.

ప. ప్రా—మీరువ్రాసినదే సరిగా డాక్టరుకిచ్లూగారు చెప్పిరా?

సాక్షి—అవును. (అది Ex. 21 గాదాఖలుచేయబడినది)

ప. ప్రా—డాక్టరుకిచ్లూగారి తర్వాత నెవరుమాట్లాడిరి?

సాక్షి—మౌలానా నిజర్ అహమ్మద్ గారు.

ప. ప్రా—ఆయన ఉరుదులో మాట్లాడిరా?

సాక్షి—అవును. మాట్లాడిరి.

ప. ప్రా—అది మీరుసంక్షేపలిపిలో వ్రాసిరా?

సాక్షి—అవును. వ్రాసితిని,

ప. ప్రా—దానికిసరియగు వ్రాతమూలమును మీరు తయారుచేసిరా?

సాక్షి—అవును. తయారుచేసితిని.

ప. ప్రా—మీరు వ్రాసినదే సరిగా నిజర్ అహమ్మద్ గారు చెప్పియుంటిరా?

సాక్షి—అవును. (దానిని చేతికందీయగా Ex. 22 గా దాఖలుచేయబడినది.

ప. ప్రా—ఉపన్యాసములు ముగిసినతర్వాత దాన్ని నోటు కెవ్వరు పెట్టిరి?

సాక్షి—మౌలానా మహమ్మదాలీగారు (1ముద్దాయి)

ప. ప్రా—ఆయన యేభాషలో మాట్లాడిరి?

సాక్షి—ఉరుదులో.

ప. ప్రా—అది మీరు సంక్షేపలిపిలో వ్రాసిరా?

సాక్షి—లేదండి. నేను వ్రాయలేదు.

గం 2-15 నిముసములకు తిరుగ గం 3 లకు వత్తుమని కోర్టుముగించి వెళ్ళిరి. అప్పుడు మహమ్మదాలీగారు ఉపన్యాసము యొక్క నకళ్లు తమకుకావలెనని చెప్పిరి. మేజిస్ట్రేటు మరునాడు సాధ్యమైనన్ని ప్రతులనిచ్చెదననెను. గ 3-15 లకు తిరుగ విచారణ ప్రారంభమయ్యెను డబ్ల్యు. ఆర్. బర్న్స్ గారిసాక్ష్యము (Ex 34.)

విలియమ్ రోజ్ బర్న్స్. డెయిలీగజెట్. పత్రిక సహాయ సంపాదకుడు సా॥ కరాచీ వయస్సు సం॥ 50 ములు.

ప. ప్రా—డెయిలీగజెట్ పత్రికకు సంబంధించిన మీ యుద్యోగమేమి?

సాక్షి—నేను సహాయ సంపాదకుడను.

ప. ప్రా—జూలై 9 వ తేదీని ఖిలాఫతు మహాసభకు

మీ విలేఖకుడు వెళ్లెనా ?

సాక్షి—అవును. వెళ్లెను.

ప. ప్రా—ఆయన పేరేమి ?

సాక్షి—టేక్ చంద్ గారు.

ప. ప్రా—మీరాయన యింటిపేరెఱుగుదురా ?

సాక్షి—మిర్చందనీ,

ప. ప్రా—జూలై 9 తేదీని ఆయన వ్రాసికొన్న విషయములను మీకిచ్చిరా ?

సాక్షి—అవును. యిచ్చిరి.

ప. ప్రా—దానినిబట్టి జూలై 9 వ తేదీని జరిగిన గ్రంథమును మీరు ప్రచురించిరా ?

సాక్షి—అవును. ప్రచురించితిని.

ప. ప్రా—జూలై 11 వ తేదీగల మీ పత్రికను దయచేసి చూపింతురా ? అందులో నీగ్రంథముకలదా ?

ప. ప్రా—(కోర్టువారితో) ఈపత్రికయందు 4 వ పుటలో 7వ తీర్మానమని చెప్పబడినచోట నొక రిపోర్టుకలదు. అది దాఖలుచేసికొనవలెను. (Ex. 24.)

(సాక్షితో) టేక్ చందుగారు వ్రాసికొన్న యన్ని సంగతులును దయచేసి యివ్వండి.

సాక్షి—ఇక్కడనే వ్రాసికొన్న వన్నియు కలవండి (అన్ని కాగితములు నాయనకందిచ్చెను.) (Ex. 24.)

ప. ప్రా—ఈతీర్మానమునకు సంబంధించిన విషయములు కలవాటిని మాత్రమే దాఖలు చేయండి. (నిదర్శనముకొఱకు 7 కాగితములు దాఖలు చేయబడినవి. 1 పోయినది.)

ప. ప్రా—పోయిన కాగితములో నేమియున్నదో మీకు తెలియునా ?

సాక్షి—లేదు. నాకు తెలియదండి. దాని యవసరము వచ్చునని మాకు తెలియదండి.

ప. ప్రా—మీరిపోర్టరు వ్రాసిన సంగతులనుబట్టి సరియగు రిపోర్టునే మీరు ప్రచురించిరా ?

సాక్షి—అవునండి.

కరమ్ చంద్ గారి సాక్ష్యము (Ex. 26.)

కరమ్ చంద్ రామ్ లాల్, హిందూక్షత్రియుడు. సి. ఐ. డి పోలీసు యినస్పెక్టరు, వయస్సు 32.

ప. ప్రా—గతజూలైలో ఖిలాఫతుమహాసభా సమావేశమునకు మీరు వెళ్ళిరా ?

సాక్షి—అవును. వెళ్ళితిని,

ప. ప్రా—జూలై 8 వ తేదీని అధ్యక్షక ఉపన్యాసము యివ్వబడినదా ?

సాక్షి—అవును.

ప. ప్రా—ఎవరిచ్చిరి ?

సాక్షి—మహమ్మదాలీగారు.

ప. ప్రా—అదిముగిసిన పిదప విషయ నిర్ణయసభ గూర్చి యాయన యేమైనచెప్పిరా ?

సాక్షి—మరునాడు ఆమోదింపవలసిన తీర్మానముల యొక్క చిత్తును వ్రాయుటకు విషయ నిర్ణయసభ కూడవల యనిచెప్పిరి.

ప. ప్రా—ఆయన సభికుల సంఖ్యను గురించి యేమైన చెప్పిరా ?

సాక్షి—కేంద్రఖిలాఫతు సంఘముయొక్క సభికులందరును, ప్రతిరాష్ట్రము నుండియు 5 గురును బొంబాయి సింధు రాష్ట్రములనుండి 10 మంది చొప్పునను అనిచెప్పిరి.

ప. ప్రా—జూలై 9 వ తేదీని 6 వ తీర్మానము ఆమోదింప బడినపుడు మీరుంటిరా ?

సాక్షి—నిశ్చయముగా నున్నానండి.

సాక్షి—Ex. 2. తీర్మానముయొక్క తర్జుమాగల ప్రభుత్వమువారి ఆర్డరును చూపించి అది ఆమోదింపబడిన సరియగు తీర్మానముయొక్క తర్జుమా యగునాయని అడిగిరి.

సాక్షి—అవునండి. అదియే.

ప. ప్రా—సభికులకు తీర్మానమెవరు చదివిరి. ?

సాక్షి—మహమ్మదాలీగారు.

ప. ప్రా—దానిని సింధిభాషలోనికెవరైన తర్జుమా చేసిరా ?

సాక్షి—అవును. పీర్ గులామ్ మజిద్ గారు.

ప. ప్రా—ఆయన తర్జుమాచేసినపుడు కాగితము చూచి చదివిరా ?

సాక్షి—అవును. ఆయనచేతిలో కాగితమొకటి కలదు. అదిచూచి తర్జుమా చేయుచుండిరి.

ప. ప్రా—పీర్ గులామ్మజిద్ గారు తీర్మానమునుగూర్చి మాట్లాడెనా ?

సాక్షి—నిశ్చయముగా.

ప. ప్రా—ఏ భాషలో ?

సాక్షి—సింధిలో.

ప. ప్రా—మీరు నోట్సు వ్రాసికొంటిరా ?

సాక్షి—అవును. వ్రాసికొంటిని.

ప. ప్రా—4 వ ముద్దాయి వెనుకకాక యికనేముద్దాయియైనను తీర్మానమునుగూర్చి మాట్లాడెనా ?

సాక్షి—అవును. షౌకతాలీగారు తప్ప అందరు ముద్దాయీలును దానినిగూర్చి మాట్లాడిరి.

ప. ప్రా—తీర్మానములను వోటుకెవరు పెట్టిరి ?

సాక్షి—అధ్యక్షుడు.

ప. ప్రా—అధ్యక్షుడెవరు ?

సాక్షి—మహమ్మదాలీగారు.

ప. ప్రా—సభికుల యామోదము నేమార్గముననైనను

చూపుమని యాతను చెప్పెనా ?

సాక్షి—అవును. దానిని బలపరచదలచినచో నిలుచుండుమని చెప్పెను.

ప. ప్రా—వారునిలుచుండిరా ?

సాక్షి—అవును. నిలుచుండిరి.

ప. ప్రా—షౌకతాలీగారుకూడ నిలుచుండిరా ?

సాక్షి—అవును. అందరునిలుచుండిరి.

ప. ప్రా—ఆయన యెక్కడనుండినదియు మీకు జ్ఞాపకమున్నదా ?

సాక్షి—నాకు జ్ఞాపకమున్నంతవఱకు ఆయన యెత్తుగానున్న యుపన్యాసవేదికపై నుండిరని తోచుచున్నది.

ప. ప్రా—జూలై 10 వ తేదీని మీరేయితర స్టేషనుకైన వెళ్ళిరా ?

సాక్షి—నాషహా ఫిరోజుకు వెళ్ళితిని.

ప. ప్రా—ఆదినమున ముద్దాయీ లెవరైనను కూడ వెళ్ళిరా ?

సాక్షి—డాక్టరుకిచ్లూగారును, షౌకతాలీగారును కూడ వెళ్ళిరి. కాని కిచ్లూగారు సుక్కూరునకును, షౌకతాలీగారు నాషహా ఫిరోజునకును వెళ్ళిరి.

ప. ప్రా—జూలై 11 వ తేదీని నాషహా ఫిరోజులో నేదైన రాజకీయసభ జరిగినదా ?

సాక్షి—అవును. అక్కడ సాహితీజిల్లా యొక్క మొదటి రాజకీయ సభజరిగెను.

ప. ప్రా—అక్కడ 7 వ ముద్దాయి షౌకతాలీగారేదైన నుపన్యాసమిచ్చెనా ?

సాక్షి—అవును. ఇచ్చిరి.

ప. ప్రా—ఎన్ని ?

సాక్షి—రెండు. ఒకటి ఉదయమునను ఒకటి సాయంత్రమునను.

ప. ప్రా—ఆయన యేభాషలో మాట్లాడిరి.

సాక్షి—ఉరుదులో.

ప. ప్రా—దానిని తర్జుమాచేసిరా ?

సాక్షి—అవును. చేసితిని.

ప. ప్రా—అది వాక్యమునకు వాక్యము తర్జుమాచేయబడినదా ? సారాంశము మాత్రమేచెప్పిరా ?

సాక్షి—ఉదయమున షేక్ అబ్దుల్ మజీద్ గారు వాక్యవాక్యమునకు తర్జుమాచేసిరి. సాయంకాలము డాక్టరుచాయిత్రామ్‌గారు ఆయనయుపన్యాసమునకు సింధిలో సారాంశమును చెప్పెను.

ప. ప్రా—షౌకతాలీగారి యుపన్యాసమునందలి విషయములను మీరేమైనవ్రాసిరా ?

సాక్షి—అవును. వ్రాసితిని.

ప. ప్రా—సాయంకాల మిచ్చిన యుపన్యాసమందలి విషయములుగల కాగితములు మీవద్దనున్నవా ?

సాక్షి—అవును. నేను ఉరుదులో వ్రాసితిని.

ప. ప్రా—మీకుఉరుదూ అలవాటుకలదా ?

సాక్షి—అవును. మెట్రిక్ క్లాసు వరకు నేను ఉరుదూ విద్యార్థిని. పార్సీ ఉరుదు భాషలు నాకుతప్పని విషయములు (తానువ్రాసికొన్న) విషయములును దానిసాపుప్రతియును రెండును (Ex. 27) గా దాఖలుచేయడమైనది.

మేజస్ట్రేటు—(పబ్లిక్ ప్రాసిక్యూటరుతో) ఇంకను యితర సాక్షులున్నారా ?

ప. ప్రా—ఉన్నారు. వారికి రేపటికి సమనులు చేయబడినవి. అందులోకొందరు అనుద్యోగీయులు వారింకను రాలేదు.

మహమ్మదాలీగారు—మేము మాస్టేటుమెంట్లను తయారుచేయుటకు వీలగునట్లు ఒకరితో నొకరు సలహా చేయుటకొఱకు మమ్ములనందఱను జైలులో నొకచోట నుంచవలసినదని జిల్లామేజస్ట్రేటుగారికి సూచించితిని. మేము పంపిన కబురుకు జవాబు రాలేదు. మమ్ములనందఱ నొకచోటనుంచుటకు ఏలభ్యంతరమును నాకుకనబడదు. సైనికదళము రెట్టింపుగా గాని మూడురెట్లుగాని నాల్గురెట్లుగాని అవసరమగునెడల కాపలాపెట్టవచ్చును. (నవ్వు) కరాచీలోనున్నట్టియు మహమ్మదీయమత ధర్మములను తెలిసినట్టియు అబ్దుల్ బారీసాహేబుగారిని, అబ్దుల్

కలాం అజదుసాహేబుగారినికూడ మేము సలహాచేయవలసియున్నది. మాస్టేటుమెంట్లు తయారుచేయుటకు మతధర్మమును గురించి వారిని సలహా చేయవలయుననుకోరిక మాకుగలదు.

మేజస్ట్రేటు—అది జైలుసూపర్నెంటు పనిగాని నాపని కాదు. నేనుజోక్యము కలుగజేసికొనరాదు. మీరు ప్రతిదినము 2 గంటలు కలసికొనుటకు అనుజ్ఞ కలదని నాకు తెలిసినది.

మహమ్మదాలీగారు—అవును. కాని అదిచాలదు.

మేజస్ట్రేటు—అట్లైన జైలుసూపర్నెంటుగారికి తెలియపరచుకొనవలెను.

మహమ్మదాలీగారు—సూపర్నెంటుద్వారా జిల్లామేజస్ట్రేటునకు నేనొకసారి తెలియపరచితిని. అదిమీతో ఆలోచనలోనికి తేక మాకుప్రతికూలమైనచో నప్పుడేమిచేయవలసినది ?

మేజస్ట్రేటు—నేను జోక్యము కల్గుజేసికొనరాదు. మీరుసరియగు మార్గముద్వారా ప్రయత్నించవలెను.

మహమ్మదాలీగారు—విచారణ చేయుచున్న మేజస్ట్రేటుగారితో చెప్పుటయే సరియగుమార్గము.

మేజస్ట్రేటు—నాకట్లు తోచదు.

మహమ్మదాలీగారుతమ్ము వాల్తేరుజైలునుండి కరాచీకి మార్చినపుడు కరాచీ జిల్లామేజస్ట్రేటువద్దనుండియు విశాఖపట్టణపుజిల్లామేజస్ట్రేటువద్ద పంపబడిన కాగితముల నిమ్మని కోరిరి. అవి ఆయన పట్టుకొనబడిన తర్వాత ఆయనకోరికమీద ఆయన

నౌకరు రైలులోనుండి తీసికొనివచ్చిన పెట్టెలో నున్నవి. అందులోకొన్ని తన భార్యకు పంపుటకును కొన్ని స్టేటుమెంటు తయారుచేయుటకు ఆయనకు కావలసియుండెను.

మేజిస్ట్రేటు—మీతాలూకు పోలీసువారివలన తీసికొనబడిన కాగితములు మావద్దనున్నవి. అవి యీవిచారణలో నుపయోగింపవచ్చును. 6 దాఖలాకొరకిచ్చట నుంచబడినవి. 36 బీగము మహమ్మదాలీగారికి పంపబడినవి. 11 అవసరమగు చర్యనిమిత్తము సిమ్లాకుపంపించబడినవి. ఈఆరును నిదర్శనమునకు దాఖలు చేయబడినపుడు మీకు చూపబడును.

మహమ్మదాలీగారు ఆకాగితములు ఏచట్టప్రకారము ఆపివేయబడినవనియు ఆయారు కాగితములేవి యనియు నడిగిరి.

మేజిస్ట్రేటుగారు జాబితాను చదివిరి. మహమ్మదాలీగారు బెల్గామ్‌జిల్లా మహాసభకు సంబంధించిన కాగితములు ముఖ్యముగా తమకు కావలెనని చెప్పిరి.

మేజిస్ట్రేటు—అవినిదర్శనమునకు దాఖలు చేయునపుడు మీకు చూపింతుము సంతుష్టియయినదా ?

మహమ్మదాలీ—సరే.

మహమ్మదాలీగారు కోర్టువారి నడిగినయొక ప్రశ్నకు జవాబుగా వాఙ్మూలముల యొక్కయు, నిదర్శనముకొరకు దాఖలుకాబడిన కాగితములయొక్కయునకళ్ళు వీలైనన్ని వారికి మరునాడు యిత్తుమనిచెప్పిరి. సాయంకాలము గం 3-40 లకు

కోర్టువారు లేచిరి. ముద్దాయిలను మూయబడిన ఖైదీలపెట్టెలోముందును వెనుకను యూరపియను సైనికులతో నిండినరెండు మోటారుబండ్లునడువ ఖాలిక్‌డినాహాలుబయట కూడినప్రజల "అల్లాహూఅక్బర్" అనునినాదములు చెవులు గండ్లుపడునట్లు చెలరేగ తీసికొనివెళ్లిరి.

రెండవనాటి విచారణ.

1921 సెప్టెంబరు **27** వ తేదీ మంగళవారం కరాచీ } 27 వ తేదీ మంగళవారం నాడు కరాచీలోని ఖాలిక్‌డినాహాలునందు ఆలీసోదరులమీాదను, ఇతరులమీాదను తేబడినకేసు తిరిగి విచారణప్రారంభమయ్యెను. పోలీసువారియొక్కయు సైనికులయొక్కయు నేర్పాటులు మొదటి రోజువలెనే యున్నవి. మూయబడిన ఖైదీల ముందట నొకసైనికులతో నిండినమోటారుబండి మొదటిదినమువలెనే వచ్చెను. నాయకులు హాలులోనికి ప్రవేశించినపుడు సభ్యులు వారిగౌరవార్థము నిలుచుండి చేతులెత్తి నమస్కరించిరి. నాయకులు మందహాసముతో తిరుగవందనములు చేసిరి. మేజిస్ట్రేటు **11** గంటలకు హాలులోనికి వచ్చినపిదప విచారణ ప్రారంభమయ్యెను.

కర్నలు వి. యి. గ్వైర్ గారి సాక్ష్యము (Ex. 28.)

మొదటిసాక్షి వి. యి. గ్వైరు. పశ్చిమసైన్యమునకు కర్నలు కరాచీ.

ప. ప్రా—దయచేసి సైనికులను మామూలుగా చేర్చుకొను నమూనానుఇవ్వండి. (సాక్షి నమూనాను దాఖలుచేసెను. (Ex. 29)

ప. ప్రా—యుద్ధకాలమందు ఇండియా సైన్యములో సైనికులను చేర్చుకొను నమూనాను దయచేసిచూపించండి. (సాక్షి ఆనమూనా దాఖలుచేసెను. Ex. 30)

ప. ప్రా—యుద్ధము చేయుసైనికులు ఇండియాసైన్యములో యీనమూనాలలో నేదైన నొకదాని ప్రకారము చేర్చుకొనబడుదురా ?

సాక్షి—అవును.

ప. ప్రా—ఇండియా సైన్యములోని ప్రతిసైనికుడును ఏదోనిర్దేశమగు కొంతకాలమువఱకు పనిచేయకతప్పదా ?

సాక్షి—అవును. తప్పదు.

ప. ప్రా—రెండవ నమూనామీద సంతకముచేసిన వారు పనిచేయవలసిన కాలమెంత ?

సాక్షి—యుద్ధానంతరము ఆరుమాసములు గడచువఱకు.

ప. ప్రా—యుద్ధాంతదినము నిశ్చయింపబడినదా ?

సాక్షి—అవును. 1921 సెప్టెంబరు 1 వ తేదీనుండి.

ప. ప్రా—మొదటి నమూనాప్రకారము 1 సైనికుడు పనిచేయవలసిన తక్కువకాలమెంత ?

సాక్షి—నాల్గుసంవత్సరములు.

ప. ప్రా—1 వ నమూనాయందు 4 లేక 5 లేక 10 సంవత్సరములు అనియున్నది. వీనిలోనేదైన నొకదానిమీద వారు సంతకము చేయుదురా ?

సాక్షి—అవును. చేయుదురు.

ప. ప్రా—5 గాని 10 గాని సం॥లకు సంతకముచేసిన సైనికులు కాలపరిమితికి ముందుగాసైన్యమును విడువవచ్చునా ?

సాక్షి—కూడదు.

ప. ప్రా—పేరా ఎ. 14 క్లాజులోని షరతుపూర్తి చేయనిచో తమరు నమూనాలో నొప్పుకొన్న కాలము గడచిన పిదప రాజీనామా నీయవచ్చునా ?

సాక్షి—ఇయ్యకూడదు. రెండు షరతులను పూర్తిచేయనియెడలవారు తొలగరాదు.

ప. ప్రా—14 వ క్లాజు 2 వ పేరా నిలువసైనికులకు మాత్రమే వర్తించుననుట సరియా ?

సాక్షి—అవును.

ప. ప్రా—పటాలపుసైనికుల సంఖ్యను గాపాడు విధానమేది ?

సాక్షి—ఏపటాలములోనైన నుండవలసిన సంఖ్యకు సైనికులు తగ్గినయెడల నాపటాలమునుండియే సైనికులనుచేర్చు జట్టులనుపంపుట మామూలుపద్ధతి.

ప. ప్రా—అన్ని పటాలములలోను సంఖ్యతగ్గకుండ జే
యుటకు నిదేమార్గమా? వేఱొకమార్గముకలదా?

సాక్షి—ఈమార్గమువలననే.?

ప. ప్రా—సైనికులను ప్రోగుచేయుజట్టులోనిసైనికులు ప్రజలను సైన్యములో చేరునట్లు చేయలేనిచో పటాలముల సంఖ్య తగ్గకుండ కాపాడుటకు శక్యమగునా?

సాక్షి—కాదు.

ప. ప్రా—మీహోదా యేమి?

సాక్షి—పశ్చిమసైన్యమునకు కర్నలును.

ప. ప్రా—సైనికులను సైన్యములో పనిచేయవలదను పత్రిక యేదైనను మీపశ్చిమసైన్యమందలి పటాలముల వలన మీకు చేరెనా?

సాక్షి—అవును.

ప. ప్రా—దానిని చూపండి. (సాక్షిEx. ఎ. బి. సి. గా దాఖలుచేసెను)

ప. ప్రా—ఈమూడు పత్రికలును మీకు చేరనప్పటికి యున్నట్లు మొదట కవరులలోనే యుండెనా?

సాక్షి—అవును.

ప. ప్రా—ఈమూటితోపాటు మరేవియైన చేరినవా?

సాక్షి—అవును. చేరెను.

ప. ప్రా—ఈపత్రిక లందినట్లు పటాలములనుండియే

మీకురిపోర్టువచ్చెనా?

సాక్షి—అవును.

ప. ప్రా—అక్కడ నున్న వెన్ని పటాలములు?

సాక్షి—ఏడు.

ప. ప్రా—సైనికులను ప్రోగుచేయు జట్టునందు పటాలములోని సైనికులుందురా?

సాక్షి—అవును. ఉందురు.

ప. ప్రా—సైనికులను ప్రోగుచేయు జట్టులోని వారి పను లెవ్వి?

సాక్షి—ప్రజలను సైన్యమున చేరుమని ప్రేరేపించుట.

ముద్దాయిలు క్రాసుచేయలేదు.

జయరామ్ గారి సాక్ష్యము (Ex. 32)

తరువాతి సాక్షి జయరామ్అలివర్ 18. వ పదాతి సైన్యముయొక్క సుబేదారుమేజరు. బరోడా.

ప. ప్రా—మీపటాలమునకువచ్చిన టపాలను పరీక్షింతురా?

సాక్షి—అవును. పరీక్షింతురు.

ప. ప్రా—ఆపనియెవరు చేయుదురు?

సాక్షి—నేను.

ప. ప్రా—ఈపద్ధతి యెప్పటినుండి జమలులోనున్నది?

సాక్షి—యుద్ధము నాటినుండియు.

ప. ప్రా—(సిరస్తాదారుతో) ఆయనకు పత్రికనుచూపించండి. (సాక్షితో) అట్టిపత్రిక యేదైనమీకు చేరెనా ?

సాక్షి—అవును. అగస్టు 2, 3 తేదులలో అట్టికవరలు 12 టపాలోనుండెను. ఇట్టినోటీసుగల కవర నొకదానిని తెరచితిని.

ప. ప్రా—అది తెరచి దానిలోనేమున్నదో చూచిన పిదప తక్కినవి తెరచితిరా ?

సాక్షి—లేదు.

ప. ప్రా—అవి మీరేమి చేసిరి.

సాక్షి—ఆ 12 కవరులను మా సైని కాధికారికిచ్చితిని.

ప. ప్రా—వాటిసంగతి యేమిజరిగినది ?

సాక్షి—అందులోనొకదానిని చదివి తక్కినవి యాయన జేబులో నుంచుకొనెను.

ప. ప్రా—అవి యెవరిపేర వ్రాయబడినవి ?

సాక్షి—నాపటాలపు మహమ్మదీయోద్యోగులపేరట.

(ముద్దాయిలుక్రాసుచేయ లేదు)

అజీజుద్దీనుగారి సాక్ష్యము (Ex. 33)

తరువాత సాక్షి— అజీజుద్దీను షెరిఫ్‌దీను జూట్‌సుబేదారు పదాతిచమూ వయస్సు 36

ప. ప్రా—మీపటాలపు సుబేదారు మేజరుగారీమధ్యను సెలవుమీదను వెళ్ళిరా ?

సాక్షి—అవును. జూన్ 1 వ తేదీని.

ప. ప్రా—ఎంతకాలమువఱకు.

సాక్షి—రెండు నెలలవఱకు.

ప. ప్రా—ఆయన స్థానేయెవరు పనిచేసిరి ?

సాక్షి—ఆయన స్థానే సుబేదారుగా నేనుపనిచేసితిని.

ప. ప్రా—మీహైందవ పటాలముల టపాలను ఆ రెండు నెలలలోను పరీక్షించిరా ?

సాక్షి—నేను తనిఖీచేయుచుంటిని.

ప. ప్రా—(సిరస్తాదారుతో) సాక్షికి పత్రికను చూపించండి. (సాక్షితో) మీహయాములో నటువంటి పత్రిక లేవైనను చేరెనా ?

సాక్షి—మాపటాలములోనికి వచ్చిన పదికవరులటువంటివి మాకు చేరినవి.

ప. ప్రా—వాటిలో మొదటిది యెప్పుడు చేరినది ?

సాక్షి—20 జూలై ప్రాంతమున రెండుకవరులుచేరినవి.

ప. ప్రా—మిగతవి యెప్పుడువచ్చెను ?

సాక్షి—జూలై ఆఖరువారమున ?

ప. ప్రా—అట్టి పత్రిక యేదైన మీవద్ద కలదా ?

సాక్షి—నాయొద్ద నొకటికలదు. (అదిదాఖలుచేయబడినది (Ex 34)

ప. ప్రా—ఇది అసలు కవరులోనే యున్నదా ?

సాక్షి—అవును.

ప. ప్రా—మిగత తొమ్మిదియేమిచేసిరి?

సాక్షి—అన్నికవరులను మాసైనికాధికారి కిచ్చితిని.

ప. ప్రా—ఆపదికవరులు నెవరిపేరవచ్చినవి?

సాక్షి—పటాలములోని మహమ్మదీయోద్యోగులకు.

ప. ప్రా—పింఛను పుచ్చుకొని వెళ్ళిపోయినవారి కిద్దఱకుకూడ నున్నవికాదా?

సాక్షి—అవును. ఉన్నవి.

మహమ్మద్ హాషీముగారిసాక్ష్యము (Ex. 35)

తరువాత సాక్షి మహమ్మదు హాషీమ్‌గారు డెర్వెష్ ఆలీహాజరా వయస్సు 45. 106 క్వెట్టా పయనీర్సు. సుబేదారు.

ప. ప్రా—కొంతకాలము క్రిందట మీపటాలమునకును కొన్ని యితరపటాలములకును సంబంధము కలదా?

లాహూరులోని 2-12 పయనీర్సు.

ప. ప్రా—అప్పుడు మీస్వంతపటాల మెక్కడ పనిచేయుచున్నది?

సాక్షి—మెసపటామియాలో.

ప. ప్రా—తిరిగి మీపటాలము మీడిపోవద్ద కెప్పుడు వచ్చినది?

సాక్షి—క్వెట్టాలో 1920 సెప్టెంబరు మొదటి వారములో.

ప. ప్రా—(కోర్టువారితో) ఆయనకు ఒక పత్రికను చూపించండి. (సాక్షితో) మీకిప్పుడు చూపిన పత్రికవంటి దేదైనమీకుచేరెనా?

సాక్షి—అటువంటిది క్వెట్టాలో 1921 అగస్టు మాసాంతమున మాకొకకవరు చేరినది. దానిని దాఖలుచేయుచున్నాను. (Ex. 36)

ప. ప్రా—మీకదిచేరి యెంతకాలమైనది?

సాక్షి—రమారమి ఒకనెల.

ప. ప్రా—ఇదిచేరినతర్వాత మీపటాలమునకిట్టి పత్రికలేమేనివచ్చెనా?

సాక్షి—ఒకవారమైన తర్వాత నాలుగైదుకవరులు పటాలమునుండి పింఛనుమీద వెళ్ళిపోయినవారి పేరవచ్చెను.

ప. ప్రా—జమాదారుని యుత్తరమేమిచేసిరి?

సాక్షి—జమాదారు నాతోనుండెను. ఆతడు దానిని చదివినాకిచ్చెను.

ప. ప్రా—సైన్యములనువీడి వెడలిపోయిన వారి యుత్తరములను మీరేమిచేసిరి? తెరచిచూచిరా?

సాక్షి—నేను వాటిని తెరువలేదు. కాని మాసుబేదారు మేజరుగారికిచ్చితిని. ఆయన సైనికాధికారి కిచ్చెను.

ప. ప్రా—ఆనాల్గు కవరులలో నేమున్నది?

సాక్షి—ఇట్టి కాగితములే.

టీ. కే. జస్వానీగారిసాక్ష్యము (Ex. 37)

తరువాత సాక్షి—టి. కె. జస్వానీ వయస్సు. 27 న్యూస్టైమ్సు పత్రికా సంపాదకుడు. కరాచీ.

ప. ప్రా—మీరు న్యూస్టైమ్సు పత్రికాసంపాదకులా?

సాక్షి—అవును.

ప. ప్రా—మీరిపోర్టరు గతజూలై నెలలో జరిగిన ఖిలాఫతుమహాసభకు వెళ్ళెనా?

సాక్షి—ఇద్దరు రిపోర్టరులున్నారు. ఒకరు మోత్వానీగారు మరియొకరు పర్దాసనీగారు.

ప. ప్రా—ఈయుద్దరిలోను జూలై 9 వ తేదీసాయంత్రము అక్కడనెవరుండిరి?

సాక్షి—పర్దాసనీగారు.

ప. ప్రా—ఆనాడు సాయంత్రము జరిగిన సభలోని విషయములను మీకు వ్రాసియిచ్చిరా?

సాక్షి—అవును. ఇచ్చిరి.

ప. ప్రా—ఆయన యిచ్చిన సమాచారప్రకారము జూలై 11 వ తేదీ పత్రికయందు మీరు ప్రచురించిరా?

సాక్షి—అవును. ప్రచురించితిని.

ప. ప్రా—మీరు ప్రచురించిన జూలై 11 వ తేదీ పత్రికను దయచేసిదాఖలుచేయుదురా? (సాక్షి దాఖలు చేసెను. Ex. 38)

ప. ప్రా—(కోర్టువారితో) 4,5 పుటలు మాత్రమే అవసరము.

(సాక్షితో) మీరుజూలై 18 వ తేదీని మహాసభా తీర్మానములును ఏకముఖముగా ప్రచురించిరా?

సాక్షి—అవును. అప్పుడు నేను తీర్మానములరూఢియగు సమాచారమును ప్రచురించితిని.

ప. ప్రా—జూలై 18 వ తేదీ పత్రికను దయచేసి దాఖలుచేయుదురా?

సాక్షి—దానిని దాఖలుచేసెను. (Ex. 39)

ప. ప్రా—ఇది యెట్లు రూఢిపరుపబడినది?

సాక్షి—11 వ తేదీని ప్రచురించిన పత్రికయందలి తర్జుమా సరికాదని తెలిసినపిదప అన్ని తీర్మానములయొక్క సరియగు తర్జుమానిమ్మని మహమ్మద్ ఖానుగారిని నేను కోరితిని.

మేజిస్ట్రేటు—ఆయన మీకు పంపించగా మీరుదానిని మీ 18 వ తేదీ పత్రికలో ప్రచురించిరా?

సాక్షి—అవును.

ప. ప్రా—మీరు 11 వ తేదీ పత్రికయందు ప్రచురించినయితర తీర్మానముల తర్జుమాకూడ సరిగాలేదా?

సాక్షి—అవిసరిగా లేకపోవచ్చును.

ప. ప్రా—ఖిలాఫతుసంఘమునందు మహమ్మదుఖాను

గారి కేయుద్యోగము ?

సాక్షి—ఆయన సింధురాష్ట్ర ఖిలాఫత్ సంఘకార్యదర్శి.

ప. ప్రా—మీరు 11 వ తేదీని ప్రచురించిన పత్రికయందలి సమాచారమును తెలుపుటకు మీరిపోర్టరు వ్రాసిన నోట్సు మీవద్దనున్నవా ?

సాక్షి—వాటిని జాగ్రతచేయలేదు. మేము యింతకాలము జాగ్రతచేయము. కావున మహాసభయొక్క యేబాపతు నోట్సును మావద్దలేవు.

ప. ప్రా—వానిని కొంతకాలమైనను మీరు జాగ్రత చేయుదురా?

సాక్షి—అవును. రమారమి ఒక నెలవరకు.

బొంబాయి పోలీసుకమీషనరు సాక్ష్యము (Ex. 40)

పి. ఏ. కెల్లీ. పోలీసు డిప్యూటీకమీషనరు, బొంబాయి. వయస్సు 41.

ప. ప్రా—బొంబాయిలోని కేంద్రఖిలాఫతు సంఘ కార్యాలయమును సోదాచేయుటకు మీకు వారంటు చేరెనా?

సాక్షి—అవును. చేరెను.

ప. ప్రా—కార్యాలయమునకు మీరెప్పుడు వెళ్ళితిరి?

సాక్షి—సెప్టెంబరు 20 వ తేదీని మధ్యాహ్నము 2 గంటల ప్రాంతమున.

ప. ప్రా—అక్కడ మీకెవరైనను కనబడిరా ?

సాక్షి—ఖిలాఫతు కార్యాలయపు సూపర్నెంటు అబ్దుల్ గనీగారు కనబడిరి.

ప. ప్రా—మీవద్దనున్న వారంటుప్రకారము కార్యాలయమందు ముటాఫికాఫత్వానకలేదైన నున్నదేమో యడిగిరా ?

సాక్షి—నేనడిగితిని.

ప. ప్రా—కార్యాలయమునం దేదైన నున్నట్లాయన చెప్పెనా ?

సాక్షి—అందొక్కటియు లేదని చెప్పెను.

ప. ప్రా—ఆయన నింకేమైనను కోరితిరా ?

సాక్షి—ఆయనవద్ద కేదైన వచ్చెనాయనియు నాయనవద్ద నేదైననుండెనా యనియు నేనడిగితిని.

ప. ప్రా—అంతకు పూర్వము వారివద్దలో నేదైనను నకలున్నట్లు మీరెఱుగుదురా ?

సాక్షి—వారు ప్రచురించిన ప్రచురపత్రికయందుదహరింపబడిన నకలొకటయైనను అధమము వారియొద్దనుండునని నేను తలచెదను.

ప. ప్రా—ఆప్రచురపత్రిక యెప్పుడుప్రచురింపబడినది?

సాక్షి—గతజూలై నెలలోనో అగష్టులోనో.

ప. ప్రా—జూలైనెల ప్రారంభమందా? లేక అంత్యమందా?

సాక్షి—అంత్యమందే.

ప. ప్రా—అచ్చునకుపంపిన నకలు అబ్దుల్ గనీగారియొద్దనున్నదేమో మీరడిగిరా?

సాక్షి—నేనడిగితిని. కాని ఆయన లేదనిచెప్పెను.

ప. ప్రా—అప్పుడు మీరు అబ్దుల్ గనీగారియొద్దకు ఫత్వానకళ్ళు పంచిపెట్టుకొఱకు యెన్ని వచ్చినవని యడిగిరా?

సాక్షి—అవును.

మహమ్మదాలీగారు—సాక్షిని యింకను గట్టిగా మాట్లాడుమని నేను కోరవచ్చునా?

మేజిస్ట్రేటు—మీరేదైన కోరవలసినప్పుడు మీరు నిలుచుండవలయును.

మహమ్మదాలీగారు లేచినిలుచుని తమకోరికనుమరల చెప్పి ఆప్రశ్న సాక్షి నడిగితినిగాని కోర్టువారిని కాదనిచెప్పెను.

మేజిస్ట్రేటు అంగీకరించెను.

ప. ప్రా—(కోర్టువారితో) బొంబాయినుండి వచ్చిన కాగితములను నేనుతీసికొనవచ్చునా?

(కాగితములు సాక్షికిచూపెను.) (సాక్షితో) దానిపేరేమి?

సాక్షి—ఖిలాఫతు సారస్వత గ్రంధ పట్టిక (Ex. 41)

ప. ప్రా—అబ్దుల్ గనీగారు ముటాఫికాఫత్వాను గురిం

చి యందువ్రాసితిరా?

సాక్షి—అవును. వ్రాసితిరి.

ప. ప్రా—ఆవ్రాత యేమికనబరచుచున్నది?

సాక్షి—1921 సం॥ రం ఫిబ్రివరినెలలో. కేంద్రఖిలాఫతు సంఘమునకు ఫత్వాప్రతులు 240 వచ్చినసంగతి.

ప. ప్రా—అవి యేనెలలో పంచిపెట్టబడినవి.

సాక్షి—ఫిబ్రివరి, మార్చి, మే నెలలలో. (ఆ ఉదాహరణములను మాత్రమే నిదర్శనములకొఱకు దాఖలు చేసికొనిరి.)

ప. ప్రా—కేంద్ర ఖిలాఫతు సంఘమునకు షౌకతాలీగారు కార్యదర్శియని ఋజుప్రచేయు కాగితముల కొఱకు అబ్దుల్ గనీగారిని మీరడిగితిరా?

సాక్షి—నేనడిగితిని.

ప. ప్రా—ఆయన యేమి కనబరచెను?

సాక్షి—షౌకతాలీగారిని కార్యదర్శిగా నేర్పాటు చేసిన సంగతిని కనబరచు వివరముల పుస్తకము నిచ్చెను.(Ex. 42)

ప. ప్రా—ఆవివరములను మీరు తీసికొనిరా?

సాక్షి—అవును. తీసికొంటిని.

ప. ప్రా—డాక్టరు కిచ్లూ, మహమ్మదాలీగార్లను కేంద్ర ఖిలాఫతు సభ్యులుగా నేర్పాటు చేశిన వివరములుగల పుస్తకములను మీరడిగిరా?

సాక్షి—నేనడిగితిని.

ప. ప్రా—అబ్దుల్ గనీగారు మీకు వానినిచ్చెనా?

సాక్షి—లేదు. ముజావరాలీగారు వానిని ఢిల్లీకి తీసికొని వెళ్ళెనని చెప్పిరి.

ప. ప్రా—సోదాపూర్తియైన పిదప ఫత్వాప్రతులను స్వాధీనముచేసికొనుటకు మీరు ప్రయత్నించిరా?

సాక్షి—ఖిలాఫతు కార్యాలయమునుండి పంపబడిన ఫత్వానకలు ముద్రణాలయమునున్నదో లేదో కనుగొనుటకొక మనుష్యుని పంపితిని. కాగితము లచ్చులోనున్నట్లాతడు చెప్పెను.

ప. ప్రా—మీరింక నితర ప్రయత్న మేమైన చేసిరా?

సాక్షి—కేంద్ర ఖిలాఫతు సంఘమువారివలన పంపబడిన ముటాఫికాఫత్వానకలు ముద్రణాలయమునున్నదో లేదో తెలిసికొనుటకు నేనొక యుద్యోగిని పంపితిని. అతడు తిరిగివచ్చి యది యక్కడ నున్నట్లు నాకుచెప్పెను.

ప. ప్రా—ముద్రాపకుని పేరేమి?

సాక్షి—మహమ్మద్ అహమద్.

ప. ప్రా—మహమ్మదు అహమదు యిచ్చిన కాగితములను దాఖలు చేయుదురా?

సాక్షి—వానిని దాఖలు చేసెను (Ex. 43 A, B.)

ప. ప్రా—షౌకతాలీగారిని మీరరెస్టు చేసిరా?

సాక్షి—నేనుచేసితిని.

ప. ప్రా—యెప్పుడు?

సాక్షి—సెప్టెంబరు 16 వ తేదీ యుదయమున.

ప. ప్రా—ఎక్కడ?

సాక్షి—బొంబాయి ఖిలాఫతు కార్యాలయమునందు.

టేక్‌చందుగారి సాక్ష్యము (Ex. 44)

టేక్ చంద్ హెమార్‌దాస్ మిర్చందనీ, ఆమీల్, వయస్సు 26, కరాచీ. న్యూహైస్కూల్ హెడ్‌మాస్టరుగారి సాక్ష్యము.

ప. ప్రా—బరన్స్‌గారు డెయిలీ గెజెట్‌లోవ్రాసిన దానికి మీరు నోట్సువ్రాసికొనిరా? (Ex. 25)

సాక్షి—అవును. వ్రాసికొంటిని.

ప. ప్రా—అవి వేనితాలూకునోట్సు?

సాక్షి—ఖిలాఫతు మహాసభాగ్రంథము. అవి నేను మహాసభలో వ్రాసికొన్న అసలునోట్సుకు నకళ్ళునుకావు. అసలునోట్సునుకావు.

ప. ప్రా—అవి అసలునోట్సునుండి తయారుచేయబడెనా?

సాక్షి—కొంతవఱకు అసలునోట్సునుండియు, కొంతవఱకు న్యూటైమ్సు పత్రికనుండియును.

ప. ప్రా—మీరు వానినెప్పుడు తయారుచేసిరి?

సాక్షి—10 వ తేదీ రాత్రియును, 11 వ తేదీ యుదయమునను.

ప. ప్రా—అది సరియగు గ్రంథమని మీరు డెయిలీ గెజెట్‌కు సరఫరాచేసితిరా ?

సాక్షి—ఒక్కతీర్మానము విషయమునతప్ప చాల వఱకు సరియగు గ్రంథమే ?

ప. ప్రా—తీర్మానము గూర్చిన మీవివరము సరికాదని మీరు తలతురా ?

సాక్షి—న్యూసైన్సును పురస్కరించుకొని వ్రాసిన తీర్మానముల విషయమునకు న్యూసైన్సుదే జవాబుదారీ. నేనందులకు పూచీపడజాలను. తీర్మానమునందలి న్యూసైన్సు పత్రికవాడిన మాటలును నావియునొకటికావు. కాని సంగతులొక్కటియే.

ప. ప్రా—మీరు సరఫరాచేయునపుడు తీర్మానములు సరిగానున్నట్లు తలచితిరా ?

సాక్షి—తీర్మానములు సరిగానుండెనని నానిశ్చయము కాదు.

మహమ్మదాలీగారు—(మేజిస్ట్రేటుతో) మీరు మొదటి జవాబును వ్రాసికొంటిరా ?

మేజిస్ట్రేటు—సాక్షి పూర్తిచేసినపిదప నేనువ్రాయుదును.

ప. ప్రా—మీవివరములు సరియని మీరు నమ్మితిరా? (ఆప్రశ్నకు సాక్షి వివరములు సరికాదని కొంతజవాబు

చెప్పినపిదప మేజిస్ట్రేటు దానిని వ్రాయకమునుపే పబ్లిక్‌ప్రాసిక్యూటరు మరల ప్రశ్నించెను.) మీరేమని నమ్మితిరి ?

సాక్షి—నేనటునిటుగూడ నమ్మలేదు. నాకటునిటుగూడనిశ్చయములేదు.

మహమ్మదాలీగారు—ప్లీడరుగారింకొక ప్రశ్నను వేసియుండిరి.

మేజిస్ట్రేటు—లేదు. ఆయన మొదటి ప్రశ్ననే మరలనడిగిరి.

మహమ్మదాలీగారు—మొదటి మాటలలోనేనా ?

మేజిస్ట్రేటు—అవును.

మహమ్మదాలీగారప్పుడు కూర్చుండిరి.

మహమద్‌షా సాక్ష్యము. (Ex. 45)

మహమద్‌షా s/o సయ్యద్‌మహబూబుషా సయ్యద్, దార్, పార్కార్ జిల్లాలకు పోలీసు సూపర్నెంటు, వయస్సు 43. తరువాతసాక్షి.

ప. ప్రా—విషయనిర్ణయ సభనుగూర్చి మహమ్మదాలీగారు చెప్పినసంగతులకు లుఖట్‌హుస్సేన్ వ్రాసినదానికి సరియగు తర్జుమాను మీరుతయారుచేసిరా ? (Ex. 12)

సాక్షి—అవును. దానిని దాఖలు చేయుచున్నాను. (Ex. 46.

(సాక్షికి (Ex. 12) సరిచూచుటకివ్వబడినది.)

ప. ప్రా—6 వ తీర్మానమును ప్రవేశపెట్టునపుడు మహమ్మదాలీగారు చెప్పిన సంగతులకు (Ex. 13) మీరుసరి

యగు తర్జుమాను తయారుచేసిరా ?

సాక్షి—అవును. దాఖలుచేయుచున్నాను. (Ex. 48)

ప. ప్రా—లుఖట్‌హుస్సేను వ్రాసిన నోట్సునుబట్టి యీతీర్మానమునుగూర్చి డాక్టరుకిచ్లూగా రొసంగిన యుపన్యాసము (Ex. 15) నకు కూడ మీరుసరియగు తర్జుమాను తయారుచేసిరా ?

సాక్షి—అవును. దానిని దాఖలు చేయుచున్నాను. (Ex. 49)

ప. ప్రా—లుఖట్ హుస్సేనునోట్సునుబట్టి 6 వ తీర్మానముమీద నిజక్ అహమ్మద్ గారిచ్చిన యుపన్యాసము (Ex. 16) నకు మీరు సరియగు తర్జుమా తయారుచేసిరా ?

సాక్షి—అవును. దానిని దాఖలు చేయుచున్నాను. (Ex. 50)

ప. ప్రా—లుఖట్ హుస్సేను నోట్సునుబట్టి 6 వ తీర్మానముపై మహమ్మదాలీగారిచ్చిన యంత్యోపన్యాసము (Ex. 17) నకు మీరుసరియగు తర్జుమాను తయారుచేసిరా ?

సాక్షి—అవును. దానిని దాఖలు చేయుచున్నాను (Ex 51.)

ప. ప్రా—సబ్ యినస్పెక్టరు షాక్ బహదూరు నోట్సునుబట్టి 6 వ తీర్మానముగూర్చి మహమ్మదాలీగారిచ్చిన ప్రారంభోపన్యాసమునకు (Ex. 19) మీరుసరియగు తర్జుమాను త

యారుచేసిరా ?

సాక్షి—అవును. దానిని దాఖలు చేయుచున్నాను. (Ex. 52)

ప. ప్రా—షాక్ బహదూరు నోట్సునుబట్టి హస్సేన్ అహమద్ గారి యుపన్యాసము (Ex. 20)నకు మీరు సరియగు తర్జుమాను తయారు చేసిరా ?

సాక్షి—అవును. దానిని దాఖలు చేయుచున్నాను. (Ex. 53)

ప. ప్రా—6 వతీర్మానమును గూర్చి డాక్టరు కిచ్లూగారిచ్చిన యుపన్యాసము (Ex. 21) నకు మీరుసరియగు తర్జుమాను తయారుచేసిరా ?

సాక్షి—అవును. దానిని దాఖలు చేయుచున్నాను. (Ex 54)

ప. ప్రా—షాక్ బహదూరు నోట్సునుబట్టి యీతీర్మానమునుగూర్చి మౌల్వీ నిజక్ అహమ్మదుగారిచ్చిన యుపన్యాసము (Ex. 22)నకు మీరుసరియగు తర్జుమాను తయారుచేసిరా ?

సాక్షి—అవును దానిని దాఖలు చేయుచున్నాను. (Ex, 55)

ప. ప్రా—ఇన్‌స్పెక్టరు కరంచందుగారి నోట్సుబట్టి నాసహ్రావద్ద సాయంకాలమున షౌకతాలీగా రిచ్చిన యుపన్యాసము (Ex. 27) నకు సరియగు తర్జుమా తయారుచేసిరా?

సాక్షి—అవును. దానిని దాఖలు చేయుచున్నాను (Ex. 56)

పబ్లిక్ ప్రాసిక్యూటరు సిరస్తాదారును సాక్షికి సరియగు తర్జుమాను చూపింపుమని చెప్పెను.

ప. ప్రా—యీ ప్రచురపత్రమునకు సరియగు తర్జుమాను మీరు తయారుచేసిరా ?

సాక్షి—అవును. దానిని దాఖలు చేయుచున్నాను. (Ex 57)

మహమ్మదాలీగారు సదరు తర్జుమాలకు నకళ్ళను కోరగా మేజస్ట్రీటు తాను సరఫరా చేయుదునని చెప్పెను.

నారాయణగణేశగారి సాక్ష్యము (Ex. 58)

తరువాతసాక్షి ఇన్స్పెక్టరు నారాయణగణేశ్ జోషీ, బ్రాహ్మణుడు, వయస్సు 38. పోలీసు సి. ఐ. డి. యిన్స్పెక్టరు పూనా.

ప. ప్రా—మీరు బెల్గామ్‌జిల్లా ఖిలాఫతు మహాసభ యందుంటిరా ?

సాక్షి—అవును. ఉంటిని.

ప. ప్రా—అది యెక్కడజరిగినది ?

సాక్షి—గోఖాల్ వద్ద.

ప. ప్రా—ఏ తేదీయందు ?

సాక్షి—1920 జూన్ 19 తేదీని.

ప. ప్రా—మహాసభలో నెన్ని తీర్మానములు ప్రవేశ పెట్టబడినవి ?

సాక్షి—ఒక్కటి మాత్రమే.

ప. ప్రా—ఆ తీర్మానము నెవరుపపాదించిరి?

సాక్షి—ఎవ్వరు నుపపాదింపలేదు.

ప. ప్రా—ఆ తీర్మానము సభికుల యెదుట చదువబడినదా ?

సాక్షి—అవును. చదువబడినది.

ప. ప్రా—దాని నెవరు చదివిరి ?

సాక్షి—మహమ్మదాలీగారు.

ప. ప్రా—ఏయే భాషలలోను ?

సాక్షి—ఉరుకలోను, యింగ్లీషులోను.

ప. ప్రా—మీరు సంక్షేపలిపి వ్రాయగలరా ?

సాక్షి—నేను మరాటీసంక్షేపలిపి వ్రాయగలను.

ప. ప్రా—మీరు తీర్మానమును వ్రాసికొంటిరా ?

సాక్షి—నేను మరాటీసంక్షేపలిపిలోను, ఇంగ్లీషువిస్తృత లిపిలోను వ్రాసియుంటిని.

ప. ప్రా—మహమ్మదాలీగారు ప్రారంభమున చెప్పిన సంగతులను మీరువ్రాసిరా ?

సాక్షి—అవును.

ప. ప్రా—ఏభాషలో ?

సాక్షి—మరాటీలోను, ఇంగ్లీషుమాట ఇంగ్లీషులోను

ప. ప్రా—మీరు సంక్షిప్తలిపిలో వ్రాసిన నోట్సుకు వ్రాతప్రతిని విస్తృతలిపిలో వ్రాసిరా ?

సాక్షి—అవును. వ్రాసితిని.

ప. ప్రా—మీరెప్పుడు దానినివ్రాసిరి ?

సాక్షి—సభజరిగినవెనుక నరగంటలో.

ప. ప్రా—దయ చేసి యావ్రాత ప్రతిని దాఖలు చేయండి.

సాక్షి—దానిని దాఖలు చేయుచున్నాను. (Ex. 59)

ప. ప్రా—మీరు (Ex. 59) కు యింగ్లీషున సరియగు తర్జుమాను తయారుచేసిరా ?

సాక్షి—అవును. దానిని దాఖలు చేయుచున్నాను. (Ex. 60.)

ప. ప్రా—మహమ్మదాలీగా రుపపాదించిన తీర్మానమును మీరువిస్తృతలిపిలోవ్రాసిరా ?

సాక్షి—అవును. దానిని దాఖలు చేయుచున్నాను. (Ex. 61.)

ప. ప్రా—మీరావిస్తృతలిపిలో వ్రాసినదెచ్చట వ్రాసిరి ?

సాక్షి—సంక్షేపలిపివ్రాసిన పుస్తకమునందే.

ప. ప్రా—ఈతీర్మానమును మొదట నెవరు బలపరచిరి.

సాక్షి—డాక్టరు కిచ్లూగారు.

ప. ప్రా—మహాసభలో రమారమి యెందరుసభ్యులుండిరి ?

సాక్షి—రమారమి 1500.

ప. ప్రా—వారెవరు ? హిందువులా, మహమ్మదీయులా?

సాక్షి—రమారమి సగముమంది హిందువులును, సగముమంది మహమ్మదీయులును.

డోలారామ్‌గారి సాక్ష్యము. (Ex.62)

తరువాత సాక్షి డోలారామ్ పనచంద్ నిర్వాణ్. మార్వాడీ. సి. ఐ. డి. సబ్ యినస్పెక్టరు. పూనా.

ప. ప్రా—1920 జూన్ 19 తేదీని గోఖాల్ వద్దజరిగిన బెల్గామ్ ఖిలాఫతు మహాసభయందు మీరుంటిరా ?

సాక్షి—అవును. ఉంటిని.

ప. ప్రా—సభలో నెన్నితీర్మానములు ప్రవేశపెట్టబడెను.

సాక్షి—ఒక్కటి మాత్రమే.

ప. ప్రా—తీర్మానమును సభికులకు చదివి వినిపించిరా?

సాక్షి—అవును.

ప. ప్రా—దానిని ఎవరు చదివిరి?

సాక్షి—మహమ్మదాలీగారు.

ప. ప్రా—మహమ్మదాలీ గారు దాని నేభాషలో చదివిరి?

సాక్షి—ఉరుదులోను, యింగ్లీషులోను.

ప. ప్రా—ఆతీర్మానమును మీరు వ్రాసిరా?

సాక్షి—అవును.

ప. ప్రా—మీకు సంక్షేపలిపి తెలియునా?

సాక్షి—అవును. నాకు మరాటీ సంక్షేపలిపి తెలియును.

ప. ప్రా—దానిని మీరేభాషలో వ్రాసిరి?

సాక్షి—మరాటీ సంక్షేపలిపిలో.

ప. ప్రా—మీరు వ్రాసిన సంక్షేపలిపికి సరియగు వ్రాతప్రతిని విస్తృతలిపిలో వ్రాసిరా?

సాక్షి—అవును. దానిని దాఖలు చేయుచున్నాను. (Ex. 63.)

ప. ప్రా—మీరు దానికిగూడ నాకాగితముమీద నే తర్జుమా వ్రాసిరా?

సాక్షి—అవును.

ప. ప్రా—మీతర్జుమాను దాఖలు చేయండి.

సాక్షి—దానిని దాఖలుచేసెను. (Ex. 64.)

ప. ప్రా—మహాసభలో నీతీర్మానము నెవరుపపాదించిరి?

సాక్షి—మహమ్మదాలీగారు.

ప. ప్రా—దాని నెవరు ముందుగా బలపరచిరి?

సాక్షి—డాక్టరు కిచ్లూగారు.

ప. ప్రా—రమారమి యెందరు హాజరైరి?

సాక్షి—రమారమి 1500

విఠల్ రామచంద్ గారి సాక్ష్యము. (Ex. 65.)

విఠల్ రామచంద్ మజుమ్‌గారు, బ్రాహ్మణుడు, వయస్సు 35. సి. ఐ. డి. సబ్ యిన్స్పెక్టరు, పూనా, 21 సాక్షి యొక్క వాఙ్మూలము.

ప. ప్రా—ముద్దాయిలలో నెవరయిన జూలై 17వ తేదీని పూనా వచ్చిరా?

సాక్షి—అవును. మహమ్మదాలీ, షౌకతాలీ, డాక్టరు కిచ్లూ గార్లు.

ప. ప్రా—ఆదినము వారేదయిన సభకు వెళ్ళిరా?

సాక్షి—అవును. గాంధీ మైదానమందు జరగినసభకు వారు వెళ్ళిరి. నేనును వెళ్ళితిని.

ప. ప్రా—మీరు సంక్షేపలిపి వ్రాయుదురా?

సాక్షి—అవును.

ప. ప్రా—ఏభాషలో?

సాక్షి—మరాటీలోను, యింగ్లీషులోను.

ప. ప్రా—షౌకతాలీగారిచ్చుట నేదైన నుపన్యాస మిచ్చిరా ?

సాక్షి—అవును.

ప. ప్రా—చిన్నదా, పెద్దదా?

సాక్షి—చిన్నది.

ప. ప్రా—ఎట్టికాలమందు ?

సాక్షి—సభ ముగియునప్పుడు.

ప. ప్రా—ఆయుపన్యాసమును మీరు సంక్షేపలిపిలో వ్రాసిరా ?

సాక్షి—అవును. వ్రాసితిని.

ప. ప్రా—ఏ భాషలో ?

సాక్షి—మరాటీ సంక్షేపలిపిలోను, ఇంగ్లీషుమాట లింగ్లీషులోను వ్రాసితిని.

ప. ప్రా—మీ సంక్షేపలిపిలో సరియగు వ్రాతప్రతి నింగ్లీషున విశ్రుతలిపిలో తయారు చేసిరా?

సాక్షి—అవును. సభముగిసిన యరగంటలో వ్రాసితిని.

ప. ప్రా—దానిని దాఖలు చేయుదురా ?

సాక్షి—దానిని దాఖలు చేసెను. (Ex. 66)

ప. ప్రా—మీనోట్సునకు సరియగు నింగ్లీషు తర్జుమాను కూడ తయారుచేసిరా ?

సాక్షి—అవును. (Ex. 67)

(మహమ్మదాలీగారు ఇంగ్లీషుతర్జుమాను చూడవలెనని కోరగా చూపించిరి.)

ప. ప్రా—మీరు సంక్షేపలిపి వ్రాసిన పుస్తకమునందే విశ్రుతలిపిలో వ్రాసినవికూడ నున్నవా ?

సాక్షి—అవును. ఉన్నవి.

ప. ప్రా—హైందవ పటాలములు పూనాయందుండెనా ?

సాక్షి—చాలగలవు.

ప. ప్రా—యీసభయందెందఱు సభ్యులుండిరి ?

సాక్షి—3, 4 వేలు ఉండిరి.

ప. ప్రా—మహమ్మదీయులు నూటికెందఱుండిరి ?

సాక్షి—సుమారు నూటికేబదిమంది.

ప. ప్రా—పటాలపుసిపాయి యెవ్వడైన నందుండుట మీరుకనిపెట్టితిరా?

సాక్షి—నేను చెప్పజాలను.

ప. ప్రా—మీరు వ్రాసిన యసలునోట్సు ఇక్కడ నున్నవా?

సాక్షి—అవును. ఉన్నవి.

ఇంకను యితరసాక్షి యెవ్వరైన నుండెనా? యని మో. ట్రాటు పబ్లిక్ ప్రాసిక్యూటరు నడుగ నాయన 9 తేదీసాయంత్ర

ఖిలాఫతు మహాసభకు వెళ్ళిన మోత్వానీగారను రిపోర్టరు ఒక్క సాక్షిమాత్రమే యున్నారనియు నాయనకు పొరబాటున జస్వానీగారను పేరున సమనుచేయబడెననియు చెప్పెను. మోత్వానీగారు సభకు వెళ్ళిరేమో యడుగవచ్చునాయనెను. మోత్వానీగారికి సమనునిచ్చిరి.

మేజిస్ట్రేటు—జూలై 9 వ తేదీని మీరు ఖిలాఫతు మహాసభకు వెళ్ళిరా?

సాక్షి—పగటి సమావేశమునకు మాత్రము.

మేజిస్ట్రేటు—మీరు సాయంకాల సమావేశమున నుంటిరా?

సాక్షి—లేను.

మేజిస్ట్రేటు—అయిన మీరు వెళ్ళవచ్చును.

మహమ్మదాలీగారు సాక్షుల వాఙ్మూలములకును, ముద్దాయీల యుపన్యాసములకును నకళ్ళనిమ్మని కోరగా మేజిస్ట్రేటు 26 వ తేదీని తయారయినవనియు, డబ్బుధాఖలుచేసిన నిత్తుమనియు చెప్పెను.

మహమ్మదాలీగారు—ముద్దాయీలు ఫీజు నేమియు నియ్యనక్కర లేదనుకొనెదను.

మేజిస్ట్రేటు—నాకు విచారముగా నున్నది.

మహమ్మదాలీగారు తమతాలూకు మనుష్యు నొకనితో డబ్బునిచ్చి నకళ్ళు తీసికొమ్మని చెప్పెను.

మౌలానా అబ్దుల్ బారీ, అబ్దుల్ కలాం అజద్‌గార్లతో సలహానుచేయుటను గూర్చియు, న్యాయశాస్త్రవిషయమున ఖాలిక్ ఆజ్‌జమాల్, జహాక్ అహమద్‌గార్లతో సలహాను చేయుటనుగూర్చియు తాము జిల్లామేజిస్ట్రేటుపేర వ్రాసినదానికి జవాబు రాలేదనియు విచారణచేయు మేజిస్ట్రేటే యందులకు తగునేర్పాటును చేయవలెనని తమకు తోచుచున్నదనియు మహమ్మదాలీగారు నుడివిరి.

మేజిస్ట్రేటు—మీన్యాయశాస్త్రసలహాదారులెవ్వరైన కోర్టునకువచ్చి యిక్కడమీతో సలహా చేయవచ్చును. నాకేమియు నభ్యంతరములేదు. కోర్టుమూసియున్న కాలమునందు నాకధికారములేదు.

మహమ్మదాలీగారు:—కేసువిచారణ జరుగుచున్న ప్రసు కోర్టుగలకాలమునందు మేము సలహాచేయజాలము. ఎట్లైనను జిల్లా మేజిస్ట్రేటువద్దనుండి జవాబు రాలేదనియు, నందుచేమాకు మీరు దాఖలుచేయవలసిన వ్రాతమూలములందు మహమ్మదీయమత సిద్ధాంతములను స్పష్టపరుప గోరుటకు మాకభ్యంతరముగా నుండుననియు తమరువ్రాయించినచో బాగుగనుండును. అట్లుచేయుట తగదని మీరునిశ్చయముగా సూచింపవచ్చును.

మేజిస్ట్రేటు—నేను జెయిలుపద్ధతి గూర్చి జోక్యము కల్గించుకొనజాలనందులకు విచారించుచున్నాను.

మధ్యాహ్నము గం 2-10లకు కోర్టుచాలించిమరునాటికి.

కేసు వాయిదా వేసిరి. ముద్దాయిలను మూయబడిన ఖైదీలపెట్టెలోనుంచి ముందుహైందవ సైనికులతో నిండినమోటారు బండితోను, వెనుకబ్రిటీషు సైనికులతో నిండిన 2 మోటారుబండ్లతోను. "అల్లాహోహో అక్బర్" "వందేమాతరం" అనుసినాదములు మిన్నుముట్టునట్లు చెలరేగుచుండ గొనిపోయిరి.

మూడవనాటివిచారణ.

1921 సం॥రం. సెప్టెంబరు 28 వ తేదీ బుధవారము, కరాచీ. సెప్టెంబరు 28వ తేదీ బుధవారం ఉదయం గం 11 లకు ఖాలిక్ డినాహాలులో టాలతీగారియెదుట ఆలీసోదరప్రభృతుల కేసుతిరిగి విచారణ ప్రారంభమయ్యెను. హాలు వెలుపలనున్న జనులగుంపులును కాపలాకొఱకు నియమింపబడిన సైనికదళమును తొలిదినముకంటె తగ్గియుండెను. గ11-5 లకు నాయకులు హాలులోనికివచ్చిరి. సభికులువారిని యథాప్రకారముగౌరవించుటకునిలుచుండిరి. చాలమంది సింధుకళాశాలా విద్యార్థులకు కలెక్టరనుమతినొసంగుటచేతను, ద్వారమునొద్ద సరియగు తనిఖీ లేకపోవుటచేతను, మామూలుకన్న హాలునందు జనసమ్మర్దమెక్కుడుగానుండెను. జిల్లామేజిస్ట్రేటును, కలెక్టరునగు డబ్లియు, డబ్లియు స్మార్టుగారుకూడనుండిరి.

అబ్దుల్ కరీంసాక్ష్యము.(Ex. 69.)

మూడవదినమున మొదటిసాక్షి. అబ్దుల్ కరీం సయ్యదు, వయస్సు 36. మద్రాస్. సి. ఐ. డి.

ప. ప్రా—మహమ్మదాలీగారిని అరెస్టు చేసినప్పుడు మీరు మద్రాసు డి. ఐ. జి. తోనుంటిరా ?

సాక్షి—అవును. ఉంటిని.

ప. ప్రా—అది యెక్కడజరిగెను ?

సాక్షి—వాల్తేరునందు సరిగాస్టేషనువెలుపల మహమ్మదాలీగారు ఉపన్యాసమియ్యబోవునప్పుడు అరెస్టుచేసితిమి.

ప. ప్రా—అది యే తేదీని జరిగెను ?

సాక్షి—ఈనెల 14 వ తేదీని.

ప. ప్రా—మహమ్మదాలీగారి అరెస్టుఅయినపిదప నేమి జరిగెను ?

సాక్షి—తత్క్షణమే యాయన రైలుస్టేషనులోనున్న జిల్లామేజస్ట్రేటునొద్దకుగొనిపోబడిరి. ఆయనజైలునకుపంపించెను

ప. ప్రా—మహమ్మదాలీగారి సామగ్రి యేమయ్యెను?

సాక్షి—మహమ్మదాలీగారు జెయిలునకు వెళ్లక. పూర్వమే తననౌకరుచేత తన సామగ్రిని జెయిలునకు పంపుమని చెప్పెను.

ప. ప్రా—మహమ్మదాలీగారి నౌకరెచ్చటనుండెను.

సాక్షి—రైలుపెట్టెలో నుండెను.

ప. ప్రా—ఆయన సామగ్రి ?

సాక్షి—సామగ్రియు నచ్చటనే వాని జాగ్రతలో నుండెను.

ప. ప్రా—అది యేరైలుపెట్టె ?

సాక్షి—మహాత్మగాంధి, అబ్దుల్ కలాంఅజద్, మహమ్మదాలీగార్లు ఎక్కి అక్కడకువచ్చిన మెయిలుపెట్టె.

ప. ప్రా—అప్పుడురైలెక్కడ నున్నది ?

సాక్షి—ప్లాట్ ఫారముమీద (రైలుస్టేషనులో నిల్చు చోట) రమారమి అరగంటయుండెను.

ప. ప్రా—(కోర్టువారితో) రైలుఅక్కడ మామూలుగ అరగంటసేపు ఆగును.

(సాక్షితో) నౌకరుసామాను తీసెనా ?

సాక్షి—నౌకరుసామగ్రిని తీసికొనివచ్చి జిల్లామేజిస్ట్రేటును, డి. ఐ. జి. యును, నేనును నిలుచున్నచోట పెట్టెను.

ప. ప్రా—ఆచోటెక్కడ ?

సాక్షి—రైల్వేపోలీసుస్టేషను.

ప. ప్రా—ఎక్కడ ?

సాక్షి—వాల్తేరు రైలుస్టేషనుహద్దులో.

ప. ప్రా—నౌకరు సామాను అక్కడకు తెచ్చినతర్వాత నేమిజరిగెను ?

సాక్షి—మహమ్మదాలీగారిసామాను పెట్టెలోనున్న కాగితములన్నిటిని చూపించుమని నౌకరునడిగిరి.

ప. ప్రా—నౌకరువానిని చూపించెనా ?

సాక్షి—అతడన్ని కాగితములనుచూపించెను.

ప. ప్రా—అందలి కొన్ని కాగితములను మీరుజిల్లామేజిస్ట్రేటుగారికి కనబరచిరా ?

సాక్షి—నేను ఆయనకు చాలాకాగితములను చూపించితిని. అందు గతజూన్ నెలలోగోకాల్ వద్ద తీర్మానింపబడిన రెండు తీర్మానములు నుండెను. రెండును వ్రాతప్రతులే. ఒకటి యింగ్లీషులోను రెండవది ఉరుదూలోను నుండెను.

ప. ప్రా—కాగితములను పరీక్షించినపిదపనేమిజరిగెను?

సాక్షి—నౌకరును తిరుగ కాగితములు పెట్టెలోపెట్టుమంటిని. అతడు జెయిలులోనికి మహమ్మదాలీగారున్న చోటికి వానిని తీసుకొనిపోయెను.

ప. ప్రా—జెయిలు సూపర్నెంటుగారికి ఆకాగితములను గూర్చి యేమైననిబంధనలనిచ్చిరా ?

సాక్షి—జిల్లామేజిస్ట్రేటుగారు తాముతిరుగ వుత్తరువులను పంపువరకు కాగితములనన్నిటిని జెయిలు సూపర్నెంటుగారిని ఆపుచేయుమని చెప్పిరి.

ప. ప్రా—ఆకాగితములకు సీలువేయుటను గూర్చి జెయిలు సూపర్నెంటుగారితో నేమైనచెప్పిరా ?

సాక్షి—మహమ్మదాలీగారి యెదుటనే ఆకాగితములన్నిటికి సీలువేయుమని చెప్పిరి.

ప. ప్రా—దాని జాబితానుకూడ తయారుచేయుమని ఆయనతో చెప్పిరా ?

సాక్షి—కాగితములన్నిటి జాబితాను తయారుచేయుమని చెప్పిరి.

ప. ప్రా—అకాగితముల నెవ్వరికైనబంపుమని జెయిలు సూపర్నెంటుగారితో చెప్పిరా ?

సాక్షి—కరాచీ జిల్లామేజిస్ట్రేటుగారియొద్దకు పంపుమని చెప్పిరి.

ప. ప్రా—(కోర్టువారితో) జిల్లామేజస్ట్రేటు వారివద్ద నుండి మీకువచ్చిన కాగితములు సీలువేసియున్న వనుకొనుచున్నాను. అవి కరాచీ జిల్లామేజిస్ట్రేటువారికి చూపవలసియున్నది. ఆయనను మొదటవిచారణ చేయవలసియున్నది. నేను యితనిని జిల్లామేజస్ట్రేటుగారి సాక్ష్యమైనపిదప మరలప్రశ్నించెదను.

జిల్లామేజస్ట్రేటు సాక్ష్యము. (Ex. 69)

డబ్లియు, డబ్లియు, స్మార్టు. వయస్సు 45. జిల్లామేజిస్ట్రేటు, కరాచీ, తరువాత సాక్షి.

ప. ప్రా—వాత్తేరు జెయిలుసూపర్నెంటు నొద్దనుండి మీకుకొన్ని కాగితములు వచ్చెనా ?

సాక్షి—జెయిలు సూపర్నెంటునొద్దనుండి కాగితములున్న సంచియొకటి నాకుచేరెను. మహమ్మదాలీని అరెస్టుచేసినవారంటు తిరిగితీసికొనివచ్చిన పోలీసుజవాను తీసికొనివచ్చెను. దానికి జెయిలులో సీలువేసినట్లాతడు నాతోచెప్పెను.

ప. ప్రా—ఎక్కడ సీలువేయబడినది ?

సాక్షి—మద్రాసులో—వాత్తేరునందని నాకు జ్ఞాపకము.

ప. ప్రా—సీళ్ళుసరిగానున్నవా ?

సాక్షి—అవును. అవి యిప్పటికినున్నవి. సంచియున్నది. దానిప్రక్కలు కోసియున్నందున శీళ్ళుసరిగానున్నట్లు కనబడుచున్నది. (Ex. 70)

ప. ప్రా—మీరా కాగితములనేమిచేసిరి ?

సాక్షి—సంచినాయెదుట తెరపించితిని. కాగితములను వెలికిదీసి మహమ్మదాలీగారి సంతకముతో మద్రాసునుండి వచ్చిన జాబితాతో తహవేలుచూచితిని.

ప. ప్రా—1 ముద్దాయీ కాగితములను గూర్చియేమైన చెప్పెనా ?

సాక్షి—ఆయనను నావద్దకు తీసికొనివచ్చినపుడు కొన్ని కాగితములను ఆయన భార్యయొద్దకు పంపుమనిచెప్పెను. నేను జాగ్రితచేసిన సంతకము తనదేయనియు, ఆకాగితములు తనవేయనియు నొప్పుకొనెను.

ప. ప్రా—అకాగితములను మీరేమిచేసిరి ?

సాక్షి—నేను సంచిని తెరచితిని. 1 ముద్దాయీ యిచ్చిన చిరునామాకు మహమ్మదాలీగారి భార్యకు కొన్ని కాగితములను పంపితిని. ఆజాబితాను మేజిస్ట్రేటుగారికిచ్చితిని. సిమ్లా

సి. ఐ. డి. వారికి పంపిన కాగితములకు మఱియొక జాబితాను తయారుచేసితిని. ఈకోర్టువారు కోరగా నేను స్వయముగా నిచ్చిన కాగితములకు మూడవ జాబితాను తయారుచేసితిని.

ప. ప్రా—మీరు మేజస్ట్రేటుగారికిచ్చిన కాగితములు సీలుసంచిలో నుండెనా? సీలులేని సంచిలోనుండెనా?

సాక్షి—సీలుగలసంచిలో.

(సాక్షికి సంచిచూపించిరి. ఆసంచియే యనియు, ఆవ్రాత తనదే యనియు నొప్పుకొనెను.)

ప. ప్రా—దయచేసి కవరును నిదర్శనముకొఱకు దాఖలుచేయండి. అందలి కాగితములు సరిగానున్న వేమో చూడండి.

సాక్షి—అవును. అవియే. (Ex.71)

ప. ప్రా—కవరులోనున్న కాగితములన్నియు నింతేనా?

సాక్షి—అవును. ఇక్కడనున్న జాబితా ప్రకారము గూడ నంతే.

ప. ప్రా—ఈకాగితములలో బెల్గాం తీర్మానమునకు ఇంగ్లీషుతరుమా యున్నదా?

సాక్షి—అవును. ఉరుదు తర్జుమా దానికంటింపబడిన మరియొక పుటమీదనున్నది.

ప. ప్రా—(కోర్టువారితో) ఆరెండు కాగితములను వేరుగ దాఖలు చేసికొనవలెను. (Ex. 72, 73.)

ప. ప్రా—మహమ్మదాలీగారు సంతకముచేసిన జాబితా

మీయొద్దనుండెనా?

సాక్షి—నాకందినట్టియు, మహమ్మదాలీగారు సంతకము చేసినట్టియు జాబితాయిదే. దానిని దాఖలుచేయుచున్నాను. (Ex. 74.)

23 వ సాక్షియగు ఇన్స్పెక్టరు అబ్దుల్ కరీం తిరుగ లోనికి పిలువబడెను.

ప. ప్రా—(కోర్టువారితో) జిల్లా మేజస్ట్రేటుగారు దాఖలుచేసినతీర్మానముయొక్క రెండునకళ్ళను సాక్షికిచూపింతురా?

(సాక్షితో) మీరిప్పుడు చెప్పిన వాఙ్మూలములో మహమ్మదాలీగారి సౌకరు చూపించిన కాగితములలో బెల్గాం మహాసభలో తీర్మానింపబడిన తీర్మానముయొక్క రెండువ్రాత నకళ్ళుండెనని చెప్పిరి. అవియీరెండు నకళ్ళేనా?

సాక్షి—అవును. పెట్టెలోనుండి మహమ్మదాలీగారి సౌకరుతీసి చూపించిన గోకాల్ తీర్మానముయొక్క నకళ్ళకాగితములివియే.

హరిరాం పెర్వారాంగారి సాక్ష్యము (Ex 75)

హరిరాం, పెర్వారాం, పర్దానసీ వయస్సు 21. "న్యూ టైమ్సు" పత్రికావిలేఖకుడు తరువాత సాక్షి.

ప. ప్రా—జూలై 9 వ తేదీ సాయంత్రం ఖిలాఫతు మహాసభలో చెప్పిన సంగతులు మీరు వింటిరా?

సాక్షి—అవును. వింటిని.

ప. ప్రా—సభలోచెప్పినసంగతులను మీరువ్రాసిరా?

సాక్షి—అవును. వ్రాసితిని.

ప. ప్రా—మీరువ్రాసిన సమాచారమును సంపాదకులగు జెస్వానీగారికిచ్చిరా?

సాక్షి—అవును. ఇచ్చితిని.

ప. ప్రా—మీరాసమాచారములను సంక్షేపలిపిలో వ్రాసిరా? లేక విశ్రుతలిపిలోవ్రాసిరా?

సాక్షి—నేను దానినింగ్లీషు విశ్రుత లిపిలోవ్రాసితిని.

ప. ప్రా—మీ నోట్సు సరియైనవని మీకు నమ్మకముగలదా?

సాక్షి—నాకు ఉరుదూ బాగుగా తెలియనందున అంత సరిగా నుండవు.

ప. ప్రా—మీశక్తివంచనే లేకుండ ఉరుదూకు సరియగు నోట్సువ్రాసిరా?

సాక్షి—నాకు తెలిసినంతవరకు.

ప. ప్రా—మీస్వభాష యేది?

సాక్షి—సింధి.

ప. ప్రా—మీసింధినోట్సు సరిగానుండెనా?

సాక్షి—సింధిలో నొక్క యుపన్యాసము మాత్రమే జరిగెను. నేనుదానికి పూర్తియగునోట్సు వ్రాయలేదు. సారాంశముమాత్రము 2, 3 పంక్తులలో వ్రాసితిని.

ప. ప్రా—అవి సరిగా నుండెనా?

సాక్షి—నేను వ్రాసినంతవఱకు.

ప. ప్రా—సింధిలోనికి తర్జుమాచేసిన తీర్మానము మీకు సరిగా నర్థమైనదా?

సాక్షి—అయినది.

ప. ప్రా—తీర్మానముయొక్క సింధీతర్జుమాను మీరు సరిగా వ్రాసిరా?

సాక్షి—అసలు తీర్మానములు ఉరుదులోనున్నవి. నేను ఉరుదునోట్సునుబట్టి సమాచారము వ్రాసితిని. నానోట్సును తీర్మానములయొక్క సింధీతర్జుమాతో తహావేలు వేయలేదు.

ప. ప్రా—మీకు ఇంగ్లీషు అర్థమగునా?

సాక్షి—అగును.

ప. ప్రా—ఇంగ్లీషులోనిచ్చిన యుపన్యాసమునకు సరియగు నోట్సు వ్రాసిరా?

సాక్షి—నేను సంగ్రహమే వ్రాసితిని.

ప. ప్రా—మీరు సరియగు సంగ్రహమును వ్రాసిరా?

సాక్షి—అవును.

ప. ప్రా—మీనోట్సును జెస్వానీగారికీయక పూర్వము సరిచూచిరా?

సాక్షి—వాక్యములు మాత్రము సరిచూచుటకు నేను నోట్సుచదివితిని.

నారిమన్ హార్మస్‌జీగారి సాక్ష్యము. (Ex. 76)

నారిమన్ హార్మస్‌జీ దామిర్రి, పార్సి, కరాచీ డిప్యూటీ జెయిలరు తరువాత సాక్షి—

ప. ప్రా—మహమ్మదాలీగారిని జెయిలులోనొక ప్రత్యేకపు గదియందుంచిరా?

సాక్షి—అవును.

ప. ప్రా—మహమ్మదాలీగారు జిల్లామేజస్ట్రేటున కేమైన నుత్తరములను వ్రాసిరా?

సాక్షి—అవునండీ.

ప. ప్రా—ఈ ఉత్తరములు మీయెదుటనే వ్రాయబడెనా?

సాక్షి—అవును.

ప. ప్రా—అవి జిల్లామేజస్ట్రేటువద్దనుండి మీకుచేరెనా? అవియిక్కడనున్నవా?

సాక్షి—తనముందట మహమ్మదాలీగారు జిల్లామేజస్ట్రేటునకు వ్రాసినయుత్తరములను కోర్టువారికిచ్చెను. రెండు ఉత్తరము లింగ్లీషునను ఒకటి ఉరుదూలోను ఉన్నవి.

ప్రాసిక్యూటరు సాక్షికి మరియొక ఉత్తరమును చూపించి అది తనయెదుట వ్రాసినదేనా యని ప్రశ్నించిరి.

ప. ప్రా—(కోర్టువారితో) ఈఇంగ్లీషుఉత్తరములు రెండును ఈఉరుదూ ఉత్తరమును మహమ్మదాలీగారు జిల్లా మేజి

స్ట్రేటుగారికి వ్రాసినవి నిదర్శనముకొరకు దాఖలు చేసుకోవలెను. (Ex 78, 79, 80.)

మేజిస్ట్రేటు—(సాక్షితో) ఆ ఉరుదు ఉత్తరము మీయెదుట వ్రాసినదేనా?

సాక్షి—అవును.

ప. ప్రా—ఈ రెండు తంతివార్తలును మీయెదుటనే వ్రాయబడెనా?

(సాక్షికి చూపబడెను)

సాక్షి—అవును.

ప. ప్రా—ఈతంతివార్తల నకళ్ళు పంపబడెనా?

సాక్షి—అవును.

ప. ప్రా—మీరీకాగితములపై దస్కతు చేసిరా?

సాక్షి—అవును. చేసితిని.

మహమ్మదాలీగారు తమతల్లిపేర ఉరుదూలో వ్రాసిన ఉత్తరమును చూడగోరిరి. (చూపబడెను.)

మహమ్మదాలీగారు—ఈ ఉత్తరము మాతల్లిగారిపేర వ్రాయబడినది. కాని జిల్లా మేజస్ట్రేటు పేరగాదు. ఆయనయే నాతల్లియని నేనంగీకరింపను. దీని నకలు మాఅమ్మగారికి పంపిరా?

మే స్రే—మీరు సాక్షినడుగవచ్చును.

ప. ప్రా—మరికొందఱు సాక్షులుగలరు. కాని ప్రస్తుత సందర్భమున వారి అవసరము లేదు.

మహమ్మదాలీగారు—ఈదినము నిదర్శనము కొఱకు దాఖలుచేయబడిన కాగితములకు నకళ్ళు నాకుకావలెను.

మేజిస్ట్రేటు—చూడవలెనన్న మీరిప్పుడు వానిని చూడవచ్చును. నకళ్ళు తయారైనపిదప మీకుదొఱకును.

మహమ్మదాలీగారు—గోకాల్ తీర్మానమును నేను చూడవలెను. మిగత నకళ్ళు తయారు కావచ్చును.

మేజిస్ట్రేటు—మహమ్మదాలీగారూ, ఈ విచారణను గూర్చి మీరేమైన చెప్పెదరా? స్టేటుమెంటు నిత్తురా?

మహమ్మదాలీగారు—నేను చెప్పవలసియున్నది. కాని ప్రభుత్వన్యాయవాది యేమియుచెప్పడా?

మేజిస్ట్రేటు—వాదమే (arguments) తరువాయి. ఇప్పుడుపుచ్చుకొన్న సాక్ష్యములనుగూర్చి మీరేమైన చెప్పదలచిన నేను వ్రాయదలచితిని.

మౌలానా మహమ్మదాలీగారి స్టేటుమెంటు.

మౌలానా మహమ్మదాలీగారప్పుడు తమవద్దనున్న వివరములనుబట్టి యీదిగువ వాగ్రూపకమగు స్టేటుమెంటు కోర్టువారికి యిచ్చిరి.

అసహాయవాదినగుటచే నేనీ కోర్టువారియెదుట జరగిన విచారణయందు దినదినమును వ్యక్తమైనతీరున విచారణ గ్రంథమును గ్రహించుటకు చేయుప్రయత్నముదక్క యేజోక్యమును

కలుగజేసికొనలేను. నల్లేరుమీద బండివలె చొరబారు నెట్టి సాక్ష్యము లిచ్చినను అవిసంగతములా, అంగీకారయోగ్యములా యని సూచించుటకైనను ప్రయత్నించకయే మీస్వాంతసాక్ష్య శతఘ్నివిధానము ననుసరించి పోవుటకు నేనూరకుంటిని. నేను విచారణ మధ్యసాక్షుల నెట్టి సవాళ్ళను వేయలేను. తమకు సంతృప్తికరములగు జవాబులు రానిపట్లను నాస్థానే మిత్రుఁడగు ప్రభుత్వన్యాయవాదియే యాబాధ్యతను నెఱవేర్చుట కనుమతించితిని. ఈప్రభుత్వముతో మేమసహాయవాదులమగుటచే మమ్ము కోర్టునకు రప్పించినప్పు డీవిచారణయందైనను మేము కలుగఁజేసికొన నేర్పరచుకొన్నది—జరగిన సమాచారమును తెలియఁజేయు స్టేటుమెంటు మాత్రము దాఖలుచేయుటయే. అదియైనను జరగిన సమాచారమును సరిగా నెఱుఁగక సందేహ పడువారికి స్పష్టపఱచుటకుఁగాని మేమునిర్దోషులమనిపించుకొనుటకుఁగాదు. ప్రస్తుత విచారణకు సంబంధించినంతవఱకు, నేనీస్టేటుమెంటుఁగూడ నిచ్చుట యనావశ్యకమే యైనను చాలమట్టుకు ప్రత్యక్షమగు సంగతినే రుజువుచేయుటకు కొని తెచ్చిన అనేకమంది యనవసరమగు సాక్షుల ద్రవిడ ప్రాణాయామమును తగ్గించుటకును, వారు దానిని (విచారణను) నామరూపములు లేకుండఁ జేయుదురనియు దీనినిచ్చుచున్నాను. నేను నాసోదరునితోడను, ఇతరులతోడను, కరాచీవచ్చితిని. నేనింకను ఇరువదిమందితో గలసి నిశ్చయముగా కన్యాశాలయందే బస

చేసితిని. నేనచ్చట నున్నప్పుడు వేలకొలది జనులు వచ్చుచు
బోవుచుండెడివారు. చాలమట్టుకు పగలే వచ్చెడివారు. ఒక్కొ
క్కప్పుడు నాకును నాసోదరునికిని అసౌకర్యమైనను రాత్రిం
దును వచ్చెడివారు. కాని యిప్పుడు నేనున్న శాంత్యాశ్రమము
నకు బోవసంసిద్ధుఁడగువాఁడట్టివి సరకు చేయరాదు. అదికారా
గృహముకాదు, గావున నేను కన్యాశాలనుండి వెలుపలికి వెళ్ళి
తిరిగి వచ్చుచుండెడి వాడనని ఘంటాపదముగా నొప్పుకొనుచు
న్నాను. కొన్ని సమయములందు నాసోదరునితోను తఱచుగా
నాతఁడు లేకయును, మఱియొకప్పుడు తన స్థానికవ్యవహారము
లను, రాష్ట్రీయవ్యవహారములను పరిష్కరించు పనిలో మగ్ను
డైయుండు నామిత్రుఁడగు డాక్టరు కిచ్లూతోను వెళ్లెడి
వాడను. కాని పాపము వెట్టిసాక్షి యొకఁడసత్యముగా చెప్పిన
ట్లు నేను రాత్రి గం1_30లకెన్నఁడును తిరిగి రాలేదని చెప్పు
చున్నాను. బహుశః అతనిబీటు రాత్రి గం 12లకు ప్రారంభము
కావచ్చును. దాసిరుజువు కొఱకతడేదేని చూపవలదా? అట్టి
చల్లని వేళ నేను నాసోదరునితోకూడి కుట్రచేయుట తటస్థించెను.
కేవలము కుట్రచేయుచుంటిమి. అతడు బుస్సున శ్వాసించుచు
నిద్రించుచుండ నేనును తప్పక అదియే చేయుచుంటిని.
మేము చేసినదా కుట్రయేగాని ఇం. పీ. కో సె120బి, ప్రకార
ము మేము ఒప్పుకొనవలసిన కుట్రకాదు. మే మేకుట్రజరిగిం
చినను పట్టపగలు చేయుటయే మామూలు. కరాచీలో జరిగిన

ఖిలాపతు మహాసభకు నేనధ్యక్షుఁడనుగానుంటిననియు
బెల్గాంజిల్లాలో గోకాల్ మహాసభయందు చేసినట్లే బ్రిటిషు
ప్రభుత్వమువారంగోరా ప్రభుత్వమువారిపై తిరిగి యుద్ధసన్న
ద్ధులగుటనుగూర్చి తీర్మానమునకు చిత్తును నేనే వ్రాసితిననియు
నొప్పుకొనుచున్నాను. నేనాతీర్మానమును సభలో చదివితినని
యంగీకరించుచున్నాను. నేనుదాని నుపపాదింపఁగోరిన నాకు
పూజ్యుడగు గురువు మౌలానాహస్రత్ అహమద్ సాహెబ్,
ముహాజక్ మదాని—అనగా ప్రవక్త (ఆయనకు శాంతి
యును భగవదాశీర్వాదమును కల్గుగాక) కడపటి యాశ్రమము
నకు వలసపోయినవారు వారి నిక్కడ నాకారాగృహసహచరు
లుగనుండ జూచుటకు కుతూహలమగుచున్నది. ఆతీర్మానవిష
యమగు గ్రంథమును ముగింపక పూర్వము నేను జ్ఞాపకముం
చుకొనవలసిన సంగతులు కొన్ని చెప్పితిని. నిశ్చయముగనది పవి
త్రమగు నొడంబడిక యగుటచే నాతీర్మానమును బలపరచు
వారి నందఱను నిలుచుండుమనికోరితిని. కాని అనేకమంది
సాక్షు లసత్యముగా చెప్పినట్లే యొక్క తీర్మానమును మాత్రమే
నిలుచుండి బలపరచలేదు. అథమము మఱిరెండు తీర్మానము
లైన నీతీరున నామోదింపఁబడి యానాటి పత్రికలలో ప్రచు
రింపబడెను. ఈపనిలేని యబద్ధము నీదేశమందు ప్రభుత్వము
వారు జరుపుచర్యల యనుల్లంఘనీయ సాంప్రదాయ సిద్ధమునకే
గానిచో నెందులకు చెప్పిరో నేనూహింప జాలను. ఆతీర్మాన

మును గోకాల్‌నందు చేయబడిన యిట్టితీర్మానముయొక్క తా త్పర్యమును ప్రభుత్వమువారుద్దేశ పూర్వకముగ నర్థముచేసికొ నజాలనందున గానిచో నాతీర్మానమందలి సైన్యమునుగూర్చిన భాగమునకు లేనిప్రాముఖ్యతనిచ్చి మాఅరెస్టునుగూర్చి వైస్రా యిగారి నోటనుండి వచ్చినమాటను మాయచేయుటకు తగిన కారణమును చూపించుటయే ప్రభుత్వోద్దేశము కావలెను. కాని దానిసంగతి దానిదే. హిందూదేశమునం దిస్లాము తన ధర్మమును తాను నిల్పుకొనుటకు చేయు సకలప్రయత్నములను బహిరంగముగ నొక్కసారి కాలుద్రవ్విచాటెదనని సంతోషిం చుటతప్ప నాకేసంబంధమును లేదు.

ఇస్లాముమతము కొఱకు పోరాడువారికిని, ఖిలాఫతునా కును తమశక్తికొలది నెన్నివిధముల నాశముగూర్ప గలరో, యెంతచక్కని మార్గమున నితరులచేత నాశముచేయింపగలరో అన్నివిధములను చేసిన బ్రిటీషు ప్రభుత్వమువారి కిప్పుడు తిరిగి వారిపై (ఇస్లామీయులపై) యుద్ధసన్నద్ధులగుట యనున దత్యల్ప విషయమని గోకాల్, కరాచీసభలనాటి కందఱకును స్పష్టముగ దెలియును ప్రభుత్వమునకు హెచ్చరిక తర్వాత హెచ్చరిక నిచ్చిన హిందుదేశపు ముసల్మానులు శాంతముఁ గోల్పోవుచు న్నారు. తమ మతసిద్ధాంతములను గౌరవించుమనియు, ఖిలాఫ తును కాపాడుమనియు ప్రభుత్వమును బలవంతముచేయు మా మహమ్మదీయ మతానుసారులును మాకంటె నుగ్రులు కాక

పోయినను పట్టుదలగలవారును కావించు వ్యర్థప్రయత్నముల వలన హిందూదేశమందలి శాంతికి భంగము కలుగునని మేము భయపడితిమి. మేము దైవమునెడలను, మనుజునెడలను నెఱప వలసిన ధర్మము గుర్తెరిగి యుద్రేక పూరితులగు మహమ్మదీ యుల చంచలభావముల నుపయోగకరమగు మార్గమునకు మరల్చితిమి.

మేజస్ట్రేటు — నేను వ్రాయసంసిద్ధుఁడనే కాని మీరు కేసుకు సంబంధించిన స్టేటుమెంటు మాత్రమే యీయవలెను. కేసు ముగిసినపిదప నేనువ్రాయనవసరములేనిదే యుపన్యాస మైన నిచ్చుటకు మీ కధికారము కలదు.

మహమ్మదాలీగారు — మిమ్ములను చాలసేపు బాధింప దలచుకొనలేదు. మీయెదుటి సాక్ష్యమునకు సంబంధించిన స్టేటుమెంటును మాత్రమే యిచ్చుచున్నాను. నేనుపన్యాసము నిచ్చిన నిత్తును లేకున్న లేదు.

మేము రెండిటిఁగూర్చి ప్రభుత్వమును హెచ్చరించితిమి. 1 అఖిలభారత మహాసభవారి యనుమతిపైన శాసన తిరస్కా రముచేయుదుమనియు 2 రాబోవు డిసెంబరునెలలో జరుగ నున్న అఖిల భారత మహాసభా సమావేశమున భారతదేశ విమోచనమును ప్రకటించి భారతప్రజాపరిపాలనమును హిం దూదేశమున స్థాపింపనుంటిమనియు దెల్పితిమి. శేషించిన యిస్లాముయొక్క ఐహికప్రభుత్వముమీద బ్రిటీషు ప్రభుత్వము

వారు ప్రత్యక్షముగాగాని రహస్యముగగాని స్వయముగాగాని గ్రీకులద్వారాగాని శత్రుపక్షము వహించి యుద్ధసన్నద్ధులగుచు లేని యీ రెండును జరుగకమానవు.

దూరమందు కన్పించుచున్న భారతప్రజాప్రభుత్వ మును గూర్చి హిందూదేశమందలి ప్రతి వార్తాపత్రికయును సహాయవాదియైనను, అసహాయవాదియైనను చర్చించుచునే యున్నది. కాని రెండుతీర్మానములయందును సందర్భవశమున మాత్రము వ్రాయబడిన హైందవస్వాతంత్ర్య సమస్య నెవ రయినను బహిరంగముగా చర్చించిరేమో నేనెఱుగను. ఇంతకు ననేక నెలలక్రిందటనే మిగులపేరెన్నికగన్న యైదువందలమంది హిందూదేశమందలి ముసల్మాను ఉలేమాలు సహాయనిరాకరణమును గూర్చి స్పష్టమగునట్టియు, అర్థసంశయము లేనట్టియు మతప్రకటన నొకటి చేసిరి. అందు శాసనసభా సభ్యత్వ సమస్యను గూర్చియు, న్యాయవాదుల వృత్తినిగూర్చియు, దొరతనమువారి పాఠశాలలందును వారిసహాయము నొందు పాఠశాలలందును గఱపు విద్యనుగూర్చియు, బిరుదులను, గౌరవపదవులనుగూర్చియు, ముఖ్యముగా దొరతనమువారి సైనికులుగాగాని యితర యుద్యోగులుగాగాని చేసెడి సేవను గూర్చియు వ్రాయబడినది. విశేష గౌరవముగ నెంచి తెచ్చుకొన్న బిరుదులను కౌగలించుకొని వదలలేకున్న స్వయసు మధ్యకాలగు నీబిరుదుల రాయుళ్ళను తమ బిరుదులను వదలి

పెట్టుమని చెప్పుటకే ముఖ్యముగ కరాచీ, గోకాల్ మహాసభలు జరుపఁబడెనని చెప్పుచున్నారు. ఈసంగతి "మా రాజభక్తిగల సైనికులకు" రాజభక్తినణగద్రొక్కుట కీకుట్రచేయబడె నని కనుగొన్న యసత్యవిషయమునకన్న మిగుల హాస్యాస్పద మగును. మిక్కిలి హాస్యాస్పదమే యేలన, నీబిరుదుల రాయుళ్ళవలన నేమియు ప్రయోజన ముండదనియు "మా రాజభక్తిగల సైనికుల"వలన ప్రయోజనము కలదనియు, నాకు సర్వవిధముల నమ్మకము గలదు. మమ్ముల నుద్దేశపూర్వకముగ పట్టుకొనుటనుగూర్చి వారు ప్రకటించిన కడపటి సమాచారమునందయినను వారిని (మా రాజభక్తిగల సైనికులను)గూర్చియొక్క సన్మానవాక్యమునైన బలుకక యగౌరవపరచుటకైనను ప్రభుత్వమువారు వెనుదీయలేదు. మతబద్ధులగు ప్రజలపై మతహీనులగు ప్రభుత్వమువారు జరపు నీతిబాహ్యములగు చర్యలెంత సమ్మతమో వారికొసంగిన సన్మానము నంతసమ్మతమే. నిజముగా వారట్టి సన్మానమునే పొందినయెడల నదిమాకర్మమని నీచమైన నొప్పుకొనుచున్నాను. మేముచేసిన దుష్కార్యములును సైన్యమందు దురదృష్టవంతులగు మాసోదరులు చేసిన పూర్ణమగు నిలక్ష్యతయును నేడు మాకష్టకాలమందు మమ్ములను కట్టికుడుపుచున్నది. కాని యిక నిప్పుడు అన్నాతురుల కున్నట్టియు, ఇంకను చెడిపోక మిగిలినట్టియు మాసోదరుల నెంతమాత్రము నుపేక్షచేయజాలము. మృదువుగ చెప్పవలె

సినయెడ సైన్యములో నుద్యోగియులని చెప్పబడు మహమ్మదీయులకు పంపబడినవని చెప్పు కరపత్రములున్నట్లు నాకేమాత్రము తెలియకపోయినను ఉలేమాలసంఘము చిరకాలము నుండి హైందవసైన్యమునకు భగవంతుని సందేశము నందజేయుచున్నందులకు నాకు సంతోషమగుచున్నది.

(ఇక్కడ మొజామాలీగారు మౌలానా సాహేబు గారితో నేదియో చెప్పిరి.) నేను ఇప్పుడు చెప్పినట్లు జమయిత్ ఆల్ ఉలేమా వారు హైందవసైన్యమున కిట్టి కరపత్రములందజేయలేదని తెల్పుచున్నారు. గాన నాపొరపాటును సవరణచేసికొనుచున్నాను. కాని వారికి నాపాదింపబడిన సంగతిని వారు శీఘ్రమే నిజముచేయుదురని నమ్ముచున్నాను. 1858 వ సంవత్సరమున నీదేశమందు పితూరీవచ్చినపుడు హైందవసైన్యములుకూడ తిరుగబడినపుడును ఆతిరుగబాటునందలి ప్రధానాంశము మతవిషయిక మగుటచేత రాజ్యాధికారమువహించిన విక్టోరియామహారాణీగారు ప్రజలను శాంతిపరచుటకును వారికి తిరుగ నమ్మకము గల్గించుటకును మొదటి ప్రకటనను గావించిరి. ఆప్రకటననుగూర్చి చెప్పవలసిన చిత్రమగు చిన్నవిషయమొకటి కలదు. ఇంగ్లాండు చక్రవర్తుల బిరుదావళిలో ప్రసిద్ధమగు "మతోద్ధారకులు" అను బిరుదుకలదు. అప్పటి ప్రధానమంత్రి యిప్పటి ప్రధానమంత్రివలెనే చమత్కారి యగుటచే నీప్రసిద్ధమగు బిరుదునకు హైందవభాషలో

నున్నప్పుడు సామాన్యముగ 'సకలమతోద్ధారకురాలని యర్థమున్నటుల గన్పించునని తలచెను. కాని పలువురు పండితులు హిందూదేశమందలి వివిధ మతములకు భిన్నమగు నొక్కమతము నుద్ధరించునర్థము దానివలన హిందువులకు గోచరించునని చెప్పిరి. అందుచే డర్బీప్రభువు దానిని వ్రాయుట మానదలచెను. కాని యందునుగూర్చి యాయన స్వయముగ రాణీగారి యభిప్రాయము నడిగినప్పుడు ఆమె యాయన యుద్దేశమును పట్టుదలతో త్రోసివేసెను. రాణీగారి స్వకీయాభిప్రాయముపైన డర్బీప్రభువు ఆప్రకటనను తిరుగ వ్రాసెను. అందలి మొదటిపేరాలోనే రాణిగారు హిందూదేశపు ప్రజలయెడ తామొనర్పు విధులనుగూర్చి యిట్లుచెప్పిరి. "సర్వశక్తుడగు భగవంతుని యాశీర్వాదమువలన మేము నమ్మకముగను అంతఃకరణ శుద్ధిగను నిర్వర్తింతుము" మామతమునకు సంబంధించినది యిట్లుచెప్పిరి. "క్రైస్తవమత ధర్మములను పూర్తిగ నాధారము చేసికొని మతముయొక్క దుఃఖోపశమనమును కృతజ్ఞతతో నంగీకరించుచు మాప్రజలలో నెవ్వరిపైనను నేరస్థాపనచేయు హక్కునుగాని అట్టికోరికనుగాని యుంచుకొనము" అట్లున్నప్పటికిని మిత్రుడగు ప్రభుత్వ న్యాయవాది గతరెండున్నర దినములనుండియు నేరస్థాపనలు చేయుటకే ప్రయత్నించుచుండెను. ఎవరిమీద నేరస్థాపన చేయునో నాకు తెలియుటలేదు. నిశ్చయముగ మామీదకాదు. ఆర్గురు ఉత్తము

లగు మహమ్మదీయులమీదను, ఒక అత్యుత్తముడగు హిందువు మీదను.

ప్రకటనయందింకను ఇట్లున్నది—"ఎవరికిగాని తమమత ధర్మమునకును, ఆచారములకును విరుద్ధముగ నశాంతినిగల్గించుటగాని, కొందఱి కేవిధముననైన నాదరణచూపుటగాని మా ప్రభుత్వాభిప్రాయమును సంతోషమునుకాదు. కాని అందఱు నొక్కరీతిగ నిష్పక్షపాతమగు న్యాయరక్షణను పొందవలయును."—మేమట్టివి పొందబోవుచున్నామని నానమ్మకము! "మాక్రిందియధికారు లేవిధముగను మాప్రజల మతోద్దేశములతోగాని, యారాధనలతోగాని జోక్యముగల్గించుకొనరాదని కఠినముగా శాసించుచున్నాము. అట్లుచేసినచో మాకత్యాగ్రహముగల్గును." అనియున్నది. ఈప్రకటనలలో చెప్పఁబడిన మొదటియధికారి రాజప్రతినిధి. ఆయనసమ్మతితోడనే మామతసంబంధమగు ధర్మములకు భంగకరముగా, నశాంతినికల్గఁ జేసిరి. ఇప్పుడు మాపైజరుగుచున్న నేరారోపణలతోబాటు ఇం. పీ. కో. ను బట్టియింకను నేరారోపణలు పెరుగగలవు. (మధ్యాహ్నము గం 2—15 లకు నాయకులు నమాజుచేసికొనవలసి యుండుటచే కోర్టువారు తిరిగి గం 3 లకు వత్తుమని వెళ్ళిపోయిరి. అట్లురాగనే మౌలానా మహమ్మదాలీగారు తమ తరువాతి స్టేటుమెంటును చెప్పదొడగిరి.)

ఆప్రకటనయందలి కడపటివాక్యము మహారాణీగారే

స్వాయముగవ్రాసిరి. హిందూదేశప్రజలనుగూర్చి యామెయిట్లు చెప్పెను. "వారియభివృద్ధియందే మాబలమును, వారిసంతుష్టియందే మాక్షేమమును, వారివిశ్వాసమునందే మాపారితోషికమునుఉన్నవి. కావున సర్వశక్తుడగు భగవంతుడు మాకును, మాక్రిందియధికారులకును, మాప్రజలనుగూర్చిన మాకోరికలను నెరవేర్చుటకు వలసిన బలమిచ్చుగాక !".

ఆప్రకటనపత్రము బ్రిటిషుయిండియా పరిపాలనకుపునాదియనదగునట్టి ప్రాముఖ్యతగన్నది. ఏబదివత్సరములు గడచిన వెనుక రాణీగారికుమారుఁడును, తరువాతి చక్రవర్తియునగు నేడవయెడ్వర్డుగారు మొదటిప్రకటన జరిగిన యేబదవ వార్షికోత్సవమున మఱియొకప్రకటనను తాముగావించుచు నాప్రకటన గతయేబది వత్సరములందు నొకనూతన శకమేర్పరచినదని యిట్లుచెప్పిరి. "మేము గతఅర్ధశతాబ్దము నుండియు నెరవేర్చిన పనులను విశాలదృష్టితోను, ఉదారభావములతోను, చూచితిమి. మాప్రజలలో నెవ్వరికిని తమమతధర్మములకుగాని, యారాధనలకుగాని, భంగకరముగా నశాంతిని గల్గించుటగాని యెవ్వరినిగాని ప్రత్యేకముగ నాదరించుటగాని జరుగలేదు. ప్రజలెల్లరు న్యాయరక్షణను సరిగాపొందిరి. మీనాగరకతాంతర్గతమగు జాతిమతములకుగాని, ఆచరణములకుగాని, భావములకుగాని యగౌరవముగల్గకుండనే న్యాయముజరుపఁబడినది. 1910 సంవత్సరము మేయి 24 వ తేదీని హిందూదేశ

ప్రస్తుతచక్రవర్తిగారు సింహాసనము నధిష్టించినప్పుడు, ఆయన సంస్థానాధిపతులకును, ప్రజలకును ఒకయుత్తరమును జారీచేసిరి. అందు వారారెండుప్రకటనలను గూర్చియు నీక్రిందివిధమున వ్రాసినది నేనుచూచితిని, "ఇవి సామ్రాజ్యపరిపాలనయొక్క ఘనమగునట్టియు నుదారణమగునట్టియు భావపూరితములగు చట్టములు. అట్టి భావముతోనే నాయావజ్జీవమును నమ్మకముగా బరిపాలింతును.

మేమనుభవింపవలసిన న్యాయరక్షణ యిట్టిదేయగునెడలనిఁకముం దేచక్రవర్తియును "విశాలదృష్టితోను, ఉదారభావముతోను" తమపరిపాలనమును సింహావలోకనము గావింపనక్కఱలేదు. ఈనిరుపయోగములగు చట్టములు మతబద్ధులగు ప్రజలపై మతవిరుద్ధమగు నేరారోపణలుచేయ బ్రయత్నించునట్టియు, భగవంతుఁడు సర్వకాలములందుండు ననుమాటలేక నామమాత్రునిగ దలచునట్టియు "ఘనమగునట్టియు, నుదారమగునట్టియు భావపూరితమగు సామ్రాజ్యపాలన"ను హాస్యాస్పదముగఁ జేయును.

అదంతయునేల, ఈయమూల్య నేరస్థాపనలకర్థమేమి ? భారతహిందూ మహమ్మదీయులమగు మేమెవ్వరి నేరస్థాపనలననుసరింపవలెను ?

ముసల్మానునగుటచే నేను ధర్మవిరుద్ధమగు తప్పును చేసితినేని నాతప్పును నేనొప్పుకొనునట్లు చేయుటకు పవిత్ర

మగు కొరానునుబట్టిగాని, కడపటిప్రవక్త (ఆయనకు శాంతియును భగవదాశీర్వాదమును కల్గుగాక) యొక్క శిష్టసాంప్రదాయములను బట్టిగాని యీరెండు సనాతన మహమ్మదీయ మతధర్మశాస్త్రముల నాధారముచేసికొని చెప్పు వెనుకటి మతగురువులయొక్కగాని, యిప్పటి మతగురువుల యాజ్ఞలచొప్పునగాని చేయుటదక్క వేఱుమార్గములేదు. అదియుగాక నేను తప్పునుచేయలేదు. ప్రస్తుతసందర్భమున మతధర్మము నన్నీకార్యమును విధిగా నొనర్పుమని చెప్పుచున్నది. అట్టిదానికొఱకు సైతాను అనిపించుకొనుట కిచ్చగింపని ప్రభుత్వము నాపై నేరస్థాపనచేయుచున్నది. (మతమువలన) నేనుపేక్షింపరాని దానినుపేక్షించుటయే మహాపాతకమగుచుండ దానినుపేక్షింపకపోవుట (దొరతనమువలన) తప్పుగాఁ బరిగణింపబడునప్పుడు నాకీదేశమందు క్షేమమున్నదని యెట్లుభావింపగలను ? నేను పాపినో, నేరస్థుఁడనోకావలెను; సరే, పాశ్చాత్యుఁడగు బ్రిటీషు ప్రధానమంత్రివలెను, సామ్రాజ్యకార్యదర్శివలెను, ఇప్పటి రాజప్రతినిధివలెను, వారికన్న నెక్కుడు దీనత్వముతోను నేనును "దేవదూతల" పక్షమున నుండుటకే యిష్టపడెదను. ఇస్లాముమతము సర్వాధికారము గల్గినట్టియు నిర్గుణమును, అభేద్యమును పరులకీయరానిదియు నగు నొక్క భగవంతుని సామ్రాజ్యమును మాత్రమే యంగీకరించును. ఈ నిదర్శనము పవిత్రమగు కొరాను 12 వ యధ్యాయమున ప్రవ

క్తయగు యూసఫ్ (ఆయనకు శాంతికల్గుగాక) తనకారాగృహ సహచరులతో చెప్పినదానియందిట్లున్నది. "నాప్రియులగు కారాగృహచరులారా? చిల్లరప్రభువు లెక్కుడా? లేక సర్వ భూతనియంతయగు నొక్కప్రభువగు భగవంతుడెక్కుడా? ఆయనుదక్క మీరును మీతండ్రులును చెప్పిన యితరనామములుగలవారి నెవ్వరిని మీరు సేవింపవలదు. అట్లుచేయుమని మిమ్ములను భగవంతుఁడు శాసింపలేదు. ఆయన ప్రభుత్వము దక్క నితరప్రభుత్వమెక్కడను లేదు. ఆయననుదక్క నితరులను మీరు సేవించవలదని యాయన శాసించెను. ఇదియే సరియగు మతము. కాని చాలమంది దీని నెరుంగరు" పాశ్చాత్యనాయకత్వముక్రిందనున్న యసమర్థుడగు ప్రతీసు జేదారు మేజరును ప్రవక్తల సాంప్రదాయ సిద్ధమును పవిత్రమగు కొరానులోని దియునగు తన సృష్టికర్తయగు భగవంతునెడల తాను నెరవేర్చవలసిన ధర్మమును గూర్చిన యొక్క వాక్యము వచ్చునరికి మహాందోళనముతో తననాయకునియొద్దకు బరుగిడు నీదినములలో నీసూత్రము మిక్కిలి తథ్యము.

ఈదైవ సామ్రాజ్యము యుగయుగములనుండి దైవమువలన పంపబడిన ప్రవక్తలచే వివిధజాతులందును ప్రజలయందును నడుచుచున్నది. కడపటి ప్రవక్తయగు మహమ్మదు (ఆతనికి శాంతియు భగవదాశీర్వాదమును గల్గుగాక) సమస్తమానవకోటికిని శాంతినొసగు భగవంతుని సందేశము గొనివచ్చి

యీలోకమును వీడిపోయినప్పుడు "మతానుసారులకు అధికారులు" ఖలీఫాలు బయలుదేరిరి. వారీనాటికిని గలరు. మామతమునను సరించి ప్రస్తుతమతాధికారి తుర్కీసుల్తానుగారు. మహమ్మదీయుఁ డుద్యోగియైనను, సైనికుఁడైనను, మహమ్మదీయ ప్రభుత్వమందున్నను, లేకనితర ప్రభుత్వమందున్నను తానుదైవమునకును ఆతని ప్రవక్తకును మహమ్మదీయుల మతాధికారికిని విధేయులు గావలెనని పవిత్రమగు కొరాను శాసించుచున్నది. అందు ప్రవక్త తర్వాత నధికారమునకువచ్చిన మతాధికారులగు ఖలీఫాలుముఖ్యులు. కాని ఖలీఫాయెడల జూపవలసిన విధేయతను మితిగలదని "నైసా" లేక "స్త్రీలు" అను కొరానులోని నాల్గవయధ్యాయమునందలి శ్లోకములు ఇట్లుచెప్పుచున్నవి. ఓమతానుసారులారా! (మహమ్మదీయులు) దైవమునకు విధేయులుగండి! ప్రవక్తకు విధేయులుగండి! మీలో మతాధికారులగువారికి విధేయులుగండి! మీకేదైన వివాద వచ్చినప్పుడు, మీరు దైవమును నమ్మినరుగాన దైవముగాని కడపటి ప్రవక్తగాని చెప్పినట్లుచేయుడు.

అట్లుచేయుటే పరమకర్తవ్యము. అదియునుగాక నేమహమ్మదీయునకైనను తనమతాధికారియగు ఖలీఫా చెప్పినపని చేయనిష్టము లేనప్పుడు తానది చేయనక్కఱలేదు. కానివివాదాంశమునుగూర్చి తానిప్పుడు గొప్ప మతధర్మశాస్త్రముగ నమ్మెడి కొరానుచెప్పినట్లును ప్రవక్త చెప్పిన సాంప్రదాయాను

సారముగను నొప్పుకొనవలెను. "కలీమా" యనిచెప్పబడు సిద్ధాంతమున జెప్పిన "దైవమొక్కడేకాని వేఱులేడు. మహామ్మదు ఆయన ప్రవక్త"యనునదే కొరానునందలి ప్రధాన ధర్మము. ఈయైకమత్య సూత్రము విశేష బుద్ధిమంతులు విశేషబుద్ధిమంతులకొఱకు విస్తరింపఁజేయు గణితసూత్రమువంటిది. గాక విద్యావంతుడైనను, విద్యాహీనుఁడైనను ప్రతిమహామ్మదీయుడును అనాది సిద్ధమని నమ్మునట్టిది. దీనిపవిత్రతను స్పష్టపఱచుటకు ఉమర్ ఖలీఫా ఒకనాడు అనేకమందితో మసీదునందు నమాజుకావించు నప్పుడు ఒకప్రశ్నను వేసెను. ప్రవక్త తరువాత వచ్చిన ఖలీఫాలందఱిలో మిగుల జయశీలుడగు తాను దైవశాసనమునకును, ప్రవక్తల సాంప్రదాయములకును భిన్నముగ నేదేనిశాసించిన వారేమిచేయుదురని యడిగెను. అనంతరపు ఖలీఫాయగు హాజరత్ ఆలీగారు ఈప్రశ్నకే మహామ్మదీయుడైనను విధిగా చెప్పవలసిన తీరున ఆయన యీశ్వరవిద్రోహకరమగు నాజ్ఞయిచ్చినయెడల తాము ఉమర్ ఖలీఫాగారి శిరస్సును ఇంచుకేనియుజంకక తెగవ్రేసెదమని చెప్పిరి. బ్రిటీషు పరిపాలనా చరిత్రమందు హిందూదేశమునగాదు—ఇంగ్లాండునందే రాజేదైవమని నమ్మిన ఒకరాజు శిరస్సును ప్యూరిటనులు ఖండింపలేదా? ఇంతకుముందు మహామ్మదీయులు తమరాజ్యమునసేగాక పరరాజ్యములయందును శాంతముతో విధేయులై యుండిరి. ప్రభువులకు ప్రభువగు పరమేశ్వరుని శాసనములకు

మాత్రమే మహామ్మదీయులు లోబడవలెనని ఖొరాను గట్టిగ శాసించినది. ఇప్పుడును శాసించుచున్నది. ఈస్పష్టమగు కఠినసూత్రములకు విధేయత చూపవలసినది యొక్క మహామ్మదీయేతర రాజ్యములందేగాదు. అవిసమస్త రాజ్యములందును శిలాక్షరములుగ విధేయత చూపవలసినవే.

(మేజస్ట్రేటు మహామ్మదాలీగారిని యీయనస్టేటుమెంటు ఒకయుపన్యాసము వలెనున్నదనగా మౌలానాగారు అదియొక స్టేటుమెంటేయని ప్రత్యుత్తరమిచ్చిరి.)

నాప్రభువగు రాంపూరు నవాబుగారుగాని, హైదరాబాదు నైజాముగారుగాని యిస్లాము మతవిరుద్ధముగ తమప్రజలను శాసింప సాహశింపరు.

ఇంకను ఇతరసాంప్రదాయములతోబాటు ఈసూత్రమిట్లు రుజుపు చేయఁబడినది.—"మహామ్మదీయుఁడు తానువిన్నది సమ్మతమైనను అసమ్మతమైనను దైవాజ్ఞకు విరుద్ధముగానిచో నాచరింపవలసినదే! అందుదైవాజ్ఞకు ప్రతికూలమున్నయెడల వినుటయు నాచరించుటయుఁ గూడ లేదు"

"దైవాజ్ఞకు విరుద్ధముగుదానికి విధేయతచూపనక్కఱలేదు. విహితమగుదానికే విధేయతచూపవలసినది." ఈయభిప్రాయమునే మఱియొక సాంప్రదాయమున సప్రతిహతతర్కమునం దిముడ్పఁబడియున్నది.

"సృష్టికర్తకే యవిధేయత చూపవలసినప్పుడు అతనిచే

సృజింపబడిన యొకప్రాణికి విధేయతచూపరాదు."

నానాయకత్వము క్రింద లాయడుజార్జిగారి యొద్దకు మేము ఖిలాఫతు సందేశము గొనిపోయినపుడు ఖిలాఫతునకును ఇస్లామునకును విరుద్ధమగువారి చర్యలవలన నెట్టిఫలితములు కలుగునదియు వ్రాతమూలముగను నేనాయనకు ముఖాముఖిని 1920 వ సంవత్సరము మార్చి 19 వ తేదీని డానింగువీధియందలి పదవనెంబరు భవనమందు సముచితమగు హెచ్చరికను గావించియుంటిని.

కాబట్టి దరహాముమీద హైందవ ముసల్మానులుచేసిన పనిగాని, యందుముఖ్యముగ మేముచేసినదికాని ప్రభుత్వమువారికంత యాశ్చర్యకరముగ నుండవలసిన యవసరములేదు. మేము దైవమునెడ జూపవలసిన ధర్మమొక్కటియు, ప్రభుత్వసామ్రాజ్యమునెడ జూపవలసిన ధర్మమొకటియుగలవు. తుదకు ప్రభుత్వమువారియాజ్ఞ సర్వేశ్వరుడగు భగవంతునియాజ్ఞలకు విరుద్ధమగుటచే మహామ్మదీయులమగు మేము భగవంతునియాజ్ఞలనే శిరసావహింపగలిగితిమి. యావచ్ఛక్తి నట్లాచరించుటకే ప్రయత్నించుచుంటిమి. మహామ్మదీయుని ప్రేమయును, ప్రేమరాహిత్యమును దైవానుగ్రహమునుబట్టియు ఆతని యాగ్రహమునుబట్టియు నడచుచుండును. దానినిగూర్చి ప్రవక్తయిట్లు చెప్పెను. "దైవమందే ప్రేమయున్నది, దైవమందే ద్వేషమున్నది." బ్రిటీషు ప్రభుత్వము దైవమునకును, ఇస్లామునకును

శత్రువులని భ్రాంత మహామ్మదీయులకు గట్టినమ్మకము కల్గువఱకు వారుపరిపూర్ణరాజభక్తి పూరితులైయుండిరి. వారిరాజభక్తిని హిందూదేశమందలి యితరజాతులవారు పల్మాఱు సహేతుకమగు దూషణచేయునట్టి స్థితివచ్చువఱకు వారట్లేయుండిరి. ప్రభుత్వమువారు గతదశాబ్దమునుండియు నిస్లాము రాజ్యమునకును, అందు ముఖ్యముగ ప్రతిమహామ్మదీయుడును విధేయతచూపవలసిన ఖిలాఫతునకును చేసినవిధానమును బట్టి ప్రభుత్వమువారు మతముపట్లను, దేశముపట్లను వహించిన శత్రుత్వమును మహామ్మదీయులిప్పుడు గ్రహించిరి.

కడచినయుద్ధసందర్భమున ఖిలాఫతుకు సంబంధించినంతవఱకు భవనములుకాక దేశములేయగు నిస్లాము పుణ్యస్థలములను పాడుచేయక కాపాడెదమనియు, కాన్‌స్టాంటునోపిలునందును, త్రేసు, స్మిర్నాలయందును ఖలీఫాయొక్క రాజ్యస్థానముల నుంచెదమనియు ప్రభుత్వమువారు చేసినవాగ్దానములు; దేనిపై మహామ్మదీయుల రాజభక్తి యాధారపడియున్నదో అట్టి మహామ్మదీయ మతగౌరవమునకు భంగము వాటిల్లకుండజేయుదుమని చెప్పి యందుకు విరుద్ధముగ బలవంతముగ ఖలీఫాయొక్క మహామ్మదీయ సైనికులకు ప్రతికక్షులుగ యుద్ధముచేయించిన వాగ్దానమువలెనే నెరవేర్పబడలేదు. "జెహాద్‌ను" ప్రకటించినతర్వాతయును, దానిని "మతయుద్ధము"గ మార్చిన నెపోలియనును మించిన నావికమంత్రి విన్‌స్టన్‌చర్చిల్‌గారు,

ఇంగ్లాండు ప్రధానమంత్రి మొదలగు బాధ్యతలేని మంత్రులు; అన్నాతురులును, భయకంపితులునగు మా సైనికులను యుద్ధమున కనిపినతర్వాతయును గూడ నిట్లుచేసిరి. ఆమతయుద్ధమిప్పటికిని జరుగుచున్నది. క్రొత్తక్రైస్తవ సైనికసంఘములను, తురుష్కులతో వైరమైననెఱుఁగని గ్రీకులమూలమున మతయుద్ధమును సాగించుటకు తురుష్కుల రాజ్యముమీదికి ప్రభుత్వమువారింకను బాపుచున్నారు. సంధిమరతులకు ప్రతికూలముగ గ్రీకులుతుర్కీమీద దాడివెడలుటకును, ఇంకను అనేకయితరమార్గములచేత రహస్యముగను, బహిరంగముగను, వారికి చేసినసహాయమువలన నిస్సందేహముగ తాముగావించిన లజ్జాకరమగునట్టియు, చెప్పనలవికానట్టియు దుష్కృత్యములకును, ప్రభుత్వమువారే బాధ్యులని మంత్రిమండలి విచారణసంఘమువారు తమంతతామే యొప్పుకొనిరి. ప్రభుత్వమువారితో వచ్చిన యీకలహమును పరిష్కరించుటకు భారత మహమ్మదీయుల నాయకత్వము క్రింద సమర్థమగు సైన్యమే యున్నచోనిప్పుడైనను తమమతధర్మమును నిల్పుకొనుటకు వారుమతయుద్ధమును ప్రకటించవలసినదే. మాతగవు పరిష్కరించుకొను ప్రదేశము ఖాలిక్‌డినాహాలుగాక మరియొకటి గావలసినదే. దురదృష్టవశమున వారట్టిసైన్యమును కల్గియుండనప్పుడు శక్యమైనవారంతయు నింతకన్న క్షేమకరమగునట్టియు, పబ్లిక్ ప్రాసిక్యూటరులు తమమతమున కశాంతిని కల్గింపనట్టి

యు, నితరదేశమునకు లేచిపోవుటధర్మము. తమదేశమును నిష్కంటకముగావించి నిర్మలచిత్తముతోఁ బరమేశ్వరుని ప్రార్థించుటకు తిరిగివచ్చుటకేగాని శాశ్వతముగఁ బరదేశముల యందుండుటకుగాదు.

(ఇచ్చట పబ్లిక్ ప్రాసిక్యూటరు మౌలానా మహమ్మదాలీగారు చెప్పునది యొకయుపన్యాసముగాని కోర్టువారియెదుటి విచారణకు సంబంధించి లేదనియు క్రి. ప్రో. కో. 344 శెక్షను ప్రకారము ముద్దాయి తనమీదనీయబడిన సాక్ష్యమును గూర్చి మాట్లాడవలెనని యున్నదనియు, ముద్దాయి దానిని గూర్చి యేమియుచెప్పక ననవసరమగు చర్చ సేయుచున్నాడనియు దానివలన కాలహరణమగుననియు చెప్పెను.)

మౌలానా మహమ్మదాలీగారు:—మిత్రుఁడగు ప్రభుత్వన్యాయవాది సాక్ష్యములను గూర్చియు, నేరములనుగూర్చియు కొంచెమేని విశదీకరింపకపైపెచ్చు నేనువిశదీకరింప రాదనుచున్నాఁడు.

మేజిస్ట్రేటు—కాని యిది మొత్తంమీద స్టేటుమెంటువలెనేయున్నది.

మౌలానా మహమ్మదాలీగారు—ప్రభుత్వమువారే సాక్ష్యముల యాధారమున మాపైన నాలోచితమగు నేరస్థాపనచేయుదురో అట్టి మాకుప్రతికూలముగ గాన్పించు సాక్ష్యములందవి పరిస్థితులనే విశదీకరించుచున్నాను. ఆయన యే నేరము

కోర్టువారి యెదుట పెట్టవలెనో తెలిసికొనక యే కోర్టునకు వత్తురు. గత రెండున్నర దినములనుండియు ప్రభుత్వమువారి తరపున సాక్షి తర్వాత సాక్షిని బోనెక్కించి పుచ్చుకొన్న సాక్ష్యముల వలన నాకర్థమైనదిది. మేము నిలబడి యొక తీర్మానమును చేసితిమనియు నాసోదరుడుకూడ చేయియెత్తెననియు నేనతీర్మానమును చదివితిననియును తీర్మానమునందు సైనిక విషయమున్న దన్నమాట చర్వితచర్వణము. తీర్మానము యొక్క వీరు ఇపుడిట్టి సైన్యమును ప్రభుత్వమునకు విధేయత చూపవలెనని మేము చెప్పినట్లాయన యర్థము చేయుచున్నారు. మాయుద్దేశ ప్రకారము ప్రథమమున భగవదాజ్ఞకు బద్ధులైనపిదప ప్రతిసైనికుడును ఐహిక ప్రభుత్వమునకు విధేయుడు కావలెనని దానియర్థము. అట్లుచెప్పెడి యిస్లాము మతధర్మమును నేను విశదీకరించుచున్న రీతిని విశదీకరించుటకు బద్ధుడను. దైవశాసనమునకును నాచేతియందిప్పుడున్న ప్రకటనలు కావించిన ముగ్గురు చక్రవర్తుల శాసనములకును బద్ధుడనై యుండుట నాకు క్షేమకరమని రుజువు చేయదలచితిని.

మేజిస్ట్రేటు—నేను వ్రాయదలచుకొననిచో దీనిని మానవచ్చును. కాని నేనట్లు తలచుకొనలేదు. మీరు సాక్ష్యమునకు సంబంధించునదే చెప్పి యుపన్యాసము మానుటమంచిది.

మౌలానా మహమ్మదాలీగారు—ఇది యుపన్యాసమే యగునెడ పెక్కు సంగతులను చెప్పియుందును. మీరును నేను

ను బద్ధులముగావలసిన మతధర్మమును స్పష్టపరచుచున్నాను.

మేజిస్ట్రేటు—మీరు కేసుకు సంబంధించినదే మాట్లాడి సాధ్యమగునంత క్లుప్తము చేయుట మెరుగు.

మౌలానాసాహెబ్—కేసుసంగతి నాకు తెలియదు. వారంటులో 105 మొదలగు సెక్షను లెన్నియోగలవు.

మేజిస్ట్రేటు—అది 105 కాదు. 505 వ సెక్షను

శ్రీశంకరాచార్యులవారు—వారంటు చూడండి. అది 105 వ సెక్షనే.

మేజి—అది స్మార్టుగారి తప్పు.

మహమ్మదాలీగారు—ఆతప్పునకు స్మార్టుగారి నురిదీయరుకద!

మేజిస్ట్రేటు—నేరమేమో మీకు తెలియునా ?

మహమ్మదాలీగారు—తెలియదు. మహమ్మదీయ సైనికులిక మీద సేనలోనుండరాదని మేము తీర్మానించితిమను నేరముమాత్రము నాకర్థమైనది. భగవంతుడు నేడు నాకు విధిగానిచ్చు నాజ్ఞయిదియే మీరనుసరింపవలసిన రాణీగారి ప్రకటనయు నిద్దఱు చక్రవర్తుల ప్రకటనలు నిక్కడనున్నవి. ఇవి వట్టిబూటకములేనా? వట్టికాగితపు ముక్కలేనా ? ఇవి నిరర్థకములేయయిన నాసంగతి చెప్పుడు. మీరు ముసల్మానులైన బ్రిటీషు సామ్రాజ్యమునుండి తొలగిపోవుడని చెప్పుడు !

మేజిస్ట్రేటు—మీతరువాయి స్టేటుమెంటు చెప్పవచ్చును

మహమ్మదాలీగారు—న్యాయవాది జోక్యము కలుగఁ చేసికొనని యెడల నేను చెప్పెదను. నేను చాల బలహీనముగా నున్నాను. నా దేహము మిగుల నస్వస్థముగా నున్నది. అందులకు నేనేమియు ననను.

మేజిస్ట్రేటు—నేరమునకు సంబంధించి మాత్రమే మాట్లాడుడి! కొన్ని తీర్మానములు చేసి యక్రమముగ సైన్యముతో సంబంధము కలుగ జేసికొనిరన్నది నేరము. ఆ సంగతులే మీరు చెప్పినచో నేను వ్రాసెదను.

మహమ్మదాలీగారు—నేను చెప్పుదానిలో సైన్యమునకు సంబంధించనిదేదేని యున్న యెడల మీరు నాకు చెప్పవచ్చును.

మేజిస్ట్రేటు—గ్రంథ బాహుళ్యమును తగ్గించెదరేని నేను మీకెట్టి సావకాశమునైన నిచ్చెదను.

(మరల మౌలానా సాహెబుగారిట్లు చెప్పదొడగిరి)

1920 జూన్ నెలలో కేంద్రఖిలాఫతు సంఘమువారు ఇస్లాము సిద్ధాంతము ననుసరించియు మఱికొందఱితోడి దేశభక్తుల యభిప్రాయానుసారముగను దొరతనమువారితో యుద్ధము చేయనక్కఱ లేకయే పరదేశముల పాల్గొనక్కఱలేకయే ముసల్మానుల సందిగ్ధస్థితికి తరణోపాయ సాధనమును స్థిరపఱచిరి.

మేజిస్ట్రేటు—మీరు వ్రాత మూలముగ స్టేటుమెంటు నిచ్చుటకు వీలుపడదా ?

మహమ్మదాలీగారు—అదియంతయు నేను వ్రాయలే

ను. మీరు సంక్షేపలిపి నెఱిగిన యొకనైపు వ్రాతగాని నిచ్చిన చాల బాగుండును.

మేజిస్ట్రేటు—బహుశః నేనట్లు చేసెదను. మీ తరువాయి స్టేటుమెంటును దాఖలు చేయవచ్చును. నేను మీకొకనైపు వ్రాతగాని నిచ్చెదను. మీ రాతనికి చెప్పవచ్చును. మీరు దానిని సముఖమున నేయేల చెప్పకూడదు.

మహమ్మదాలీగారు—ఇక్కడ నావద్దనున్న వివరములు సరిగాలేవు. నా స్టేటుమెంటును వ్రాతమూలముగా దాఖలు చేయుట కనుకూలించవు.

మేజిస్ట్రేటు—ఇంక నెన్ని పుటలు గ్రంథముండును ?

మహమ్మదాలీగారు—ఇప్పుడారవ పుటలో నున్నాను. మొత్తము 20 పుటలుండును.

ప. ప్రా—(కోర్టువారి ప్రశ్నకు జవాబు) మిగత ముద్దాయీల విచారణయైన పిదప నానైపు చేసిన స్టేటుమెంటును దాఖలు చేయుట కభ్యంతరము లేదు.

మేజిస్ట్రేటు మహమ్మదాలీగారితో—దీని తరువాయి స్టేటుమెంటు మీరు తరువాత దాఖలు చేయుమని వ్రాసెదను.

(మేజిస్ట్రేటు మహమ్మదాలీగారిని కొన్ని ప్రశ్నలడిగెను.)

మేజిస్ట్రేటు—గోకాల్ తీర్మానపు రెండు నకళ్లును మీ పెట్టెలో దొరకెనా ?

మహమ్మదాలీగారు ఆప్రశ్నయొక్క తీరును, ఉద్దేశ

మును తమకర్థముకాలేదని చెప్పిరి. ప్రభుత్వమువారి సాక్ష్యమును విమర్శించుటకు తమకవకాశమిచ్చుటకు ఆప్రశ్న వేయబడినదా! లేక ప్రభుత్వసాక్ష్య మందలి లోపమును కప్పిపుచ్చుటకు వేయబడినదా! యనియడిగిరి. ఇష్టములేని ప్రశ్నకు జవాబునీయనని చెప్పుట వారికధికారముకలదని మేజిస్ట్రేటు చెప్పెను. మేజిస్ట్రేటు తమపై నీయఁబడిన సాక్ష్యమును విమర్శించుటకు బదులుగా కేసునకు క్రొత్తసాక్ష్యమును ప్రోగుజేయుచుండెననియు, ఆయన యంతనిదానించుచున్నాఁడుగాన నాకాగితములు తమవేయనియు, తామే యాముసాయిదాను వ్రాసితిమనియు, తామే యాంగ్లములోనికి తర్జుమా చేసితిమనియు నైచ్ఛికముగ నొప్పుకొనుచుంటిమని మహమ్మదాలీగారు చెప్పిరి. ఆ తర్జుమాకు వెనుకప్రక్కనున్న ఉరుదూశ్లోకములు స్వకపోలకల్పితములు గాకపోయినను తామువ్రాసినవే యనినుడివిరి.

మేజిస్ట్రేటు—మీరు గోకాల్ నందుంటిరా ?

మహమ్మదాలీగారు—అవును.

మేజిస్ట్రేటు—ప్రాసిక్యూషను ఉత్తరువులోని యారవ తీర్మానముయొక్క తర్జుమా సరియైనదని మీరంగీకరింతురా ?

మహమ్మదాలీగారు—దానిని నేనేల నొప్పుకొనవలెను ? ధార్వాక్‌కర్ పోలీస్ జిల్లాసూపర్నెంటునకది తెలియును. ప్రశ్నలసందర్భము నాకుబోధపడుట లేదు.

మేజిస్ట్రేటు—ఆతీర్మానము కరాచీతీర్మానమునందలి మాటలతోనే తీర్మానింపఁబడెనా ?

మహమ్మదాలీగారు—అవును.

అంతట మేజిస్ట్రేటు అవసరమగు సవరణలను చేసిన పిదప నాయనను స్టేటుమెంటుపై సంతకముచేయుమనెను. మేజిస్ట్రేటు తక్కినముద్దాయీలు తమస్టేటిమెంటులను ఇవ్వరనితనకు తోచుచున్నదని మహమ్మదాలీగారితోననెను. తామువారిని కలసికొనువఱకు చెప్పజాలమని మహమ్మదాలీగారు చెప్పిరి. మహమ్మదాలీగారు ఇచ్చిన స్టేటుమెంటుయొక్క కడపటిభాగము శనివారము దాఖలుచేసిరి.

"1920 జూన్ నెలలో కేంద్రఖిలాఫతు సంఘమువారు ఇస్లాము సిద్ధాంతము ననుసరించియు, మఱికొందఱితోడి దేశభక్తుల యభిప్రాయమునుబట్టియు, ప్రభుత్వమువారితో యుద్ధముచేయనక్కఱలేకయే, పరదేశముల పాల్గొనక్కఱలేకయే, ముసల్మానుల సందిగ్ధస్థితికి తరణోపాయము స్థిరపఱచిరి. అందుకు ప్రథమమున ప్రభుత్వమువారితో సహాయనిరాకరణము గావించుటకును, అట్లు ప్రభుత్వబలమును క్షీణింపఁజేయుమనిస్లామునకును, ఖిలాఫతునకును, శత్రుపక్షమున నున్న ప్రభుత్వపక్షమున నుండకపోవుటకును తీర్మానింపఁబడినది. ఈసహాయనిరాకరణ విధానము కొరానులోని "తార్క్‌మువలత్" అను ధర్మముపై నాధారపడియున్నది. ఈవిషయ

మునుగూర్చి ప్రవక్త చెప్పిన యసంఖ్యాకములగు సాంప్రదాయములనన్నిటి నిచ్చుటకు శక్యముకాదు గావున. కొరానులోని కొన్ని సూత్రములను మాత్రమే యుదహరించుచున్నాను.

"ఓదైవభక్తులారా ! మీరు నాకానందము కల్గించుటకు నామతము నుద్ధరింపఁబూనిరేని మీరు దైవమును నమ్మువారుగావున మీమతధర్మములను నిరశించి మీప్రవక్తను మిమ్ములను పారదోలు మనశత్రువులతో మీరు స్నేహముగా నుండవద్దు ! మీరు వారియెడ రహస్యముగా స్నేహముచూపుదురు. మీరిప్పుడు దాచునదియు, ముందుకనిపెట్టునదియు నేనెఱుగుదును. మీలోనట్లెవరు చేయుచున్నను ధర్మమార్గము తప్పినట్లే. మీకన్న వారుపై మిగిలినయెడల వారుమీకు శత్రువులై మిమ్ముదుర్భాషలాడుదురు. మీయెడ దుష్కృత్యములఁగావింతురు. మీరుమఱల నాస్తికులుగావలెనని వారు పట్టుబట్టెదరు. ఈలోకమును వీడిపోవునపుడు మీబంధువులును, ఆలుబిడ్డలును మీవెంటరారు. దైవము మిమ్ములను విడదీసి మీకర్మమును పరీక్షించును. ఇందులకు అబ్రహామును ఆతని యనుచరులును వారిప్రజలకు బోధించినదే ప్రబల నిదర్శనము——స్పష్టముగ మేము మిమ్ములను, మీరు సేవించు దైవేతరులగువారిని విడిచితిమి. మేముమిమ్ము పరిత్యజించితిమి. మీకును మాకును శత్రుత్వమును, అసహనమును బైలుదేఱినవి. మీరు దైవమును నమ్మువఱకట్లుండవలసినదే——కాని

తండ్రితో మాత్రమిట్లుచెప్పెను. నేనుమీతరఫున క్షమాపణవేడెదనుగాని మీతరఫున దైవమువలన నేనేమియు పొందఁజాలను;——ఓప్రభువా ! మేము నిన్నేనమ్మి మామనస్సులను నీయందేనిల్పి, మేముదానివలన నీకడకేవత్తుము. ఓప్రభువా ! నాస్తికులు మమ్ము బాధించునట్లుచేయకుము. మమ్ములను క్షమింపుము. ఏలనన- ఓప్రభువా ! నీవేసర్వశక్తిమంతుడవును సర్వజ్ఞుడవు నైయున్నావు. ఎవనికిదైవమందును కడపటిదినమందును నమ్మకముకలదో, ఎవడుభగవంతుని పరిపూర్ణునిగను స్తుతిపాత్రునిగను ఎఱుంగునో ఆతడేమాకు మార్గదర్శి. భగవంతుఁడు సాహసపరిశీలనకొఱకు మీకును, మీరిప్పుడు శత్రువులను వారికిని మైత్రినిస్థాపించును. ఏలనన; దైవము శక్తిసంపన్నుఁడును పశ్చాత్తపులనుక్షమించువాఁడును దయామయుఁడునైయున్నాఁడు. మతవిషయమున మీతో యుద్ధముచేయనట్టియు మమ్ములను మీదేశమునుండి పారదోలనట్టియు వారలయెడ మీరు దయారహితులుగను, అన్యాయవర్తనులుగను ఉండరాదని దైవముశాసించెను. ఏలనన; సత్ప్రవర్తనగలవారిని దైవముప్రేమించును. మతవిషయమున మీతో యుద్ధముచేసి మిమ్ములను మీదేశమునుండితొలగించి, మిమ్ముదేశదూరులను చేయుటలో సాయపడినవారలతో మీరు సహవాసముచేయరాదని దైవము శాసించుచున్నాఁడు. అట్టివారితో మీలోనెవరు స్నేహభావముతోనుందురో వారుదుష్ప్రవర్తకులు. ఓదైవభక్తులారా !

దైవాగ్రహమునకు బాల్పడినవారితో నన్యోన్యముగా నుండకుండు! గోరీలయందున్నవారు తిరిగిలేవరను మతహీనులవలె వారుపునర్జన్మ విషయమున నిరాశఁజెందుదురు."

(సురాయిమంటాహినా "విచారణచేయబడినయామె" అరువదవ యధ్యాయము.) ఈమతధర్మములు మక్కాజయింపబడిననాడు ప్రవక్తసహచరుఁడగు "హాతెబ్ ఇబ్నీ అహీంబల్తా" యనునాయన తనకుటుంబమప్పటికిని మక్కాయందుండుటచే నచ్చటి మతహీనులకు వారిని కాపాడుమని సలహానిచ్చుచు వ్రాసినయుత్తరమున నున్నవి. మహమ్మదీయ మతమునకు ప్రతికక్షులగువారియెడ ననుష్ఠింపవలసినవని చెప్పఁబడిన ధర్మములు హాజరత్ అబూబకర్‌గారి కుమార్తెయును, ప్రవక్తయగు హాజరత్ అయేషాగారి భార్యకు సోదరియునగు హాజరత్ అస్మాయనునామె తన తల్లిమహమ్మదీయ మతమును స్వీకరింపనందున నామెయిచ్చిన కానుకలనుగూడ తిరస్కరించిన సందర్భమున చెప్పబడినవి. ఈరెండుధర్మములును మహమ్మదీయులు మతవిషయమున తమతోయుద్ధముచేసి తమస్వస్థానములనుండి వెడలగొట్టినట్టి మహమ్మదీయేతరులయెడను అట్టికార్యములుచేయని మహమ్మదీయేతరులయెడలను అనుల్లంఘనీయముగా ననుష్ఠింపవలసిన విధానమును చూపించును. బ్రిటిషువారితో సహాకారముగాని స్నేహభావముగాని నెరపుట యసాధ్యము.

పవిత్రమగు కొరానునుండి యుదాహరణలకు లోటులే

దని చూపించుటకు మరికొన్నిటినిక్కడనిచ్చుచున్నాను. "సురాయీముజాడిల్హా" "తగవుపడినయామె" 58 వ యధ్యాయమున నిట్లున్నది:—"దైవాగ్రహమునకు బాల్పడినవారిని మిత్రులుగా గైకొనువానిని నీవుచూడలేదా? వారు నివారును వారివారును కూడఁ గారు. వారుబుద్ధిపూర్వకమగు నబద్ధప్రమాణము చేయుదురు. భగవంతుఁడు వారికొరక దుఃఖభూయిష్ఠమగు నరకమును సృజించెను. ఏమన, వారుచేయునది పాపమే. వారుపక్షపాతయుతములగు ప్రమాణముల మరుగుజొచ్చి ప్రజలను దైవహితమార్గమునుండి తొలగించుటచే లజ్జాకరమగు నరకము వారికి కనిపెట్టుకొని యున్నది. దైవవిరుద్ధమగు నెడల వారిధనమును, వారిసంతతియు నిరర్థకములు. అవియగ్ని పాలగును. (వారునరకవాసులగుదురు.) వారచ్చట శాశ్వతముగానుందురు. దైవము వారినుద్ధరించు దినమునవారు మీయెదుట చేసినట్టులే యప్పుడును తమయాశలు ఫలించునని భ్రమపడియప్రమాణములను చేయుదురు. వారట్లు చేయరా?—అవును. వారబద్ధీకులే. సైతాను వారిపై నధికారముపొంది దైవస్మరణము లేకుండఁజేసినది. మీరుసైతాను కక్షలోనివారు. ఏమి! సైతానుకక్ష నశింపదా? దైవమును అతనిప్రవక్తను తిరస్కరించినవారు కడునీచులుగా బరిగణింపఁబడుదురు. దైవమీతీర్పును వ్రాసిపెట్టెను. నేనును నాప్రవక్తయును శాశ్వతులము. దైవముబలవంతుఁడును శక్తిమంతుఁడునైయున్నాఁడు. దైవమందును, కడపటి దినమందును

నమ్మకముగల ప్రజలు దైవమును ఆతనిప్రవక్తను తిరస్కరించునట్టి వానియెడ ప్రేమ జూపునట్టివారలు వారితండ్రులైనను, బిడ్డలైనను, సోదరులైనను, దగ్గఱబంధువులైనను వారినిత్యజింపవలెను. అట్లొనర్చు వారిహృదయ సీమలందు దైవము మతధర్మములను వ్రాసియుంచెను. ఆయనశక్తివలననే వారిని బలవంతులఁ జేసెను. వృక్షచ్ఛాయలఁ బ్రవహించు నదీజలములచే నానందముగొల్పు నారామములందు వారికి శాశ్వతస్థానము నొసఁగును. వారియెడ దైవమును, దైవమునెడ వారును పరితృప్తులగుదురు. వారు దైవపక్షము లోనివారు-ప్రమాణములతో సంబంధములేనివారు. దైవపక్షమభివృద్ధిఁ జెందుటధ్రువ ... దైవమునకును ఆతనిప్రవక్తకును ప్రతికక్షులగు వారియెడ ముసల్మానులు సహకారులుగ నుండవలయునా? అసహాయులుగ నుండవలయునా? యనుధర్మనిర్దేశము చేయుటలో నీసూత్రములయందర్థవాదమేమియు లేదు.

ఇంకను పవిత్రమగు కొరానునందలి సురాయీఆలీఅమ్రాన్ "అమ్రాను కుటుంబము." అనుమూడవ యధ్యాయమునందీ క్రిందిధర్మము తెలుపఁబడినది.

"సకలలోకాధిపతివగు నోదేవా ! నీకిష్టమున్న వారికి రాజ్యము నిత్తువనియు, నీకిష్టములేనివారి రాజ్యమును గైకొందువనియు, నీకిష్టమగువాని నౌన్నత్యస్థితికి దెత్తువనియు, నీకిష్టములేనివానిని నైచ్యస్థితికి దెత్తువనియు, మంచి నీయధీనమేయ

నియు నీవేసర్వశక్తిమంతుడవనియు చెప్పుము; నీవు రాత్రిని పగలుగను, పగటిని రాత్రిగను చేయుదువు. నీవు విగతప్రాణులను పునర్జీవితులుగను సజీవులను విగతజీవులుగను చేయుదువు. నీయిష్టులనుభద్రముగా జూతువనియు చెప్పుము! భక్తులు భక్తులనేగాని భక్తివిహీనులను మిత్రులుగా గ్రహింపరాదు. అట్లైనచో చేయునోవాడు దైవకటాక్షమునకు దూరుడగును. వారినిమీరు ద్వేషింపనియెడల మీరు తుదకాతని కడకేవత్తురుగావున మీరట్లుచేయుక జాగ్రతగా నుండుడనియు దైవము మిమ్ములను హెచ్చరించెను. మీకడుపులోనున్నది దాచెదరో బైటపెట్టెదరో చెప్పుఁడు! దానిని దైవమెఱుంగును. ఆతఁడు సర్వశక్తిమంతుడు గావున నిహపరములలో నేమున్నదో యాతడెఱుగును. మీరుచేసిన పుణ్యపాపముల ఫలమనుభవించినప్పుడు మీరుపాపమునకు దూరముగ నుండకపోతిమి గదాయని పరితపింతురు. దైవము భక్తజనరక్షకుడు గావున నాయనయెడ జాగ్రతగ నుండవలయునని యాయనమిమ్ములను హెచ్చరించుచున్నాఁడు. మీరు దైవమును ప్రేమింతురేమో చెప్పుడు! అట్లైన నన్ననుసరింపుడు! దైవము క్షమించువాఁడును, దయామయుడును గావున మిమ్ములను ప్రేమించి మీపాపములను క్షమించును. దైవమునకును ప్రవక్తకును లోఁబడుమని చెప్పుఁడు! అట్లుగాక వెనుకంజవేసెదరేని మతహీనులగు మిమ్ము దైవము ప్రేమింపదు. ధర్మాచరణ పరాయణులారా! భగ

వదాదేశములను మీరేలనిరాకరింతురో చెప్పుఁడు. ధర్మమా
ర్గమునుండి మీరుతొలగినచో దైవము దానినెఱుఁగును. ఖా
ళదియె జెఱిఁగియు పెడమార్గము త్రొక్కుదురు: కాని మీరుచే
యునది దైవమెఱుఁగకపోదు. ఓభక్తులారా! పట్టిగ్రంథమును
మాత్రమే నమ్ముదురేని కొంతకాలమునకు మఱలనాస్తికులు
కావచ్చును. భగవదాదేశమును మీకు ప్రత్యక్షముగ దెలుపు
ప్రవక్తయున్నప్పుడు మీరేల నాస్తికులు కావలెను. అట్టి
వారినిదైవ మీవరకే ధర్మమార్గమున నడుపుచున్నాఁడు. భగ
వంతునియెడ నుంచవలసినంత భయముంచి యాతనినమ్మవల
యును చనిపోకుడు. మీరందఱు దైవనిర్మిత సూత్రములకు బద్ధు
లైయుండుడు. దానినుండి విడవకుఁడు! మీరుశత్రులుగ నున్నను
అన్యోన్య ప్రేమతో వర్తించునట్లనుగ్రహించినందులకును,
మీలో సోదరభావము కలిగించినందులకును మీరునరకముతో
బడుటకు సిద్ధమైనయెడ మిమ్మురక్షించుననియుఁ గృతజ్ఞులైయుం
డుఁడు. అట్లైనదైవాదేశము మీకువ్యక్తమై మార్గదర్శకమగును.
మీలో మంచిని, న్యాయమును, అనుష్ఠించువారును దుర్మార్గవ
ర్తనులు కానివారును అభివృద్ధినొందుదురు. ప్రత్యక్షనిదర్శన
ములు గాన్పించినను పరస్పరద్వేషము వదలక భిన్నులైయుండు
వారివలె నుండకుడు. అట్టివారికా? భయంకరమగు నరకము
కనిపెట్టుకొని యున్నది. ముఖములు తెలుపును నలుపునగు దిన
మున, మొగమునల్లనైన వారితో "మీనమ్మకము ప్రకారము

మీరునాస్తికులైర"ని దైవముచెప్పును. అప్పుడు నాస్తికులైనం
దులకు ఫలమనుభవింపుఁడు! మొగములు తెల్లనైనవారు దైవ
కృపకు పాత్రులగుదురు. వారుశాశ్వతముగా నట్లేయుందురు.
ఇవి భగవదాదేశములు. వీనినిసత్యముగా మీకుబోధించుచు
న్నాము. దైవము లోకహానిచేయఁడు. ఇహపరములయందలి
సమస్తమును దైవాధీనము. సర్వమును దైవమునందే లీనమగును.

"ఓభక్తులార! అన్యులతో సఖ్యముచేయకుఁడు! వారు
మీకపకారము చేయకమానరు. వారు మీనాశముగోరుదురు.
వారిమాటలయందుద్వేష మిదివరకే కాన్పించెను. వారిహృద
యములందింకను తీవ్రమగు క్రోధమున్నది. మీరు కనిపెట్టగల్గి
రేని మేమీవరకే నిదర్శనములను చూపియుంటిమి. చూడండి!
మీరు వారిని ప్రేమింతురు గాని వారు మిమ్మును ప్రేమింపరు.
మీరు గ్రంథమును సంపూర్ణముగ నమ్మెదరు. మిమ్మును కల
సికొన్నపుడు వారు మేము నమ్ముదుమని చెప్పుదురు. కాని
దూరమునందున్నపుడు ఆగ్రహమున వారు మీపై పండ్లుకొఱికె
దరు. "మీ ఆగ్రహముతో మీరు చావండి, మీదుష్టవృ
త్తిని దైవమెఱుఁగునని" చెప్పండి! మీకు దుఃఖముకలిగిన
వారు సంతోషింతురు. మీకు మేలుకలిగినవారు దుఃఖింతురు.
కాని మీరు స్థిరబుద్ధితో దైవమునెడ భయముగల్గి యుం
దురేని వారిద్వేషమార్గము మిమ్ములనెంతమాత్రము బాధిం
పదు. ఏలనన: దైవము వారుచేసినదానికి ఫలితము నిచ్చును.

ఈ వాక్యములు శాస్త్రమును (గ్రంథమును) నమ్మెడి యూదులను, క్రైస్తవులనుగూర్చియే స్పష్టముగఁ జెప్పబడెను. వానియందస్పష్టతగాని, నొక్కి చెప్పకపోవుటగాని, పరస్పరవిరుద్ధభావములుగాని కానరావు. యూదులను, క్రైస్తవులనుగూర్చి యింతకన్న స్పష్టముగఁ జెప్పిన మఱియొక యుదాహరణ మిచ్చుచున్నాను.

"ఓభక్తులారా! యూదులను, క్రైస్తవులను మీమిత్రులుగ భావింపవద్దు. వారొకరికొకరు మిత్రులు. మీలో వారితో స్నేహము చేయువాడు నిశ్చయముగ వారిలోనివాఁడే. అన్యాయప్రవర్తకులకు దైవము దారిచూపఁడు. అందుచే మీలోనట్టి మనోవ్యధకలవారు వేగిరపడి "మాయదృష్టములను తిన్నబఱుపనిచో మేము భయపడుచున్నాము" అని ప్రార్థించిన దైవమే వారికి జయమగునట్లాజ్ఞాపించును. వెంటనే తమ హృదయమునందలి కపటోద్దేశములను విడచి పశ్చాత్తాపము నొందుదురు. అప్పుడు భక్తులు వీరు మనఃపూర్వకముగ మీతోనుందుమని చేసిన ప్రమాణముల యర్థమేమి? వారిపనులు వ్యర్థములు. వారు నశింతురనియు చెప్పుదురు. ఓ భక్తులారా, మీలో నెవ్వరైన నాయనమతమునకు హానిచేసిరేని; భక్తులగువారి కనుకూలముగను, భక్తిహీనులకు ప్రతికూలముగను దైవమును ప్రేమించినట్టియు దైవభక్తి గల్గినట్టియు నొకజాతిని లేవదీయును. వారు దైవపక్షమునుబూని యుద్ధము చేయు

దురేగాని యితరాధికారములకు లొంగరు. ఇది దైవాదేశము. దైవము పరిపూర్ణుఁడును, సర్వజ్ఞుఁడును గాన వారికి నైశ్వర్యమిచ్చును. దైవమే మీమిత్రుఁడు. ఆయనప్రవక్తయు మిత్రుఁడే. దైవప్రార్థన చేయువారును, దీనులకన్నము పెట్టువారును, దైవమునకు విధేయులునగు భక్తులు మీమిత్రులే. ఎవ్వరు దైవమును ఆతని ప్రవక్తను, భక్తులను మిత్రులుగ నెంతురో వారు దైవపక్షమువారు. దైవపక్షమునిధిగ ప్రాముఖ్యత నొందవలసినదే. మీయెదుట మీమతమును నిరసించుగ్రంథమును స్వీకరించినవారగు నాస్తికులను మీమిత్రులుగ భావింపకుడు. భక్తులైనచో దైవభీతి గల్గియుండుడు! మీరు ప్రార్థనకు రమ్మని పిలిచినప్పుడు వారికర్థము తెలియక దూషించి హేళనచేయుదురు. ఓ గ్రంథమును నమ్ము ప్రజలారా! మేము దైవమును మాకు ముందుగవచ్చిన యాదేశమును నమ్మినందుకు మమ్ము దూషింపకుఁడు. అందువలన మీలో చాలమంది దైవాపరాధులగుదురని చెప్పుడు. దైవశాపము నొందినవారికిని, ఆయన ఆగ్రహముపాలైన వారికిని దైవదండనతప్ప వేఱుఫలము లేదని చెప్పుడు. అందు కొందఱి నాయన కోతులుగను, పందులుగను చేసెను. వారు దయ్యమును సేవించునట్టి దుస్థితియందుండి సన్మార్గమునుండి తొలగిరి. వారు మీయెదుట పడినపుడు "మేము నమ్మెదమని" పలుకుదురు. వారు నాస్తికులై మీకడకువచ్చి నాస్తికులుగనే పోవుదురు. వారి కపటమును దైవమెఱు

గును. వారిలో చాలమంది పాపభీతిలేక దైవమున కపకృతి గావించుచు నన్యాయార్జితముచే పోషించుకొనుచుండుటను మీరు చూతురు. వారుచేయునది లజ్జాకరము. వారి మతగురువులును, ధర్మవేత్తలును పాపపుమాటలు పలుకవద్దనియు, అన్యాయార్జితమును తినరాదనియు చెప్పలేదా? వారు చేసిన దంతయు పాపమే. "సూరాయిఆల్ మెయిధా" పవిత్రమగు కొరానునందలి 5వ యధ్యాయమున "జేబిల్" లేక "ఆహారము" అను దానియందున్నది.

పవిత్రమగు కొరానునందిట్టి వింకననేకములు గలవు. మహమ్మదీయులతో యుద్ధముచేయు నితరమతములవారితో సఖ్యముగ నుండరాదనియు అట్టివారియెడ సహాయసంపత్తిని జూపరాదనియు దైవమును ఆతని ప్రవక్తను తిరస్కరింపరాదనియు నట్లు, చేసినవారు దైవాగ్రహమునకును దుఃఖభూయిష్ఠమగు నరకమునకును, బాల్పడుదురనియు నట్టి ప్రతిధర్మమందున్నది. ప్రస్తుత సందర్భము నిస్సందేహముగ నట్టిదే. నిజముగ నీ విషయమున నిస్లాముధర్మము బహుక్లిష్టముగనున్నది. అధర్మకార్యమునందు మహమ్మదీయులైన నెందరులకు సాయపడరాదని శాసించుచున్నది. పవిత్రమగు కొరాను "ధర్మమును దైవ భీతియుగల విషయముననే యొండొరులకు సాయపడుము. పాపకార్యములందును దైవాపరాధమగు విషయములందు నొకరి కొకరు సాయపడవద్దు" అని చెప్పుచున్నది.

మహమ్మదీయులెందరైనను సహకార నిబంధన లిట్టిం వ నిస్లాముపైనను తన్మతస్థులపైనను యుద్ధముచేయుచున్న మతద్రోహుల యెడ సహకారమెట్లు పొసగును. ప్రభుత్వమువారీ నాటికి నదేచేయుచున్నారు. అట్టియుద్ధములో సహకారము చేయుటకూడనా? హిందూదేశమందు కరాచీ ఖిలాఫతు మహాసభనుగూర్చి యెవ్వరును తలపెట్టకపూర్వ మనేక నెలలకిందటనే సుప్రసిద్ధులగు 500 మంది హిందూదేశపు మహమ్మదీయ మౌల్వీలు అందుకు విరుద్ధమగు తీర్పును చేసియుండిరి. కాని మేము కరాచీ తీర్మానమునందు సైన్యముమాట తలపెట్టగనే గాంధి, రీడింగుల సమావేశము జరిగిన వెంటనే హఠాత్తుగా నహింసను భయోత్పాతముగ మార్చిన ప్రభుత్వమువారి లజ్జాకరమగు చర్యనుచూడుడు. కేంద్ర ఖిలాఫతు సంఘమువారి సెలవుపైన రాష్ట్రీయస్థానిక సంఘములవారు 5000 ఫత్వాల వరకు హిందూదేశమున బంచిపెట్టినపిదప నీఫత్వా రాజద్రోహకరమని ప్రకటింపబడినది. 20 వ శతాబ్దమునందు 32 కోట్ల ప్రజలనట్టి మోసముచే బరిపాలించుటకు సాధ్యముకాదని మనవి చేయుచున్నాను.

ఈయైదువందలమంది మౌల్వీలును జారీచేసిన ఫత్వా దేనిపై నాధారపడియున్నది? చండశాసనమగు పవిత్రమైన కొరానునందు స్పష్టముగ నొక్కిచెప్పబడిన మతధర్మముల మీదను పౌనఃపున్యముగు ప్రవక్తయొక్క ప్రవచనములపై

వాధారపడియున్నది. అనవసరమగు వ్యాఖ్యాన విమర్శాదులు లేకయున్నదున్నట్లే కనబరచుట యుత్తమమని నాయభిప్రాయము. పవిత్రమగు కొరానునుండి యిట నాలు ఉదాహరణములనిచ్చుచున్నాను.

(1) "భక్తులగువారు పొరఁబాటునగాక నితరుని చంపఁజనదు". అట్టి పొరబాటులకు కఠినప్రాయశ్చిత్తములు తరువాత గలవు.

(సురాయినైసా) 4 వయధ్యాయము.

(2) "ఎవఁడు బుద్ధిపూర్వకముగ మతస్థుని చంపునోవానికి నరకమే ప్రతిఫలము; శాశ్వతముగా వాడందుండును. దైవమును వానిపై కోపించి శపించి కఠినతరశిక్షను విధించును." (ఐడెమ్)

(3) "ఓభక్తులారా! ఇష్టపడనిచో నితరులసొత్తును తిని వేయకుఁడు. మీస్వజనమును చంపకుఁడు. దైవము మీయెడదయగలవాఁడు. అసహనముచే నెవ్వడక్రమముగ బ్రవర్తించునో వానిని మేముత్వరలో నరకమున ద్రోయుదుము. ఏలనన దైవమున కదిసులభము. కూడదన్న పెద్దపనులకు మీరువిముఖులగుదురేని మీతప్పులను మేము క్షమించి మిమ్ములను గౌరవముగా స్వర్గప్రవేశముఁ జేయింతుము." (ఐడెమ్)

(4) కెయిక్ద్రోహము—సోదరుని సోదరుడు చంపుటయను ప్రథమహత్యనుగూర్చిన ఆబెల్‌గారి యహింసాసిద్ధాంతము—(అట్టిపరిస్థితులలో నది ప్రతిమహమ్మదీయుని సిద్ధాంతమును) ఇట్లుచెప్పుచున్నది.

"నీవునాపై చేయియెత్తినను నేనునీపై చేయియెత్తను. ఏలనన; సర్వేశ్వరుడగు దైవమునకు నేనుభయపడుదును." కొరానునందు "ఇందువలననే యిస్రాయేలీయులకు నరహంతకులను, దేశద్రోహులనుదక్క నితరునిఁజంపినయెడ మానవజాతిని నశింపఁజేసినట్లే. ఒకప్రాణిని రక్షించినచో మానవజాతిని కాపాడినట్లే యని యేర్పరచితిమి" అనియున్నది.

(సురాయీమైధా 5 వ యధ్యాయము)

(5) "దైవేతరులను దైవముగ భావింపనట్టియు, దైవము చంపరాదని శాసించినప్రాణిని ధర్మమగు కారణమున్నప్పుడును, వ్యభిచరించినపుడును మాత్రముతక్క చంపకున్నట్టివారలే దైవమునకుప్రియులు. ఈతప్పెవడుచేయునోవాడు దాని ఫలమును ఆసామ్ (నరకములోని భాగము) నందనుభవించును. పునరుద్ధారణ దినమందు వానికి ద్విగుణమగు శిక్ష వేయబడును. ఆనరకమందగౌరవముగనాతడు శాశ్వతముగనుండును.

(సురాయీ ఆల్‌ఫర్కాన్ 25 అధ్యా.)

(6) "ధర్మమగుకారణములేని దైవముకూడదని శాసించిన వానిని చంపకుము.

(సురాయిబాని యిస్రేల్ 17 అధ్యా.)

మనము ప్రవక్త సాంప్రదాయములను చూడ మొదలిడిన నవి యసంఖ్యాకములు. అన్నియు స్పష్టముగ నొక్కిచెప్పెడివే యగుటచే నెవ్వియుదహరింపవలెనో యెవ్వి విడువవలెనో నిర్దేశించుట మిగుల కష్టము. కావున నేను కొన్నిటి నీక్రింద నుదహరించుచున్నాను. వానివలన మహమ్మదీయుఁ డితరుని చంపవలసిన న్యాయసందర్భములు తెలియగలవు.

(1) "మూఁడు సందర్భములయందు తప్ప మహమ్మదీయుని రక్తమును స్రవింపఁజేయరాదు. ప్రాణమునకు బదులు ప్రాణము తీయునప్పుడును, (నరహంతకునికిశిక్ష) వ్యభిచారమునకు శిక్షించునపుడును, తమ కక్షకు వినాశము దెచ్చువానిని శిక్షించునపుడును."

(ఇది బఖరి, ముస్లిమ్, ట్రిమిజి, ఆబుడాడ్, నాసాయి మొదలగువారి సుప్రసిద్ధ సాంప్రదాయములందున్నది.)

(2) "ఎవ్వని వాక్కాయములనొక మహమ్మదీయునికి హానిచేయఁడో యాతడే మహమ్మదీయుఁడు" బఖరి=బ; ముస్లిమ్=మ; ఆబుడాడ్=ఆ. డా; ట్రిమిజి=టి; మొదలైనవి.)

(3) "మహమ్మదీయుని దూషించుటతప్పు; అతనితో యుద్ధముచేయుట నాస్తికత" (కుఫూర్) బ; ము; టి; ఆ; డా; నాసాయి=నా; ఇబ్నిమజన్=ఇ. మ)

(4) "మాపై యుద్ధముచేయువారు మావారు కారు" (మహమ్మదీయుఁడుకాఁడు) బ, ము; టి; ఆ. డా.)

(5) "సమస్త దేవతలును మానవులు నొక్క మహమ్మదీయుని ప్రాణముదీయుటకు కారణభూతులైరేని దైవమువారి నందఱను నరకమున ద్రోయును" (టి. బెహాకీ=బె. టిబ్రాని=టిబ్రా.)

(6) "ఒక మహమ్మదీయుని చంపుటకొక్క సగము మాటనైనను సాయముచేసినవానినొసట దైవమీ వాక్యమును వ్రాయును. "దైవకృపారహితుఁడు" (ఇ. మ. బె. అస్ బహానీ.)

(7) "దైవదృష్టిలో మహమ్మదీయుని హత్యప్రళయముకన్న నుత్కృష్టమయినది" (నా. బె)

(8) దైవదృష్టిలో మహమ్మదీయుని హత్యకంటె ప్రళయము సులభకార్యము." (మ. నా. టి మ.)

(9) "దైవమన్నిపాపములను క్షమింపవచ్చును. కాని నాస్తికుఁడుగ చనిపోయినవానిని, బుద్ధిపూర్వకముగ ముసల్మానుని చంపినవానినిమాత్రము క్షమింపఁడు." (ఆ. డా. ఇబ్నిహాస్బాక్. నా. హాకీమ్.)

(10) "న్యాయాన్యాయ విచక్షణలేక నెవఁడు మహమ్మదీయునిచంపునో; అట్టివాని నిత్యనైమిత్తిక కర్మానుష్ఠానములను దైవమంగీకరింపఁడు" (ఆ డా.)

(11) ప్రతిమహమ్మదీయుని ప్రాణమును, గౌరవమును, అర్థమును, ఇతరమహమ్మదీయునకు హరామ్ (అన్యాయము)" (మ)

(12) "నరకమునకు ఏడుద్వారములు గలవు. అందొకటి నామతస్థులను చంపువారికి" (టి.)

(13) "మహాపాపములేవన, ఒకని దైవదూరునిగఁ జేయుట, తలిదండ్రులయెడ నవిధేయత, కూడనివానిని చంపుట యనునవి" (బ. ము. మొదలైనవి.)

(14) "స్వర్గమునకు పోదలచినవాడు చేరెడు మహమ్మదీయరక్తమైనను తినుటకుచంపు పిట్టరక్తమంతయైనను ఒలికించినచో నేమానవుఁడైనను స్వర్గద్వారము యొద్దనున్నపుడు దైవమడ్డుదూరును." (టి. బ. బె.)

(15) "ఎవడు నాయనుచరులపై కత్తిదూసి యుక్తాయుక్తవివక్షత లేక భక్తులనుగాని, వారిసహచరులనుగాని విడువక ధర్మవిరుద్ధముగ నొక్కరీతినే ఖండించునో వానికి నేనుగాని నాకు వాడుగాని లేనివారము. (అనగా అట్టివాడు ముసల్మానుకాడు. ప్రవక్తకు నాతనితో సంబంధములేదు)" (ము.)

(16) "ఇరువురు మహమ్మదీయు లొండొరులపై ఖడ్గాఖడ్గిని పోరినచో హతుఁడును హంతకుఁడును నరకమునకు జోదురు, ప్రజలు "ఓ భగవానునిప్రవక్తా! హంతకుని నకరప్రాప్తికికారణము విశదమేకాని, హతునికట్లు జరుగనేల ?ని" య

యడుగప్రవక్త "తనసోదరుని చంపనుంకించెనుగావ" అని బదులుచెప్పెను. (బ. ము. టి. మొదలైనవి.)

ఇక రెండుదాహరణముల నిచ్చెదను. వానికి ప్రత్యేక ప్రాముఖ్యత నీయవలసి యుండుటచే నుద్దేశపూర్వకముగా మిగిలిచియుంటిని. హజరత్ ఓమర్ గారి కుమారుడును సుప్రసిద్ధ ధర్మశాస్త్రవేత్తయునగు హజరత్ అబ్దుల్లాగారి సాంప్రదాయమును ఇబ్నిమజా యీవిధముగ చెప్పెను.

భగవంతుని ప్రవక్తకాబాకు (పైగంబరు సమాధి) ప్రదక్షిణము చేయుచు నిట్లు జెప్పుటఁ జూచితిని:—"ఓకాబా? నీ వెంతయుత్తమమైనదానవు! నీపరిసరములెంత పవిత్రములు. నీ వెంతగొప్పదానవు! నీపవిత్రత యెంతఘనమైనది! అయిన నీమహమ్మను ఆత్మయే ప్రభునిహస్తగతమో అతనిసాక్షిగ నాతని భక్తుల పవిత్రతయే దైవదృష్టియందు నిశ్చయముగ ఘనతరము. అతని పరికరములును రక్తమునుకూడ ఘనతరములే!" ఇక నీనాస్తిక ప్రభుత్వము భగవానుని పవిత్రతకంటె మిక్కుటమగు మహమ్మదీయుల యర్థప్రాణముల పవిత్రతనుకాపాడుమని చెప్పినందులకార్గురు ముసల్మానులను—ఒక్క హిందువును—ఆ రెండిటి (అర్థప్రాణములు) పవిత్రతను భంగపరచినమీదట నేరస్థులుగ జేసినది!

నేనుదహరించిన కడపటి సాంప్రదాయము కడపటిప్రవక్త యీసందర్భమున చెప్పినకడపటిమాట యొక్కటియే. ఆయన

మూడుమాసములకు దైవకార్యములను ముగించి యవతారమును చాలించుటకుముందు మక్కాకు కడపటియాత్రకై వెళ్ళినపుడచట లక్షదెబ్బదియైదువేలమంది యాయనతో నుండిరి. హాజ్ దినమున నట్టి మహాసంఘమునందుపన్యసించుచు నాదినమేమో యెరుగుదురాయని వారిని ప్రశ్నించెను. వారెరుగమని చెప్పిరి. ఆదినముయొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పుటకట్లు ప్రశ్నించిరేగాని వారికి తెలియదని యాయన యెఱుగుదుమని చెప్పిరి. "దైవము నాతనిప్రవక్తయు బాగుగ నెఱుగుదురు. అని చెప్పిరి. ఆయన యది యేమాసమని యడిగినప్పుడును వారట్లే చెప్పిరి. తుదకాయన యది యేపట్టణమని యడిగినప్పుడు నదే జవాబుచెప్పిరి. అప్పుడు ప్రవక్త "జాగ్రత ! నిజముగ మీరక్తము, మీసొత్తు, మీగౌరవమును ఈనాడీపట్టణముననీనెలలో న్యాయవిరుద్ధమని శాసింపబడెను. (హరామ్)జాగ్రత్త నేను వెడలిపోయిన పిదప నొండొరులకుత్తుకలు గోసికొని నాస్తికులుగమారకుడు" అని చెప్పెను. ఈధర్మమాతని సమస్త సాంప్రదాయములయందును, చరిత్రమందును, జీవితచరిత్రమందును వ్యక్తీకరింపబడెను.

ఇట్టి నాస్తికత్వమునకే ప్రభుత్వము ముసల్మాను సైనికులను ఇకను రారమ్మనుచున్నది. ఇట్టి పవిత్రసమయమున ప్రవక్త చేసిన పవిత్రోపదేశమును వారికిమేము జ్ఞాపకముచేసినప్పుడు జజీరత్ ఉల్ అరబ్ నందు సకలమహమ్మదీయేతర

ప్రజాపత్యబహిష్కారమునుగూర్చిన ప్రవక్త యంత్యసందేశమునైనను లెక్కచేయవలదని కోరెడిప్రభుత్వము: వారి చట్టప్రాకారము మామీద నేరారోపణచేయు కోరికను, హక్కునుగూడ ప్రమాణపూర్వకముగ వదలిపెట్టిన బ్రిటీషురాజ్యాధిపతులయందలి ప్రకటనలకును విరుద్ధముగ మమ్ములను నేరస్థులుగ జేసెను. ఇస్లాము మతధర్మమెల్లరకు బోధపడునట్లొక్క సందర్భమును చెప్పెదను. రాణీగారు ప్రకటన జారీచేయకముందు జరిగిన సిపాయికలహము ఆవుక్రొవ్వును, పందిక్రొవ్వును కలిపి తూటాలకు పూసిరను నమ్మకముతో ప్రారంభమయ్యెను.

అయితే నేనుదహరింప శక్యమగువానిలో మిక్కిలి యుత్తమమగు ప్రమాణ్యానుసారముగ నిస్లాము (మతధర్మము) పందిమాంసము తినకున్న ప్రాణాపాయము కల్గునేని మహమ్మదీయుడు దానిని తినవచ్చునని చెప్పుటేగాక నిరాకరించినచో పాపియై చనిపోవునని స్థిరపరచుచున్నది. కాని తనసోదర మహమ్మదీయుని చంపకున్న ప్రాణము తీయుదుమన్నను చంపుటకుతాను నిరాకరింపవలసినదే. అయినను సైనికులు చేరబోవునప్పుడు టీకాలు వేయించుకొనుట కభ్యంతరమున్నదా! యను కోమల హృదయులగు ప్రభుత్వమువారు ముసల్మానును స్వమతపరిత్యాగముకంటెను, పందిమాంసము తినుటకంటెను కడునీచమగు నొకకృత్యమును చేయుమని నిర్బంధించుచున్నారు.

ఆతడట్టి పరిస్థితులలో హృదయపూర్వకముగ నమ్మిన

మతమునైనను విసర్జింపవచ్చునుగాని సోదరమహమ్మదీయులెంతమాత్రమును చంపరాదు. మతసహనమను పెద్దకబురులును మువ్వురు రాజ్యాధిపతుల ప్రకటనలను సార్థకములైనచో మేమిట్టిసమయమున సేననువిడిచి ముసల్మాను సైనికులను రమ్మనుటచే న్యాయసమ్మతమును, మతసమ్మతమునగు విధిని నెరవేర్చితిమిగావున పాపాత్ములముగాని నేరస్థులముగాని కాజాలము.

రెండవముద్దాయీ మౌలానాహుస్సేన్ అహమద్ గారిని తమస్టేటుమెంటు నిత్తురాయని మేజిస్ట్రేటు అడిగెను. ఆయన యిచ్చెదమనిరి. మౌలానాగారు ఉరుదులో చెప్పప్రారంభింప ప్రభుత్వపు దుబాసీ తాను ఆయనయొక్క కఠినమగు ఉరుదూ భాషను తర్జుమా చేయజాలనని చెప్పెను. మేజిస్ట్రేటుగారు మౌలానాగారి కింగ్లీషువచ్చునాయని యడిగిరి. రాదని మౌలానాగారు ప్రత్యుత్తరమిచ్చిరి. మేజిస్ట్రేటు ముద్దాయీలెవరైన మౌలానాగారి ఉరుదూను తర్జుమా చేయగలరాయని యడిగిరి షౌకతాలీగారు తాము అసహాయవాదులగుటచే కోర్టువారికెట్టి సహాయమును చేయజాలమని చెప్పిరి.

మేజి—మీరసహాయవాదులగుటచే స్టేటుమెంటులియ్యమని చెప్పిన నేనుసంతోషించెదను. (నవ్వు.)

డాక్టరు కిచ్లూగారేమైన చెప్పుదురాయని అడుగ ఆయన ఉరుదూలో స్టేటుమెంటును ప్రారంభించిరి. కాని యింగ్లీషున

మాట్లాడుమని కోర్టువారు కోరిరి.

డాక్టరు కిచ్లూ—నేను ఇంగ్లీషున మాట్లాడగలను గాని మొదట నుపన్యసించినభాషయు, నాభావములను సరిగావ్యక్తపరుపగల భాషయునగు నురుదూలో మాట్లాడుటయేమంచిదని నాయభిప్రాయము.

మేజి—దానివలన కాలహరణముమాత్రమే యగును.

డాక్టరు—పాపము, నేనేమిచేయను.

మేజి—మీరు ఉరుదులో చెప్పునది నేను ఇంగ్లీషులోనికి తర్జుమా చేయగలనని తలచెదను. ఐనను మీరింగ్లీషున చెప్పుటమంచిది.

డాక్టరు—వీలులేదండి! చింతిలుచున్నాను.

మేజి—అట్లైన మీరింగ్లీషున స్టేటుమెంటు నియ్యనున్నారని వ్రాయవలసి యుండును.

డాక్టరు—మీయిష్టప్రకారము చేయవచ్చును.

—పీర్ గులామ్ మజీద్ గారి స్టేటుమెంటు—

వారేమైనను చెప్పుదురాయని యడిగినపుడు మజీద్ గారీక్రింది స్టేటుమెంటు నిచ్చిరి.

పదుమూడు శతాబ్దములక్రింద పవిత్రమగు కొరానునందు మహాదైవము ఆతని యాజ్ఞలకు విరుద్ధముగ తీర్పు నిచ్చెడి న్యాయస్థానములను జలీమ్‌గ భావింపవలెనని శాసించెను. ఇంకొకచోట మాతగవులనుపరిష్కరించుకొనుటకు పవిత్రమగు

కొరాను ననుసరించు న్యాయస్థానములకుదక్క నితరములకు బోరాదని శాసింపఁబడినది. అట్టిన్యాయస్థానములను బహిష్కరింపవలసినదిగ మాకు 1340 సంవత్సరముల క్రిందటనే యాజ్ఞయైనది. దేశమందన్నిచోటులను కొరాను వాక్యమే ప్రమాణమనియును అందుశాసనమున్నది. కొరాను రెండవ సంపుటమందితరులు చెప్పిన దానికన్న కొరాను శాసనము నాధిక్యముగ నెంచనివాడు నావలనను ఇతరులవలనను శాపము నొందునని యున్నది. ఏమహమ్మదీయుఁడైన నితర మహమ్మదీయునితోఁ బోరాడినను, చంపినను ఆతడు శాశ్వతనరకము బడసి దైవశాపమును ఇతరుల శాపమునుబొంది ప్రత్యేకముగ నేర్పరుపబడిన నరకభాగమందు వసించునని యున్నది. దైవదృష్టిలో నుత్తముఁడగు ముసల్మానును చంపరాదని నిషేధింపఁబడెను. ఆయన నిర్యాణమునకు మూడుమాసములుముందు మహమ్మదు చెప్పిన ధర్మములో మహమ్మదీయ సోదరుని రక్తపాతముగాని, యాస్తి నపహరించుటగాని యధర్మమని చెప్పియుండెను. మహమ్మదీయ హంతకుఁడు భ్రష్టుఁడనియు, కాఫర్ అనియు చెప్పఁబడెను. ప్రపంచ ప్రళయమునైన సహింపవచ్చునుగాని ముసల్మాను లొండొరులను చంపుకొనుట సహింపనని ప్రవక్త నుడివెను. ఏమహమ్మదీయుఁడైనను ఇతర మహమ్మదీయుని చంపుటతప్ప నిర్బంధముమీద నెట్టి పాపమునైనఁ జేయవచ్చునని యున్నది. కావుననేను విద్యాధికుఁడనగు

ముసల్మానును, పీరును నగుటచే నామహమ్మదీయ సోదరులకు కొరాను ధర్మము లుపదేశించుట నాకువిధి. ముసల్మానులందఱకు నితర ముసల్మానులను చంపరాదని తెలియఁజెప్పుమని కొరాను శాసించుచున్నది. ఏన్యాయస్థానమైనను కొరాను శాసనము క్రమమగునా కాదాయని విచారింప దలచినచో నది ప్రపంచమున ముసల్మాను లుండరాదని కోరుచున్నట్లు స్పష్టపఱచుటయే. జూన్, జూలై నెలలో చేయఁబడిన తీర్మానము 1340 వత్సరములనాటిది. దానిని మహమ్మదాలీగా రుపపాదింపలేదు. ప్రవక్త (దైవమాతనికి శాంతినిచ్చుగాక) యును దైవము నుపపాదించి యామోదించిరి. ఈప్రపంచమున 44 కోట్లు ముసల్మానులున్నారు. వారనుదినము నీతీర్మానమును పఠింతురు. ఈలోకమున ముసల్మానులును, వారిమతమును నశింపవలెనని కోరెడి న్యాయస్థానము నెదుట నెట్టిస్టేటుమెంటు నిచ్చుటకు నాకిష్టములేదు. కొరాను నశింపఁ జేయదలచిన యేసంఘముగాని తనంతతానే నశించునని పవిత్రమగు కొరాను చెప్పుచున్నది. కాబట్టి మామతము మహమ్మదాలీనిగాని, షౌకతాలీనిగాని నిర్బంధించుట వలనగాని, మామేమును కడతేర్చుట వలనగాని నశింపఁజాలదు. ఈవిషయమునుగూర్చి కొరానునుండి యింక నేమియు చెప్పదలచుకొనలేను

మేజి—ముటాఫికా ఫత్వాపై మీరు సంతకము చేసిరా?

పీర్—చేసితిని. దానిపై సంతకములు చేసిన 500

మందిలో నేనొకఁడను. మా సర్వస్వము సింధు ఉలేమా మహాసభవారు దానిని తిరుగ బ్రచురించుటకు తీర్మానించిరి. నేను దానిమీదను సంతకము చేసితిని. ఏలనన అందు కొరానులోని 19 ధర్మములును, పవిత్రుఁడగు ప్రవక్తయొక్క 3 సాంప్రదాయములు నున్నది. ఆఫత్వా బహిష్కరింపఁ బడినచో కొరానులోని 19 ధర్మములును, బహిష్కరింపఁబడినట్లే కొరానున కెగ్గువాటిల్లుటకే ముసల్మానును సహింపఁడు.

ఇట్టిస్థితిలో (సాయంత్రం గం 5-40 ల వేళ) మౌలానా మహమ్మదాలీగారు నమాజుచేసికొను వేళ ఇంక పదినిముసములుమాత్రమే యున్నందున నరగంట పఱకు విచారణ నాపవలెనని కోర్టువారికి జ్ఞాపకము చేసిరి. మేజిస్ట్రేటుగారు 6 గంటలవఱకు కూర్చుండ దలచిరికాని విచారణ వాయిదా వేయుటకు సమ్మతించిరి.

—: నాలవనాటి విచారణ :—

(1921 సం॥ రం సెప్టెంబరు 29 వ తేదీ గురువారము కరాచీ)

నాయకుల కేసు తిరుగ సెప్టెంబరు 29 వ తేదీ గురువారము ఉదయం గ 11 లకు విచారణ ప్రారంభమయ్యెను. నాయకులు ఖాలిక్ డినాహాలువద్దకు గ 11-5 లకు వచ్చిరి. హాలు బైట గుంపులుగాగూడిన ప్రజలు నాయకులను "అల్లాహో అక్బర్, వందేమాతరం" మొదలగు ధ్వనులతో స్వాగతమిచ్చిరి.

మహమ్మదాలీగారు తమతరువాయి స్టేటుమెంటును జెప్పు

వ్రాతగానికి చెప్పుటకు ఒకగంటమాత్రమే వ్యవధి యిచ్చుటచే తాము దానిని పూర్తిచేయ వీలుకాలేదని చెప్పిరి. చాలమాటలాతనికి వర్ణక్రమము చెప్పవలసి యుండుటచే విశేషకాలహరణామైనదని చెప్పిరి.

మేజి—మీ స్టేటుమెంటును చెప్పుటకింకను వ్యవధినిత్తును.

మేజిస్ట్రేటుగా రప్పుడు డాక్టరు కిచ్లూగారిని ప్రశ్నించిరి.

మీరు 1921 జూలై 9 వ తేదీని కరాచీలో జరిగిన అఖిలభారత ఖిలాఫతు మహాసభయందుంటిరా?

డాక్టరుకిచ్లూ—అట్టి ప్రశ్న వేయుటలో మీయుద్దేశమేమో నాకు తెలియనందున నేను దానికి జవాబు చెప్పదలచుకొనలేదు.

మేజి—దయచేసి ఆప్రశ్నకు జవాబు చెప్పుదురు—

డాక్టరు—కోర్టువారు నేడు తమకార్యక్రమముమార్చిరనితోచుచున్నది. నిన్నటిదినమున ముద్దాయీ తనస్టేటుమెంటు నిచ్చిన పిదప ప్రశ్నలడిగిరి. ఈదినమున మీరు ప్రశ్నలతోనే ప్రారంభించిరి. ఇప్పుడు నేను స్టేటుమెంటు నిచ్చుటకు వీలుండునో లేదో నాకు తెలియుటలేదు.

మేజి—అవును. మీయభిప్రాయము నాకు తెలిసినది. నిన్నటికార్యక్రమము తప్పు. మీరుస్టేటుమెంటు నిచ్చుటకు ఆఖరున వ్యవధి యీయఁబడును. ఇప్పుడు ప్రశ్నలకు జవాబు చెప్పుటకు మీరు సంసిద్ధులేనా?

డాక్టరు—ఇంతవఱకు జరిగిన కార్యక్రమము తప్పని కోర్టువారొప్పుకొన్నందులకు నాకు సంతసమగుచున్నది. నేని ప్రశ్నలకు సమాధానము చెప్పదలచుకోలేను. వాని యన్నిటి విషయము నాస్టేటుమెంటులోనే చెప్పెదను.

మేజి—సరే. అట్లైన మీరేప్రశ్నలకును జవాబు చెప్పదలచుకోలేదని వ్రాసెదను.

డాక్టరు—మీయిష్టమువచ్చినట్లు వ్రాసికొనవచ్చును.

మేజి—(ఖిలాఫతు) మహాసభలో నితరసంగతులతోఁ బాటీసంగతికూడ వివరింపఁబడిన యీరవతీర్మానమును బలపరచుచు మీరుమాట్లాడిరా? "ప్రస్తుత సమయమున మహమ్మదీయునికి బ్రిటీషు సైన్యమందు చేరుటగాని, సైన్యములో నుండుటగాని, యితరులను చేరుమని ప్రోత్సహించుటగాని సర్వవిధముల మతవిరుద్ధమై యున్నది. దరహాముమీద మహమ్మదీయులందరకును ముఖ్యముగా ఉలేమాలకును సైన్యమందున్న ప్రతి మహమ్మదీయునకు ఈమతధర్మములను స్పష్టముగ తెలియఁబరచుట విధియై యున్నది."

డాక్టరు—మీరు శ్రమలేకుండుటకు నేను చెప్పవలసిన దంతయు స్టేటుమెంటులోనే చెప్పెదను.

మేజి—నేను చేయుచున్న కార్యక్రమమును చేయవలెను.

డాక్టరు—ఈదినమున మీరు కార్యక్రమము ననుసరించినందులకు నాకుసంతోషమే. కాని నిన్న నేలననుసరింపలేదో

నాకాశ్చర్యముగ నున్నది.

మేజి—పైమాటలతో మహాసభలోనొక తీర్మానము చేయబడెనా?

డాక్టరు—ఈప్రశ్నకు జవాబు నేను చెప్పదలచుకొనలేదు.

మేజి—సాక్షులనుగూర్చి కాని, వాఙ్మూలములనుగూర్చి కాని మీరేమైన చెప్పవలసియున్నదా?

డాక్టరు కిచ్లూగారప్పుడు తమస్టేటుమెంటును చెప్పనారంభించిరి. మేజిస్ట్రేటు కొన్నివాక్యములను వ్రాసి యిఁక వ్రాయననిచెప్పి యీదిగువ సంగతులను వ్రాసికొనెను—ముద్దాయీ అసందర్భములగు సంగతులను చెప్పుటచేతను అవి కేసునకు సంబంధించియుండక పోవుటచేతను, వానిని వ్రాయవలసిన యవసరము నాకుకనబడలేదు. ఎట్లైన తనయిష్టమువచ్చిన స్టేటుమెంటును ముద్దాయీ వ్రాతమూలకముగ దాఖలుచేయవచ్చుననియు, దానినిగూర్చి ఆలోచింతుమనియు చెప్పితిని. ఇది జరగినపిదప మేజిస్ట్రేటు మరికొన్ని వాక్యములను వ్రాసికొని మరలనిట్లువ్రాసెను. "ముద్దాయీ లాప్రకారము వాదించ దలచుకొనెను. అదిస్టేటుమెంటుకాదు గావున వ్రాయుటమానితిని.

డాక్టరు కిచ్లూగారి స్టేటుమెంటు

కిచ్లూగారి సంపూర్ణ వాఙ్మూల మీక్రిందనీయఁబడినది

ప్రప్రథమమున నేను నాసోదరుఁడుగు మహమ్మదాలీ

నిన్నటిదినమున మతవిషయమై పవిత్రమగు కొరానునుండి యిచ్చిన దృష్టాంతములతోను, ప్రవక్త సాంప్రదాయములతోను పూర్తిగా నేకీభవించుచున్నానని తెలుపుచున్నాను. అసహాయవాదినగుటచే నేనీ కోర్టువారికి వాక్కుచేతగాని, కార్యరూపముగాని, యేపాటిసాయమును చేయజాలనని విస్పష్టముగాచెప్పుచున్నాను. అట్లైనను వారిట్టియపవిత్రకార్యమునకు దొడైరని నాకువిచారముగనున్నను, మేజస్ట్రేటునకుగాని, మిత్రుడగు ప్రభుత్వన్యాయవాదికిగాని ఆత్మగౌరవ భంగకరములగు మాటలేమియు నేనుచెప్పదలచుకొనలేదని స్పష్టపరచుచున్నాను.

మేజి—మీ యీయభిప్రాయము అసందర్భమగుటచే నేనువ్రాయజాలను.

డాక్టరు—అది సందర్భముగనేయున్నది. ఏలనన, నేను ప్రతివాదము చేయకుండుటకును, సవాళ్ళువేయక పోవుటకు నుండుకారణము తెల్పుచున్నాను. ఒక హైందవన్యాయాధిపతి యిట్టినీచకార్యమును (Dirty work) చేయుచున్నందులకు నిశ్చయముగ నాకువిచారమగుచున్నది.

మేజి—మీయిష్టమువచ్చినది మీరు చెప్పుటకధికారముకలదు. కాని మీరుచెప్పినదంతయు నసంగతమగుటచే నేను వ్రాయజాలనందులకు చింతిలుచున్నాను. మీరుచెప్పినదం

తయు నసంగతముగ నుండుటచే నేను వ్రాయుటమానితినని వ్రాసెదను.

డాక్టరు—మీయభిప్రాయ ప్రకారమసంగతముగ దోచిన నాస్టేటుమెంటులోని యేభాగమును తామువ్రాయరని నాకర్థమైనది. ప్రభుత్వన్యాయవాదికేసు పూర్తిగస్పష్టపఱుప లేదు. సాక్షుల వాఙ్మూలములను బట్టి నాపై నారోపింపబడిన నేరము నేనొకతీర్మానమును బలపరచుటయని నేనుకనిపెట్టితిని. ఇప్పుడు మీరు నాకుకనబరచుచున్న తీర్మానము మహాసభలో నామోదింపబడిన తీర్మానమేయని చెప్పజాలకపోయినను, ఆతీర్మానమునందలి ప్రతిమాటయును నాడునేను బలపరచితిని:— ఇప్పుడును పూర్తిగ బలపరచుచున్నాను. ఎట్లైనను ఆతీర్మానమును నేనుపూర్ణముగ బలపరచుచున్నాను. అట్టి తీర్మానమొకటి యింతకుబూర్వమే గోకాల్ నందు నేను బలపరచియుంటిని. యీతీర్మానము ఇం. పీ. కో. 120 బి, 131,505 లేక మరియే యితరసెక్షనులకును వర్తింపదు. నన్నిసెక్షనులక్రింద విచారించుచున్నటులనే నూహించుచున్నాను. ప్రభుత్వన్యాయవాదిగాని, కోర్టువారుగాని యింతవఱ కేసెక్షనుక్రింద నాపై నేరస్థాపనగావించిరో తెలుపలేదు.

అసహాయవాదినగుటచే న్యాయవిషయమును గాని, శాస్త్రవిషయమునగాని, యీసమస్యనుగూర్చి తర్కింపదలచుకొనలేదు. నాయభిప్రాయ ప్రకారమీకేసు ఇండియన్ పీనల్

కోడ్డుక్రిందికి రాదు. అందులకు ముఖ్య హేతువేదియన, బ్రిటిషు ప్రభుత్వమింతవఱకు హిందువులకును, మహమ్మదీయులకును, పారసీకులకును, క్రైస్తవులకును, వాగ్దత్తముచేయబడిన మత స్వాతంత్ర్యముపై నాధారపడియుండెను.

మేజి — నేనా హేతువులకును వ్రాయదలచుకొనలేదు. స్టేటుమెంటును మాత్రము వ్రాయుదును.

డాక్టరు — తీర్మానములోని ప్రతిమాటయును నేను విశదపరచవలెను. నేరము రుజువు చేయవలసిన వారుమీరు. అట్లు కాదని నేనుచూపింతును. మీరు నేరమేయనుకొనుచో నాకు లక్ష్యము లేదు.

మేజి — ఆ హేతువులను నేను వ్రాయజాలను. మీరు వ్రాతమూలమగు స్టేటుమెంటు నిచ్చిన బాగుండదా ?

డాక్టరు — నేను వ్రాతమూలమగు స్టేటుమెంటు నియ్యగలిగినచో వాగ్రూపముగను ఇయ్యగలను. అట్లు చేయుట నా స్వతంత్రాభిప్రాయ విరుద్ధము. నేను తలచుకొన్న కేసు లాప్రకారము వాదించగలను. కాని నాకది యిష్టము లేదు.

మేజి — (మాటకడ్డమువచ్చి) ఇవియును హేతువులే

డాక్టరు కిచ్లూగారు తిరిగి చెప్పనారంభించిరి — అట్టి తీర్మానములు కలకత్తా, నాగపూరు మున్నగు స్థలములందును చేయబడెను. అచ్చటకూడ నేనువానిని బలపరచియుంటిని.

మేజి — కలకత్తా, తీర్మానముతో మాకేమియు సంబంధము లేదు. కరాచీ తీర్మానమునుగూర్చి మీరేమైన చెప్పవలసిన చెప్పండి !

డాక్టరు కిచ్లూ — మీరు గోకాల్ తీర్మానమును తలపెట్టిరి. ప్రభుత్వాభిప్రాయమునకు విరుద్ధముగ కలకత్తా, నాగపూరు, మయుతుల్ ఉలేమా సభ మున్నగు నితర సభలుకూడ నీ తీర్మానమును చేసియుండెను. ఇప్పుడును అట్టి తీర్మానములు చేయబడుచున్నవి. వానిని నేనేకాదు. భారతదేశమంతయు బలపరచుచున్నది. ఇది వ్రాయండి.

మేజిస్ట్రేటు — (మాటకడ్డము వచ్చి) మీరు హేతువులను చెప్పవలదనియు కేసునకు సంబంధించిన స్టేటుమెంటు నిమ్మనియు మరియొకసారి చెప్పుచున్నాను.

డాక్టరు — నేను కనిపెట్టినట్లు కోర్టువారి పంథమారినది. ఇట్టి పక్షపాత ప్రహసనముతో నాకు సంబంధము లేదు. కాన నేను చెప్పదలచుకొన్నది చెప్పుట మానెదను.

మేజి — మీరు స్టేటుమెంటుపై చేవ్రాలు చేయుదురా ?

డాక్టరు — ఉఁహుఁ.

ఈ సందర్భమున తొలిదినమున మేజిస్ట్రేటు వ్రాసిన తమ స్టేటుమెంటును చదువుకొనుచున్న మౌలానా మహమ్మదాలీగారు లేచి నిలుచుండి యిట్లు చెప్పిరి:—

నేను తరువాయి సంగతులను చెప్పుటకు మఱియొక స్టేటుమెంటును దాఖలుచేయుమనని మీరు నా స్టేటుమెంటులో నుదహరించిరి. మీకోరిక మీదను, సలహామీదను మాత్రమే మిగత స్టేటుమెంటును యీదినమున చెప్పదలచి నిన్నను ముగించితినని మీరు వ్రాయవలెనని నాకోరిక. మీరు నన్నడిగిన ప్రశ్నలలోఁ గొన్నిటికి నేనిచ్చిన జవాబులవల్ల నేరస్థాపన గ్రంథములో వచ్చిన సందర్భము లోపములను పూర్తిచేయుటకు తాము ప్రశ్న లడిగినట్లు వ్రాయవలెను.

తమ స్టేటుమెంటులో కొన్నిమాటలను మేజిస్ట్రేటుగారు వ్రాయక విడిచిపెట్టిరని మౌలానా మహమ్మదాలీగారు చెప్పినది యనవసరమని మేజిస్ట్రేటు జవాబు చెప్పెను. అందొక వాక్యమేమన; మౌలానా మహమ్మదాలీగారు థార్ పార్కార్ జిల్లా పోలీసు సూపర్నెంటు ఉరుదుతీర్మానమునకు చేసిన యింగ్లీషు తర్జుమా సరియైనదని చెప్పుటకును, అందలి తప్పులను సవరించుటకును ఆయన బడిపంతులు కానని చెప్పినది.

మేజిస్ట్రేటు సమాధానము చెప్ప లేదు.

అప్పుడు శ్రీ శంకరాచార్యులవారిని మేజిస్ట్రేటు కొన్ని ప్రశ్నలడిగెను. శ్రీశంకరాచార్యులవారు కురిచీలో గూర్చుండి యేదో చెప్ప ప్రారంభింపంగ మేజిస్ట్రేటు ఆయన చెప్పదలచినది నిలుచుండి చెప్పవలెననెను.

ఆచార్యులవారు తాము నిలుచుండి ప్రశ్నలకు జవా

బియ్యమని చెప్పుచు మేము మా ఆధ్యాత్మికగురువునొద్దతక్క నింకెవరి యెదుటను నిలఁబడము. మేము జైలునకు వెళ్ళుదుము. కష్టము లనుభవింతుము. కాని సన్యాసధర్మములకు భంగము గల్గింపము. ఈవిషయము మామత స్వాతంత్ర్యమునకు భంగకరము. మేమీకోర్టు అధికారమెంతమాత్రము నంగీకరింపము. బుద్ధిపూర్వకముగ సన్యాసధర్మములకు భంగము చేయము. సాక్ష్యమువలన మామీద నేనేరమును లేనట్లు స్పష్టమైనది.

మేజి—మీరు నిలఁబడునంతవఱకు నేనేమియు వ్రాసికొనను. [మేజిస్ట్రేటు జ్ఞాపకార్థ మీదిగువసంగతిని వ్రాసెను:— ముద్దాయీ నిలబడి ప్రశ్నలకు జవాబుచెప్పుటకు నిరాకరించినందున ప్రశ్నలు వేయుట మానివేయడమైనది.]

మేజిస్ట్రేటు అప్పుడు మౌలానా షౌకతాలీగారిని ప్రశ్నలకు జవాబులు చెప్పుటకు పిలిచెను. అడుగదలచిన ప్రశ్నలన్నియు నొకసారి యడిగిన వానికన్నిటికిని తమ స్టేటుమెంటులో నొక్కమారే జవాబు చెప్పెదమని మౌలానా షౌకతాలీగారు చెప్పిరి. తాము డాక్టరు కిచ్లూగారివలె న్యాయశాస్త్రవేత్తయు, తమ సోదరునివలె భాషాపాండిత్యము కలవాడును కాకపోవుటచే వారికి అడ్డమువచ్చినట్లు అదేపనిగ నడ్డమువచ్చినచో తాము చెప్పఁజాలమనిరి.

మేజి—1921 సం॥రం జూలై 9 వ తేదీని కరాచీలో

జరిగిన యఖిల భారత ఖిలాఫతుమహాసభలో మీరుంటిరా?

మౌలానా షౌకతాలీగారు—అవును. ఉంటిని. హిందూ దేశమందు జరిగిన ఖిలాఫతుమహాసభ లన్నియు నేను లేనివి లేవు. (నవ్వు)

మేజి—ఆ సభలోనే యిక్కడ దాఖలు చేసికొన్న తీర్మానము ఆమోదింపబడెనా?

మౌ. షౌకతాలీగారు—నేను వేలకొలది సభలలో వేలకొలది యుపన్యాసము లిచ్చినను ప్రత్యేకముగ నాతీర్మానముమీద నా సభలో నుపన్యాస మీయనందుల కపరిమితముగ విచారించుచుంటిని. ఆతీర్మానము నాకప్పుడును సర్వాంగీకారమే. ఇప్పుడును సర్వాంగీకారమే.

మేజి—సరే. అట్లయినచో మీరాతీర్మానమును బలపరచితిరని వ్రాసెదను. మీరు చెప్పవలసినదింక నేమైన నున్నదా?

మౌ. షౌకతాలీగారు—అపారముగా నున్నది. (నవ్వు.)

[మౌలానా షౌకతాలీగారొక స్టేటుమెంటునిచ్చిరి. కాని దానిని మేజస్ట్రేటువ్రాయలేదు. జ్ఞాపకార్థమిట్లు వ్రాసెను:-"ముద్దాయి ప్రభుత్వమును దూషించుచు నొక రాజకీయోపన్యాసము నిచ్చెను. దానికిని, కేసునకును సంబంధించక పోవుటచే నేను దానిని వ్రాయలేదు." కొంతసేపైన పిదప జ్ఞాపకార్థమీదిగువ సంగతిని వ్రాసెను:—"ముద్దాయిని మరల మాట్లాడుమని

కోరినను రాజకీయోపన్యాసమునే యిచ్చుటచే దానిని వ్రాయలేదు."

మౌలానా షౌకతాలీగారి స్టేటుమెంటునకు భాషాంతరకరణము.

ఇంతకు పూర్వమైన సిటీకోర్టుకు నేనెల్లప్పుడును హేళనగనే భావించితిని. కాని నేడు కరాచీలో చూచినదానిబట్టి యిట్టి విచారణకంటె నొక నాటకమే మేలని నమ్మితిని. అది నాదురదృష్టము. (అనగా) ఇట్టి మతగౌరవములేని ప్రభుత్వముతో సంబంధము గల్గియుండుట నాహిందూ, మహమ్మదీయ, క్రైస్తవ, పార్సీసోదరుల దురదృష్టము. నేను ముసల్మానును. నా రాజభక్తి యథోచితము.

మేజి—మీరు రాజకీయోపన్యాస మిచ్చుచున్నారు. కేసునుగూర్చి మీరు చెప్పవలసినది చెప్పండి.

షౌకతాలీగారు—నేను వేలకొలది యుపన్యాసము లిచ్చితిని. నే నుపన్యాస మిచ్చుటకు సమయమిది కాదు. (స్టేటుమెంటు చెప్పును.) నేను నామతమును స్వేచ్ఛగ ననుసరించుటకును, దైవాజ్ఞలకును, ప్రవక్తయాజ్ఞలకును విధేయుడనగుటకును, వీలుగ నుండవలెను అను షరతుపై నారాజభక్తి యాధారపడి యున్నది. ఈదినమున నామతమందుగాని, దైవమందుగాని, పవిత్రుడగు ప్రవక్తయందుగాని, గౌరవములేని ప్రభుత్వముతో సంబంధము కల్గించుకొనవలసి వచ్చినందులకు వ్యథగానున్నది. నా హిందూసోదరు లట్టి ప్రభుత్వమునకు

తోడ్పడునంతటి సిగ్గుమాలినవారైరి. నేను బెతూల్ జైలునుండి విడుదల అయినప్పటినుండియు ఖిలాఫతు సంరక్షణార్థము యత్నము చేయుచుంటిని. వైస్రాయియొద్దకు సందేశము గొనిపోతిని. మహమ్మదాలీ నింగ్లాండుకు పంపితిని. ఛోటాసిమియ్యాన్ గారు కూడ నింగ్లాండునకు వెళ్ళిరి. ఖిలాఫతు సమస్యా ప్రాముఖ్యత నీప్రభుత్వమునకు సంగ్రహముగ చెప్పుటకు సాధ్యమగు మానవయత్నము లన్నిటిని చేసితిమి. కాని ప్రభుత్వము పెడచెవి బెట్టెను. నేడును ఖిలాఫతు సమస్య ముసల్మానుల మతమందలి ముఖ్యసమస్యయను విషయమును ప్రభుత్వముయొక్క మెదడు లోనికి బలవంతముగ నెక్కించుటకు ఆఖరు ప్రయత్నమును చేయుచున్నాను.

మేజి—మీరు మరల రాజకీయోపన్యాసము నిచ్చుచున్నారు. దయచేసి కేసుకు సంబంధించినదే చెప్పండి.

మహమ్మదాలీగారు— (మధ్యను) మేజిస్ట్రేటుగారూ, మీ అధికారమును పాటించి నిలుచుండలేదని శ్రీ శంకరాచార్యులవారి స్టేటుమెంటు చెప్పనీయక నాయన మతగౌరవమును నిరసించిరి. ఇప్పుడు మా మతమునకును దైవాజ్ఞలకును సంబంధించిన సంగతులన్నిటిని యీ కేసునకు సంబంధము లేని వనుచున్నారు. మీకు దైవభక్తిలేదా? మా మతధర్మములను వివరింపనీయరా?

మేజి—మహమ్మదాలీగారూ, మీరుకూరుచుందురా?

మహమ్మదాలీగారు—నేనుకూరుచుండ నిరాకరింతును.

మేజి—మనవివిని కూర్చోండి.

మహమ్మదాలీగారు—నాకుతోచినట్లు చేసెదను. నేను కూర్చుండను. ముద్దాయి నిలుచుండదలచినప్పు డాతనిని బలాత్కరించి కూర్చుండబెట్టుట కేదైన చట్టమున్నదా? మీరు బలము ప్రయోగింపవచ్చును. కాని చట్టముమాత్రము లేదు. (ఈసందర్భమున ముద్దాయీల వెనుక నిలబడిన జిల్లా మేజిస్ట్రేటు పోలీసు జిల్లా సూపరింటెండుకు సైగచేసెను. ఆయన ముందున కడుగువైచి మహమ్మదాలీగారి బుజముపై మెల్లగా చేయివేసి బహునెమ్మదిగా "అనవసరముగ కోర్టులో గోలచేసిన నేమి లాభము?" అని యడుగనంత నెమ్మదిగానే మహమ్మదాలీగారు "మేము గోలచేయుచున్నట్లు భావించుట మీకుతగునా? మీరు ఉత్తరువులిచ్చి రానిచ్చిన 500 మంది యసహాయవాదులు కాకపోయినను మీరు నామీదికి వచ్చుటకిష్టములేక చేసెడి గోలను ఎవరు సద్దు అణచుచున్నారు? మావారు నేనే. మీరు నన్ను బలాత్కరించి కూర్చుండబెట్టుట కేచట్టముకలదో చెప్పనిదే నేను కూర్చుండనని కోపమును మొగమాటమును విడిచి చెప్పుచున్నాను."

షౌకతాలీగారు—(కోర్టువారితో) ఈపోలీసుయుద్యోగి యెవరియనుమతి తీసుకొని నాసోదరునికడకు వచ్చెనో చెప్పెదరా?

మేజి—ఆయన కోర్టులో శాంతినికాపాడవలెను. (ఇప్పుడు పోలీసుయుద్యోగి మహమ్మదాలీగారి వద్దనుండి తనస్థానమునకు వెళ్లెను. కొన్ని సెకనులకు మహమ్మదాలీగారు తమంతతామే కూర్చుండిరి.)

షౌకతాలీగారు—(స్టేటుమెంటు తరువాయి చెప్పుచు) నేను బెతూక్ జెయిలునుండి రాగనే వైస్రాయికివ్రాసి మహమ్మదీయ మౌల్వీలను, హిందూముస్లిమునాయకులను విజ్ఞప్తి చేయుటకు తీసుకొని వెళ్ళితిని. వైస్రాయి మాకుస్వాగతమొసంగి మావిజ్ఞాపనకు మిగుల జాలిని కనబరచుచు తీపితీపిమాటలుకొన్ని చెప్పి కండ్లనీరు తుడిచిపంపెను.

మేజి— దయచేసి ఉద్రేకము తగ్గించి స్టేటుమెంటు చెప్పండి.

షౌకతాలీగారు—నేనుచెప్పునది శాంతముతో వినుడు. నేనుద్రేకముపొందలేదు. ఇదినేను మామూలుగ మాట్లాడు కంఠస్వరమే. (స్టేటుమెంటునుచెప్పుచు) మాప్రతినిధులు సీమకు వెళ్ళునపుడు ప్రభుత్వమన్ని సదుపాయముచేసెను. కాని (ఖిలాఫతు) ప్రతినిధులు ఇంగ్లాండువెళ్ళి ప్రధానమంత్రితోను, కొందఱు ఐరోపీయ నాయకులతోను సంప్రదించినపుడు సంపూర్ణముగ విఫలమనోరథమయ్యెను. బ్రిటిషు మంత్రివర్గమువారు తమకు తలవనితలంపుగఁ గలిగిన విజయమునకు సంతోషగర్వముచే నున్మాదులయి మాకోరికలు చెవిఁబెట్టుట కెంతమాత్ర

మియ్యకొనలేదు. అందుచే కేంద్రఖిలాఫతు సంఘమువారు అసహాయవిధానము నమలులోఁబెట్టిరి. 1920 ఆగస్టు 1 వ తేదీ మొదలు నాకు రాజుగా నెవ్వరిని అంగీకరింపను. నేనెవ్వరి వశమందు నున్నట్లంగీకరింపను. నేను ఇప్పుడు సర్వస్వతంత్రుఁడను. దైవకటాక్షమున నారోగ్యముగను, దార్ఢ్యముగనుఉన్నాను. దైవోద్దేశము కానంతవఱకు నాకెవ్వరు నావంతయైనను హానిచేయజాలరు.

మహమ్మదీయుల విషయములో నసహాయవిధాన మనుసరింపవలసిన పద్ధతి వేఱు. ఇస్లాము పుణ్యస్థలముల నాక్రమించి ప్రభుత్వము ముసల్మానుల మతమునకు ఘోరాపచారమును చేసెను. కాబట్టివారు ప్రభుత్వమునకెట్టి ప్రతికూలకృత్యములు చేసినను ధర్మమేయగును. ప్రభుత్వపు వలలోజిక్కి ఇస్లాము మతవిరుద్ధమగు కార్యములనుచేసిన మహమ్మదీయులు కూడ ప్రభుత్వసైన్యమందున్నారు. ఇప్పుడు మాసోదరులకు దైవశాసనములను, ప్రవక్తప్రవచనములను తెలియఁబరచుట మావిధియైయున్నది. (ఇక్కడ మేజస్ట్రేటు మౌలానాగారిని గోకాల్ మహాసభనుగూర్చి ప్రశ్నించెను) అట్టిస్వల్పవిషయమునుగూర్చి ప్రశ్నించుటవలన నేమిలాభము? ఇస్లాము మతప్రధానధర్మములను అడిగినవానికి మిగులఁ జక్కనిసమాధానములు జెప్పెదను. ఇస్లాముధర్మము స్పష్టముగ నిట్లున్నదని యీక్రిందియర్థమిచ్చు అరబ్బీవాక్యములను చదివిరి. “ఎవడు బుద్ధిపూర్వకముగ

సోదరమహమ్మదీయుని చంపునో వాడు నరకమునబడును. అతడు శాశ్వతముగ నక్కడనుండును. అతడు దైవాగ్రహము నకు పాల్పడి శాశ్వతముగ శాపమనుభవించును.”

మేజి—ఇస్లాము మతధర్మములతో గూడిన మీ స్టేటుమెంటు కేసునకు సంబంధింపదు. ఇది రాజకీయోపన్యాసము.

మౌ. షౌకతాలీగారు—నాది మతవిషయికమగు కేసు. దయచేసి నేనుచెప్పునది వినుడు. ప్రతివారును మాకు పరిపూర్ణ మతస్వాతంత్ర్యము కలదని చెప్పుదురు. కాని యాచరణలో మాత్రమది యున్నదని యెవ్వరు నమ్మరు. విక్టోరియా రాణిగారు తమప్రకటనలో మతస్వాతంత్ర్యమును వాగ్దానము చేసిరి. ఎడ్వర్డు, జార్జి చక్రవర్తులు దానినంగీకరించిరి. ఐనను నేడీకేసులో నాప్రకటన లెందునకైన బనికివచ్చెనా? మత స్వాతంత్ర్యము పాటింపబడెనా? గత యేడువత్సరములనుండి నేనీశ్వర సేవ జేయుచున్నాను.

మేజి—మీరీపద్ధతిగ చెప్పునెడల నేను మీస్టేటుమెంటు వ్రాయుటపడదు.

మౌ. షౌకతాలీగారు—నేనేమిచేయగలను? అదినా మతము. దేవుడు నాకదిబోధించెను.

మేజి—(మాటకడ్డమువచ్చి) నేను మిమ్ములనిట్లు చెప్ప నీయను. నేను రాజకీయోపన్యాసములు వినుటకు సిద్ధముగా లేను.

మౌ. షౌకతాలీగారు—నేను చెప్పబోవు ప్రధానవి యము ఈప్రభుత్వము నెడ మహమ్మదీయుని విధ్యుక్తధర్మము. దిమీరు వినినప్పుడీ చిల్లరప్రశ్నలవలని ప్రయోజన మేమి?

మేజి—మీరీరీతిని చెప్పుటకు నేననుమతింపను.

మౌ. షౌకతాలీగారు—(ఉద్రేకమున) ఏమారీతి? నేను ట్లాడుట కనుమతింపక మీరు నామతమును దూషించు న్నారు. నాకు మీలక్ష్యము లేదు. మీరిచటచేయగలదేమి? రువట్టిగ్రామఫోను. నేను కేసునుగూర్చి మాట్లాడుచున్నాను. ప్రభుత్వము హేళనయు నిందాకరమునని తెలిసికొంటిని. ఇది తాను ప్రభుత్వమని నేననెదను. ఈప్రభుత్వమును, ఈకోర్టును, నాటకమునుతీసి—బైట పెట్టుడు.

(అప్పుడు మౌలానాగారు గమ్మున కుర్చీలో గూర్చుండిరి) కోర్టులో పెద్దగోలబైలుదేరినది. ఈసందర్భమున శ్రీశంకరాచార్యులవారు కోర్టువారి నిట్లడిగిరి—“మేము కేసుకు సంబంధించిన స్టేటుమెంటు నీయదలచినప్పుడు మమ్ముబలవంతముగ నిలువబెట్టుట కేదైన చట్టముకలదా?”

మేజి—అదినాయుత్తరువు.

మహమ్మదాలీగారు—మేజిస్ట్రేటుగారూ, ఆయనసన్యాసధర్మములను పూర్తిగవిడనాడి మీయాజ్ఞలను గౌరవించుమనుట మీకున్యాయమేనా? మీరును ఒకప్రాచ్యదేశ మతమునకుజెందినవారే. పరప్రభుత్వమువలన మీమతాచారము

లకు భంగమువాటిల్లకుండ స్వదేశమునుండి వలసపోయినట్లు చరిత్రలవలన విశదమే. మీరేల చెయిజేసుకొనెదరు ? నాదేశీయ సోదరుడేయిట్టి నీచకార్యమున కేర్పరుపఁబడెగదా ! యని విచారముగ నున్నది.

మహమ్మదాలీగారి యుపన్యాసము లెవ్వియు దాముచిన దలచుకొన లేనందున మేజస్ట్రేటుగారు ఆయనను కూర్చుండు మనిరి.

మేజస్ట్రేటు పైవాఙ్మూలములు వ్రాయలేదు.

శ్రీశంకరాచార్యులవారు—మేము కేసుకు సంబంధించిన స్టేటుమెంటునొకదాని నీయగోరితిమి. అందులకు నిలబడవలెనని మీరుమమ్ము బలవంతము చేసెదరా ?

మేజి—మీరు నిలబడి ప్రశ్నలకు జవాబులియ్య నని రని నేనిదివరకే వ్రాసియున్నాను.

మేజి—(మౌలానాహస్సేన్ అహమ్మదుగారితో) 1921 సం॥రం జూలయి 9వ తేదీని కరాచీలో జరిగిన ఖిలాఫతు మహాసభయందు మీరుంటిరా ?

మౌ. అహమ్మద్—నేనుఅదంతయు నాస్టేటుమెంటులో చెప్పెదను.

మేజి—మహాసభలో 6 వ తీర్మానముపై మీరు ఉపన్యాసమిచ్చిరా ?

మౌ. హ. అహమద్—అదేజవాబు.

మేజి—ఇచ్చట దాఖలుచేయబడిన గవర్నమెంటుఆర్డరులోని తీర్మానపుసంగతులు, సభాతీర్మానపు సంగతులు నొక్కటేనా ?

మౌ. హ. అహమద్—ఇప్పుడు చెప్పినదే జవాబు.

మేజి—ఈకేసులోని సాక్షులను గూర్చికాని, వాఙ్మూలములను గూర్చికాని మీరేమైన చెప్పవలసియున్నదా ?

మౌ. అహమద్—ఔను.

మౌలానాహస్సేన్ అహమద్ గారు—ఉరుదులో స్టేటుమెంటు నిచ్చిరికాని మేజస్ట్రేటు దానిని వ్రాయక నీక్రిందివిషయమును జ్ఞాపకార్థము వ్రాసెను.

"ముద్దాయియీ హిందూదేశ పూర్వ చరిత్రనుగూర్చియు, రాజకీయవిషయములను, కొరానునందలి గ్రంథమునుగూర్చియు చెప్పుట యసంగతమగుటచే వ్రాయలేదు. ముద్దాయికొరానునుండి 34 సూత్రములను చదివి తర్జుమాచేసెను. ఉలేమాల ఫత్వాలనుగూడ కొన్నిటిని చదివెను."

—మౌలానాహస్సేన్ అహమ్మదుగారి వాఙ్మూలము—

ప్రారంభముననే పూజనీయుఁడగు నామిత్రుఁడు మౌలానామహమ్మదాలీ స్టేటుమెంటుతో నేనుపూర్తిగ నేకీభవించుచుంటిననియు, నిది మతసారాంశమగుటచే మీరు శ్రద్ధతో వినవలెననియు విన్నవించుచున్నాను. నేను నావ్రాతమూలమగు స్టేటుమెంటులో విపులముగా నిచ్చెడి హిందూదేశచరిత్ర,

యందు పూర్వకాలమునుండి నేటివఱకును జరగిన చారిత్రిక విషయములవలన భారతదేశము మిగుల మతబద్ధమైనదనియు నీదేశస్థు లితరదేశస్థులకన్న మతమునందుగట్టి దీక్షగలవారని యు, హిందూదేశమును పరిపాలించుటకు మతస్వాతంత్ర్యమే మూలాధారమనియు. మిక్కిలిస్పష్టముగ తేటపడగలదు. విక్టో రియారాణిగారును, ఆంగ్లేయరాజనీతిజ్ఞులును ఆరహస్యమును గుర్తెరిగి హిందూదేశమునందు శాంతిక్రమములను స్థాపించు టకు ప్రజల స్వాతంత్ర్యమే విధియగు మార్గమనినమ్మియుండిరి. మహమ్మదాలీగారు సూచించిన విక్టోరియారాణిగారి ప్రకటన కిదియే మూలాధారము. అందు నిర్నిరోధ పరిపూర్ణమతస్వా తంత్ర్య మొసంగఁబడెను. మతవిషయమున నెట్టిసందర్భములందై నను జోక్యముకల్గించుకొనుట యధర్మముగఁ బరిగణింపఁబడెను. ఏమతస్థునికైన మతవిరుద్ధమగు కార్యము నెవ్వరును చేయరాదని యందింకను స్పష్టముగా చెప్పఁబడెను. ఈదేశమున నింతవఱకు శాంతిక్రమములు ఉండుటకిదియే ముఖ్యకారణము.

ఆప్రకటననుగూర్చి మీకిట్లు సంక్షేపముగ సూచించి నావ్యక్తినిగురించి తెలుపుచున్నాను. నేను రెండధికారములతో మాట్లాడుచున్నాను. ప్రథమతః నేనుమహమ్మదీయుఁడను, రెండవది యిస్లాము సిద్ధాంతమునందు పండితుఁడను.

మేజి—నేను దీర్ఘోపన్యాసమును వినదలచుకొనలేదు. ఈయదలచిన మీస్టేటుమెంటు నీయండి.

మౌలానా—నేనుపన్యాసమిచ్చుటలేదు. తమరుతీర్మానమునుగూర్చి యడిగినప్రశ్నకు జవాబుచెప్పుచున్నాను.

మౌలానాగారు మరలచెప్పిరి—ముసల్మాను నగుటచే పవిత్రమగు కొరాను నందలి ప్రతిభాగమును, ప్రతిశ్లోకమును, ప్రతిమాటయును, ప్రతిఅక్షరమును, ప్రవక్తయగు మహమ్మను (దేవుని యాశీర్వాదము ఆయనకు కల్గుగాక) ఆజ్ఞలను యథావిధిగా నమ్ముట నాధర్మము. పవిత్రమగు కొరానునందలి యేభాగమునుగాని, ప్రవక్తయాజ్ఞలనుగాని తిరస్కరించుమను నైహికప్రభుత్వశాసనములను నిరాకరించుటే ప్రతిమహమ్మదీయునికిని విధాయక కృత్యము. మహమ్మదీయ ప్రభుత్వమునకైనను, మహమ్మదీయేతర ప్రభుత్వమునకైనను ఏప్రభుత్వశాసనములైనను కొరాను శాసనములకును, ప్రవక్తయాజ్ఞలకును, ఇస్లాము ధర్మములకును విరుద్ధముగ నుండనంతవరకు ప్రతిమహమ్మదీయుఁడును విధేయుఁడు కావచ్చును. ప్రతిముసల్మానునకును కొరాను శాసనములను, సాంప్రదాయములను నమ్ముటేగాక నట్లాచరించుటయు ముఖ్యధర్మమై యున్నది. ఇందునుగూర్చి స్పష్టమగు దృష్టాంతము లనేకములుగలవు.

(1) ప్రవక్తయగు మహమ్మను (ఆయనకు భగవదాశీర్వాదముకల్గుగాక.) ఇట్లుచెప్పెను-"ఇష్టమైనను కాకున్నను దైవవిరుద్ధముకానిచో ముసల్మాను విన్నది యాచరింపవలసినదే. అట్టిది దైవవిరుద్ధమగునేని వినుటయు నాచరణ లేదు. (బఖరి. ముస్లిము)

(2) మఱియొక సాంప్రదాయ మిట్లున్నది—"అధర్మమగు నెద్దానికిని విధేయతచూపరాదు. పుణ్యకార్యములందును, దైవాజ్ఞలకును, ప్రవక్తయాజ్ఞలకును అనుకూలమగువానికే విధేయత చూపవలెను." (బఖరి. ముస్లిమ్)

(3) ఇంకొకదానియం దిట్లున్నది.—"సృష్టికర్తయగు పరమేశ్వరునికే యవిధేయత చూపవలసివచ్చునెడ నాతనిచే సృజింపబడినవానికి విధేయత చూపనక్కరలేదు." ఖలీఫాలరాజ్యచరిత్రమును ఇస్లాము ఆదికాలమున హజరత్ ఉమర్ గారిని గాని, హజరత్ అలీగారినిగాని మఱియేయితర ఖలీఫానుగాని "మహమ్మదీయులను పాలించువారు మీరేనా?" యని అడిగినప్పుడు అల్లాశాసనములకును ప్రవక్తయాజ్ఞలకునించుకైన విరుద్ధముగ తాను శాసింపనంతవఱకుమాత్రము మహమ్మదీయులకు పరిపాలకుఁడననియు నందుకు విరుద్ధమగునేని వారికి రాజును గాననియుఁ జెప్పియుండెను.

నేను సూచించిన నా రెండవయధికారవృద్ధియన నేను మతబోధకుఁడను. ఇస్లాము మతము నుద్ధరించువాఁడను. ప్రవక్తయగు మహమ్మదు పవిత్రసమాధికి నిలయమగు పుణ్యభూమియందు సుమారు పది సం॥ రములనుండి నేను తత్త్వబోధకుఁడుగ నుండుటచే నిస్లాము నుద్ధరింపవలసిన బాధ్యత తదనుగుణముగ నాయందనేక రెట్లధికమయ్యెను. కొ[illegible]కారము

ప్రతిమతవేత్తయు, ప్రతిమానవునికిని ఆగ్రంథమందలి దైవశాసనములను, ప్రవక్త సాంప్రదాయములను, చెప్పుట విధియై యున్నది.

దైవమిట్లు చెప్పెను—"మేము కొరానున మానవుల కొరకు వ్యక్తీకరించిన ధర్మముల నెవ్వరు మార్గదర్శకములుగఁ జేయక దాచిపెట్టునో. అట్టివారు మానవులైనను శపించుశక్తిగల దేవతలైనను నాశాపము నొందుదురు" (2భా. 159 శ్లో.)

ఈవిషయమును గూర్చి కొరానులో ననేకశ్లోకములుగలవు. ప్రవక్తయగు మహమ్మదు (ఆయనకు భగవంతుఁడు శాంతి నొసఁగుగాక) ఇట్లు చెప్పెను—

"తానెఱిఁగిన యర్థమును దాచినవాఁడు పునరుద్ధారణదినమున నరకమునకుఁ గొనిపోఁబడును" మహమ్మదు (ఆయనకు భగవంతుఁడు శాంతినిచ్చుగాక.)

ఇట్లు చెప్పెను—"ప్రజలు సత్కార్యములు చేయునట్లును దుష్కార్యములకు విముఖులగునట్లును శాసింపలేని దైవము నిన్ను నరకమునఁ ద్రోయును." ఇవిగాక నీవిషయమును కొరానునందనేక దైవశాసనములును ప్రవక్త సాంప్రదాయములును గలవు. కాబట్టి యీధర్మములను ప్రతివానికిఁ దెలుపుట ముసల్మానులందఱకును ముఖ్యముగా మౌల్వీలకును (ప్రవక్తచేసినట్లు) విధియైయున్నది. కొరాను 6 వ భాగమున నిట్లున్నది—"సువార్త చెప్పుటకును, అల్లా ప్రవక్తలవంటివాఁడని ప్రజలు

తెలుపకుండను ఆయన సర్వశక్తిమంతుడును, విజ్ఞానస్వరూపుఁడునని తెలిసికొనుటకును, మేము ప్రవక్తలన పితిమి." (6 వ భాగము 165 శ్లోకము) కాబట్టి పునరుద్ధారణ దినమున నెవడు నెట్టి సాకునుచెప్పవీలుండదు. ప్రవక్తలవలెనే ఉలేమాలు మత ధర్మమును ప్రజలకు బోధించుట (ఇష్టమున్నను లేకపోయినను విధాయకము.)

ఇక నేరారోపణకాధారముగ నెంచు తీర్మానమును గూర్చి దెలిపెదను. కొరానునందు మహమ్మదీయుని చంపువానికి నాస్తికునికి విధించినశిక్షకు తరువాతశిక్ష విధింపఁబడెను. పవిత్రమగు కొరాను యిట్లుచెప్పుచున్నది. "ఎవఁడు బుద్ధిపూర్వకముగ ఆస్తికుఁడగు మహమ్మదీయునిఁ జంపునో వాఁడు నరకమనుభవించును. అందే శాశ్వతముగ నుండును. భగవంతుని యాగ్రహమునకును శాపమునకును బాల్పడి కష్టతరములగు బాధ లనుభవించును." (5 భా. 93 శ్లో.)

బుద్ధిపూర్వకముగ మహమ్మదీయునిఁ జంపినవానికి 5 శిక్షలు గలవు.

(1) నరకము (2) శాశ్వతనరక నివాసము (3) దైవాగ్రహము (4) దైవశాపము.

(5) దుఃఖభాజనములగు శిక్షలు.

భగవంతుఁడు పుణ్యాత్ములనుగూర్చి (సురాయీమ్రాన్) "Distinction" అనునధ్యాయమున నిట్లుచెప్పెను—

"అల్లానుతక్క నితరులను దైవమని యెవ్వరుచెప్పరో, యెవ్వరు న్యాయకారణము లేనిదే అల్లానిషేధించిన ప్రాణిని చంపరో, యెవ్వరు వ్యభిచరింపరో వారు పాపవిముక్తులగుదురు. అట్టివి యెవడుచేయునో వానికి పునరుద్ధారణ దినమందు శిక్షద్విగుణమగును. అతడందే శాశ్వతముగ నైచ్యస్థితి ననుభవించును." (19 భా, 68, 69 శ్లో)

పుణ్యాత్ముఁడగు భగవద్భక్తుఁజంపిన వానికి నాలుగు శిక్షలుగలవు.

(1) ఆసామ్ అను నరకమునఁబడును. (2) పునరుద్ధారణ దినమున శిక్ష ద్విగుణమగును. (3) శాశ్వతబాధ ననుభవించును (4) హీనత ననుభవించును.

3 వ శ్లోకమిట్లు చెప్పుచున్నది;—"ఓభక్తులారా! మీలోనొకరిసొత్తు నొకరు అపహరింపకుఁడు. మీవారిని చంపకుఁడు. అట్లైన నిశ్చయముగ అల్లాకుమీయెడ కృపఁగలుగును." "ఎవడన్యాయముగను, దుర్మార్గముగ నిట్లుచేయునో వానినిమేము నరకమునఁద్రోయుదుము. అట్లుచేయుట అల్లాకుసులభము." (5భా, 29, 30 శ్లో. సురత్ అన్‌నైసా) మఱియొక శ్లోకమిట్లు చెప్పుచున్నది. "ఒక యాస్తికుఁడింకొక యాస్తికుని పొరఁబాటునదక్క చంపరాదు." నేనుదహరించు 5 వ శ్లోకమున పూర్వ ప్రజాతులను గూర్చియు, కెయిన్ ఆబెల్‌ను చేసిన హత్యను గూర్చియు సూచించినపిదప దైవమిట్లుచెప్పెను.

"ఇందువలననే ఇస్రాయేలీయులకు నరహంతకులను దేశద్రోహులను దక్కనితరుని జంపినయెడ మానవజాతిని నశింపజేసినట్లే; ఒక్కప్రాణిని రక్షించినచో మానవజాతిని కాపాడినట్లేయని యేర్పరచితిమి."

(6 వ భా, 32 శ్లో. సురత్ ఆల్‌మైధా)

ఇందుగూర్చి 6 వ శ్లోకమిట్లు చెప్పుచున్నది—"సరియగు కారణములేనిదే భగవంతుడు నిషేధించిన వారినెవ్వరను జంపకుము" (15భా, 33 శ్లో సురత్ ఆల్ బానీ ఇస్రాయేల్) ఈపూర్వ యుదాహరణ ప్రకారము ముసల్మానును చంపుటహరామ్ (అన్యాయము) అనిస్పష్టమగుచున్నది. ఈవిషయమున ప్రవక్త (దైవమాతనికి శాంతినిచ్చుగాక!) చెప్పిన వాక్యములనేకములుగలవు. అవిమిగుల ప్రధానమని చెప్పబడియున్నది. అందునాకు జ్ఞప్తియందున్నవియు నిటనావద్దనున్న గ్రంధములనుండియు మీసదుపాయమునకు చెప్పెదను. హదీస్ సాంప్రదాయములు)ను గురించిన యన్నిగ్రంధములు నాకడ లేకపోవుటచే 34 మాత్రముదహరించి తృప్తినొందవలసివచ్చెను.

[మౌలానాగారిచ్చట 34 సాంప్రదాయములను వివరించిరి. అందు చాలవరకు మహమ్మదాలీగారు చెప్పియుండుటచే వానినిట తిరుగ ముద్రింపలేదు.]

నేను సంగ్రహముగా కొరానునందలి 6 శ్లోకములవలనను 34 హదీసువలనను ముసల్మాను, న్యాయాధికారి యను

మతిలేక యేముసల్మానునైనను జంపుటగాని యాతనిసొత్తు నన్యాయముగ తీసికొనుటగాని యాతనిపై కత్తిదూయుటగాని యాతనిగౌరవమునకు భంగముచేయుటగాని హరామ్ అని చూపియుంటిని. ఇస్లాము సిద్ధాంతమునకు విరుద్ధముగ నట్లెవడు చేయునో వాడు దైవాగ్రహము పాలగును. పోలీసు, మిలిటరీ శాఖలలో పనిచేయుట యందులకే (చంపుటకు) యనియర్థము కావున నది హరామ్.

ఇప్పుడు ఇల్మికలామ్ (Scholastics) నుండి యుదాహరణలనిత్తును. ఇల్మికలామ్‌లో పరమ ప్రామాణ్యములగు 'జాహరా', 'షార్హిముకాసిద్', 'షార్హిఅకెయిడినాసఫీ', 'షార్హిమవాకిఫ్'మున్నగు గ్రంధములందు 'కుఫ్రూర్' (నాస్తికతను) తరువాత పాపము మహమ్మదీయుని న్యాయవిరుద్ధముగ జంపుటేయనియున్నది. "ఫటవాయికాజీఖాన్"లో 3 సం|| 530 పుట)

"కితాబల్ ఇఖ్రా" "మానవునికేది న్యాయసమ్మతము" అను నధ్యాయమున నొకరాజు మహమ్మదీయుని పందిమాంసమును, చచ్చినజంతువు మాంసమును తినుమనియు సారాయి త్రాగుమనియు (అవియన్నియు ధర్మవిరుద్ధము) అట్లుచేయనిచో చంపెదనని బెదరించినప్పుడు తానామాంసములను తినవచ్చును. సారాయి త్రాగవచ్చును. అప్పటికిని నిరాకరించి ప్రాణము గోల్పోవునెడల పాపియగును.

మఱియొక సందర్భమిట్లున్నది. రాజు మహమ్మదీయుని తన మతవిరుద్ధమగు మాటను చెప్పనియెడల చంపెదనని బెదరించినచో నట్టిధర్మ విరుద్ధవాక్యమును చెప్పవచ్చును. అట్లుచేయుటకు నిరాకరించి ప్రాణములఁ గోల్పోయినచో నట్టివాఁడు మతరక్షణార్థము చనిపోయినవాఁడగును. ఆసందర్భములో నంగీకరింపను వచ్చును. అంగీకరింపకను పోవచ్చును. మూఁడవ సందర్భమిది రాజు మహమ్మదీయుని వేఱొక మహమ్మదీయుని న్యాయసమ్మతమగు కారణము లేకయే చంపుమనియు నఱకుమనియు, నట్లు చంపనివానిని చంపుమనని శాసించినను తోడి మహమ్మదీయునిపై కత్తిదూయరాదు. అతఁడంగీకరించినచో మహాపాపియగును. అతఁడు దూరదృష్టినుంచి ప్రాణత్యాగము చేయవలెను. ఈసందర్భమున నంగీకారము న్యాయసమ్మతము కాదు. ఈసమస్య "ఫటావా ఆల్మాగిరి" 5 సం 44 పుటలోను "దుర్రిముక్తార్" "షామీ" మున్నగు వానిలో వివరింపఁబడెను. ఈధర్మమే "బజ్జాజియా" 6 సం 116 పుటలోను "సూరల్ అన్వార్" "తాజీటాలఫీ" "ఖాన్ఫీబాజ్‌డపీ" లలోను "అజీమత్" "రక్షత్" ల సందర్భమున అనగా మామూలు పరిస్థితులలో సత్ప్రవర్తన అసాధ్య పరిస్థితులలో సత్ప్రవర్తన యను వానిచర్చయందున్నవి. ముసల్మానునిచంపను ; కాళ్ళుచేతులు నఱుకను అనినిరాకరించిన చంపెదనని రాజుభయపెట్టినచో తప్పక నిరాకరించి ప్రాణత్యాగము చేయవలెనుగాని సోదరమహమ్మదీయుని చంపుటయు నఱకుటయుఁగూడదు.

పైనుదహరించిన గ్రంథములన్నియు మతగ్రంథములే. మా మతమునకగ్రప్రామాణ్యము కొరాను. తరువాత ప్రామాణ్యము పవిత్రహదీసు సాంప్రదాయములు.) మూఁడవప్రామాణ్యము ఇల్ మికలామ్. నాల్గవది ఫిఖా (juris prudence) ఈప్రామాణ్యములన్నియు వరుసగ నీయబడెను.

ఇవియుఁగాక నీధర్మములే నాగరక గ్రంథములందును గాననగును. బ్రిటీష్ యుగమందలి ఉలేమా లేమి చెప్పెదరో వినదగునుగాక! షాఅబ్దుల్ అజీజ్ సాహెబ్ ఫత్వా 2 సంపుటమందును, లక్నో మౌలానా అబ్దుల్ సాహెబ్ ఫత్వా 3 సంపుటమందును ఆంగ్లేయసైన్యములో సేవఁచేయుట హరామ్ అని స్పష్టముగఁ జెప్పఁబడెను. ఇప్పటి ఉలేమాలలోని వారగు మౌలానా అష్రిఫ్ ఆలీసాహెబ్‌గారు తమ గ్రంథమున నాంగ్ల సైన్యములో సేవఁజేయుట పాపమని చెప్పిరి. దీనిఁబట్టి అధమము జమయత్ ఉలేమాహింద్ వారి తీర్పును ఈతీర్మానమును క్రొత్తసంగతులు కావనుట స్పష్టము. ఆదినుండియు నిది యిస్లాముసిద్ధాంతము. ఆ హేతువుననే దాని ప్రచారము నాటంకపరచుట యిప్పుడు మతవిషయమున కభ్యంతరముగఁ బరిగణింపబడెను.

ప్రస్తుతస్థితిలో నీసిద్ధాంతములను ముసల్మానులకు వ్యక్తీకరించుట అత్యంతావశ్యకము. సందిగ్ధస్థితిలోనున్న రోగి పథ్యపానాదులను ఔషధమునుగూర్చి వైద్యుఁడెట్లతి జాగ్రత్తతో

నుండవలెనో అట్లే మహమ్మదీయ సంఘము నికృష్టావస్థయందున్నపుడు దుర్నీతి హేతువులను తొలగించుట పరమ కర్తవ్యము. ఈసిద్ధాంతములను ముసల్మానులకు స్పష్టపరచుటకు వేఱుకారణమేమన జెరూసలెము పట్టుకొన్నపుడు ఇంగ్లాండు ప్రధానమంత్రి లాయడుజార్జిగారీయుద్ధమును (Crusade) మతయుద్ధమని నుడివియుండిరి. అట్టియెడ ముసల్మాను క్రైస్తవ పక్షమున జేరెనేని యాతడు పాపియేగాక నాస్తికుడును అగును.

ఈ సందర్భమున మేజిస్ట్రేటు మరల మాటకడ్డమువచ్చి మౌలానాగారి యుపన్యాసము తాను వినవలసినంత వింటిననియు నిక నాపవచ్చుననియు చెప్పెను. మౌలానాగారు మౌలానా మహమ్మదాలీగారు చర్చించునట్లు తార్కిమవలత్ (సహాయ నిరాకరణము) నుగూర్చి తాము చర్చింపలేదని జవాబు చెప్పిరి. తాము తీర్మానమునుగురించిమాత్రమే మాట్లాడుచుంటిమనియు తమ స్టేటుమెంటును త్వరలోనే ముగింపనుంటిమనియు చెప్పిరి. ఇంతకుముందును పూర్వపు ఫత్వాలనుగూర్చియు నిప్పటిఫత్వాలనుగూర్చియు మౌలానాగారు చెప్పినపుడును. మేజిస్ట్రేటు అడ్డముతగిలి ఫత్వాలతో నాయనకేమియు సంబంధము లేదనిరి. న్యాయస్థానముల తీర్పులను న్యాయస్థానము లెట్లనుసరింపవలెనో యట్లే ముసల్మానులును, ఉలేమాలును, ఉలేమాలఫత్వాలను ముఖ్యముగ పూర్వపుటులేమాల ఫత్వాలను విధిగ ననుసరింపవలెను. కావున తాము వాని నట నుదహరించితిమని

మౌలానాగారు వాకుచ్చిరి. ఇస్లాము సిద్ధాంతములకు లోబడి శాసించుపాలకునకే మహమ్మదీయులు విధేయులు గావలెనని యిస్లాము సిద్ధాంతము. కాబట్టి యిస్లాముకొఱకు మేము బాధ నందితిమేని దానికి బాధ్యులు ప్రభుత్వమువారుకాని మేము కాము. ఇంతదనుకఁ జేయఁబడినకృత్యములు ఇస్లాము మతధర్మములను, విక్టోరియారాణీగారి ప్రకటనను హద్దుమీరి యుండలేదు. మామత స్వాతంత్ర్యము ధ్వంసముచేయుటే ప్రభుత్వోద్దేశమగునెడల దానిని బహిరంగముగ ప్రకటింతురేని యేడు కోట్ల మహమ్మదీయులును తాము ముసల్మానులుగ నుండుటయో, ప్రభుత్వమువారి ప్రజలుగనుండుటయో యనుసమస్యనుగూర్చి సావకాశముగ నాలోచించుటకును, రమారమి 22 కోట్ల హిందువులుకూడ తమకర్తవ్య నిర్ణయము చేసికొనుటకును వీలగును. ఏలనన, మత స్వాతంత్ర్యము పోవునెడల నందఱకును పోవును, రీడింగుప్రభువును కొరానును దగ్ధము చేయుమనియు హదీస్ను మట్టముచేయుమనియు, తత్వగ్రంథములను నాశముచేయుమనియు బంపిరేని యిస్లాము మతరక్షణకొఱకు ప్రాణత్యాగముచేయు మొదటి ముసల్మానును నేనే.

(కడపటివాక్యమును వినుచుండగనే మౌలానామహమ్మదాలీగారు "జెబాల్ అల్లా" (దైవముమిమ్ము సన్మానించుఁగాక!) యని బిగ్గరగా కేకవయిచి మౌలానా సాహెబుగారి పాదములను ముద్దుపెట్టుకొనిరి.)

అప్పుడు మేజస్ట్రేటు మౌలానానిజర్ అహమ్మదుగారిని ప్రశ్నలకు జవాబుచెప్పుటకుఁ బిలిచిరి.

మేజి—1921 సం॥రం జూలయి 9 వ తేదీని మీరు ఖిలాఫతు మహాసభలోనుంటిరా?

మౌలానానిజర్ అహమద్—అట్టి సమస్త ప్రశ్నలకును నాచిన్నస్టేటుమెంటులో జవాబుల నిత్తును. నేనుపన్యాసమునుగాని యుపదేశమునుగాని చేయను. నేను బహుచిన్నస్టేటుమెంటు నిచ్చెదను. మీకాతురత యవసరములేదు.

మేజి—ఈకేసులో దాఖలుచేయఁబడిన 6 వ తీర్మానమును మహాసభలో మీరు బలపరచిరా?

మౌలానానిజర్ అహమద్‌గారు—ఈప్రశ్నకును జవాబు నాస్టేటుమెంటునందేయుండును.

మేజి—ముటాఫికాఫత్వాపై 'మీపేరు వ్రాయుటకు మీరధికార మిచ్చిరా?

మౌలానానిజర్ అహమద్‌గారు—అవును.

మేజి—సాక్షుల వాఙ్మూలమునుగూర్చి మీరేమైన చెప్పెదరా?

(ఈక్రింది స్టేటుమెంటును మౌలానాగారిచ్చిరి. కాని మేజిస్ట్రేటు వ్రాసికొనక నీక్రిందిరీతిని జ్ఞాపకార్థము వ్రాసెను:—

"ముద్దాయి కొరానునుండి రెండుధర్మములను చదివి యందుచే మహమ్మదీయు లెవ్వరును సైన్యమున నుండరాదని

చెప్పుచున్నాఁడు. ఆయన తీర్మానమును బలపరచితిననియు నిప్పటికిని దాని కనుకూలుఁడ నేయనియు చెప్పెను.")

మౌలానా నిజర్ అహమ్మద్‌గారి స్టేటుమెంటు.

ప్రప్రథమమున పవిత్రమగు కొరానునుండి రెండుశ్లోకములు చదువుటవసరమని నాయభిప్రాయము. వానికి విశేష వ్యాఖ్యాన మవసరములేదు. ఆరెండు శ్లోకములతో నాస్టేటుమెంటును ముగింతును. మొదటిశ్లోకము (అరబ్బీభాషలో చదివెను.) "దైవమునకు ప్రతికక్షులుగ యుద్ధముచేయఁదలచువారును, నాస్తికులును, దయ్యములతో యుద్ధముచేయవలసిన వారగుదురు." రమారమి పదునాల్గువందల సంవత్సరముల క్రిందట మహమ్మదీయునితో యుద్ధముచేయు మహమ్మదీయేతరులకు సాయపడుట (కుఫ్రూక్ నాస్తికత) యని సర్వశక్తిసంపన్నుఁడగు దైవము శాసించెను. విధిగా 6 వ తీర్మానమును నేను బలపరచితిని. కాని బలపరచిన వారిలో నాల్గవవాఁడ నగుట నాదురదృష్టము. మహాసభ కధ్యక్షత వహించినవారు ధన్యులు; చిత్తు తీర్మానము వ్రాసినవారు ధన్యులు; నాకుఁ బూర్వముపన్యసించినవారు ధన్యులు; బలపరచినవారిలోఁగూడ నాల్గవవాఁడనగుట నాదురదృష్టము. ఈతీర్మానము మౌల్వీలు తయారుచేసినది కాదు. ముసల్మానుల యిస్లాము శాసనములే దానిని చేసియుండెను. ప్రభుత్వమీనాఁడు మాస్టేటుమెంటుల నైనను చెవిని బెట్టుటలేదుకాని యుద్ధప్రారంభమున నిస్లాము పుణ్యస్థలముల

ఆక్రమించము అని ప్రకటించుట భావ్యమని మాత్రమాలో
చించెను. అట్టి నిష్పక్షపాతబుద్ధి నేడు కానరాదయ్యె. మాళ్వీలను
దగా చేయుచున్నారు. ముసల్మాను లేమియు చేయఁజాలరని
నమ్మి యిస్లామును హతమార్చుచున్నారు. ఇందువలననే మత
సిద్ధాంతములు నేనిప్పుడు చదివిన శ్లోకమందున్నట్లు మహమ్మ
దీయులమీదికి మహమ్మదీయేతరులగు వారికెట్టి సాహాయ్యము
చేయరాదని సర్వశక్తిమంతుఁడగు భగవంతుఁడు నిషేధించెనని
యు నట్లుచేసినవారు కాఫరులనెడి దైవసందేశమును మహమ్మ
దీయులందఱకును దెలుపునట్లును బలవంతపెట్టుచున్నవి.

రెండవశ్లోకము (అరబ్బీభాషలో చదివెను): సర్వశ_
మంతుఁడగు భగవంతుఁడు ఇట్లుచెప్పెను:-"ఓముసల్మానులారా!
ఏజాతియైనను పవిత్రమగు కొరాను ధర్మములను నిరసింపఁ
బ్రారంభించెనేని మహమ్మదీయులచ్చట నుండుటగాని వారితో
సంబంధము గల్గియుండుటకాని కూడదని మేము శాసించితిమి"
సహాయ నిరాకరణము యోనికివచ్చి సంవత్సరమే యైనది
ఈదైవశాసనమనాది సిద్ధము. ఇదియొక ముసల్మాను మఱి
యొక ముసల్మానుపై యుద్ధముచేయు మహమ్మదీయేతరునికి
తోడ్పడుటగాని యట్లుసహాయముచేయు ముసల్మానుతో నేకీ
భవించుటగాని తగదని నిరూపించుచున్నది. సహాయనిరాకరణ
విధానమునందనేక శీర్షికలున్నవి. ఇంతవఱకెవ్వియు శాసన
రుద్ధముగ నెంచఁబడలేదు. ఇప్పుడుమాత్రము సైన్యమునసేవ

జేయుట హరామ్అని చెప్పుట న్యాయవిరుద్ధమయ్యెను. సైనిక
సేవ మిగుల గొప్పయపరాధము. ప్రభుత్వ సేవకులతోను కొ
రాను సిద్ధాంతములను నిర్లక్ష్యముచేయువారితోను ప్రవక్త
వాక్యములను తృణీకరించువారితోను సఖ్యతనుండుటయు హ
రామ్ నేనీతీర్మానమును బలపరచిన వారిలో కడపటివాఁడ
నైనందునకు చింతిలుచున్నాను నేనీతీర్మానమునకు చిత్తుతయా
రుచేసినను మొదట నుపపాదించినను ధన్యుఁడను గావలసినదే.
(కోర్టువారిప్రశ్నకు) అవును. నేనుమహాసభకు వెళ్ళితిని. ఈతీ
ర్మానమును బలపరచితిని. నేను యావజ్జీవమును చనిపోయిన
పిదపఁగూడ బలపరచెదను. కొరాను శాసనము గావున నా
మృతకళేబరముగూడ దానినిబలపరచునని నమ్ముచున్నాను—

తరువాత పబ్లిక్ప్రాసిక్యూటరు కేసును వాదించెను.

ప్రభుత్వ న్యాయవాదివాదము.

ముద్దాయీలు నాపనిని చాలవఱకు చులకనఁజేసిరి.
కేసు గతజూలై నెలలో జరగిన అఖిలభారత ఖిలాఫతుమహా
సభయందలి 6 వ తీర్మానముపై నాధారపడి యున్నది. 1 వ
ముద్దాయి యిక్కడను గోకాల్నందును చదివిన తీర్మానము
లొక్కటియేయని కావలసినంత ఋజువయినది. 2,3,4,5,6
ముద్దాయీలు తీర్మానముపై మాట్లాడిరి. 7 వ ముద్దాయియొ
క్క సంబంధము స్పష్టము. ఆయన 1,6 ముద్దాయీలతో కరా
చీవచ్చి 1,3 ముద్దాయిలతో కన్యాశాలయొద్ద బసచేసి 3 వ

ముద్దాయితో వెడలినట్లు రుజువైనది. 2,3,5 ముద్దాయీల యుపన్యాసములు రికార్డులోనున్నది. అందనేకపుటలలో తీర్మానమందలి మాటలున్నవి. పోలీసువారు వ్రాసిన రిపోర్టులు పత్రికల రిపోర్టరుల రిపోర్టులతో తహవేలు వేయడమైనది. పత్రికల రిపోర్టరులు తమరిపోర్టులందలి తీర్మానముకు గులామ్ మజీద్ గారి తర్జుమాను అనుసరించిరని స్పష్టము.

“ఫౌజ్ మీనాకరీ కర్నా” కు బదులు “రహనా” (సైన్యములోనుండుట) యనియున్నది. మాటలయర్థ మొక్కటే. 9 వ తేదీ శనివారము సాయంత్రము తీర్మానము జరిగెను. వెంటనే 11 వ తేదీ సోమవారము యీరిపోర్టులు కన్పించెను. (సైన్యములోనుండుట) యను నీమాటలు గోకాల్ తీర్మానమునందునున్నవి. జూలై 18 వ తేదీని ప్రకటించిన ప్రతియందలి సలహా పూర్వకముగ విడువఁబడెను. కుట్రస్పష్టము 1-6 వఱకు ముద్దాయీలు ఈతీర్మానము చేయుటలో జోక్యము కల్గించుకొనిరి. 2,4,5 ముద్దాయీలు 6 వ తీర్మానములోని సంగతులవంటి వాక్యములుగల ముటాఫికాఫత్వాపైన సంతకములు చేసిరి. ఉలేమల్ హింద్ కార్యక్రమములోని రెండవతీర్మానమును బలపరచిన వారిలో 5 వ ముద్దాయీ పేరుకూడఁ గానవచ్చుచున్నది. బొంబాయి పోలీసు సి. ఐ. డి. డిప్టీకమీషనరు Ex. 43 బి ని దాఖలుచేసెను. సైన్యమునుండి సిపాయీలను। తొలగించుటకు చేయుకుట్రరుజువు చేయఁబడెను. సైన్యములోనుండి

సిపాయీలను తొలగించుటకు చేసినకుట్ర హైందవ పటాలములలోని సిపాయీలకు 2,4,5 ముద్దాయీల సంతకములతోనున్న ముటాఫికా ఫత్వాయొక్క సంగ్రహపత్రముల నందఁజేయుట వలన పూర్తియయ్యెను. ఈకరపత్రములందు ముటాఫికా ఫత్వాయందున్నట్లే సిపాయీలకు ప్రోత్సాహముకలదు. కాబట్టి ఇం. పీ. కో. 120 బి 131 ఎ సెక్షనుల ప్రకారము నేరస్థాపన చేయఁగోరుచున్నాను. ఫిర్యాదులో మొదటిపేరా 3 లో నుదహరింపఁబడిన తీర్మానమునందలి మాటలు 505 ఎ వ ప్రకారము నేరమగును. ఆ మాటలు 1 ముద్దాయీ మహమ్మదాలీగారు చెప్పిరి. ఇం. పీ. కో. 505 సెక్షను ప్రకారమొక నేరమును స్థాపించవచ్చును. ఈస్టేటుమెంటు అందరు ముద్దాయీలకును బాధ్యతగల కుట్రవిషయములోని దగుటచే 2-7 ముద్దాయీలపై 505, 109 ఇ. పీ. కో. సెక్షనుల ప్రకారమొక నేరము స్థాపించవచ్చును. ఫిర్యాదులోని 3 వ పేరా కడపటిభాగమందలి మాటలు అనేకమహమ్మదీయులును, ఉలేమాలును కూడినసభలో నుద్బోధించుట మూలముగ పదిమందికన్న నెక్కువమందిని ప్రోత్సహించినందున ఇం. పీ. కో. 505, 131 సెక్షనుల ప్రకారము ముద్దాయీలొక నేరము చేసిరి. ఇం. పీ. కో 117 సెక్షను ప్రకారమొక నేరము స్థాపించవచ్చును. మిగత ముద్దాయీలు కూడ బాధ్యులైన కుట్రనేరమును చేయుటలో 117 వ సెక్షను ప్రకారమీ నేరము చేయఁబడెను. కాబట్టి 2-7 ముద్దాయీలు

ఇ. పీ. కో 109,11 శెక్షనుల ప్రకారము నేరము జరిగించిరి.

ప్రభుత్వన్యాయవాది సరిగా కూర్చుండెనోలేదో వెంటనే మేజస్ట్రేటు ఈప్రకారము నేరస్థాపనలు చేయ మొదలిడెను.

నేరస్థాపనలు.

యస్. యమ్. టాలతీ. మొదటి తరగతి మేజిస్ట్రేటునగు నేనిందు మూలముగ మీపై నేరమును స్థాపించుచున్నాను.

1 మహమ్మదాలీ సా॥ రాంపూరు 2 మౌల్వీహుస్సేన్ అహమద్ సా॥ డియోబాండ్, 3 డాక్టరు సైఫుద్దీన్ కిచ్లూ సా॥ అమృతసరు 4 పీర్ గులామ్ మజిద్ సా॥ మాటియారి 5 మౌలీన నిజర్ అహమ్మద్ సా॥ కాన్పూరు 6 భారతి కృష్ణతీర్థాజీ అనే వెంకటాద్రిమన్ 7 షౌకతాలీ సా॥ రాంపూరు.

మీరేడుగురు ముద్దాయీలును 1921 సం॥రం ఫిబ్రవరి మొదలు సెప్టెంబరు నెలాఖరులోఁగా కరాచీయందును బ్రిటీషు హిందూదేశమందలి యితరస్థలములందును శ్రీ జార్జిచక్రవర్తి గారి సైన్యమునుండి మహమ్మదీయ సైనికులను తొలగించుటకు చేసిన కుట్రయం దితరులతోఁబాటు భాగస్వాములయినందున్న ఇం. పీ. కో 120 బి, 131 సెక్షనుల ప్రకారము కరాచీ సెషను కోర్టు యిలాకాలో నేరమునుజరిగించిరి. ఇంకను మహమ్మదాలీ 1921 జూలై 9 వ తేదీ ప్రాంతమున కరాచీలో నీక్రిందివిధము నఁజెప్పెను. "మహమ్మదీయునికి బ్రిటీషు సైన్యమున నుండుట

గాని యితరులను సైన్యములో చేరుమని ప్రోత్సహించుటగాని సర్వవిధముల మతవిరుద్ధము." అందువలన శ్రీచక్రవర్తిగారి సైన్యములోనుండు మహమ్మదీయోద్యోగులను సిపాయీలను తమవిధిని నిర్లక్ష్యము చేయుమనికాని తమపనిని నిర్వర్తింప వలదనికాని యుద్దేశింపఁబడెను. కావున కరాచీ సెషన్సుకోర్టు యిలాకాలో ఇం. పీ. కో. 505 సెక్షను ప్రకారము శిక్షార్హమగు నేరముచేసెను మఱియు 2-5 ముద్దాయీలు సదరు మహమ్మదాలీతో సదరు నేరమును చేయుటకు కుట్రచేసినందున ఇం. పీ. కో 505 శెక్షను ప్రకారము నేరముచేసిరి. ఆకుట్రను సాగించుటకాయుస 109,505 ల క్రింద కరాచీ సెషన్సుకోర్టు యిలాకాలో నేరముచేసెను. మహమ్మదాలీవగునీవు 1921 జూలై 9 వ తేదీ ప్రాంతమున కరాచీయందు అఖిల భారత ఖిలాఫతు మహాసభలో 10 మందికన్న నెక్కుడుమందిని సభలో చెప్పినట్లు ప్రోత్సహించుటచేత 505 లేక 131 శెక్షనుల ప్రకారము నేరముచేసితివి. దరహాంమీద ప్రతిమహమ్మదీయునికి ముఖ్యముగ ఉలేమాలకును ఈమతశాసనములను సైన్యమందలి ప్రతిముసల్మానునకును చెప్పుటవిధి అనియున్నది. అందువలన కరాచీసెషన్సుకోర్టు యిలాకాలో ఇం. పీ. కో 117 సెక్షను ప్రకారము నేరము జరగించితివి. ఇంతేగాక మీరు 2-7 ముద్దాయీలు సదరు మహమ్మదాలీతో సదరు నేరమును 117 వ సెక్షనుక్రిందచేయు కుట్రనుచేయుటచే మీరుకరాచీ సెషన్సు

కోర్టు యిలాకాలో ఇం. పీ. కో 117 సెక్షను ప్రకారము నేరముచేసిరి.

కరాచీ, 29-9-21 } (సం) యస్. యమ్. టాలతీ.

మహమ్మదాలీగారు మేజిస్ట్రేటు వాగ్దానప్రకారము తామొక యుపన్యాస మీయవలెనని చెప్ప పబ్లిక్ ప్రాసిక్యూటరు వాదము ముగిసిన వెంటనే కావలెను గాని అప్పుడు వీలు లేదని నిరాకరించిరి. మౌలానాసాహెబ్ గారు తమస్టేటుమెంటు నైనను పూర్తిగనీయకముందే మేజిస్ట్రేటు నేరస్థాపనలను చేయునని తామెఱుఁగమనిరి. మేజిస్ట్రేటు ఆయన స్టేటుమెంటును మూడువంతులు చదివినే యుంటినని చెప్పెను. అదిపూర్తిగా తయారుగాక మునుపే మూడువంతులనిగాని యెన్నవవంతనిగాని ఆయన కెట్లు తెలిసెనని మౌలానాసాహెబ్ గారు ప్రశ్నించిరి. ఇంతేగాక 6 పుటలు మాత్రమే యయ్యెననియు 14 పుటలింకను మిగిలియుండెననియు చెప్పిరి. అదిమొత్తముమీద రాజకీయోపన్యాసము గావున నంతయు జూడవలసిన పనిలేదనియు చాల భాగము చూచితిననియు మేజిస్ట్రేటు చెప్పెను. మిగిలియున్నది స్వల్పభాగమైనను ఆస్టేటుమెంటువలన తీర్పుమార్చవలసి యుండదా యని మౌలానాగారు ప్రశ్నింపగ మేజిస్ట్రేటు జవాబు చెప్పలేదు.

అప్పుడు మౌలానా సాహెబ్ గారిట్లు చెప్పిరి:—"ఇది

యొక నాటకము. నాస్వదేశీయుడిట్టి నీచప్రహసనమున జోక్యము కల్గించుకొన్నందులకు మాత్రము విచారించుచున్నాను." మేజిస్ట్రేటు "నిజమె" అనెను. అనంతరము కోర్టువారు 3 గంటలకు కేసు మరల విచారింతుమని రెండుగంటలకు కోర్టు చాలించిరి. మౌలానా షౌకతాలీగారిపైన మఱియొక కేసు 124 A 153 ఎ సెక్షనులక్రింద విచారణ ప్రారంభించిరి.

ఐదవనాటి విచారణ.

1921 సంవత్సరము అక్టోబరు 1 వ తేదీ శనివారం కరాచీ.

1921 సం॥రం సెప్టెంబరు 29 వ తేదీ గురువారంనాడు మౌలానా షౌకతాలీగారిపై 124 ఎ, 153 ఎ, సెక్షనులక్రింద తేబడిన కేసు విచారణ ముగిసెను. 1921 సెప్టెంబరు 30 వ తేదీ శుక్రవారం కోర్టులేదు. ఖాలిక్ డినాహాలువద్ద అక్టోబరు 1 వ తేదీని మరల కోర్టు తెరచిరి. మున్నటికంటె హాలులో జన మెక్కువగ నుండిరి. మౌలానా మహమ్మదాలీగారిపై 124 ఎ, 153 ఎ, సెక్షనులక్రింద తేబడిన కేసు విచారణ ప్రారంభము కానున్నది. కాబట్టి 7 గురును హాలులోనికి వచ్చుట యాశ్చర్యముగ నుండెను. మేజిస్ట్రేటువచ్చి కేసు విచారణ ప్రారంభించెను.

మేజి—మహమ్మదాలీగారూ, మీ కేసువిచారణ ప్రారంభించకముందు నేనొక పని చేయవలసియున్నది. మొన్నటి దినమున (120 బి, 131, 505 సె॥లకు సంబంధించిన కేసులో(

ముద్దాయీలకు నేరస్థాపనలు ఇంగ్లీషులో చదివితిని. కొందఱు ముద్దాయీల కింగ్లీషు రాదు. కావున నీదినమున వానిని ఉరుదూలో చదివెదను.

మహమ్మదాలీగారు—నేను స్టేటుమెంటు నేడు నాసిద్ధము చేసితిని. దానిని చదువుటకు సిద్ధముగానున్నాను. మేజిస్ట్రేటు కరాచీ సి. ఐ. డి. యినస్పెక్టరగు కరంచంద రామ్‌లాలుగారిని నేరస్థాపనల నురుదూలో చదువుమనెను.

మేజి—నేరస్థాపనలు రెండు భాషలలోను వ్రాయఁబడెను. మీకు కావలసిన ప్రతు లిత్తును.

మహమ్మదాలీగారు—మాకు 7 ప్రతులు కావలెను. 3 యింగ్లీషునను, 3 ఉరుదులోను, 1 సింధీలోను, కావలెను.

మేజి—పీర్ గులామ్ మజీద్‌నకు గూడ ఉరుదు వచ్చును.

(ముద్దాయిలకప్పుడు నేరస్థాపనలకాగితము నిచ్చిరి.)

మేజి—మీరు స్టేటుమెంటు నిపుడిచ్చెదరా?

మహమ్మదాలీగారు—కొన్ని నిముసములాగుఁడు. టైపు వ్రాతగాఁడు వ్రాసిన తప్పులను సవరించుచున్నాను.

మేజి—నాచేతనైన మేలు చేసితిని.

మహమ్మదాలీ—కృతజ్ఞుఁడను.

మేజి—మీ యుపన్యాసము ఉరుదూలోనున్న కాగిత మొకటి యిచటనున్నది. మీకు కావలసిన నిచ్చెదను.

మహమ్మదాలీగారు—మంచిది. వందనము. కాని నా

యధ్యక్షోపన్యాసమునకుకూడ ఉరుదునకలు కావలెను. సెప్టెంబరు 30 వ తేదీ డెయిలీగెజెట్ పత్రికలోని యొక పేరాను మీకు వినిపించెదను:—"సింధుజూడిషల్ కమీషనరగు బి. సి. కెన్నడీ. ఐ. సి. యస్. గారు, జూడిషల్ కమీషనరు రిజిస్ట్రారు డి. స్రా. ఆజ్ గారితో డినాహాలును కాలిక్ నిన్న ఉదయంగ 10-45 ల ప్రాంతమున హాలులో సెషన్సువిచారణ జరుపుటకు వీలగునేమో చూచుతలంపుతో సందర్శించిరి. పబ్లిక్ ప్రాసిక్యూటరు టి. జి. యెల్ఫిన్‌స్టను, అసిస్టంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు పరశురామ్ టోలారామ్ బి.ఏ. యల్. యల్. బి గారలు వారినికలసికొని హాలుచుట్టును చూపించి మేజిస్ట్రేటు విచారణ నిమిత్తము చేసిన యేర్పాటులనుగూర్చి చెప్పిరి. జూడిషల్ కమీషనరు సెషన్సు విచారణ నాహాలులో చేయవచ్చునని యభిప్రాయ పడినట్లు కన్పించెను. విచారణ తేది యింకను స్థిరపరచలేదు. అక్టోబరు 11 లేక 17 తేదులను ప్రారంభమగును. జూడిషలు కమీషనరు తానేస్వయముగ విచారణ చేయునని తెలిపెను."

దీనింబట్టి కేసు విచారణ పూర్తిగాకమునుపే సెషన్సుకు పంపదలచుకొన్నట్లు అందరకును తెలియును. ఇంకను కేసు సెషన్సు యిలాకాలోనికి రాలేదు. ఇక్కడ విచారణ పూర్తి కాలేదు. ఇంకను సెషన్సుకు పంపలేదు. ఇట్టిస్థితిలో జూడిషలు కమీషనరు సెషన్సు విచారణకేర్పాట్లు చేయనేల? న్యాయపరిపాలనకిది సంపూర్ణమగు నపకీర్తిని దెచ్చును. ఇట్టివి జరిగిన వెనుక న్యాయ పరిపాలనమున కిసుమంతగౌరవస్థానమైన నుండఁబోదు.

మేజి—దానికి నే నుత్తరవాదిని కాను.

ఇచ్చట పబ్లిక్ ప్రాసిక్యూటరేదో యస్పష్టముగఁ జెప్ప నారంభించెను.

మేజి—కేసు శెషన్సుకు పంపకపూర్వమే జూడిషల్ కమీషనరు శెషన్సు విచారణకు హాలు సరిపోవునోలేదో చూచుటకు వచ్చునా యనునదే సమస్య.

మహమ్మదాలీగారు—ఒక్కటే తరువాయి. మనుష్యుల నురిదీయుటకు ఉరిస్తంభము తయారుచేయు పనివానిని మాత్రము పిలువలేదు.

డాక్టరుకిచ్లూ—డెయిలీగెజెట్ పత్రికావిలేఖకుని ప్రవర్తనను నేను గర్హించెదను. ఏలనన; నాస్టేటుమెంటునుగూర్చి డెయిలీగెజెట్ ప్రచురించినది శుద్ధ అబద్ధము.

మేజి—అది సాధ్యమే. అసత్యములు పెక్కులుండవచ్చును. పత్రికలలోని సంగతులు పూర్తిగా నిజమని యెవ్వరును నమ్మరు.

డాక్టరుకిచ్లూ—విలేఖకుఁడిక ముందైనను జాగ్రతగానుండుమని మీరు చెప్పనైన చెప్పవచ్చును. మరియొక సంగతి. ఇప్పుడే పరిసమాప్తియైన మేజిస్ట్రేటు విచారణ 4 కారణములచేత న్యాయవిరుద్ధము. నేనీ నేరస్థాపనలను చదివితిని. నేను దానినిగూర్చి చర్చింపను. వాదింపను. తలచుకొనలేదు. కాని యందు కొన్ని యసందర్భములు కలవు. మొదట పబ్లిక్ ప్రాసి

క్యూటరు గ్రంథము ముగింపఁగనే అదివరకే తయారుచేయబడిన నేరస్థాపనలను తక్షణమే చదివిరి. రెండవది సాక్షుల వాఙ్మూలము పూర్తిగాకముందే కోర్టువారు కేసును సెషన్సుకుపంపిరి. మూడవది ముద్దాయిలను ప్రతివాదమునుగూర్చి యేమియు ప్రశ్నించలేదు. నాల్గవది కేసు విచారణకాకపూర్వమే సెషన్సుకు పంపుటకేర్పాటు చేయడమైనది. ఇదంతయు నాటకము. న్యాయప్రకారమీ విచారణ యెంతమాత్రమును చెల్లదగినది కాదు. కేసంతయు ధ్వంసమైనది. ఈ కేసు తిరిగి మొదటినుండియు విచారణచేయవలెను. ఇది మా స్వవిషయమే యైనను నాకు వాదింపనుద్దేశము లేకపోయినను ఈకార్యక్రమము నాటకమని రుజువు పరచుటకు నేనిట్లు చెప్పవలసివచ్చెను.

మేజి—సెషన్సువిచారణలో మీ యభ్యంతరములన్నియు చెప్పవచ్చును.

ప్రా—జూడిషనల్ కమీషన రిచ్చుటకు రావడము వచ్చెను. నేనొకవేళ సెషన్సుకు వచ్చినచో విచారణచేయుటకు ఖాలిక్‌డినాహాలు అనుకూలించునా యని చూచుటకు వచ్చెను.

మహమ్మదాలీగారు—జూడిషల్ కమీషనరును బోనెక్కించి ప్రమాణము చేయించిన బాగుండునని తలచెదను. నిష్పక్షపాత హృదయముగల న్యాయవేత్తను మీరు సులభముగ గనుగొనవచ్చును. పబ్లిక్ ప్రాసిక్యూటరు జూడిషల్ కమీ

మనసుగారి యాంతర్యమును గ్రహించలేను.

మహమ్మదాలీగారు తమయభ్యంతరమును వ్రాయుమని మేజిస్ట్రేటును కోరిరి.

మేజిస్ట్రేటు జ్ఞాపకార్థము వ్రాసినది:—

1 వ ముద్దాయి మహమ్మదాలీగారు గత 30 వ తేదీ డెయిలీగెజెట్ పత్రికలోని యొక పేరాను కోర్టువారికిఁ జూపిరి. అందు గత 29 వ తేదీ యుదయము గం 10-45 లకు జూడిషలు కమీషనరు కెనడీగారు ఖాలిక్ డినాహాలు సెషన్సు కేసు విచారణకు అనుకూలించు నేమోయని చూడవచ్చిన ట్లున్నదనియు, అందువలన నేరస్థాపనలైనను కాకపూర్వమే సెషన్సునకు పంపుటకు స్థిరపరచినట్లు విశదమని చెప్పుచున్నారు.

(సం) యస్. యమ్. టాలతీ.

మేజి—ఆనాడువారంటులో 105 వ సెక్షనున్నదనియు, 505 కాదనియు మీరు చెప్పిరి.

మహమ్మదాలీగారు—రెండును ఉన్నవండీ?

మేజి—మీయందలి వారంటులను 105 శెక్షను ఉన్నదేమో చూచుటకు మీకిచ్చుచున్నాను.

శ్రీ శంకరాచార్యులవారు—నాకిచ్చినదానిలో 105 వ శెక్షనున్నది.

మేజి—మాతృకలో 505 వ సెక్షను ఉన్నదని మీకు చూపింతును.

మహమ్మదాలీగారు—నామీదను నామిత్రులగు శ్రీ శంకరాచార్యులవారిమీదను జరిపిన వారంటుల మాతృకను నేను చూడవచ్చునా? (ఆప్రతిని చూపించిరి.)

శ్రీ శంకరాచార్యులవారు—నన్ను పట్టుకొన్నప్పుడు నాకు గనబరచిన వారంటులో 105 సెక్షను ఉన్నట్లు నాకు బాగుగ జ్ఞాపకము. అది సవరణచేసి 505 శెక్షను తరువాతను ఇరికించిరి.

మేజి—దానితో విశేషముపనిలేదు. మీరానాడభ్యంతరము చెప్పిరిగదా యని చూపింపఁదలచితిని.

మహమ్మదాలీగారు—వారంటును సవరణచేసి యున్నట్లైన దానిపని చాలఁగలదు.

మేజి—మఱియొక సంగతి. ముద్దాయీలెవరైన తమ తరఫు సాక్షులను పిలిచెదరేమో నేను కనుగొనలేదు.

మహమ్మదాలీగారు—లేదు. మాలో నెవ్వరి తరఫునను సాక్షులులేరు.

ప్రాసిక్యూటరు—ప్రతి ముద్దాయిని వేఱువేఱుగా వారికి సాక్షులెవరైన నుంటిరేమో అడుగవలెను.

మేజి—నేనందఱను అడిగితిని.

ఇది జరిగినపిదప 124 ఎ. 153 ఎ. శెక్షనుల ప్రకారము మహమ్మదాలీగారిపై తేఁబడిన కేసు విచారణ ప్రారంభించిరి.

శ్రీ చక్రవర్తిగారు—ఎవిడె. మహమ్మదాలీవగైరా.

ఈక్రింది సాక్షులకు శ్రీచక్రవర్తిగారి తరఫున సమ
ములు చేయుటకు కోరిరి.

1. అబ్దుల్ గనీగారు సి. కె. సి. సూపర్నెంటు బొంబాయి సాక్ష్యము నిమిత్తం.

2. మహమద్ అహమద్‌గారు. ముస్తఫా ముద్రణాలయ ముద్రాపకుడు. కుంబవాడ 2 వ గల్లీ. బొంబాయి సాక్ష్యమిచ్చుటకును 1921 జూలై, సెప్టెంబరు నెలలలో ఉల్‌మల్ హింద్‌సభా కార్యక్రమము ననుసరించి సి. కె. సి. వారి ఆర్డరు ప్రకారము ముద్రించి యిచ్చిన ముటాఫికాఫత్వాప్రతుల సంఖ్యను దెలుపు రికార్డుతో హాజరుకావలెను.

(సం) ఎల్ఫిన్‌స్టన్,
సింధు పబ్లిక్ ప్రాసిక్యూటరు.

ఉత్తరువు.

ఈ సాక్షులకొఱకు సెషన్సుకుపంపించక కేసువాయిదా వేయవలసిన అవసరము నాకు కనబడదు. వారికి సెషన్సు కోర్టుకు సమనులుచేసిన చాలును.

27-9-1921. (సం) యస్. యమ్. టాలతీ.

కరాచీ సిటీ మేజిస్ట్రేటువారి కోర్టులో—

శ్రీచక్రవర్తిగారు—ఎదిరె-మహమ్మదాలీవగైరా.

ఈ కోర్టువారి సెలవుప్రకారము ఇక్కడ విచారణకాని

గాక్షులు సెషన్సుకోర్టునకు ఈకేసు విచారణ నిమిత్తము గావలెను.

1. సురేంద్రనాథసేన్‌గారు. పోలీసు డిప్టీసూపర్నెంటు సిల్‌హాట్ అస్సామ్ సాక్ష్యముయిచ్చుటకును 1920సం॥రం మార్చినెలలో జరిగిన సిల్‌హాట్ వాలీమహాసభ యందు షౌకతాలీగారిచ్చిన యుపన్యాసముతాలూకు వివరములతో హాజరు కావలెను.

2. మద్రాసునందలి వాల్తేరు జెయిల్‌సూపర్నెంటు సాక్ష్యమునిమిత్తము.

3. అబ్దుల్ గనీగారు. కేంద్రఖిలాఫతుసంఘపు సూపర్నెంటు. బొంబాయి. సాక్ష్యము నిమిత్తము.

4. మహమద్ అహమద్‌గారు. ముస్తఫా ముద్రణాలయముద్రాపకుడు. కుంబద్వారా. మధ్యగల్లీ. బొంబాయి. సాక్ష్యమిచ్చుటకు 27 వ తేదీ దరఖాస్తులో నుదహరింపబడిన కాగితములతో హాజరు కావలెను.

5. గవర్నమెంటువారి దస్తూరీ తనిఖీచేయువారికి Ex. 72, 73 ల,—77,78,79,80,81, లతో సరిపోల్చి ముందు నెల 11 వ తేదీని సెషన్సుకోర్టుకు పంపవలెను.

6. సబ్ యినస్పెక్టరు అబ్దుల్లా. (ఫిర్యాదులో నుదహరింపబడినది.)

7. బాసర్‌మాల్ డిటో.

8. తోపాన్‌దాస్ డిటో.

సెప్టెంబర్ 30. (సం) ఎల్ఫిన్‌స్టను. సింధు ప. ప్రా-
మేజిస్ట్రేటు సెషన్సుకమ్మెంటు త్తరువు.
శ్రీచక్రవర్తిగారు.

1. మహమ్మదాలీసా॥ రాంపూరు. 2. మౌల్వీహస్సేను అహమద్. 3. డాక్టరు సైపుద్దీన్ కిచ్లూ. 4. పీరు గులామ్ మజీద్. 5. మౌల్వీ నిజర్ అహమద్. 6. భారతికృష్ణతీర్థాజీ. అనే వెంకట్రామన్. 7. షౌకతాలీ. సా॥ రాంపూరు.

ఈ కేసులో ముద్దాయీలు 120 బి, 131 సెక్షనుల ప్రకారము నేరము జరిగించిరని—అనగా శ్రీచక్రవర్తిగారి సైన్యములోనుండి మహమ్మదీయోద్యోగులను సైనికులను తొలగించుటకును, వారిపని వారు నిర్వర్తించకుండ చేయుటకును గావించిన న్యాయవిరుద్ధమగు కుట్రదారులుగ నున్నందునను ఇం. పీ. కో. 505, 109, 11 ల ప్రకారము నేరమగునట్టి మాటలను చెప్పుటచేతను అట్టిమాటలు చెప్పుటకు ప్రోత్సహించుట వలనను—శ్రీచక్రవర్తిగారి సైన్యములోనుండి మహమ్మదీయోద్యోగులను సైనికులను తొలగింపజేయుననిగాని వారిధర్మమును నెఱవేర్పకుండునట్లు చేయుననిగాని తోచెడిమాటలు చెప్పుటవలనను ఫిర్యాదు దాఖలైనది.

ఇం. పీ. కో. 505 శెక్షన్ ప్రకారము జేసిన ఫిర్యాదు 1921 సం॥రం సెప్టెంబరు 31 వ తేదీని కరాచీప్రభుత్వము వా-

రిచ్చిన యుత్తరువునందలి యధికారముతో దాఖలు చేయఁబడెను. ఆ యుత్తరువు ఈ కేసులో నిదర్శనముకొఱకు దాఖలు కాఁబడెను; సంగతులేవన, 1921 జూలై 9 వ తేదీని అఖిల భారతఖిలాఫతుమహాసభాసమావేశమున 1 వ ముద్దాయి యితర సంగతులతోపాటు యీదిగువ సంగతులుగల తీర్మానము ప్రవేశపెట్టెను. "మహమ్మదీయునికి ప్రస్తుతసమయమున బ్రిటీషుసైన్యమున నుండుటగాని, సైన్యములో చేరుటగాని, యితరులను సైన్యములో చేరుమని ప్రోత్సహించుటగాని సర్వవిధముల మతవిరుద్ధమనియు, సీమతశాసనములను సైన్యమందలి ప్రతి మహమ్మదీయునికి స్పష్టముగ తెలియఁబరచుట దరహాంమీద ప్రతిమహమ్మదీయునికిని ముఖ్యముగా వులేమాలకును కర్తవ్యమని యీసభవారు స్పష్టముగ ప్రకటించుచున్నారు." ఈ తీర్మానమును ప్రవేశపెట్టుచు 1 వ ముద్దాయి యిట్లుచెప్పెను:- "ప్రస్తుత మహాసందిగ్ధ తరుణమందలి ప్రాముఖ్యమగు సీతీర్మానము చేయఁబడుచున్నది. దీనినే యీసభయొక్క సారాంశముగ మీరు తెలిసికొనవలెను." ఈతీర్మానము ప్రవేశపెట్టినపుడందరు ముద్దాయీలును మహాసభాసమావేశమునందుండిరి. 2 వ ముద్దాయి హస్సేన్ అహమద్ దీని నుపపాదించినపుడు రమారమి రెండువేలమంది సభలోనుండిరి. ఈతీర్మానములో మాట్లాడుచు 2 వ ముద్దాయి యితర సంగతులతోఁబాటు ఇట్లుచెప్పెను:—"ఇతరదేశములం దిస్లాము చిక్కులలో నున్న

పుడును ఖిలాఫతు సంగద్ధిస్థితికి వచ్చినపుడును, ఇస్లామునందలి ఉలేమాలకును, ఇస్లాము మతమునకునట్టి దుస్థితి గల్గినపుడును అడప తడప నెట్టిశాపములను జారీచేయవలెనో కొరాను చెప్పుచున్నది. "ఓ ముసల్మానులారా! మీరెదిరి పోరాడువారిని మీపరపతిని, మీదేశమును, మీధనమును, మీగౌరవమును నశింపచేయగోరువారిని, మీమతమును నేలమట్టము చేయగోరువారిని మీరెదిరించి పోరాడవలెను."

ఇంకను ఇట్లుచెప్పుచున్నది:—"ఇస్లామునకు విరోధులగువారు మిమ్ములను సంఘముగా నెదిరించి మీతోయుద్ధముచేసినను, మీదేశమును, మీగౌరవమును, మీమతమును నాశనముచేయగోరిరేని మీఆదలు నేకీభవించి వారినెదిర్చి యుద్ధముచేయుట విధి."

ఈశ్లోకముల ముఖ్యసారాంశ మేమన—మిత్రమండలియును, ఐరోపీయ జాతులును కలసి యిస్లాము రాజ్యమును నాశనము చేయగోరినప్పుడును, అనేక దుష్కృత్యములు చేయుచున్నపుడును, ఇస్లాము రాజ్యమునేగాక నిస్లాము మతమునుగూడ రూపుమాపుటకు ప్రయత్నించునపుడును పరిస్థితులననుసరించి యెట్టిమతశాసనములను మీరమలులో పెట్టవలెనో తెలిసికొనవలెను. అట్టిసందర్భమున కార్యశూరతలేక బద్ధకించుటే మహాపాపమగు నెడల నిస్లామునకు శత్రులగు వారికేవిధముననైనను, తోడ్పడుట యెట్లు న్యాయసమ్మతమగును.

అందుచేతనే కొరానునందేక శ్లోకములు దానిని నిషేధించెను. ఇంకను ముద్దాయి యిట్లుచెప్పెను:-" మిత్రమండలికి నెమ్మదిగనయినను, ధనమూలముగనయినను, సైన్యమూలముననయినను ప్రాణముల నిచ్చియైనను, ఏవిధమగు సహాయముచేసినను వారిశీర్షికలోని వారగుదురు.

నేడు ఐరోపీయులును, మిత్రమండలియును భూమిమీద నిస్లాము రాజ్యము లేకుండ చేయదలచుకొన్న సంగతి స్పష్టమైనపుడు..........అట్టి సందర్భమున మిత్రమండలి కేవిధముననైన సహాయముచేయువాడు ఇతరులను సైన్యములో చేరునట్లు చేసినను తన పనులవలనను, భాషలవలనను, మాటలమూలమునను, వ్రాతలచేతను, సహాయముచేసినను నిజముగా నాతడిస్లామునకు శత్రువేగాక ఇస్లామును మూలమట్టముగ నాశముచేసినవాడగును. ఆవిధముగ నిస్లామునకు శత్రువులగు మిత్రమండలి సైన్యములో చేరి సహాయపడువారు తాము ముసల్మానులుగ నుండదలచిరో లేదో యాలోచించుకొనవలెను."

ఇంతేగాక 2 వ ముద్దాయి యిట్లుచెప్పెను:—"నిశ్చయముగ శత్రువులకు సహాయము చేయువారు—అనగా బానిస సంఘములందుండి—చందాలిచ్చినను, ఇతరులను సైన్యములో చేర్పించినను,.........నీవెవనినైన సైన్యములో చేరుమని ప్రోత్సహించినను నీవే సైన్యములో చేరినను, అట్లుయిస్లాము శత్రువులకు సాయపడుచున్న నీస్థితియెట్టిదో నీవే తెలిసికొనుము.........అట్టిసందర్భమున నేమహమ్మదీయుడైనను బహిరంగ

ముగ ముసల్మానులతో యుద్ధముచేయుటకు అని ప్రకటింపఁబ
డిన సైన్యములో చేరుటన్యాయసమ్మతమా ?

రెండవ ముద్దాయి తనయుపన్యాసమునిట్లు ముగించెను:-
కాబట్టి యీసందర్భమున నుదాహరింపబడిన శ్లోకములను, ప్ర
వక్త వాక్యములను బట్టి నేనీతీర్మానమును బలపరచుచున్నాను.
మహమ్మదీయులందఱును మిత్రమండలికి యేవిధమునయిన స
హాయముచేయు సమస్తసైన్యములను, ప్రజలను, ఆటంకపర
చుట విధియైయున్నది.

4. వ ముద్దాయి పీర్ గులామ్ మజిద్ తీర్మానమును
సింధిలోనికి తర్జుమాచేసి యిట్లుచెప్పెను. "ముసల్మానులు" బ్రి
టీషుసైన్యములో చేరుటకు హరామ్" తీర్మానమును బలప
రచుచు సింధిలో నాతఁడొక యుపన్యాసమిచ్చెను.

3 వ ముద్దాయి డాక్టరు సైఫుద్దీను కిచ్లూకూడ తీర్మా
నము బలపరచుచు తన యుపన్యాసమునిట్లు చెప్పెను:—"ఈ
తీర్మానమే బహుశః యీమాటలలోనే కర్నాటకమండలి గో
కాల్ పట్టణమందు అధ్యక్షుడగు నాగౌరవమిత్రునిచే నుపపా
దింపబడెను. దానిని బలపరచు భాగ్యమునాకు కలిగెను. నేఁడా
తీర్మానమే తిరుగ మహమ్మదీయ ప్రపంచమున కఖిలభారత
ఖిలాఫతు మహాసభామంటపమున విశదపరచుచున్నాము."

ఇంకను ఇట్లుచెప్పెను:—"డిసెంబరునాటికి మేము చె
ప్పెడి యంత్యసందేశమును మీరుపాటింపరేని ప్రపంచమెల్లఁ

కును వెల్లడియగునట్లు బహిరంగయుద్ధమును ప్రచురించి మీఁద
బ్బాడవారితో సప్తసముద్రముల యావలికిఁబొమ్మని చెప్పెద
ము...............సైన్యములో జేరుటనుగూర్చి చాలదూరము
చెప్పెను. సేవఁజేయుట న్యాయవిరుద్ధమని చెప్పెను. నేడేకాదు
చిరకాలమునుండియు న్యాయవిరుద్ధమే. అట్టిసేవ యీనాఁడే
విరుద్ధముకాలేదు. ఎప్పుడట్టిసేవ యీదేశమునఁ బ్రవేశపెట్టఁబ
డెనో నాఁడేన్యాయవిరుద్ధమయ్యెను. ఐనను నేడుమరల నొక్కి
చెప్పుచున్నాను. మహమ్మదీయసైనికులారా! మీ ఉలేమాలు
జాగ్రత్తగామతసిద్ధాంతములను విమర్శించి తమ యుపన్యాసము
లలో విశదపరచిన యీఫత్వాను జారీచేసిరని మీరుబాగుగ
గుర్తింపవలెను. నేను ఖిలాఫతు సంఘముకూడ దానిని ప్రభు
త్వసైన్యమందుండుట పూర్తిగ మతవిరుద్ధమని బహిరంగముగ
ప్రకటించుచున్నది. 5

5 వ ముద్దాయి. మౌల్వీనిజర్ అహమ్మద్ కూడ తీర్మా
నమునుగూర్చి యిట్లు మాట్లాడెను:—దుష్కృత్యములకు
బేరుగాంచినట్టియు, నీతిమతములకు నాశనము కలిగించుటకు
శక్యమగునన్ని పన్నాగములను పన్నినట్టియు ప్రభుత్వముతో
నెట్టిసంబంధము కల్గియుండుటయైనను, మతవిరుద్ధమని మనయు
భయులకును దెలిసిన విషయమే. అట్టిప్రభుత్వముతో నెట్టిజో
క్యము గల్గించుటయైనను పూర్తిగ హరామ్ (మతవిరుద్ధము)
అందు సైనికసేవావిషయము వేఱచెప్పనక్కఱలేదు. అట్టివారు

సైన్యములో చేరుటయా? చేరబోవుటయా? ఇతరులను చేరుమని ప్రోత్సహించుటయా? ప్రోత్సహించక యూరకుండుటయా? అట్టిసందర్భములో నట్లుచేరుటయు ప్రోత్సహించుటయు మతవిరుద్ధము. ఈయుపన్యాసమును వినినవారందరును ఈసందర్భమందలి మతశాసనములను గ్రహించిరి కావున సభకు రాకపోవుటచేత నీశాసనములను విననివారికి తెలియబరచుట మనవిధియై యున్నది. ఈప్రభుత్వ మాంగోరాప్రభుత్వమునకు శత్రుపక్షమున నున్నదనుకారణమున సైనిక సేవమతవిరుద్ధము కాలేదు. పూర్వపు దుష్కృత్యములే దానికి కారణము. అందులో చేరుటమాట యటుండ హైందవులు, అందు ముఖ్యముగ ముసల్మానులు దానిపేరైన నెత్తరాదు. స్వప్నముననైనఁ దలపరాదు.

మనము సైన్యములో చేరినను చేరకపోయినను ఇతరులను చేరుటకు ప్రోత్సహించి మన 'కాబా' ను (మహమ్మదీయపుణ్యభవనము) ధ్వంసముచేయువారి పక్షమునువహించి పుణ్యస్థలమగు 'మదీనా' ను అపవిత్రముచేసిన వారగుదుము గావున మనము సైన్యములో చేరకపోవుట యెంతమాత్రమును న్యాయవిరుద్ధము కానేరదు.

6 వ ముద్దాయి భారతి కృష్ణతీర్థాజీ కూడ నీతీర్మానమును బలపరచుచు నింగ్లీషున నొకయుపన్యాసమునిచ్చెను.

7 వ ముద్దాయి షౌకతాలీ మహాసభయందుండియు నీ తీర్మానముపై మాట్లాడలేదు.

ఉపన్యాసములైనపిదప నధ్యక్షుడగు 1 వ ముద్దాయి తన యంత్యోపన్యాసము నిచ్చుచు నిట్లుచెప్పెను. "మిగుల ప్రాముఖ్యతయును బాధ్యతయును గల యీతీర్మానము మీ యెదుట నుంచబడెను. మీరీతీర్మాన మంగీకరింప దలచినచో మీరు నిలుచుండి యంగీకారము చూపవలెను."

ఆ ప్రకారము సభ్యులెల్లరును లేచి యనేకధ్వనులు చేయుచు తీర్మానము నేకగ్రీవముగ నామోదించిరి.

1 వ సాక్షి పోలీసుడిప్టీసూపర్నెంటు జమాన్‌షాయును డిప్టీకలక్టరు మహమ్మదు బక్సు (Ex 6) తమసాక్ష్యములో తాము మహాసభయందా తీర్మానము జరుగునప్పుడుంటిమనియు ప్రభుత్వపుటుత్తరువు నందున్న తీర్మానపు తర్జుమా సరియైనదనియు చెప్పిరి.

ఇన్స్పెక్టరుల ఖుట్‌హుస్సేన్ (Ex. 11.) తనసాక్ష్యములో తానఖిలభారత ఖిలాఫతు మహాసభయందుంటిననియు నచ్చటి వివరములను ఉరుదుసంక్షేప లిపిలో వ్రాసితిననియు చెప్పెను. ఉపన్యాసములకు తాను వ్రాసిన ఉరుదు సంక్షేప లిపియందున్న వివరములను, అంచాలకు సరియగు నురుదు విస్తృతలిపిలోనున్న వ్రాతప్రతియును దాఖలుచేసెను—వానిని అటుపిమ్మట ధాన్‌పార్కార్ పోలీసు జిల్లాసూపర్నెంటుఖాన్ బహదూర్ సయ్యద్ మామూన్ సాగారింగ్లీషులోనికి తర్జుమాచేసిరి. సాక్షి లఖుట్ హుస్సేన్ ప్రమాణముపైన ముద్దా

యీలు చెప్పిన సంగతులే తన వివరములందు వ్రాసితినని చెప్పెను.

సబ్ యిన్స్పెక్టరు ఖాన్ బహదూరుఖాన్ సాక్ష్యము (Ex. 13) నందుతానుగూడ ఉరుదు సంక్షేపలేఖరిగా మహా సభలోనుంటినని చెప్పెను—తన, సంక్షేపలిపి వివరములనువా నికి సరియగు విస్తృతలిపి వ్రాతప్రతులను దాఖలుచేసెను. ఆ తడు ప్రమాణముమీద ముద్దాయీలు చెప్పిన సంగతులనే సరిగా తన వివరములందు వ్రాసితినని చెప్పెను. 'డెయిలీ గెజిట్' "న్యూటైమ్సు" పత్రికాసంపాదకులకును, విలేఖకులకును తమపత్రికలలో ప్రకటించిన సమాచారమున కాధారమగు వివరములను దాఖలుచేయుటకు సమనులు చేయడమైనది.

ముద్దాయీలు తీర్మానమందలి భాషకాని తమయుపన్యాసముల సమాచారముగాని సరికాదని యేవిధముగను శంకించియుండలేదు. అందరు ముద్దాయిలును ఆమాటలలో నట్టితీర్మాన మాసభలో నుపపాదింపబడి యామోదింపబడి నట్లొప్పుకొనకపోయినను మహమ్మదాలి, డాక్టరుకిచ్లూ, షౌకతాలీగార్లు తామట్టి తీర్మానమును అఖిలభారత ఖిలాఫతు మహాసభయందు చేసియుంటిమనియు, అట్లుచేయుట తమకు నాడును నేడును సర్వాంగీకారమనియు స్పష్టముగ నొప్పుకొనుచున్నారు. అందువలన మహమ్మదీయుని కా సమయమున బ్రిటీషు సైన్యమునందుండుటగాని సైన్యములో చేరుటగాని యితరులను

సైన్యములో చేరుమని ప్రోత్సహించుటగాని సర్వవిధముల మత విరుద్ధమనెడి తీర్మానమును గావించిరనుట కెంతమాత్రమును సందేహములేదు.

కర్నల్ గ్వైరు హైందవ సైన్యమందలి సైనికులను రెండునయానాలపై చేర్చుకుందుమనియు వారుకొంత నియమిత కాలమువఱకు నందు సేవజేయవలెననియు చెప్పెను. సైన్యములోని హైందవసిపాయిలకు పనిమానుకొమ్మని చెప్పు ప్రచురపత్రములు టపాద్వారా నచ్చెననియుఁ జెప్పెను. ఆ ప్రచురపత్రిక యందీమాటలున్నవి. "ప్రభుత్వమునకు సహాయపడు సకలవిధములగు ప్రభుత్వసేవయును 'హరామ్' అందుముఖ్యముగ పోలీసు సైనికశాఖలమాట చెప్పనక్కఱయేలేదు."

బరోడా 98 వ పదాతిసైన్యపుసుబేదారు మేజరు జయరామ్ తనపటాలమునకు వచ్చిన టపాలను తాను తనిఖీచేయుదునని చెప్పెను. అగస్టు 2,3 తేదీలలో నిట్టివే 12 కవరులు వచ్చెననియు నందొకటి తెరచిచూడగ నొక్కయచ్చు ప్రచురపత్రికయందు సైన్యమునందుండుట మతవిరుద్ధమనియుండెనని చెప్పెను. ఆయన యా 12 కవరులును తన సైనికాధికారి కిచ్చితినని చెప్పెను. చామార్ జాట్ పదాతిసైన్యపు సుబేదారు అజీజుద్దీన్ తనపటాలపు సైనికులకుగూడ 10,12 కవరులిట్టివి వచ్చెననియు వానిని తన సైన్యాధికారి కిచ్చితిననియుఁ జెప్పెను.

క్వెట్టాహసాన్ హజారా పయనీరుల సుబేదారు అహమల్ 52,

1921 సం॥రం ఆగస్టునెల కడపటివారమున నట్టిప్రచుర పత్రిక తనకొకటి వచ్చెననియు తరువాతివారమున తనపటాలములోని హైందవోద్యోగులకు 4,5 కవరులు వచ్చెననియు చెప్పెను.

ఈకారణమున నఖిలభారత ఖిలాఫతు మహాసభా తీర్మానము ననుసరించి సైన్యములోని హైందవ సిపాయీలను మాన్పించుటకు సత్వరకార్యక్రమము ప్రారంభింపఁబడెననుట స్పష్టము.

ముద్దాయీలు ఖిలాఫతుమహాసభలో నుపపాదించి బలపరచిన తీర్మానమే వారు సైన్యములోని సైనికులను, ఉద్యోగులను, తమపనిని నిర్వర్తింపకుండునట్లును, వారిని సైన్యము నుండి తొలగించుటకును సకలప్రయత్నములును చేయుటకు నిశ్చయించుకొన్నట్లు స్పష్టపరచుచున్నది. ఆసమావేశమునందలి తీర్మానము ననుసరించి హైందవపటాలములోని సిపాయీలను, ఉద్యోగులను, తొలగించుటకు, ముసల్మాను బ్రిటీషు సైన్యమందుండుట హారామ్ అను ప్రచురపత్రికలను పంపుటచేత కార్యక్రమ మవలంబించినట్లు సాక్ష్యము రుజువగుచున్నది.

1 వ ముద్దాయి సుమారు 20 పుటల గ్రంథబాహుళ్యమగు వాగ్రూపక వాఙ్మూలమును, 14 పుటల టైపు స్టేటుమెంటును ఇచ్చెను. 1921 సం॥రం జూలైనెలలో కరాచీలో జరిగిన ఖిలాఫతు మహాసభలో ప్రభుత్వ పుటుత్తరువు

నందున్న తీర్మానమందలి మాటలతో నొకతీర్మానము గావింపఁబడెనని యొప్పుకొనుచున్నాఁడు. తానధ్యక్షుఁడగుటచే నీతీర్మానమును సభలో ప్రవేశపెట్టితినని యొప్పుకొనుచున్నాఁడు. 7 వ ముద్దాయి షౌకతాలీదక్క మిగత ముద్దాయీలు ఒప్పుకొననైన నొప్పుకొనిరి. లేదా యాతీర్మానమువిూద మహాసభలో తాముమాట్లాడిన సంగతిని నిరాకరించుటలేదు.

7 వ ముద్దాయి షౌకతాలీ యిప్పుడైన నీతీర్మానముతో సర్వవిధముల నేకీభవించుచున్నాననియు మహాసభలో తానీ తీర్మానమును గుఱించి మాట్లాడనందులకే విచారించుచుంటిననియుఁ జెప్పుచున్నాఁడు.

1,4 ముద్దాయీలు తమపూర్తియగు స్టేటుమెంటులను సంతకములు చేసియిచ్చిరి. ఈస్టేటుమెంటులలో విశేషభాగము కేసునకు సంబంధించక పూర్తిగనసంగతమై కొరానునందలి యిస్లాము సిద్ధాంతములతోను, బాహుళ్యమగు రాజకీయ చర్చలతోను, ప్రభుత్వమును, ప్రభుత్వసేవకులను చేసిన దూషణలతోను నిండియున్నది. మిగతముద్దాయీలు తామును 1,4 ముద్దాయీలవలె స్టేటుమెంట్లనే యిచ్చెదమని కోర్టువారు వేసిన ప్రత్యేకప్రశ్నలకు సమాధానములుచెప్ప నిరాకరించిరి. వారి స్టేటుమెంటులు కోర్టువారి ప్రశ్నలకు జవాబులు కానందున నవిపూర్తిగ నసంగతములును, మతరాజకీయ విషయిక దీర్ఘోపన్యాసములు నగుటచే నాసంగతి ముద్దాయీల స్టేటు

మెంటుల చివరవ్రాయడమైనది.

6 వ ముద్దాయి భారతకృష్ణతీర్థాకీ కోర్టువారి ప్రశ్నలకు నిలుచుండి సమాధానముచెప్ప నిరాకరించినందున యాయన స్టేటుమెంటు నియ్యదలచుకొనినయెడల కోర్టువారితో చెప్పుకొనుటకుముందు తప్పకనిలుచుండ వలయుననియు, నట్లు నిలుచుండనిచో నాయనస్టేటుమెంటు వ్రాయబడదనియు హెచ్చరిక గావింపబడెను. ఐనను తానుమతగురువునొద్దతక్కనితరులయొద్ద నిలుచుండరాదని తనమతము శాసించుచున్నదను కారణముచే తానుకూర్చుండియే కోర్టువారితో మాట్లాడుటకు పట్టుబట్టెను. అందువలన నాయనస్టేటుమెంటు వ్రాయబడలేదు. ఈసంగతి యాస్టేటుమెంటుపైన వ్రాయడమైనది.

ఈకేసులోని సాక్ష్యమును బట్టి యేడుగురు ముద్దాయిలును శ్రీచక్రవర్తిగారి సైన్యమునుండి మహమ్మదీయోద్యోగులను తొలగించుటకు చేసిన న్యాయవిరుద్ధమగు కుట్రలో 120 బి, 131 శెక్షనుల ప్రకారము ముఖ్యమైన నేరముగావించినట్లు రుజువగుచున్నది.

ముద్దాయిలపైన మహమ్మదీయోద్యోగులను, సైనికులను, తమపనినుండి తొలగునట్లుకాని నిర్వర్తించకుండునట్లు చేయుటగాని యుద్దేశముగల మాటలను చెప్పినందున ఇం.పీ.కో. 505, 109 శెక్షనుల ప్రకారము ఒక ముఖ్యమగు నేరము కలదు.

పదిమందికన్న నెక్కుడుమందిచేత ఇం. పీ. కో. 505, 131 శె॥లక్రింద నేరముచేయించిరని ప్రధానమగు సాక్ష్యము కలదు. కాబట్టి ఇం. పీ. కో. 117 శెక్షను ప్రకారము ముద్దాయిలు శిక్షార్హమగునేరమును జరిగించిరి.

131 శెక్షను క్రిందవచ్చిననేరమును సెషన్సు కోర్టువారే విచారణచేయవలెను. గాన ముద్దాయిలను ఇం. పీ. కో. 120, బి, 131,505,117 శె॥ల ప్రకారముచేసిన నేరముల విచారణ నిమిత్తము కరాచీసెషన్సు కోర్టునకు పంపడమైనది.

(సం) యన్. యమ్. టాలతీ.

సిటీ మేజిస్ట్రేటు,

కేసులోని (Exhibits) నిదర్శనముకొఱకు దాఖలు కాబడిన కాగితములు.

విషయ నిర్ణయ సభాసమావేశము:—

(Ex. 46) 1921 సం॥రం జూలై 8 వ తేదీని కరాచీలో జరిగిన అఖిలభారత ఖిలాఫతు మహాసభయందు మహమ్మదాలీ గారిచ్చిన యధ్యక్షోపన్యాసములోని భాగము:—"రేపును యెల్లుండియును, మీయెదుట బెట్టవలసిన తీర్మానములకు చిత్తు తీర్మానములను వ్రాయుటకు విషయనిర్ణయ సభ నేర్పాటుచేయవలెను. కేంద్రఖిలాఫతు సంఘసభ్యులగు ఖిలాఫతు మహాసభ వారందఱును, ప్రతిరాష్ట్రీయ ఖిలాఫతు సంఘము నుండియు 5 గురేసి సభ్యులునుందురు. ఈక్రింది ప్రతిరాష్ట్రము

నుండియు-సరిహద్దు ప్రాంతమునుండియు, పంజాబ్, ఆగ్రా, అయోధ్య, ఢిల్లీ, అజ్మీర్, మీర్వార్, బీహార్, ఒరిస్సా, బంగాళా, అస్సాం, మధ్యపరగణాలు, బీరార్, బర్మా, బొంబాయి--సింధు, మదరాస్--బెంగుళూరు, ఆంధ్రరాష్ట్రములనుండి 5 గురేసి సభ్యులును, బొంబాయి సింధు రాష్ట్రములనుండి 10 మంది సభ్యులచొప్పున నుండవలెను.

ఖిలాఫత్ మహాసభాతీర్మానము.

(Ex. 47.) కరాచీలోజరిగిన అఖిలభారత ఖిలాఫతు సభయందు 6 వ తీర్మానమును ప్రవేశపెట్టుచు మహమ్మదాలీగారిట్లు చెప్పిరి:—ప్రస్తుత సందిగ్ధతరుణమున మీరీమహాసభాసారాంశముగ గ్రహింపవలసిన తీర్మానము ప్రవేశపెట్టఁబడుచున్నది. తీర్మానము:—"ఈయఖిలభారత ఖిలాఫతు మహాసభవారు ఘాజీముస్తఫాకుమాలు పాషాగారిని, అంగోరా ప్రభుత్వమువారిని, యిస్లాము మతసిద్ధాంతములను నిలువఁబెట్టుటకుఁ జేసిన స్వార్థపూర్వకముగ నభినందించుచున్నారు. ఈసభవారు తుర్కీరాజ్యములోనికి యన్నిమూలలనుండియు ఫరంగీప్రభుత్వసైన్యములను వారు శీఘ్రముగ పారదోల గలందులకు సర్వశక్తివంతమగు నీశ్వరప్రభుత్వమును ప్రార్థించుచున్నారు. ఇంతేగాక ప్రస్తుత సమయమందు మహమ్మదీయునికి బొంబాయి సైన్యమందుండుటగాని, సైన్యమునఁ బ్రవేశించుటగాని యితరులను సైన్యములోచేరుమని ప్రోత్సహించుటగాని సర్వవిధము

లను మతవిరుద్ధమయియున్నది. దరహాముమీద మహమ్మదీయు లందఱకును ముఖ్యముగ ఉలేమాలకును, సైన్యమందున్న ప్రతిమహమ్మదీయునికిని యీమతధర్మములను స్పష్టపరచుట విధియైయున్నది. ఇంతేగాక అంగోరా ప్రభుత్వమువారిపైన బ్రిటీషు ప్రభుత్వమువారు బహిరంగముగగాని, ప్రచ్ఛన్నముగగాని యేవిధమగు సైనికాధికారము చెలాయించినను హిందూదేశమందలి మహమ్మదీయులు అఖిలభారత మహాసభయనుమతిప్రకారము శాసన తిరస్కారమును ప్రారంభించుటకు బలవంత పెట్టబడుదురనియు రాఁబోవు వత్సరపు అహమ్మదాబాదు కాంగ్రెసుకమిటీలో భారతదేశ సంపూర్ణ స్వాతంత్ర్యమును, ప్రజాపరిపాలనా స్థాపనమును జరుగగలదనియు నీసభవారు ప్రచురించుచున్నారు."

కీర్తిశేషులగు షేకల్ హింద్ మౌలానా మామూదల్ హుస్సేన్గారి ప్రియశిష్యులును, మాల్టాయందును, విగుప్తిమందును ప్రవాసముచేసిన మౌలానా హుస్సేన్ అహమ్మద్గారీ తీర్మానము నుపపాదించెదరు.

మౌలానాహుస్సేన్ అహమ్మద్గారి యుపన్యాసము.

(Ex. 48) కరాచీ ఖిలాఫతు మహాసభయందు మౌలానాహుస్సేన్ అహమద్గారిచ్చిన యుపన్యాసము:—

మహాజనులారా, నన్నీ తీర్మానము నుపపాదింపుమని యాజ్ఞాపించిరి. ఈసందర్భమున కొన్ని కొరాను శాసనము

లను, హదీస్ (ప్రవక్తయాజ్ఞలు) ను మీకు తెలుపదలచితిని. వానిని మీకు తెలుపకపూర్వము ప్రపంచమందలి ముసల్మానులు కొరాను ననుసరించి యెట్టి పరస్పర భావముతో నుండవలెనో మీకు స్పష్టపరచుట యవశ్యమని నాయభిప్రాయము. ముసల్మాను లేదేశీయులైనను, ఏవర్ణమువారైనను, ఏజాతివారయినను, ప్రాచ్యులయినను, పాశ్చాత్యులయినను, నల్లవారయినను, తెల్లవారయినను, ఏభాష మాట్లాడువారయినను నొకని సుఖదుఃఖములను నిర్లిప్తత చెందరాదనియు నొకని గౌరవమునకును, ధనమునకును, సొత్తునకును ప్రమాదము కల్గినపుడుపేక్షింపరాదనియు కొరాను శాసించుచున్నది. (అరబ్బీశ్లోకము విడువబడెను) వేయేల! మహమ్మదీయులందఱును సోదరభావమున నుండవలెనని యీశ్లోకము స్పష్టపరచుచున్నది. ఇట్టియాజ్ఞనిచ్చు శ్లోకముయొక్క యుద్దేశమేమి? అది యూరక సూచించుచున్నదా? లేక శాసించుచున్నదా? అరబ్బీభాష నేర్చిన వారికిని, అరేబియా దేశాచారముల నెఱిగినవారికిని యాదేశమందలి సోదరులయన్యోన్య సంబంధము లితరులయందుగానరావని తెలియగలదు. (అరబ్బీశ్లోకమొకటి చదివెను) ఒకడు తన సోదరునియెడ గాఢప్రేమ గల్గియుండవలెననియు, ఏలనన సోదరవిహీనుడు రణరంగమును శస్త్రవిహీనుడై పోవువానివంటివాడు. కొరాను ముసల్మానులందఱి క్షేమమునుగోరి తల్లిదండ్రులు తమ పిల్లలయెడల

బాధ్యతవహించురీతిని అట్టి సౌభ్రాత్రమును స్థాపించెను. కొరాను ఈవిషయమునే మఱియొక శ్లోకమున నిట్లు చెప్పుచున్నది. "ముసల్మానులగు స్త్రీపురుషులు పరస్పర సహాయభూతులు" ఆప్రకారమే పవిత్రుడగు ప్రవక్త యీవిషయమును గూర్చి యనేక ప్రవచనములను చెప్పియుండెను. కొన్నిచోట్ల (అరబ్బీశ్లోకము విడువబడెను) "ముసల్మానులు ప్రపంచమున నేభాగమందు నివసించుచున్నను వారందఱును శరీరావయవములవంటివారు. కంటికి బాధవచ్చినపుడు మిగతశరీరము బాధనొందును. పాదమునకు బాధగలిగిన దేహమంతయు బాధనందును నిద్రనశించును. ఆసిద్ధాంతమే ముసల్మానులను ననువర్తించును." ఇట్లు చెప్పబడెను. వేఱొకచోట నిట్లున్నది. (అరబ్బీశ్లోకము విడువబడెను). "ఒకముసల్మాను మఱియొక ముసల్మానులకు సోదరుడు గావున నాతని నిరసించకుము" వేయేల? ఇస్లాము మతము ముసల్మానులయందట్టి శాశ్వతానుబంధమేర్పరచుటచే నొకముసల్మాను మఱియొక ముసల్మానునెడ ననుసరింపవలసిన ధర్మములు కొన్నిగలవు. కొరాను ప్రవచనములు నట్లు ముసల్మానుల యందన్యోన్య సోదరభావమును సిద్ధాంతీకరించుటచే నట్టి పరస్పర సంబంధములను యావచ్ఛక్తి నొకముసల్మాను మఱియొక ముసల్మానునెడ నిర్వర్తించుట విధియై యున్నది. కొరానునందలి వివిధ శ్లోకములును ప్రవచనములు నీవిషయమును ఘంటాపథముగా

స్పష్టపరచుటచేత ప్రపంచమందలి ముసల్మానులెల్లరు నెట్లు ప్రవర్తించు టావశ్యకమో బాగుగ గుర్తింప వలసియున్నది. ఇతర దేశమునం దిస్లాము చిక్కులలో నున్నపుడును ఘోరాఘాతు సంధిగ్ధ స్థితియందున్నపుడును ఇస్లామునందలి ఉలేమాలును, ఇస్లాముమతము ననుదినము నిట్టి దుస్థితియందున్నపుడును, ఇందునుగూర్చి యేమత శాసనమును ప్రకటింపవలెనను నదియే ప్రస్తుత సమస్య. కొరాను ఇట్లు చెప్పుచున్నది. (అరబ్బీశ్లోకమువిడువబడెను) ఓముసల్మానులారా! మీపై యుద్ధము చేసెడివారిని, కొల్లలుగ మీదేశముపై దండెత్తువారిని మీ గౌరవమునకు భంగము గలిగింపగోరువారిని, మీపరపతినశింప జేయగోరువారిని మీదేశమును, మీధనమును, మీస్వాతంత్ర్యమును మీమతమును స్వరూపనాశ మగునట్లు నేలమట్టము చేయువారిని, మీరెదిర్చి యుద్ధమొనర్పవలెను." ఈశాసనము మహమ్మదీయ సిద్ధాంత ప్రకారమేర్పరుపఁబడినది. అందువలన నిస్లాము పుణ్యస్థలములపై శత్రువులు దాడివెడలునప్పుడందరు ముసల్మానులును వారి నెదిరించుట ముఖ్యకర్తవ్యము. ఈశాసనము ప్రత్యేక మేజాతికొఱకు నేర్పఱుపఁబడలేదు. అందువలన నిస్లాము తత్త్వవేత్తలు ముస్లిము పుణ్యస్థలముల మీద దాడి వెడలిన శత్రువులను నెల్లరు ముసల్మానులు నెదుర్కొనవలెనని విధించుచున్నారు. ప్రప్రథమమున శత్రువులచే నాక్రమింపఁబడిన పురజనులు నాస్తికులగు శత్రువుల నెదు

ర్కొని తరిమివేయుట కర్తవ్యము. వారసమర్థులయినను, నిర్లక్ష్యభావమును, సోమరితనమును జూపినను, చుట్టుప్రక్కల పట్టణములందలి జనులాశాసనము నమలు జరుపుటవిధి. వారును సోమరులయినయెడల చుట్టుప్రక్కలనున్న యితరనాగరికు లటుల చేయుటవిధి. అటుల క్రమక్రమముగా ప్రపంచమందలి ముసల్మానులందరును తమప్రాణములను, ఆస్తులను ధనమును, త్యజించి నాస్తికులను తరుముట కర్తవ్యమగు చున్నది. కాబట్టి యిస్లాము పట్టణములను, యిస్లాము చక్రవర్తి పాలనమందున్న ఒటమానురాజ్య మెదుర్కొనబడినపుడు ముసల్మానులందరే దేశస్థులయినను, హైందవులయినను, చీనావారయినను, బొఖారావారయినను, వారికి సాయముజేసి మతద్రోహులను పట్టణములనుండి పారద్రోలవలెను. ఇంతటితో సరిపోదు. మరియొకచోట నిటులున్నది. (అరబ్బీశ్లోకము విడువబడెను.) "ఇస్లాము విద్రోహులు మిమ్ములను సంఘముగ నెదుర్కొని మీతో యుద్ధముచేసి మీదేశపు పరపతిని ధ్వంసము చేయ నెంచిరేని అప్పుడు మీరందఱు నేకీభవించి వారితో యుద్ధము చేయుట విధియై యున్నది" ఈరెండు శ్లోకముల యర్థమును గూర్చి లెస్సగ నాలోచింపుడు! ఈశ్లోకముల ముఖ్యసారాంశమేమన మిత్రమండలియు నైరోపీయజాతులును కలసి ఇస్లాము రాజ్యవినాశమునుగోరినపుడును, అనేక దుష్కార్యములు చేయునపుడును, ఇస్లాము రాజ్యముననే గాక ఇస్లాము

మతమునుగూడ రూపుమాప యత్నించినపుడును పరిస్థితుల ననుసరించి యెట్టి మతశాసనములను మీరమలులో పెట్టవలెనో తెలిసికొనవలెను. ప్రస్తుతస్థితిలో ప్రతిమానవుఁడును ప్రతిముసల్మానును వారిని సంఘీభావ బలముతో నెదుర్కొనుట కర్తవ్యమని మతము శాసించుచున్నది. అట్టియెడ ముసల్మానులు కార్యశూరులుగాక బద్ధకించుటయును మతధర్మముల నుల్లంఘించుటయు హరామ్ కావున వారెట్టి పాపాత్ములగుదురో మీరూహింపవచ్చును. అట్టి సోమరితనము మహాపాతకములందొక్కటిగఁ బరిగణింపఁ బడును. ఈపరిస్థితులలో కార్యశూరత వీడి బద్ధకించుటే మహాపాతకమగు నెడల నిస్లాము శత్రువుల కెవ్విధముననైన దోడ్పడుట యెట్లు న్యాయసమ్మతమగును. అందువలననే కొరానునందలి యనేకశ్లోకములు దానిని నిషేధించెను. దైవమిట్లు చెప్పెను. (అరబ్బీశ్లోకము వినుపబడెను) "సత్కార్యములందును, పుణ్యకార్యములందును, ధర్మకార్యములందును మాత్రమే యొకరికొకరు తోడ్పడుఁడు. కాని పాపకార్యములందును, ప్రజాద్రోహమందును, దుర్మార్గమందును ఒకరికొకరు సహాయపడరాదు" మిత్రమండలికి నెమ్మదిగనైనను, ధనమూలముగనైనను, సైన్యమూలముననైనను, ప్రాణముల నిచ్చియైనను ఏవిధమగు సహాయముచేసినను వారీశీర్షికలోని వారగుదురు. ఆశీర్షి యేది ? అరబ్బీశ్లోకము విడువఁబడెను) నేడు ఐరోపాయను మిత్రమండలియును ముసల్మాను

రాజ్యములలో గొప్పదియును ఇస్లాము ఖలీఫాయే రాజుగాఁగలదియునగు ఒటమాను రాజ్యమును ప్రపంచమున లేకుండఁ జేయఁ గోరెను. ఖలీఫా యిస్లామును సర్వవిధములఁ గాపాడుచుండ నీనాఁడీరాజ్యమును నాశముచేయుటకు ప్రయత్నములు జరుగుచున్నతరిని మిత్రమండలి కెవ్విధముననైన సహాయముచేయు మనుజుఁడు సైన్యములో నితరులను చేర్పించినను తాను చేరినను తనపనుల వలనను మాటలవలనను వ్రాతలవలనను సహాయము చేసినను అతఁడు నిశ్చయముగ నిస్లామునకు శత్రువును ఇస్లాము మతమును మూలమట్టము చేసినవాఁడు నగును. ఈవిషయమున పవిత్రుఁడగు ప్రవక్తయిట్లుచెప్పెను. "ముసల్మానులమగు మనతో యుద్ధము చేయువాఁడు మనవాఁడు కాఁడు" మిత్రమండలికిని యిస్లాము శత్రువులకును సైన్యములో చేరిసహాయము చేసెడి మనుజులు తాము ముసల్మానులుగ నుండఁదలచిరో లేదో ఆలోచించుకొనవలెను. జరిగిన సంగతులను నేనువిపులముగ వర్ణింపదలచుకొనలేదు. ఒక ఆస్ట్రేలియా ముసల్మాను మిగుల నమ్మకముగ నాకువర్ణించి చెప్పినయొక వృత్తాంతమును మాత్రము మీకు దెలిపెదను. డార్దినల్సువద్ద స్వయముగనున్నయొక ఆస్ట్రేలియా క్రైస్తవుఁడు చెప్పగా ఆయన వినెను. ఇస్లామునకు శత్రువగు నొకక్రైస్తవుఁడీవృత్తాంతము నెఱిఁగించి దానినతఁడే పలుమారు చెప్పుటచే మనము తెలిసికొనవలసిన విషయమొకటి నిశ్చయముగ నందుగలదు. ఇస్లాము శత్రువులకు సహాయ

యము చేయువారు తాము ముసల్మానులుగ నుండగలలో లేదో
గుర్తించుట కీవిషయము తోడ్పడగలదు. సంధిజరిగిన పిదప
ఆస్ట్రేలియా సైన్యములు తిరిగి వచ్చినప్పుడు తానాస్ట్రేలియా
లోనుంటినని ఆముసల్మాను చెప్పెను. వారొక కాఫీనుకాణ
ముదుగూడినప్పుడు సైనికులొండొరులతో సంభాషింప మొద
లిడిరి. వారిసంభాషణవలన హైందవులు యుద్ధముచెట్టి సుకృత
దుష్కృతములు చేసినదియు నెట్టి కీర్త్యపకీర్తులను సంపాదించి
నదియు తేటపడగలదు. ఆయాస్ట్రేలియా క్రైస్తవుడు తాను
కందకములందుంటిననియు తనతోడబాటు కొందఱు హైందవ
సైనికులుకూడ నుండిరనియుఁ జెప్పెను. వారిలో నిరువురు మ
హమ్మదీయులు గలరు. వారిద్దఱు నేదేని విషయమునుగూర్చి
వివాదపడి 2,3 దినములవఱకుఁ జర్చించుచునే యుండిరి. వారి
సంభాషణ నూతనికర్థము కాకపోయినను వారిలో నొకడు
తన యాయుధములను బారవైచి తురుష్కపక్షమునకు బోవ
లచినట్లాతఁడు గ్రహించెను. ఆతనిసహచరుఁడట్లు చేయరాదని
నిరుత్సాహపరచెను. ఈవివాదమొకటిరెండు దినములు నడ
చెను. తుదకొకడు తన యాయుధములను దిగవిడిచి తురుష్క
కందకములవైపుఁ బరుగిడెను. ఆతఁడు కొన్నిగజములదూరము
పోవునంతలో నాతని సహచరుడు కేకలుపెట్టి యతఁడు తురు
ష్కపక్షమునకు పారిపోవుచున్నాఁడనియు నాతనిని కాల్చివే
యవలెననియు నితరసైనికులకు దెలియపరచెను. ఆ ప్రకారమత

కాల్చివేసిరి. ఆతనికి దుపాకిదెబ్బ తగులునప్పటికి మధ్యరం
మున జేరెను. ఇప్పుడీవృత్తాంతమును వినుఁడు. అచ్చోటున
వ్వారును పోవీలులేదు. ఏలనన నేకకక్షులోని వారచ్చటికేగి
ను ఇతర కక్షువారుకాల్చి చంపుదురు. అది వేసవికాలమగుట
నేదేని శవమచ్చట కొన్నిగంటలుండినయెడ దేహము నలు
క్కి దుర్గంధము బైలువెడలెను. కాని యీశవము కడరాత్రి
కుండొక జ్యోతివెలుగుట తటస్థించెను. ఆతని కక్షులోని వారె
రైనను దీపము తీసికొని శవమునొద్ద కేగితిరాయని దూర
ముందలి వస్తువులు గోచరించు విద్యుద్దీపసహాయమున బరీక్షిం
చిరి. కాని యెవ్వరును గానరైరి. (విద్యుద్దీపము నెదుట యుద్ధ
భూమియందలి సమస్తవస్తువులును బట్టబయలుగ గాన్పించును.)
మామూలుగ రాత్రులందన్నిజాములునుకూడ నీదీపము వెలుగు
చుండును. ఆశవమచ్చట 2,3 దినములవఱకల్లేయుండెను. రా
త్రులందు జ్యోతియును వెలుగుచునే యుండెను. ఈవృత్తాం
తము క్రొత్తదికాదు. బఖరీషరీఫ్ (ఇమాంబఖరీ చెప్పిన పవి
త్రవచనములుగల గ్రంథము) నుచదివిన వారికి పవిత్రసహ
చరులు మతముకొఱకు ప్రాణత్యాగము చేసిన సందర్భమున
నిట్టి వృత్తాంతమే జరిగెనని తెలియును. వారిశవములయొద్ద
జ్యోతులు కొంతకాలము వెలుగుచుండెను. రెండుమూడు దిన
ములు గతించినపిదప శవమును తీసికొని వెళ్ళుట కుత్తరువైనది
అప్పటికిని శరీరకాంతి తగ్గక దుర్గంధములేక స్వల్పకాలము క్రిం

అటనే చనిపోయినట్లు కన్పట్టెను. చనిపోయిన ముసల్మానుతో వాదమాడినవానిని తురుష్కులు యుద్ధమందు నుదుటిపై గొట్టి నాతని దౌడ యెముకపైకివచ్చి నుప్పిముఖమువలె వికృతమయ్యెను. ముఖము నల్లగ మాడిపోయెను. మొదటివానిని కాల్చిన వాని యెముకకూడ బైటికి వచ్చెను. ముఖము నల్లపడి పంది ముఖమువలె నయ్యెను. ఇదిమహమ్మదీయుండెవ్వడును చెప్పినది కాదు. క్రైస్తవుడు చెప్పినవృత్తాంతమే. ఆతండు "మీమతమును గూర్చిన యీవృత్తాంతము సహేతుకముగను స్పష్టముగను న్యాన్నది." అనిచెప్పెను. మెసపటామియాలోను ఢార్డినల్సులోను యిట్టి వృత్తాంతములే జరిగినట్లు నేనువింటిని. ఈవృత్తాంతమును మీకుదెల్పి మీకొక్కసంగతి జ్ఞాపకము చేయదలచితిని. మీరీ క్రైస్తవులకు ఈమత ద్రోహులకు దైవమునకును ప్రవక్తకును శత్రువులగు వీరికి సాయపడందలచినచో వానిససంఘమున శత్రువులతోఁబాటు మీపేరులనుగూడఁ జేర్చుకొనవలసినదే. మీరు దానికి చందాలిచ్చినను ఇతరులను సైన్యమునఁ జేర్పించినను మీరుచేయు సహాయము స్వల్పమైనను ఘనమైనను అందుగూర్చి ప్రవక్త చెప్పినది మీరు గుర్తించవలెను. (అరబ్బీవాక్యము విడువఁబడెను, అట్టివారి సంఖ్యనధికముచేసినవారు—వినోదార్థము వారిసంఘమున గూర్చున్నవాడును వారిలోనివాడు కాకపోయినను వారికి నిజముగసహాయము చేయదలంపక పోయినను వారిలో వాఁడేయగును. మీరుదైవద్రోహులపట్టికలో

జేరునెడ నేదోవిధముగ వారిసంఖ్యను వృద్ధిచేయుచున్నారు. నీకెవ్వరినైన సైన్యములోఁ జేర్పించినను నీవేసైన్యమునఁ జేరినప్పుడును నీవు హృదయమున దైవమును నమ్మియున్నను "ఒక్కదైవముతక్క నితరదైవములు లేరు. మహమ్మదు ఆయన ప్రవక్తయనిచెప్పినను ఇస్లాము శత్రువులకు నీవు సాయపడినందున నీస్థితి యెట్టిదో నీవే యాలోచించుకొనవలెను. కొరానిట్లు చెప్పుచున్నది. (అరబ్బీ వాక్యము విడువఁబడెను) "ముసల్మానును బుద్ధిపూర్వకముగ చంపినవానికి నరకమే బహుమానము. అచ్చటనే శాశ్వతముగనుండును. వానిపై దైవమున కాగ్రహముకల్గును. వాఁడుదైవశాపము నొందును. దైవమాతనికి దుఃఖకరమగు శిక్షవిధించును."

ఇట్టిసందర్భములలో ముసల్మానగు వానికి ముఖ్యముగ ముసల్మానులతో యుద్ధముచేయు సైన్యములోచేరుట న్యాయసమ్మతమా ? మీరు సైన్యమున చేరినపిదప ముసల్మానులతో యుద్ధము చేయుమన్నపుడు మీకది తగదని మీరుచెప్పగలరా? ఐగుప్తులోను, మెసపటామియాలోను అనేకులిట్లుచెప్పి వెళ్ళుటకు నిరాకరించిరి. వారినికాల్చిచంపిరి. సైన్యాధికారి హసా పాషాగారే నాకీసంగతి మాల్టాయొద్ద చెప్పిరి. హజరత్ మౌలానా షేకల్ హింద్‌గారు వారిని సందర్శించినపుడు వారెంతచెప్పినను హైందవుల దుస్థితినిగూర్చి పరితాపమును దుఃఖమునే వెలిబుచ్చిరి. ఆయన యిట్లుచెప్పిరి. "హైందవులపై మేమొక

నిష్ఠురము వేయుదుము. మేము హిందూదేశముపై దండెత్త
లేదు. భారత హిందూముసల్మానుల నెన్నడు నేవిధమునను
బాధింపలేదు. వారియొద్దనుండి వారి దేశము మేమెన్నడును
లాగుకొనలేదు. వారిధనమునకును, స్వాతంత్ర్యమునకును, గౌర
వమునకును, మేమెన్నడును హానిగావింపలేదు. అంతేగాక వారి
కిని మాకును హృదయపూర్వకమును మతవిషయికమునగు నను
బంధముగలదు. మేమేక ఖండస్థులము. వారికిని మాకున
న్యోన్య మైత్రికనేక కారణములుగలవు. మేము ప్రాచ్యదేశమం
దలి పాశ్చాత్త్య సంసర్గమువలన గలుగు చెడుగులను దొలగిం
పఁ బ్రయత్నించుట మాముఖ్యోద్దేశము గావునను నందుమూ
లమున ముసల్మానులను విముక్తులఁజేయఁదలచితిమి గావునను
వారు విధిగా మాకుదోడ్పడ వత్తురని తలచితిమి. వారిసహా
యముమాట దేవుఁడెఱుఁగును. పైపెచ్చు నిష్పక్షపాతముగ
నైన నుండరైరి. వారిసైన్యములతో మాపైకిఁగూడవచ్చిరి.
ఆయన తురుష్కులచేతిలో ఖైదీలకుఁ జిక్కిన ముసల్మానులను
తామిరువు రేకమతస్థులైనప్పుడును "దైవ మొక్కఁడే మహమ్మ
దాతని ప్రవక్త" యనుసిద్ధాంత మంగీకరించు వారయ్యు నేల
యుద్ధము చేసిరని యడుగ వారిట్లు జవాబొసంగిరని చెప్పెను.
"మేము మీపైతుపాకులను గుండ్లు వెట్టినయెడల మాకంఠములు
తెగిపోవలసినవే. కారణమేమి? సైన్యములో చేరినపిమ్మట
ముసల్మానులు రణరంగమునకుఁ గొనిపోఁబడినపుడు తమసోద

రులతో యుద్ధముచేయమని నిరాకరించుటచే ననేకులు వారి
తుపాకులకు గురియైరి. నిశ్చయముగ ననేకులట్లు హతులైరి.
మహాజనులారా, ఇస్లాము శత్రువులకు నెవ్విధముననైన సహా
యము చేయునప్పుడు మేమీమతమునందలి విశ్వాసముతో మీ
రుచనిపోగలరా? యని మిమ్ములను ప్రశ్నింపగోరితిని. విచారణ
దినమున దైవప్రవక్తయొక్క మధ్యవర్తిత్వము మూలమున
మీరుముక్తినొందగలమని నమ్మెదరా? పవిత్రమగు దైవము
నెదుట రేపు మీరెట్టి విజయమునైన నొందగలమని నమ్మెదరా.
ఈవిషయము ముగించినపిదప మీకొక్కముఖ్యమగు సంగతిని
దెలిపి దానితో నా యుపన్యాసమును ముగించెదను. అనవసర
ముగ నాయుపన్యాసమును విస్తరింప దలంపలేను. ఈరెండు,
ప్రవచనముల వలనను తెలియునదేమన (అరబ్బీవాక్యములు
చదువఁబడెను) నాస్తికులందఱు నొక్కమ్మడి సంఘీభావ
ముతో మిమ్మెదుర్కొని యెట్లు యుద్ధమొనరించుచుండిరో.
ఓముసల్మానులారా అట్లేమీరు చీనాయందున్నను, భారతదే
శమందున్నను, మెసపటామియాలోనున్నను, పారసీకులైనను,
మీరందఱు నేకీభవించి వారినెదుర్కొనుట విధియైయున్నది.
అమెరికా క్రైస్తవులును, ఆంగ్లేయ క్రైస్తవులును పరాసులగు
క్రైస్తవులును, ఇటలీ క్రైస్తవులును, ఇతరదేశముల క్రైస్త
వులును ఇస్లాము నేకముఖముగ నెదుర్కొనిన సందర్భమున ఈయు
ద్ధమందు జరిగినసంగతులు మీకువిశదమైనప్పటికిని, ఎట్టిసందర్భ

మున హైందవులగు ముసల్మానులను ఇతర దేశీయులగు ముసల్మా
నులు నెట్టిధర్మము ననుసరింపవలెను? ఆ ధర్మము కొరాను నేడు
ఘంటాపథముగ నుపాదించుచున్నది. ఏకస్థులై సంఘీభవించి వారి
నెదుఱుకొని వారిపై యుద్ధముచేయవలెనని చెప్పుచున్నది.
ప్రతిప్రయత్నము నిస్లాము విజయమునకే చేసితీరవలయును.
మహమ్మదీయు లుపేక్షించిరేని వారు కడు నపజయమునుగాంచి
నవారగుదురు. తీర్పుదినమున వారికెట్టివిజయమును చేకూరదు.
కాబట్టి సంపూర్ణముగా నెదిరించుటవసరము. కాని యేమాన
వునికయినను తాను భరింపరానంత కష్టము విధింపబడలేదు.
(ఈసందర్భమున నుపన్యాసకుడొక యరబ్బీవాక్యముచదివెను.)
కాని ప్రతిమానవుడును తనయావచ్ఛక్తి నెదిరించుటావశ్యకము.
తురుష్కులు తమయావచ్ఛక్తి నెల్లెదిరించుటావశ్యకమో అట్లే
హైందవులు గూడ తమయావచ్ఛక్తి నెదిరించు టవశ్యకర్తవ్య
ము. కాబట్టి భారతదేశమున నట్టితిరుగుబాటు శాంతముగను
చక్కగను, న్యాయసమ్మతముగను, కొనసాగించుటనుగూర్చి
తగినపద్ధతి నవలంబించుటకు ప్రధాన విధానమేర్పరుపబడినది.
దానిననుసరించి నేటివఱకు చేయంబడిన సకలయత్నములు నిం
దుకై వినియోగింపబడి తిరుగుబాటు శాంతియుతముగను చ
క్కగను న్యాయసమ్మతముగను జరుగుటకు కొన్ని విధానము
లేర్పరుపబడెను. వానిని మీరనేకసభలందు తప్పక వినియే
యుందురు. అయాచితముగ నేడు సంభవించిన సందిగ్ధస్థితిని

మనమెదుర్కొన వలసివచ్చెను. ఇంగ్లాండు ప్రకటించిన యనేక
ప్రకటనలవలన వారుభూమిపై మిగిలిన ఒక్కముసల్మాను రా
జ్యమేదగు అంగోరా ప్రభుత్వముపై యుద్ధముచేయుదురని తె
లియుటచే మనము భయపడుచుంటిమి. చిరకాలమునుండి గ్రీకు
లచే నణగద్రొక్కబడిన యీ రాజ్యమింకను స్వల్పమగు నధికార
ములోనున్నది—దానిపై గ్రీకులుగావించిన దుష్కృత్యములను
పశువిధానమును, అనాగరకజాతులైన నంగీకరింపనప్పుడు బ్రిటీ
షువారును వారిమిత్రమండలియును వారి దుష్కృత్యములకు
ప్రతికూలముగ జెప్పకపోవుటయేగాక తామే యంగోరాప్రభు
త్వముపై దాడి వెడలెదరని తెలియుచున్నది. అట్టియెడ ముస
ల్మానులు తామిదివరకు ప్రవర్తించినట్లు ప్రవర్తించుటధర్మ
మా? ఎన్నటికిగాదు. కొరాను శాసన ప్రకారము ముసల్మాను
లు పూర్తిగ యుద్ధముచేయవలసినదే కాని తమలో శక్తి చాలనం
దున పైవిధాన మవలంబించు టావశ్యకము. ఇదంతయు శాంతి
యుతముగను చక్కగను చేయవలసియున్నది. శాంతికి భంగము
కలుగనీయరాదు. నేటివఱకు విధేయులైనట్లు చట్టములకు విధే
యులుకారాదు. తిరుగుబాటు శాసనోల్లంఘన సూత్రముల న
నుసరించి చేయవలెను. ఈ యుద్ధము శాంతియుతముగను చక్క
గను, కొనసాగించుచు శాసనముల నతిక్రమించవలెను. కాబట్టి
యీసందర్భమున వివరింపబడిన శ్లోకములను, ప్రవచనము
లను, అనుసరించి నేనీతీర్మానమును బలపరచుచు మిత్రమండలి

కేవిధమైన సహాయమును చేయకుండ సమస్త సైన్యముల నా టంకపరచుట—ముసల్మానులకు విధియనియు, బ్రిటీషు సైన్యము లంగోరా ప్రభుత్వము నెదిరించినేని ముసల్మానులు బ్రిటీషుప్రభుత్వము నెదుర్కొని తమ సర్వశక్తులను వినియోగింపవలెనని చెప్పి నాయుపన్యాసమును ముగించుచున్నాను.

డాక్టరుకిచ్లూగారి యుపన్యాసము.

(Ex. 49) డాక్టరు సైఫుద్దీన్ కిచ్లూ సా॥ అమృతసర్ ఈ యాఱవ తీర్మానమును 1921 జూలై 9 వ తేదీని అఖిల భారతఖిలాఫతు మహాసభలో నీక్రింది యుపన్యాసమూలమున బలపరచెను.

సోదరులారా, అగ్రాసనాధిపతి గౌరవనీయుఁడగు నా సోదరుఁడు మీముందుంచిన తీర్మానము అత్యంత ప్రాముఖ్యమైనదని మీకు చెప్పియే యున్నాఁడు. మీరు దానినిగూర్చి స్థిమితముగ నాలోచించి, విశేషముగ విమర్శించినపిదప మీ యభిప్రాయము చెప్పవలెను. అట్లు చేయనిచో మీరు సభామండపమును విడిచి బైటకు వెళ్ళినపిమ్మట నేయాంగ్లేయోద్యోగినో, పోలీసుద్యోగినో చూచుట తటస్థించెనేని మీరు సభలో గావించెడు నీతీర్మానమును, మనోనిశ్చయమును సంపూర్ణముగ మఱచిపోవునంత భయస్థితికి రావచ్చును. బహుశః ఈ తీర్మానము మొదట కర్నాటక మండలములోని గోకాల్ పట్టణమందీ మాటలలోనే అధ్యక్షుఁడగు నాసోదరునిచే నుపపాదింప

బడెను. దానిని బలపరచు భాగ్యము నాకు లభించెను. నేఁడా తీర్మానమే అఖిలభారత ఖిలాఫతు మహాసభామండపమునందుపపాదింపఁబడి ప్రపంచమందలి ముసల్మానుల యెదుట నుంచఁబడెను. బ్రిటీషుప్రభుత్వముగాని లాయిడ్ జార్జిగాని బ్రిటీషు మంత్రివర్గముగాని తమ హృదయాంతరాళమం దెన్నడైన తురుష్కసామ్రాజ్యము నాశము చేయదలచినను అంగోరా ప్రభుత్వమును రూపు మాపదలచినను భారతదేశమందలి 7 కోట్ల మహమ్మదీయులును, వారితోబాటు వారిస్నేహితులును మిత్రమండలియునగు 22 కోట్ల హిందువులును రాబోవు డిసెంబర్ నెలలో జాతీయప్రభుత్వ సాన్నిధ్యమున ప్రపంచమంతటికిని వెల్లడియగున ట్లీప్రకారము ప్రకటించుటకుసిద్ధముగనున్నారు. "అట్టిరాజునిగాని, ప్రభుత్వమునుగాని మేమంగీకరింప నిరాకరించెదము. మా ప్రజాప్రభుత్వధ్వజము నెత్తుదుము. (అల్లాహో అక్బర్ అని కేకలు) నాసోదరుఁడిది యసాధారణతీర్మానమని చెప్పుట సమంజసము. అట్లాచరించుటకు ధైర్యము కావలెను. సామాన్య ధైర్యము కాదు. మీరు బాగుగ విమర్శించిన పిదప మీయభిప్రాయమును చెప్పవలెనని నేను కోరుచున్నాను. ఖిలాఫతు ఉద్యమము ప్రారంభించినది మొదలు ఇంగ్లాండు ప్రభుత్వమునకు సాధ్యమగు నన్నిమార్గములచే తెలుపఁబడియున్నించిన సంగతి మీకెల్లఱకును విశదమే. మీరు స్వయముగ నట్లు చేసియుండిరి. సందేశముమూలమునను, పత్రికమూలము

లనను, తీర్మానముల మూలమునను, ఉపన్యాసముల మూలము నను, హితోపదేశముల మూలమునను, మనకు సాధ్యమగు సకల మార్గములచేతను వారికిఁ దెల్పియుంటిమి. ఇట్టి సకల విధానములచేతను మనము వారికిఁ దెలుపఁబ్రయత్నించినదే మనగా—"సోదరా! ఇది ముసల్మానుల మతవిషయము. ముసల్మానులు పైకి జీతన్మృతులుగ నున్నారు. ముసల్మానులకు రాజ్యములేదు. ఇదివరకే గతించినది. వారికి ధనములేదు. వారికి అధికారమును, బలమును, బలమున కాధారములును శూన్యములు. కాని సోదరులారా, ఈపతితమైన జాతి నుద్ధరించుటకు మిగిలిన మార్గమొక్కటే. ఈజాతికి కర్బలా (పవిత్రమనుమడగు హాస్సేనును యాజిద్ సైనికులు వధించిన మెసపుటామియా రణరంగము—కర్బలా అనగా దుఃఖమును సురద్ప్రష్టమునని యర్థము) వచ్చినపుడు కష్టకాలము సంభవించును. అప్పుడు దానికొక మతావేశము కలుగును. అప్పుడు నిర్జీవము ను పౌరుషహీనమునగు జాతియందొక విధమగు నుత్సాహ ముదయించును. దానివలన నది యుద్ధరింపఁబడుటేగాక ప్రపంచమంతటిని యుద్ధరించును. వారికిఁ దెలియఁజెప్పితిమి. వారిని స్తుతించితిమి. వారికి దీనతతో నమస్కరించితిమి. కాని యాంగ్లేయ సోదరుని తిక్కతిలుగలేదు. లాయిడ్ జార్జి యన్యథా చింతించుచుండెను. ఆయన మతయుద్ధమునుగూర్చి పలవించుచున్నాడు. ఆయన గ్లాడుస్టను సిద్ధాంతప్రకార మాలోచింప

దొడగెను. తమ వాయువిమానములను, ఫిరంగులను, పిస్తోళ్ళను, బాంబులను ఘనముగ నమ్మి సంపూర్ణముగా మహామ్మదీయ ప్రపంచమునకును ఇస్లామునకేగాక ప్రాచ్య దేశనాగరకతకును ఇట్లుచెప్పుచున్నాడు. ఓ నిర్జీవులగు ప్రాచ్యనాగరకకులారా, మీలో నేమైన శక్తియున్నయెడల ముందునకురండు! మేము బహిరంగముగ యుద్ధముచేయ సంసిద్ధులము. మీరు నిరాయుధులు గావున మాతో యుద్ధముచేయఁజాలరని మాకుఁ దెలియును" ఆయన గర్వమిది. కాని లాయిడ్ జార్జియును, ఆయన యాంతరంగికులును యూరపునందలి కొండలలో వారనాగరకులుగను మిడిమిడి నాగరకతతోను బ్రదుకుకాలమున ప్రాచ్య దేశమునుండి తమ ప్రస్తుతనాగరకతకు మూలాధారమగు నాగరకతను మతమునుగూర్చిన శంఖధ్వానము వినవచ్చెనను సంగతివారు మరచిపోయిరి. వారి భౌతికశక్తులను వాయు విమానములను సమస్తవిధ్వస్తకోపకరణములను జూచి గర్వింతురేని వారికి క్రొత్తనీతిని గఱపెదము. ఓ ప్రజలారా! నేనిదివరకు చెప్పిన సంగతినే మరలమీకు జ్ఞప్తికి దెచ్చుటకు నొక్కి జెప్పుచున్నాను. ప్రపంచమందలి ముసల్మానులు యావత్ప్రపంచమందలి ముసల్మానులును, భారతీయులగు హిందువులును, సిక్కులును తమ స్థితిని గుర్తించిరి. వారు తమ పురాతనాధ్యాత్మిక జ్ఞానమును తమ ప్రాచీన నాగరకతను తమ దైవభక్తిని తిరిగి సంపాదించిరి గాని నేడీ సభామంటపమున మరల సమావే

శమై యీపాపము నీప్రపంచమునకు బోధింపఁ బయలుదేరు
చున్నారు. సోదరులారా! వారు మన విన్నపములను బెడ
చెవిని బెట్టిరి. మనము చర్వితచర్వణముగ నిట్లు చెప్పియుంటిమి.
"సోదరులారా! మమ్ము బాధింపకుడు! ఏలనన, మేము సహ
జముగఁ బాపాత్ములమును ఆతురులమునై యున్నాము. మాపా
పముల కొఱకు పశ్చాత్తాపసాగరమున మునిగి యున్నాము.
మేము అల్లాకడకేగి మహమ్మదునామము స్మరించినపుడు—
నేను నిజము చెప్పుచున్నాను. ముసల్మానులు తమ హృద
యాంతరాళము లందు తాము మోసగాండ్రనియు స్వామి
ద్రోహులనియు, తమ నాగరకతను చేతులార నశింపజేసు
కొన్న మతహీనులనియు పవిత్రస్థల వినాశకులనియు అరేబి
యాద్వీపమును ముసల్మానుల ఖలీపాను ధ్వంసము గావించిన
వారనియుఁ దెలిసికొందురు. అయ్యో! పాపాత్ములగు మేము
మా దుస్థితినిగూర్చి లోలోన కుందుచుంటిమి. మమ్ములను
బాధింపకుడు" అట్లు మొఱపెట్టినను వారు మాప్రార్థన నంగీక
రింపలేదు. కాని మహమ్మదీయులు అధమము తాముచేసిన
పాపములకు ఏమైన పరిహారము బడయుటకుఁ గాని తమకు
ముందు రానున్న యిక్కట్లను తొలగించుకొనుటకుగాని తలచి
నచో తామెవ్వరికి నాంగ్లేయ ప్రభుత్వమును హించుమా దేశమున
నిల్పుటకు ధనమూలముగను తమసోదరులను పంపియు, ఆయు
ధముల మూలమునను సహాయముచేసిరో యెవ్వరిపక్షము

వహించి ఆయుధహస్తులై మోసపోయిరో యెవ్వరికి ధనము
నిచ్చిరో అట్టియాంగ్లేయుల సంగతి నేడు బాగుగ దెలిసికొని
వారివలన మరలమోసపోమని యాక్రూరులగు పరిపాలకులకు
దెలియఁ జెప్పవలెనని గుర్తించిరని నేను దలంతును. కాబట్టి
యాంగ్లేయులు రీడింగుప్రభువు నంపినను, మరేప్రభువు నంపి
నను వారిమాటలకు హైందవులు మోసపోరు. వారిమాటలకు
మోసపోక ప్రపంచమంతటికిని వెల్లడియగునట్లు మనము స్పష్ట
ముగ యుద్ధమునిట్లు ప్రకటింపవలెను. "రాబోవు డిశెంబరు
నాటికి మీరు మాకడపటి సందేశము నాలోచింపరేని మేము
రణరంగమునఁ బ్రవేశించి ధయిర్యముగ మీడబ్బాడవాలీలతో
సప్తసముద్రములను దాటి దూరదేశమునకుఁ బొండని చెప్పు
దము" (అల్లాహో అక్బర్ అను కేకలు) ఇవియే తీర్మానముయొ
క్క ఆయువుపట్టని నాతలంపు. మిగిలినదంతయు వట్టిమాటలే.
అందు సైన్యములో చేరరాదని విశేషము చెప్పబడెను. నౌకరీ
చేయుట న్యాయవిరుద్ధమని చెప్పఁబడెను. నేటినుండియే న్యాయ
విరుద్ధము కాలేదు. చాలకాలమునుండి అట్టిసేవ, సైన్యమం
దలిసేవ, ఈ బానిసత్వమును మనకు మీరు పది పదునైదు
రూపాయలకొఱకు మీదేశమునకును, మీజాతికిని, మీమత
మునకును విరుద్ధముగ రక్తపాతము గావించుడనియును ప్రపంచ
మునంతటిని మీ మీఁదికేతిరుగునట్లు చేసికొనుటకును, మీరు
బానిసలగుటకును మీరు బానిసలగునపు డితరులను దాస్యబం

ధమున జిక్కునట్లు చేయుమనియును బోధించెనని నేనూహింతును. అట్టిసేవ నేఁడే న్యాయవిరుద్ధము కాలేదు. అది యేనాఁడీ దేశమునఁ బ్రవేశపెట్టఁబడెనో నాటినుండియు న్యాయవిరుద్ధమే. ఐనను నేను నేఁడు మరల స్పష్టీకరించుచున్నాను. ఓముసల్మాను సైనికులారా! మీ ఉలేమాలు మతసిద్ధాంతములు జాగ్రత్తగ విమర్శించిన తర్వాతనే తమయుపన్యాసములలో విశదీకరించిన యీ ఫత్వాను ప్రకటించిరని మీరు తెలిసికొనవలెను. నేఁడును ఖిలాఫతు సంఘముకూడ ముసల్మానులు ప్రభుత్వసైనిక సేవయందుండుట ధర్మవిరుద్ధమని బహిరంగముగఁ జెప్పుచున్నది. కాని యిది తీర్మానముయొక్క సాధారణభాగము మాత్రమే యని నాయభిప్రాయము, తీర్మానమునందలి కడపటిభాగము నాచరణలోఁ బెట్టుటకు మీరు సంసిద్ధులగునప్పటికి మీరు సేవకవృత్తిలోనుండుట యను సమస్యయే యుండదని నేను చెప్పుచున్నాను. నిజముగ నొక్క శాసనతిరస్కారసమస్య మాత్రమే మిగిలియుండును. కాని సోదరులారా! ఒక్కసంగతి గమనింపుఁడు. మనమట్టి బాహుళ్య ప్రకటనలను జారీచేయునప్పుడును, మనమట్టి శంఖధ్వానములు గావించునప్పుడును మన తీర్మానములను ప్రపంచమంతటకిని తంతివార్తలమూలమునఁ దెలుపునప్పుడును మనకు తత్సంబంధమగు ధర్మములు కొన్నిగలవని మీరు జ్ఞప్తియందుంచుకొనవలెను. ముసల్మానులును హిందువులును తమమతస్వాతంత్ర్యమునకును దేశస్వాతంత్ర్యమునకును

ఇదియే తరుణమని తెలిసికొనుఁడు. మనమిప్పుడు వెనుకంజవైచి మనజాతుల నుద్ధరించుట కత్యవసరమగునంత త్యాగముఁ జూపమేని; ఓ హిందూముసల్మానులారా—మీరు మరువవద్దు—ఓ నా సింధుసోదరులారా—ఓ పీరులారా—పీరుల శిష్యులారా! ఈనాఁడీతరుణమును మీరు పోగొట్టుకొనిరేని నేఁడో రేపో విముక్తికలుగుననుట కల. తరతరముల వఱకును మీరు బానిసలుగను, సంతానముగను ఉండవలసినదే యని మీరు గుర్తింపవలెను. తిరిగి మీరు స్వాతంత్ర్యులగుటకు మీ కెన్నటికిని తరుణము రానేరదు. మీ స్వేచ్ఛ కెన్నఁడయినను తరుణమునుమాట యున్నయెడల అట్టిది నేఁడే యాసన్నమైనది. బహుశః అట్టితరుణము యుద్ధసందర్భమున నొక్కమారేతెంచియుండెను. అది గతజలసేతుబంధనము. దానిని విడువుఁడు; కాని నేఁడుమరల తరుణమాసన్నమైనది. ఇప్పుడో? అనేకులు తమ పరాక్రమమును ధైర్యమును గూర్చి గంభీరవాక్యములు పలుకుట నేను చూచుచున్నాను. కాని వారుపట్టువడినపుడు తమ చేతులనుమోడ్చి క్షమాపణల నిచ్చుటకు సిద్ధమగుదురు. కాబట్టి సోదరులారా! దానిని ముందుగనే యోజించుకొనుఁడు. మీరు దేశమును, జాతిని నాశనముచేయదలంచితిరేని మీరు దూరముగనుండి మాకు ధనసాహాయ్యమును మాత్రము శక్తివంచనలేక చేసిన బాగుండును. మీ రెంత ధనికులయినను, బలహీనులయినను, చిన్నవారయినను, పసి

బిడ్డలయినను, వృద్ధులయినను, స్త్రీలయినను, పురుషులయినను వేయేల? హైందవులనిపించుకొను ప్రతివారు నీయుద్యమము యొక్క అర్థము "మీ పెద్దభవనములను, గొప్ప ఆస్తులను, దార పుత్రాదులను" పరిత్యజించుటయే యని తెలిసికొనవలెను. ఇవి యశాశ్వతములు. మీరు సమస్త మైహికభోగముల నెల్లకాలము పరిత్యజింపవలసి వచ్చుటయును సాధ్యమే. ఈభావముతో మీరుండిననే మీపిల్లలు ముందు స్వరాజ్యము సంపాదింపగల్గుదురు. మీరుత్యాగముజేసి కారాగృహములకు పోవలసియుండును. ఇచ్చట సైనికశాసనముకూడ ప్రకటింపవచ్చును. సైన్యములిచ్చటకు రావచ్చును పోలీసులు మిమ్ముపట్టుకొనవచ్చును. మీరు సంకెలలలో దగుల్కొన వచ్చును. వేయేల. మిమ్ముల నవమానించుటకును, దూషించుటకును, సాధ్యమగు ప్రతివిధానము నవలంబింపఁ బడవచ్చును. కాని మీరు దానిని సంతోష పూర్వకముగ సహింపసంసిద్ధులగు నప్పుడును కాంగ్రెసువారును ఖిలాఫతువారు ననుమతించినరీతిని మీరు శాంతముగ దానిని భరింపఁబూనుకొన్నపుడును మీ రితరులను చంపక మీరేచని పోవుటకు సిద్ధముగనున్నపుడును మీకే విజయముచేకూరునని యు దేశమును ఖిలాఫతును డిసెంబరునాటికి మీదేయనియు మీరు తెలిసికొనవలెను. కాని సోదరులారా? ఇతరుల టోపీలలో బడకుడు. మనమిత్రులనేకులు మనతో గలసిమెలసి మన సంఘములందు జేరుచు ననేకయెత్తులను పన్ని మనసోదరులుగ

నుండి మనలో నైక్యభావమును జెడగొట్టుట కంకురార్పణము గావించి మనసోదరులలో నెందరికో ద్వేషభావము కలుగ జేసి సర్కారువలన నొకబిరుదునో, జాగీరునో ప్రాదేశమాత్ర మగుభూమినో సంపాదించుకొని తమకార్యమును నెఱవేర్చుకొందురు. మీలో నట్టివారుకొందరు పిఱికివారును, ఉపయోగవిహీనులును, నట్టిఖండనను మాత్రమే యెఱిగినవారును, తమకే దేని లాభము కలిగిన వెనుక చిత్తవిభ్రమమునందువారును (గ్రుడ్డివారును) ఉన్నారు. ఈయంతరాయము లన్నియు నిట్లున్నను తమకొఱకును, ఖిలాఫతుకొఱకును, న్యాయమగు సంపూర్ణ త్యాగమును చూపింప సంసిద్ధులగు వారనేకులు గలరని నేనెఱుంగుదును. కీర్తికాములు గాక అర్థప్రాణ మానములను ఈయుద్యమరహస్యమగు శాశ్వతయశస్సును సంపాదించుకొఱకు త్యాగముచేయువారికి నేను మనవిచేయుచున్నాను. సోదరులారా! ఇప్పుడీతీర్మానమునుగుఱించి తమ యనుభవముల నింకఁదెలుపవలసిన వారనేకులున్నట్లు నేనెఱుంగుదును. మీకు విశేషకాలహరణమునుగావింపను. కాని నేను ముగింపక పూర్వము మీరు డిసెంబరు నాటికి సంసిద్ధులు కావలెనని మనవిచేయుచున్నాను. ప్రస్తుతసమయమున ప్రభుత్వము దుస్థితి యందున్నట్లు నేనెరుగుదును. ప్రస్తుతము ప్రభుత్వము తనకోరికను సర్వవిధముల,—పగావలనను, దయవలనను, ప్రేమవలనను, అనుగ్రహమువలనను, స్తోత్రమువలనను, నెరవేర్చుకొనుట

కాతురతతోనున్నది. వారెరిగిన దొక్కటేతమాషా. అది పెద్ద
తమాషాయేగాని బోల్తగొట్టినది. మన సోదరులిగ్గువను నిశ్చ
యముగ మిగుల బలమును, సంతోషమును, దృఢవిశ్వాసము
ను గల్గియుండిరి. వారాతమాషాను గెంటివేయగలరు. కాబట్టి
అది వారిని నేమియుచేయజాలదు. సిమ్లాకొండలలో రాజప్ర
తినిధియును వారి ధీమంతులగు సహచరులును ఇప్పుడేమిచేయు
చుండిరో తెలియరాదయ్యె కానిండు. అక్కడయేమిజరుగుచు
న్నను ఫరవాలేదు. వారువేసెడి పన్నుగడలు వారికనుకూలించు
నా యనునదే సమస్య. మీరు గృహకృత్యములనుగూర్చి తగిన
యేర్పాటులను చేసికొని ఉచితమగు విమర్శను గావించినపిదప
మీరు నేడామోదించు తీర్మానప్రకారమొక మాసము దినము
లలో కోటికన్న నెక్కుడు రూపాయలను, కోటిమంది కాంగ్రెసు
సంఘసభ్యులును, సనుకూర్చగల హైందవులు 3 మాసముల
కాలములో వారిఖిలాఫతును, వారిమతమును, వారిదేశమును,
ఒక పరదేశప్రభుత్వాధికారమునుండి విడిపింపగలరని ప్రపం
చమునకు నిదర్శనపూర్వకముగ జూపుదురుగాక !

మౌలానా నిజర్ అహమ్మదుగారి యుపన్యాసము.

(Ex. 50.) మౌల్వీనిజహార్ అహమ్మదుగారు సా॥ కా
న్పూరు అ. భా. ఖి. మహాసభయం దారన తీర్మానమును బల
పరచుచు నిచ్చిన యుపన్యాసము:—

అగ్రాసనాధిపా! మహాజనులారా! ఉలేమాలును, మీ

గొప్ప రాజకీయవేత్తలును, రాజతంత్రజ్ఞులును, మాట్లాడిన
తీర్మానముగూర్చి నేనికమాట్లాడ వలసినదిలేదు. కాని యధ్య
క్షుని సెలవునకు బద్ధుడనై మీయెదుట నిలుచుంటిని. ముసల్మా
నులారా, మీరుసైనికసేవ జేయుట హరామ్ అని తీర్మానిం
చబడినది. ఎయ్యదిక్రూరకృత్యములును ప్రజాపీడనమును, వాగ్దా
నభంగములును గావించుచు ప్రజల నైతికమత విశ్వాసములను
భంగపరచుటకు దానికిశక్యమగు సర్వవిధములగు పన్నుగడలను
పన్నుచుండెనో అట్టిప్రభుత్వముతో నేవిధమగు సంబంధమునై
నను కల్గియుండుట మతవిరుద్ధమని మనకెల్లరకు దెలిసినవిష
యమే. అట్టి ప్రభుత్వముతో నేవిధమగు సంబంధమైనను కల్గిం
చుకొనుట—ముఖ్యముగా సైనికసేవజేయుట సంపూర్ణముగ
మతవిరుద్ధము. ఈసైనికసేవ యుద్దేశమేమి? ఎయ్యది ప్రపంచ
యొక్క నీతిని, ధర్మమును, మతమునుధ్వంసముచేయుప్రజ్ఞయం
దు సంపూర్ణసామర్థ్యముగలదియో అట్టిపీడాకరమునువాగ్దానభం
గకరమునుఅగు ప్రభుత్వమునకు సైనికసేవచేయుటయీదుష్కా
ర్యములకుదోడై గౌరవించుటకాదా? అట్టిసందర్భమున వారి
సైన్యములో జేరుటయును తానుచేరకున్న నితరులను ప్రోత్స
హించుటయును, ఇతరులను, ప్రోత్సహింపకున్నను తానుతటస్థ
ముగ నూరకుండుటయును మతవిరుద్ధము; ఈయుపన్యాసము
విన్న సోదరులు మతశాసనములను దెలిసికొనిరి. గావున నిచ్చ
టకు రానివారికిని యీసంగతులు విననివారికిని వీనినిగూర్చివ్య

క్రీకరించుట మనకందరకును విధ్యైయున్నది. ఏమన మనప్రభుత్వమునకు ప్రతికక్షియైనందున గాదు—వారు ఇదివఱకు చేసిన దుష్కృత్యములకును, వాగ్దానములను వ్రాతమూలములను భంగముచేసినను సైనికసేవ మతవిరుద్ధముగ నెంచబడెను. ప్రస్తుతము హైందవులకు, ముఖ్యముగా ముసల్మానులకు సైన్యమందు చేరకుండుటేగాక, దానిగూర్చి యాలోచించుటగాని, స్వప్నమందైన స్మరించుటగాని సమంజసముగ దోచదు. మీరీ క్రింది యరబ్బీశ్లోక భావమును దెలిసికొనవలెను.

(శ్లోకముచదివెను) "ఓదైవభక్తులారా! ఇస్లాముసోదరులారా! మీరును నేనును నేడీసైన్యమున జేరి "కాబా" విధ్వంసకులపక్షము వహించినను మనము సైన్యమున జేరక నితరులను ప్రోత్సహించినను, ఓదైవభక్తులారా! తీర్పుదినమందు దేవుని పవిత్రయెదటికి మీరేమొగము పెట్టుకొని వెళ్ళగలరు. దానిగూర్చిమీరు జ్ఞాపకముంచుకొనవలెను. బాగుగ జ్ఞాపకముంచుకొనవలెను. ఓముసల్మానులారా! ఈకార్యము మనకందరకునుగూడ మతవిరుద్ధము. మనకష్టములును, సకలదురదృష్టములును, ఇడుమలును, మన మతశాసనవిరుద్ధవర్తనమునకు ఫలితములే. మనము సైన్యమున జేరి ముసల్మానులకు ప్రతికక్షులుగ యుద్ధముచేయబోవుటయే మహత్తరమగు మతద్రోహము. మనచేతలే పరదేశీయులు తమప్రక్కను మనము కూర్చుండుటకైన నిష్టపడనంతటి యగౌరవస్థితికి మనలను దెచ్చెను. వారు

"మీరు మీమతమును, మీధర్మమును, మూడుపుంజీలరూపాయలకమ్ముకొని బానిసలైతక్కినవారిని బానిసలను జేయుటకు మీ యావచ్ఛక్తిని యత్నించుహైందవులు" అనిచెప్పుదురు. ఉన్నది స్థితియట్టిది. మనమంతటి యగౌరవము పాలైతిమి. నేనీ తీర్మానమును బలపరచుచు మహాజనులగు మీరందరును దాని ప్రకారము వర్తింపగోరుచున్నాను.

మౌలానా మహమ్మదాలీగారి రిమార్కులు.

(Ex. 51.) 1921 సం॥ రం జూలై 9 తేదీ రాత్రి అఖిలభారతఖిలాఫతు మహాసభయందారవతీర్మానమును గూర్చి మహమ్మదాలీగారు చేసిన రిమార్కులు:—

మహమ్మదాలీగారిట్లు చెప్పిరి—"మిగుల ముఖ్యమగునట్టియు గొప్పబాధ్యతతో గూడినట్టియు మన భావికార్యక్రమమునకు మూలాధారమగునట్టియు నీతీర్మానము మీయెదుటనున్నది. ఉపన్యాసములు ఉరుదులోను, ఇంగ్లీషులోను, సింధిలోను, చెప్పబడెను. కొరానునుండియు, హదీస్‌నుండియు ధర్మశాస్త్రములనుండియు నుదాహరణము లీయబడెను. దానిగుఱించి చాలతర్కము జరిగినది. ఇపుడుమీరు దానినామోదించితేని నిలుచుండి యట్లుచేయుడు."

ఆప్రకారము సభికులు లేచి నిలుచుండి దానినైకకంఠ్యముగ వివిధ ధ్వానములతో నామోదించిరి. దానినెవరును ప్రతిఘటించలేదు. తరువాత సధ్యక్షుడిట్లుచెప్పెను:—నేనీతీర్మాన

మామోదింపబడెనని చెప్పకపూర్వము మీరు దీనియందుగల తీ
వ్రబాధ్యతనుగ్రహించవలెనని మిమ్ములను కోరుచున్నాను. మీ
రెంతకాలము మీ దేశమును, మీ మతమును రక్షించుకొను మీ
సర్వశక్తుల నుపయోగింపరో అంతవఱకును మీరు స్వరాజ్య
మును బడయజాలరు. మీరు ప్రభుత్వసేవను విడిచిపెట్టుటకు
సిద్ధముగ నుండవలెను. ఎందుచేతనన, స్వరాజ్యమునకును అ
హమ్మదాబాదు దేశీయమహాసభ జరుగుటకును ముందుగ ప్ర
భుత్వోద్దేశము మారనియెడల మీరు వీనినన్నిటిని ఆచరణలో
బెట్టవలసి యుండును. సింధుదేశస్థులకిపుడు నిద్రపోవుటకయిన
నవకాశము లేదు. ప్రతిజాతియు తమమతమునకును దేశమునకు
ను రెండిటికి లాభముకొఱకును తమయావచ్ఛక్తిని వినియోగిం
పవలసిన సమయమిప్పుడు వచ్చినది.

దీనిని నిర్వర్తించుటకు దైవము మనకు శక్తినిచ్చుగాక
"తథాస్తు"

మౌలానా షౌకతాలీగారి యుపన్యాసము.

(Ex. 56) 1921 సం॥రం జూలై 11 వ తేదీని నా
వహార్రిఫోజులో జరిగిన ప్రథమ సాహితీ రాజకీయ మహా
సభయందలి 5 వ తీర్మానమును బలపరచుచు మౌలానా షౌ
కతాలీగారొసగిన యుపన్యాసము—

షౌకతాలీగారు 5 వ తీర్మానమును బలపరచుచు నీదిగు
వ యుపన్యాసమునిచ్చి జాతీయపతకమున బనిచేసి యుద్యోగు

ల నిర్బంధవిధానము వలన కారాగృహమున కేగిన కార్యశూ
రులను బహూకరించిరి. ఈతీర్మానము షేక్ అబ్దుల్ మజీద్ గారి
వలన నుపాదింపబడెను.

నా ప్రియమగు హిందూముసల్మాను సోదరులారా!

నాసోదరులగు షేక్ అబ్దుల్ మజీద్‌గారు ఉపపాదించి
న తీర్మానమును నేను బలపరచుచున్నాను. నేను నేనిచ్చుటకు
రాగలిగినందులకు ధన్యుడనని సంతోషించుచున్నాను. మార్గ
మున నేను చిక్కులుపడి యుండునని మీరూహింతురు. కాని
భారతదేశ మోక్షమును గోరువాడట్టివి చిక్కులుగ నెంచడని నా
నిశ్చయము భారతదేశమునకు స్వేచ్ఛ సంపాదించి యిస్లాము శ
త్రులను నాశముచేయవలసియున్న మనకిది యొకకష్టము కాదు.
మనమీపని ప్రారంభించిన దాదిగ మనప్రాణములను, ఆస్తిని
బంధువులను దైవముకొఱకు త్యాగముగావింప నిశ్చయించు
కొంటిమి. ఈప్రభుత్వములో నేమియు (సరుకు) లేదు. అదిగాలి
తోనిండిన గాలిబంతివలెనేయున్నది. దానికొక చిన్నరంధ్రము
చేయుడు. గాలి బయటికిబోవును. యుద్ధప్రయత్నముల కవకా
శము లేకుండునట్లు పంజాబు ఖిలాఫతు సమస్యలకు న్యాయమొ
సగి మనకు స్వరాజ్యమునిమ్మని మనము ప్రభుత్వమును వేగి
రపెట్టుటకుగాని యట్లుగానిచో లక్షలకొలది కోట్లకొలది ప్రా
ణములను గోల్పోవలసినను మనమే స్వరాజ్యస్థాపన గావించు
టకుగాని నిశ్చయించుకొంటిమి.

ఇక్కడ యుపన్యాసములకు నోట్సువ్రాసికొను మనసోదరులు కలెక్టరులు, గవర్నరులునయిన బాగుండును. వారుమనతో నుండిపోయిరి. ఇంగ్లీషువారికి మేముభయపడ మనియు దైవమునకు భయుపడుదుమనియు, వారితో చెప్పుచున్నాను. రిపోర్టులగు మీకును మాకును చుక్కెదురు.

ఆయన యొకశ్లోకమును చదివిరి. "యుద్ధప్రయత్నములను, క్రూరకృత్యములను చేయుచుండుడు. ఎన్నడునొక ప్రేమకటాక్షమునైన నింపకుడు.

కారాగృహము లెంతయెక్కువగ నిండునో కార్యశూరులంత యెక్కువగ ముందుకువత్తురు. ఒక్క మహమ్మదాలీ యొక్కగాని, షౌకతాలి యొక్కగాని, చాయిత్రామ్ యొక్కగాని నెత్తురు జొత్తిల్లెనేని దానివలన నట్టివారు లక్షలుదయింతురు. మమ్ములను అరెస్టుచేయుదురను వార్త పదిమారులు వింటిని. ఈసందర్భమున యుపన్యాసకుడిట్టి యర్థమిచ్చునొక శ్లోకమును చదివెను:—ఘాలిల్ (ఉరుదుకవి)ను ముక్కముక్కలుగ గోయుదురను వార్త దిగంతవిశ్రాంతమయ్యెను. ఆయన కూడ తమాషాను చూచుటకు వెళ్ళెను. కాని యట్లు జరుగలేదు. మమ్ముల నరెస్టుచేయుటవలన నీపనియాగిపోదని ప్రభుత్వమెరుగును. వందలకొలది జైలుకుపోవుచున్నారు. మహమ్మదాలీ షౌకతాలీలు క్షమాపణనిచ్చి మోసపోయిరి. వారి నీదినమున జైలుకుబంపుడు. వారెన్నడునుక్షమాపణకోరరు.

పరమతమును, పరస్త్రీలను అగౌరవపరచుట వేళాకోళమైనది. అది కుర్రగుంటలకు వేళాకోళము. అట్టిప్రభుత్వమును భారతమాత దుమ్మెత్తిపోయును. (శపించును) గాంధీమహాత్ముని నవంబరు 1 వ తేదీని అరెస్టుచేయుదురని యాయన మాతో చెప్పిరి.

సోదరులారా, పౌరుషముగనుండుడు! అది మతమునందొక భాగము. మీరు బెదరింపులకు భయపడునట్టి ముసల్మానులుగారు. మీరు దైవమునకేమి సమాధానము చెప్పెదరు? కాంగ్రెసులో చేరుడు. ప్రభుత్వపాఠశాలలనుండి పిల్లలను తొలగించి వారిని జాతీయపాఠశాలలకు బంపుడు. సంభాషణ తగ్గించి కొంచెము కార్యశూరతను చూపుడు. ప్రతిముసల్మానును విదేశవస్త్రబహిష్కారమునుగావించుట మతధర్మము. మద్యపాననిషేధసమస్య రాబోవు నెలలో పరిష్కరింపబడును. కల్లు, సారాయిదుకాణములు ముట్టడించుటకు 5 కోట్ల స్వచ్ఛందసేవకులు చేరుదురు. ప్రభుత్వము మనలను తుపాకులతో కాల్చి మనకాటంకము గల్గింతురు. గాన నొకడుచనిపోయిన నాస్థానమును మరియొకడు ఆక్రమించును. నిషేధితపదార్థమగు కల్లును విసర్జించుటవలన ప్రజలను జెయిలుకంపెనని యీప్రభుత్వమునకీలోకమున నపఖ్యాతిని ఘటించుదుము. ఇది యీవిలావికి దాడి తప్పదని నేనెరుగుదును. మతస్థలములను ఖాళీచేయుటచో ఇంగ్లీషువారికి సైన్యము దొరకదు. (రిపోర్టు

లత్తో) "వీరికాగితములను చింపివయిచి . మనలోఁ జేరుకాలముగూడ వచ్చునని నేనెరుఁగుదును." ఇదికూడ వ్రాసికొనుడు. (అల్లాహొఅక్బరను కేకలు) తమరహాస్య చరిత్రనుకొంత చెప్పి మరల నిట్లుచెప్పఁదొడఁగిరి:—"హైందవులు ప్రభుత్వ సేవను విడిచి బైటికివచ్చిరేని యాంగ్లేయులైదురోజులైనను పని నిర్వహింపఁజాలరు. వారు మద్యపానము, అసత్యకథనము మొదలగు తుచ్ఛకార్యములందు నిమగ్నులైయుందురు. వారు పరస్త్రీలోలత్వమున మునిఁగియుందురు. ధైర్యముగ నుండుడు. పౌరుషమును వీడకుడు. రాష్ట్రములు త్రిప్పుడు. ఉద్యోగములను వదలుకొనుడు! సైనికసేవ మతవిరుద్ధము. స్వరాజ్యనిధికి ధనమొసగుడు. యుద్ధమువచ్చును. దైవకృపవలన మూడుమాసములలో నేమిజరుగునో చూడుడు! నేనీదినమున వెళ్లిపోవుచున్నాను. ఏప్రభుత్వసేవకుఁడయినను నన్నరెస్టు చేయవచ్చిన నేను సవినయముగ నాతనితో వెళ్ళెదను. నేను శ్రమజెందియుంటిని. ప్రభుత్వమునకు ఖర్చుదగిలించెదను. బైటచేయలేనిపనిని జెయిలులో చేసెదను."

గోకాల్‌లో మహమ్మదాలీగారిచ్చిన యుపన్యాసము.

(Ex.) 1921 జూన్ 19 వ తేదీని గోకాల్‌నందు జరిగిన బెల్గాంజల్లా మహాసభలో మౌలానా మహమ్మదాలీగారిచ్చిన యుపన్యాసమునకు భాషాంతరీకరణము.

మహాసభకంతటికి నొకటే తీర్మానముకలదు. ఇంతవఱకు జరిగిన యేసభలోనైనను 10, 15 తీర్మానములవఱకామోదింపబడెడివి. దీనికొక్కటేతీర్మానము. మనము కార్యశూరులము గావలసినప్పుడట్టి తీర్మానమునే చేయవలెను. ఈ మహాసభ కొక్కతీర్మానమే సిద్ధముచేయఁబడెను. నేను ఉరుదూలోను ఇంగ్లీషులోను మీకు తీర్మానమును చదివెదను. దానిని గూర్చి నేనేమియు మాట్లాడను. దయచేసి దానినివినుఁడు. మీరు దానినామోదించి దానిప్రకారముచేయ నిచ్ఛగింతురేని దయచేసి చేతులనెత్తుడు.

తీర్మానము (ఉరుదూలో చదువఁబడెను)

ముసల్మానులు బ్రిటీషుసైన్యములో నుండుటయు, సైన్యమునఁ జేరుటయు, సైనికులను చేర్చుటకు తోడ్పడుటయు, పాపమని తెలుపుటావశ్యకమని యీబెల్గాంజల్లా ఖిలాఫతుమహాసభ వారభిప్రాయపడుచున్నారు. బ్రిటీషుప్రభుత్వము అంగోరాయిస్లాము ప్రభుత్వముపై యుద్ధముప్రకటించుచో దేశీయమహాజనసభ యనుమతి ననుసరించి శాసనధిక్కారము ప్రారంభించుటయు రాఁబోవు డిశెంబరు నెలలో అహమదాబాదు నగరమున జరుగనున్న దేశీయమహాసభలో భారతదేశవిమోచనమును ప్రకటించుటయు మనధర్మము

తీర్మానము (ఇంగ్లీషున చదువఁబడెను).

ముసల్మాను బ్రిటీషుసైన్యమున నుండరాదనియు సైనికులను చేర్చుటకు వారికెట్టిసహాయమును చేయరాదనియు

నిస్లాముధర్మమును నిషేధించుచున్నదని స్పష్టపరచుటయు బ్రిటీషు ప్రభుత్వము బహిరంగముగ గాని, రహస్యముగఁగాని శత్రుపక్షము వహించినప్పుడు దేశీయమహా సభ యనుమతిపైన శాసనతిరస్కారమును చేయుటయు రాబోవు డిశెంబరు నెలలో అహమదాబాదులో సంపూర్ణ భారతదేశ విమోచనమును ప్రకటించి హైందవ ప్రజాప్రభుత్వమును స్థాపించుటయును వత్యావసరమని యీ బెల్గాం జిల్లా ఖిలాఫతు మహాసభవారభిప్రాయపడుచున్నారు. నే నుపన్యాసమేమియు చెప్పఁదలచుకొనలేదు. దైవములకు విధేయులయి మీ యిష్టము వచ్చినట్లు చేయుడు.

అసలు గోకాల్ తీర్మానము.

(Ex.) గోకాల్ మహాసభయందలి తీర్మానముయొక్క యింగ్లీషు తర్జుమాకు తెలుఁగు.

మహమ్మదీయులు సైనికులను చేర్చరాదనియు, నెట్టిపరిస్థితులందైన సహాయము చేయరాదనియు బ్రిటీషుప్రభుత్వ మంగోరాప్రభుత్వముపై స్వయముగఁగాని యితరులను ప్రోత్సహించిగాని యుద్ధము ప్రారంభించునేని మనమప్పుడు శాసనతిరస్కారము చేయుట విధియగునని యు; రాబోవు డిశెంబరులో అహమ్మదాబాదు దేశీయ మహాసభయందు భారతదేశవిమోచనమును హైందవప్రజా ప్రభుత్వమును ప్రకటించుటయును

యీ బెల్గాం జిల్లా ఖిలాఫతు మహాసభవారు తీర్మానించుచున్నారు.

మౌలానా షౌకతాలిగారి యుపన్యాసము.

(Ex.) 1921 సం॥రం జూన్ 17 వ తేదీ సాయంత్రం పూనాలో షౌకతాలీగారిచ్చిన యుపన్యాసముయొక్క యింగ్లీషుతర్జుమాకు తెలుఁగు.

మనకు సొమ్ము [illegible] వసూలుకాదో అంతవఱకు నేను ప్రభుత్వమును ప్రజలను వేధించుచుందును. బెజవాడ కార్య నిర్ణయము పూర్తికావలెను. సహాయనిరాకరణ సంఘమువారు ఖిలాఫతునుగూర్చి పరిష్కరించిరి. దీనిని హిందూముసల్మానులు పూర్తిగావించువఱకు ప్రభుత్వమువారే బాధ్యులుగ భావింతుము. పిదప మనము శాసనతిరస్కారము ప్రారంభింతుము. హిందూ ముసల్మానులవలన వసూలైన మొత్తమునకు "విముక్తసైనికనిధి" యని పేరుపెట్టుదుము. సేవ విడిచిపెట్టిన సైనికులకు అందుండి జీతము లీయఁబడును.

క్రిందికోర్టులో జరిగిన విచారణ.

ఆరవనాటి విచారణ.

(1911 సంవత్సరము అక్టోబరు 21వ తేదీ శుక్రవారం కరాచీ.)

కమిటింగు మేజిస్ట్రేటగు యస్. యమ్. టాలతీగారు సెంట్రల్ జెయిలులో అక్టోబరు 21 వ తేదీ శుక్రవారం ఉద

యము 11 గంటలకు పబ్లిక్ ప్రాసిక్యూటరు సెప్టెంబరు 21 వ తేదీని 7గురు నాయకులకేసులో అబ్దుల్ గనీ, మహామద్ అహమద్ గార్లకు సాక్షి సమనులు చేయమని వ్రాసిన యుత్తరమునందలి సాక్షులవాఙ్మూలములను తీసుకొనుటకు మరల విచారణ ప్రారంభించిరి.

మౌలానా మహమ్మదాలీగారి యుపన్యాసము.

ప్రారంభమున మౌలానా మహమ్మదాలీ గారిట్లు చెప్పిరి:—

మా కేసు మేజస్ట్రేటు కోర్టులో విచారణ జరుగుచున్నపుడే సెప్టెంబరు 27 వ తేదీని పబ్లిక్ ప్రాసిక్యూటరు సమనులు చేయుటకు కోర్టువారిని కోరిన దరఖాస్తులోని అబ్దుల్ గనీ మహామద్ అహామద్ గార్లుకూడ నిప్పుడు విచారించబోవు సాక్షులలోనున్నారు. దరఖాస్తు యిది:—

శ్రీ చక్రవర్తిగారు యెదిరి. మహమ్మదాలీ వగైరా.

శ్రీ చక్రవర్తిగారి తరఫున నీక్రిందిసాక్షులకు సమనులు చేయుమని కోర్టువారిని కోరడమైనది.

1. అబ్దుల్ గనీగారు బొంబాయి కేంద్రఖిలాఫతు సంఘసూపర్నెంటు సాక్ష్యమునిమిత్తం.
2. మహామద్ అహామద్ గారు ముస్తఫా ముద్రణాలయ ముద్రాపకుడు కుంబవాడా, 2 వ గల్లీ బొంబాయి. సాక్ష్యమిచ్చుటకును 1921 సం॥రం జూలై, ఆగస్టు, లేక

సెప్టెంబరు నెలలో కేం. ఖి. సంఘమువారి ఆర్డరుపత్రికారము ఉలేమల్ హిందూవారి తీర్పుసహా ముద్రించి యిచ్చిన ముటాఫికాఫత్వా ప్రతులసంఖ్యను దెలుపు రికార్డుతో హాజరు కావలెను.

(సం) ఎల్ఫిన్స్టన్.

సింధు. ప. ప్రా.

ఆదరఖాస్తు మీద మీరీ యార్డరును వేసియుండిరి:-

ఈసాక్షుల నిమిత్తం సెషన్సుకమిటీచేయుట నాపుచేయుటవసరమని నాకు తోచదు. వారికి సెషన్సుకోర్టుకు సమనులుచేసిన చాలును.

1921 సెప్టెంబరు 27 వ తేది.

(సం) యన్. యమ్. టాలతీ.

ముద్దాయీలకు ప్రతిపక్షమున సెషన్సుకోర్టులో విచారింపవలసిన సాక్షులను ముందికోర్టులో తప్పక విచారణచేయవలెనను సంగతి సెప్టెంబరు 27 వ తేదీనాటికి మీకు దెలియకపోవుట తప్పని కోర్టువారికిప్పుడు తెలిసినట్లున్నది. అట్లగునేని యిప్పుడు నేనుదహరించిన అక్టోబరు 27 వ తేదీ యుత్తరువు ఇప్పుడు సవరణచేయఁబడెనని కోర్టువారు ఒప్పుకొని తీరవలెను. విచారణ 2 వ దినము సెప్టెంబరు 27 వ తేదీని ప్రభుత్వము తరఫుసాక్ష్యము పూర్తిగాక మునుపే ముద్దాయీలు స్టేటుమెంటు లిచ్చుటకును ప్రతివాదము చేయుటకును సావకాశము

కలుగకమునుపే ముద్దాయీలను కోర్టువారు సెషన్సుకు కమిట్ చేయ నిశ్చయించిరనునదే మిగుల ప్రధానవిషయము. ఈవిధముగ విచారణయంతయు భ్రష్టమైనది.

మేమిదివరకే 29 వ తేదీని సెషన్సుకేసు విచారణ చేయు జూడిషల్ కమీషనరు విచారణకు తగునేర్పాటులు చేయుటకును, విచారణచేయుటకు తగియుండునా యని చూచుటకును, ఖాలిక్ దినాహాలుకు వచ్చుటచే మమ్ములను సెషన్సుకు కమిట్ చేయుటకు ముందే నిశ్చయించిరని మీకుదెలిపియుంటిమి. పబ్లిక్ ప్రాసిక్యూటరు గారొకవేళ కేసు సెషన్సుకు వచ్చునేమోయను నభిప్రాయముతో మాత్రమేయని వకీలులాగే జవాబుచెప్పిరి. మాకు ద్వీపాంతరవాస శిక్షవిధించునెడల మమ్ముతీసికొనిపోవుటకు స్టీమర్లుకూడ సిద్ధముచేసిరని నాయభిప్రాయము. ఇంగ్లాండు ప్రధానన్యాయమూర్తి రాజప్రతినిధిగనున్నను క్రొత్తగా నాయన ఢంకాబజాయించి చాటిన న్యాయవిధానమునకు భిన్నముగ న్యాయపరిపాలనా పద్ధతి యెప్పటి ప్రహసనము వలెనేయున్నదనియు భారతదేశమందలి నీతిమంతులును, దేశభక్తులును, ప్రజాహితకరులునగు నొకసంఘమువారిని నిర్బంధించుట కుత్తరువొసంగబడినప్పుడు ప్రభుత్వోద్దేశప్రకారము వారిని నేరస్థులుగ భావించి శిక్షింపవలెనని మేజిస్ట్రేటులకును, న్యాయాధిపతులకును దెలిసియే యున్నదనియు నేను వెల్లడిచేయదలచితిని. జూడిషలు కమీషనరుగారు

మమ్ములను సెషన్సుకు కమిట్ చేయక పూర్వమే తాము మమ్ములను సెషన్సుకు కమిట్ చేయుదురని నిశ్చయించుకొన్నవారమగుటేగాక సీకోర్టువారుకూడ విచారణ రెండవదినముననే దానినిగూర్చి తమనిశ్చయము లిఖితరూపకముగనే కనబరచిరి. ఇది జాతిద్వేషమునకు నిదర్శనము. కానియెవరు న్యాయాధికారులమను కొందరో, యెవరు ఏడుగురుప్రజాహితకరులపై తీర్పు చెప్పుటకు తయారగుదురో అట్టివారు న్యాయస్థానమునకు ధర్మబుద్ధితో దయచేయవలెను. ఈకోర్టువారిదివరకే తమ సంపూర్ణపక్షపాతమును వ్యక్తీకరించి యీవిచారణనంతటిని ధ్వంసము చేసిరి. ఈసంగతి యెల్లరకును వెల్లడింపవలెను. ముఖ్యముగ నింగ్లాండు ప్రధాన న్యాయమూర్తులగు ప్రభువారికి తెలియవలెను.

డాక్టరుకిచ్లూ—మాకేసు విచారణగ్రంధము హైకోర్టునకు వెళ్ళునేమో నాకు తెలిపెదరా?

మేజి—అవును. అవి వెళ్ళును.

డాక్టరు—అచ్చటినుండి యేవేనియుత్తరువులు వచ్చునా?

మేజి—లేదు. కేసు అచ్చట విచారణగావలసి యుండుటచే కాగితములింకను అచ్చటనేయున్నవి.

డాక్టరు—ఇప్పుడుమీరు తీసికొనదలచిన సాక్ష్యములీ కోర్టువారి యిష్టప్రకారమే తీసికొనబడుచున్నవా?

మేజి—అవును.

అబ్దుల్ గనీగారి సాక్ష్యము.

అబ్దుల్ గనీ, ముసల్మాన్, రాజపుటానా, వయస్సు 30 బొంబాయి కేంద్రఖిలాఫతుసంఘ సూపర్నెంటు మొదటిసాక్షి.

ప్రాసిక్యూటరు—(ఒకపుస్తకమునుజూపి) కేంద్రఖిలాఫతుసంఘ సారస్వత గ్రంథపట్టిక యిదియేనా ?

సాక్షి—దానిపై నేమియు వ్రాసియుండలేదు. అదియే కాబోలును.

ప్రా—గత నెల 20 వ తేదీని సి. ఐ. డి. డిప్టీకమీషనరు కెల్లీగారు మీఆఫీసును చూచిరా ?

సాక్షి—అవును. నాకావిషయము జ్ఞాపకముంచుకొన వలసిన పని యెంతమాత్రము లేనందున తేదీ జ్ఞాపకములేదు.

ప్రా—మీరీపుస్తక మాయనకిచ్చిరా ?

సాక్షి—ఆయన దీని నాఫీసునుండి తీసికొనిపోయెను.

ప్రా—ఫిబ్రవరి నెలలో సారస్వత సంబంధమైన పద్దులేమైన నుండెనా?

సాక్షి—నేను సారస్వతశాఖలో గుమాస్తానుగాను, ఆయనకు బాగుగాఁ దెలియును.

ప్రా—వచ్చేపోయే సార్వతసంబంధమగు కాగితముల పద్దులను వ్రాయు పని యాయనదా ?

సాక్షి—అవును.

ప్రా—(కోర్టువారితో) ఆయునకు (Ex. 43)ను చూ

పించుడి. (సాక్షితో) మీరీ కాఁగితముల నచ్చునకుఁ బంపిరా ?

సాక్షి—అవును. నేనుపంపితిని.

మేజి—అది యుత్తరమాయేమి ?

సాక్షి—అది నేనుఅచ్చునకుఁబంపిన ముఖపత్రమును, ఇతర కాగితములును.

ప్రా—ముస్తఫా ముద్రణాలయమునకా ?

సాక్షి—అవును.

ప్రా—ఈకాగితములలో ముటాఫికా ఫత్వాయును ఇతర కాఁగితములుండెనా ?

సాక్షి—అవును.

ప్రా—ముఖపత్రముమీద నిన్నిప్రతులు ముద్రింపవలయునను నుత్తరువుమీద మీరుసంతకము చేసిరా ?

సాక్షి—అవును.

ప్రా—అది ముద్రణాలయమున కెప్పుడు వెళ్ళెను ?

సాక్షి—నాకు జ్ఞాపకములేదు.

ప్రా—మీ రూహింపగలరా ?

సాక్షి—1921 సం॥రం ఫిబ్రవరి 14 వ తేదీని ఉత్తరువుపై నేను సంతకముచేసితిని. అది దరిమిలాను అచ్చునకు వెళ్ళెను.

ప్రా—మీ రెన్నిప్రతుల కుత్తరువిచ్చిరి.

సాక్షి—5000.

ప్రా—మీ కెన్ని చేరినవి ?

సాక్షి—2000.

ప్రా—మీ కా రెండు వేలును ఎప్పుడు చేరెనో చెప్పగలరా ? (ఆయనకు సారస్వత గ్రంథపట్టిక చూపఁబడెను.)

సాక్షి—జూలై నెలలో అనుకొనెదను. నాకు సరిగ జ్ఞాపకము లేదు.

ప్రా—ఆ ప్రతులేమి చేసిరో మీరు జ్ఞప్తియందున్నదా? వానిని పంచిపెట్టిరా ?

సాక్షి—నాకు తెలియదు. అవి గుమాస్తాకీయఁబడెను. కాని వానిని పంచిపెట్టవలెననియే యుద్దేశము.

ప్రా—(కోర్టువారితో) (Ex. 42)ను చూపించండి. (సాక్షితో) షౌకతాలీగారిని కేంద్రఖిలాఫతు సంఘకార్యదర్శిగా నెన్నుకొన్న తీర్మానమిదేనా?

సాక్షి—ఇది పుస్తకములోని యొకపుట. అది వివరముల పుస్తకమువలెనున్నది. అది యేమో నాకు తెలియదు.

ప్రా—మీరు దీనిని సంఘవివరముల పుస్తకమని డిప్టీకమీషనరుకు చూపించిరా ? తీర్మానము సరిగానున్నదా ?

సాక్షి—నాకది వివరముల పుస్తకమువలె కనఁబడినది. అది వివరముల పుస్తకముగనేమో నేను నిశ్చయముగ చెప్పలేను.

ప్రా—1921 సం॥రంలో షౌకతాలీగారు కేంద్రఖిలాఫతు సంఘమునకు గౌరవకార్యదర్శిగ నుండిరేమో మీ రెఱుంగుదురా ?

సాక్షి—అవును. అది జగద్విదితము. అందఱకు దెలిసినదే. ఆయన అయిదుగురు కార్యదర్శులలో నొకరు.

ప్రా—తక్కిన నలుగురెవరు ?

సాక్షి—సేట్ యాకూబుహుస్సేన్......

మేజి—(ప్రాసిక్యూటరుతో) మీ కన్ని పేరులు కావలెనా ?

ప్రా—(సాక్షితో) డాక్టరుకిచ్లూగారుకూడ వారిలో నొకరా ?

సాక్షి—అవును.

ప్రా—మఱియొకరు ఖత్రిగారు కాదా ? (Ex. 43) లోని పీఠిక నాయనయే వ్రాసెనా ?

సాక్షి—అవును. ఆయనయే వ్రాసిరి. ఆయనకూడ గౌరవకార్యదర్శులలో నొకరు.

ప్రా—(మందహాసముతో మౌలానా మహమ్మదాలీగారి వంకజూచి) ఈ మనమిత్రుండుకూడ సంఘసభ్యుఁడు కాఁబోలు !

సాక్షి—అవును. సంఘములోని 200మంది సభ్యులలో నాయన యొకరను సంగతికూడ నెల్లరెఱింగినదే.

ముద్దాయీలేమైన ప్రశ్నలు వేయవలెనేమో యని కోర్టువారడిగిరి. ఎవ్వరును సవాళ్ళు వేయ [illegible] మౌలానా మహమ్మదాలీగారు మాత్రము.

సాక్షిని—మీరు సంపూర్ణముగా కుశలమా?

సాక్షి వంగి సలాముచేసి తన క్షేమమును చెప్పెను.

మహమ్మన్ అహమ్మన్గారి సాక్ష్యము

మహమ్మన్ అహమ్మన్, వయస్సు 35, ముసల్మాన్, షేక్, ముద్రాపకుడు. బొంబాయి. తరువాత సాక్షి.

ప్రా—(Ex. 43 ఎ, బి, లు చూపించి) మీవద్దకీ కాగితములచ్చునకు వచ్చెనా?

సాక్షి—అవును.

ప్రా—అవి అచ్చునకు మీవద్ద కెప్పుడు వచ్చెను?

సాక్షి—తేదీ కాగితముల మొదటిపుట మీద తప్పక వ్రాయబడియుండును. (ఫిబ్రవరి 14 వ తేదీయును, అబ్దుల్ గనీగారి సంతకమును చూపించి గనీగారు పంపిరనియు వానిని తాను సంతముచేసి స్వయముగ నచ్చునకిచ్చితిననియు, జెప్పెను)

ప్రా—మీరీ కాగితములను ముద్రించినట్లు మీకార్డు వలన తెలియునా? మీవద్దనట్టి రికార్డు ఏమైనను గలదా?

సాక్షి—అవును. 2000 ప్రతులు (ఖర్చు పుస్తకమును చూపెను.)

మేజి—మీరు రెండువేల ప్రతులను ఎప్పుడిచ్చిరి?

సాక్షి—నాఖర్చు పుస్తకమును బట్టి జూలై 21 తేదీ యని కనబడుచున్నది.

(పుస్తకము నిదర్శనముకొరకు దాఖలుకాబడెను)

ప. ప్రా—అవి యెవరికిచ్చిరి?

సాక్షి—అబ్దుల్ గనీగారికి.

ప. ప్రా—ఖర్చు పుస్తకముమీది సంతకమాయనకు చూపించి అదియెవరి సంతకమని యడిగెను.

సాక్షి—నాకు ఇంగ్లీషు తెలియదు.

ఉరుదూ కుబాసీ నబీబక్సుగారు ఆసంతకమునుజూచి యది అబ్దుల్ గనిగారిదని చెప్పిరి.

ప. ప్రా—ఈ ప్రతులను మీరెప్పుడు ముద్రించిరో తెలుపుటకిదిగాక మరేమైన రికార్డు లదా?

సాక్షి—లేదు.

మేజి—(ప్రాసిక్యూటరుతో) కమీషనరు గుమాస్తా బాసర్మాల్ గారినికూడ మీరు విచారణకు పెట్టుదురా?

ప. ప్రా—ఆయన సంక్షేపలిపి వివరములను తెచ్చుటకు వెళ్ళెను. ఆయనను రేపు విచారింపవచ్చును.

మేజి—ఇంకను ఇతర సాక్షులెవరైన నుండిరా?

ప. ప్రా—అవును. వారు నిన్ననిచ్చుటకు వచ్చిరి. నేడింకను రాలేదు.

మేజి—సరే. వారు రేపు వత్తురేని రేపుమధ్యాహ్నము గ 2-30 లకు ఇక్కడనే విచారింతును. లేనిచో సెషన్సుకోర్టులోనే విచారణ జరుగును.

మౌలానా మహమ్మదాలీగారిమాట కభ్యంతరముచెప్పి

యేచట్టప్రకారమువారిని సెషన్సు కోర్టులో విచారణ చేయవచ్చునని యడిగిరి.

మేజిస్ట్రేటు దానట్లు నిశ్చయముగ జరుగునని చెప్పలేదనియు సెషన్సుకోర్టువారు కోరినచో వారినచ్చట విచారణచేయవచ్చుననియు చెప్పిరి.

మేజి—(మహమ్మదాలీగారితో) మీకు స్టేటుమెంటుల ప్రతులెన్ని కావలెను.

మహమ్మదాలీగారు—ఏడుగురు ముద్దాయిలకుఏడును.

మేజి—సరే. మీకాగితములలో కొన్నిటిని అవి యెవ్వరి వ్రాతయేనాయని పరీక్షించుటకు ప్రభుత్వమువారి దస్తూరీపరీక్షాధికారికి సిమ్లాపంపియుంటిమి. మీకు తెలియుటకు దానిపైనవచ్చిన జవాబు నకలు మీకిత్తును.

మహమ్మదాలీగారు—ఈకాగితము లసలెట్లు తీసికొనిరో ఆయొక్క విషయము నాకు తెలియవలెను. నాకుసోదా వారంటు లేనిదే మాకాగితములను కరాచీ జిల్లామేజిస్ట్రేటు ఏచట్టప్రకారము తీసికొనెనో నాకుఁదెలియదు. అది జబర్దస్తీయా? దొంగతనమా? నన్ను రెస్టుచేసినప్పుడు నాసొత్తును దొంగిలింపవలెనని లేదు. విశాఖపట్టణము జిల్లామేజిస్ట్రేటు ఆ కాగితములను ఏచట్టప్రకారము తీసికొనెను? ఏచట్టప్రకారము కరాచీ జిల్లామేజిస్ట్రేటు వానినందుకొనెను? ఏచట్టప్రకారము వానిని సిమ్లాకును ఈకోర్టునకును పంపిరి?

మేజిస్ట్రేటు ఆయన యభ్యంతరములను సెషన్సుకోర్టులో చెప్పవచ్చుననెను. కోర్టుమధ్యాహ్నము గ 12-30 ల ప్రాంతమున ముగించిరి.

ఏడవనాటి విచారణ.

(1921 సం॥ రం అక్టోబరు 22వ తేదీ శనివారం కరాచీ)

ఆలీసోదర ప్రభృతులపైని వచ్చిన కుట్రకేసుతో నింకనుమిగిలియున్న సాక్షులను విచారణ చేయుటకు అక్టోబరు 21 తేదీని చెప్పినప్రకారము సిటీమేజిస్ట్రేటు యస్. యమ్. టాలతీగారు 22 అక్టోబరు శనివారమునాడు సెంట్రల్ జయిలులో తమ కోర్టునందు మధ్యాహ్నము గ 2-50 లకు విచారణ ప్రారంభించిరి.

బాసక్ మాల్ గారి సాక్ష్యము,

విచారణ చేయఁబడిన మొదటిసాక్షి బాసక్ మాల్ జనహరిపూల్ వయస్సు 38 హిందూ అమీల్ కరాచీ కమీషనరు ఆఫీసు సంక్షేపలిపి గుమాస్తా.

ప. ప్రా—గతజూలైలో అఖిలభారత ఖిలాఫతు మహాసభాసమావేశమునకు మీరు వెళ్ళిరా?

సాక్షి—అవును.

ప. ప్రా—ఇంగ్లీషున నీయఁబడిన యుపన్యాసములకు మీరు సంగ్రహలిపిలో వివరములను వ్రాసిరా?

సాక్షి—అవును.

ప. ప్రా—జూలై 9 వ తేదీని 6 వ ముద్దాయీ మహా సభలో నిచ్చిన యుపన్యాసమును మీరువ్రాసికొనిరా?

సాక్షి—అవును.

మహమ్మదాలీగారు—కోర్టువారి యనుమతిపైన నీసాక్షిని ప్రశ్నించుటకు పబ్లిక్ ప్రాసిక్యూట రెప్పుడుత్తరువు పొందెనో నేను తెలిసికొనవచ్చునా?

మేజి—మొన్నను దరఖాస్తుపట్టెను.

శ్రీశంకరాచార్యులవారు—ఇదివరకీతని పేరు సాక్షిలిస్టులో నున్నప్పుడు మీరుముందుగనేల విచారణ చేయలేదు?

మౌలానామహమ్మదాలీగారు—ముద్దాయీల నిదివఱకే సెషన్సుకు కమిట్ చేసినపుడీ సాక్షిని యేలవిచారణ చేయుదురని యడిగిరి. ఈసాక్షి శ్రీశంకరాచార్యులవారినిగూర్చి సాక్ష్యమిచ్చుచున్నాడు. ఒక హిందూమహా యోగిని యావజ్జీవద్వీపాంతరవాస శిక్షను విధించు నేరస్థాపనమందు ఒక్కసాక్షియైన యాయన యుపన్యాసమునుగూర్చి యొక్కమాటయైన నిప్పటికిని చెప్పకపోవుట యాశ్చర్యముకాదా? ఆయన ప్రభుత్వమునకు జోహారు గావించి యుండెను కాబోలు. ఆయనతీర్మానమునకు సంపూర్ణవిరుద్ధమగునుపన్యాసమిచ్చియుండెనుకాబోలు. ఇంతవఱకు రికార్డులో నట్టివిషయమునుగూర్చి యొక్కమాటయైనలేదు. ఐనను ఆయనను సెషన్సుకు కమిట్ చేసిరి. ఈసాక్షి పేరు ఇదివరకే ఫిర్యాదులో నున్నపుడు క్రిమినల్ ప్రొసీజరు

ప్రత్యేకచట్టము ననుసరించి ముఖ్యముగ నేలవిచారణ చేయుట తటస్థించెనని నే నడుగుచున్నాను.

కోర్టువారప్పుడు పబ్లిక్ ప్రాసిక్యూటరును ఆయన చేసినది న్యాయ సమ్మతమని స్పష్టపరపుమనిరి.

ప. ప్రా—నేను అతనిని అవసరములేదనుకొని రప్పింపలేదు. ముద్దాయీలకు సెషన్సుకోర్టులో కన్పించునని మాత్రమే తప్పించితిని.

మౌలానా మహమ్మదాలీగారు పబ్లిక్ ప్రాసిక్యూటరు చెప్పిన సమాధానమునందు అపనమ్మకము సూచించి యెట్లైనను శ్రీశంకరాచార్యులవారిని లోపుఁజేసికొనుట యనునిస్సారపుటూహయేగాక నింతవఱకు ఆయన చెప్పినదొక్కమాటయైనను కాగితముపైఁ బెట్టకపోవుటకు వేఱుకారణమేమున్నది? అని ప్రశ్నించిరి. మహమ్మదాలీగారి సందేహము నొకయభ్యంతరముగ మేజిస్ట్రేటు వ్రాయదలచెనుకాని యాయన సాక్షుల వాఙ్మూలములనుబట్టి కేసును గ్రహించుటకును స్టేటుమెంటు నిచ్చుటకు మాత్రమే కక్క విచారణయందే యితరజోక్యమును కలుగఁజేసికొనక పోవుటచే నట్లు వ్రాయవలదని వారించి యీరీతిని చెప్పిరి. వారేమిచేసినను అభ్యంతరపెట్టుట నాపనిగాదని సెషన్సుకు కమిటీచేసిన తర్వాత నీసాక్షి యొక్క వాఙ్మూలము దీసికొనుట కవలంబింపఁబడిన ప్రత్యేకవిచారణావిధానమునకు గల కారణమును తెలిసికొనవలెను. అంతతీవ్రమగు నేరస్థా

పన యుండుననుగాక ఘనుడగు ప్రభుత్వ న్యాయవాదికి ఆయనను పిలిపించుట విధాయకమని తోచలేదు కాబోలు. మహమ్మదాలీగారి సాక్షి ఫర్యాదులో నుదహరింపబడినప్పటికి నింతవఱకు పిలువఁబడలేదని యభ్యంతర పెట్టిరనియు విచారణ యంతయు పూర్తియై సెషన్సుకు కమిట్ చేసినపిదప నాయనను పిలిచిరనియు మేజిస్ట్రేటు వ్రాసెను.

మేజిస్ట్రేటు—పబ్లిక్ ప్రాసిక్యూటరు చెప్పిన సమాధానమునుగూర్చి యిట్లువ్రాసెను. 6 వ ముద్దాయీ మేజిస్ట్రేటు విచారణలో తీర్మానమందలి సైన్యము అను భాగమునుగూర్చి యాయన మాట్లాడలేదని చెప్పినట్లు తమకర్థమైనదనియు కాబట్టి ముద్దాయి తీర్మానముపై నిచ్చిన యుపన్యాసమును సెషన్సుకోర్టువారి విమర్శకును ముద్దాయీలు తమలాభముకొఱకేమైన చెప్పుకొనవలసినది చెప్పుకొనుటకును ఆ యుపన్యాసము నంతటినిబట్టి సెషన్సుకోర్టు వారు న్యాయము చెప్పుటకును పంపుచుంటినని చెప్పెను.

సాక్షిని ప్రశ్నించుట మరల ప్రారంభమాయెను..

ప. ప్రా—ఉపన్యాస మారవ తీర్మానమును గూర్చియేనా ?

సాక్షి—అవును.

ప. ప్రా—మీదగ్గర ఆ వివరములు ఉన్నవా?

సాక్షి—అవును. (సాక్షి ఒకచిన్న సంక్షేపలిపి వివరము

లుగల పుస్తకమును అందించెను) (దానిని Ex. A5 గాదాఖలు చేసికొనిరి)

ప. ప్రా—ఆ సంక్షేపలిపి వివరములను మీరు విస్తృత లిపిలో వ్రాసిరా ?

సాక్షి—అవును.

ప. ప్రా—దానిని దాఖలుచేయుడు (దానిని Ex. A6 గా దాఖలుచేసెను)

ప. ప్రా—మీరువ్రాసినదే సరిగా 6 వ ముద్దాయి చెప్పియుండెనా ?

సాక్షి—అవును.

శ్రీ శంకరాచార్యులవారు సంక్షేపలిపికి వివరములను చూడఁగోరిరి. మేజిస్ట్రేటు ఆయన విస్తృతలిపి వివరములనడిగిరేమోయనుకొని దానికి నకలు నిత్తుమని జవాబుచెప్పెను. కాని శ్రీ శంకరాచార్యులవారు ఆప్రశ్న నేమరల నడుగ నావివరముల పుస్తకమును వ్రాతప్రతికాగితములను కూడనిచ్చిరి. కొంతసేపటికి ఆపుస్తకమును తీసికొని సాక్షి (బాసక్ మాల్ గారు, సంక్షేపలిపి వివరముల నకలును తనసంతకముతో నిచ్చెదనని చెప్పెను.

డబుల్ యు షంకర్ గారి సాక్ష్యము.

డబుల్ యు షంకర్, వయస్సు 25, క్రైస్తవుడు, ప్రొటెస్టంటు, వాల్తేరు సెంట్రల్ జెయిల్ జెయిలర్, తరువాతసాక్షి.

ప. ప్రా—1 ముద్దాయి మహమ్మదాలీని మీ జెయిలుకు తీసికొనివచ్చిరా.

సాక్షి—అవును.

ప. ప్రా—ఏ తేదీని?

సాక్షి—సెప్టెంబరు 14 వ తేదీని

ప. ప్రా—ఎన్నిగంటలకు?

సాక్షి—× 2-40 లకు

ప. ప్రా—ఎవరు తీసికొనివచ్చిరి?

సాక్షి—సి. ఐ. డి. డిప్టీయినస్పెక్టరు, జనరలును రైల్వే పోలీసులును.

ప. ప్రా—ఆయన యెట్లు వచ్చెను?

సాక్షి—మోటారులో వచ్చెను.

ప. ప్రా—ఆయన పెట్టెకూడ నాయనతో వచ్చెనా?

సాక్షి—ఆయన వెనుక వచ్చెను.

ప. ప్రా—అవి యెందులో వచ్చెను?

సాక్షి—ఆయన నౌకరును ఇనస్పెక్టరు అబ్దుల్ కరీమును ఉన్న మోటారులో.

ప. ప్రా—యినస్పెక్టరు పెట్టెనేమయిన చేయుమని మీతో చెప్పెనా?

సాక్షి—అవును. ఆయన పెట్టె సోదాచేయుటకు జిల్లా

మేజిస్ట్రేటు ఉత్తరువు పొందువఱకును, పెట్టె భద్రముగ నుంచుమని చెప్పెను.

ప. ప్రా—ఆయన పెట్టెమాట యేమయిననుచెప్పెనా?

సాక్షి—అందు కొన్ని రాజద్రోహపు కాగితములుండునని యాతఁ డనుమానపడెను.

ప. ప్రా—పెట్టెను మీరు భద్రముగనుంచిరా?

సాక్షి—అవును. దానిని నాఆఫీసులోనుంచి తాళము వేయించితిని.

ప. ప్రా—ఇనస్పెక్టరు జిల్లా మేజిస్ట్రేటు నొద్దనుంచి యుత్తరు వేమైనఁ దెచ్చెనా?

సాక్షి—అవును. మరునాడాయన సూపరెన్టెంటుపేర నొక యుత్తరమును తీసికొని వచ్చెను.

ప. ప్రా—యెందు నిమిత్తము?

సాక్షి—పెట్టె వెదకుటకు.

ప. ప్రా—ఆ ఉత్తరువును మీరు చదివిరా?

సాక్షి—లేదు.

మేజి—అయిన నది యెందుకొఱకో మీరు చెప్పఁజాలరు.

ప. ప్రా—అప్పుడు జెయిలు సూపరెన్టెంటుగా రేమైనఁ జెప్పిరా?.

సాక్షి—పెట్టెవెదకి అన్నికాగితములను ఆపుఁజేయుమని చెప్పిరి.

ప. ప్రా—మీ రప్పుడేమి చేసిరి ?

సాక్షి—నేను మహమ్మదాలీని రప్పించి యాయన యెదుటనే తాళాలు పెట్టెలు తెఱచితిని.

ప. ప్రా—అందులో మీ కేమైన కాగితములు కనఁబడెనా ?

సాక్షి—నాకు చాల కాగితములుకాన్పించెను. వాటిని బల్లమీద పెట్టితిని.

ప. ప్రా—అప్పుడు మీ రేమి చేసిరి ?

సాక్షి—డిప్టీ జెయిలర్ చే వానికన్నిటికి నొక జాబితా తయారు చేయించితిని.

ప. ప్రా—అది కాగితముల ప్రకారము సరిగా నున్నదా ?

సాక్షి—అవును. ఉరుదులోనున్న దొక్కటితక్క నన్ని కాగితములను నేను చదివి యందలి గ్రంథమును డిప్టీ జెయిలరుకుఁ జెప్పితిని. అది మహమ్మదాలీగారే చదివి యందేమి యున్నదో చెప్పిరి.

ప. ప్రా—ఉన్న ఉరుదూ కాగితములు ఒకటియా. అనేకమా ?

సాక్షి—అనేకము.

ప. ప్రా—కాగితములు మొత్తమెన్ని ?

సాక్షి—మొత్తము ఏబది.

ప. ప్రా—దానిపై మహమ్మదాలీ సంతకము చేసెనా?

సాక్షి—అవును. నాయెదుటనే సంతకము చేసెను.

ప. ప్రా—(కోర్టువారితో) Ex. 74 నందలి కాగితములను ఆయనకు చూపించండి.

మహమ్మదాలీగారు కోర్టువారితో :—ఇవి అసలు కాగితములేనా ?

మేజి—అవును.

మహమ్మదాలీ—అవి యిచ్చట కెట్లు వచ్చెను?

మేజి—సెషన్సుకోర్టునుండి యీసాక్షికి చూపించుటకు మరలఁ దెప్పించితిని.

ప. ప్రా—(సాక్షితో) అప్పుడా కాగితములను మీ రేమి చేసిరి ?

సాక్షి—ఆ కాగితములను జాబితాసహా నాదస్తుపెట్టెలో పెట్టితిని.

ప. ప్రా—తరువాత కాగితముల నెప్పుడు పైకిఁదీసిరి ?

సాక్షి—సెప్టెంబరు 17 వ తేదీని.

ప. ప్రా—ఆనాఁడుదయ మేమిజరిగెను ?

సాక్షి—జిల్లామేజిస్ట్రేటు జెయిలులోనికి వచ్చెను. కాగితములాయన యెదుట నుంచఁబడెను.

ప. ప్రా—అక్కడకు మహమ్మదాలీని రప్పించిరా ?

సాక్షి—అవును. ఆయనను అక్కడకుఁ బిలిపించితిమి.

ప. ప్రా—జిల్లా మేజిస్ట్రేటు కాగితములనుగూర్చి మహమ్మదాలీ నేమైన యడిగెనా ?

సాక్షి—అవును. అవి యాయనవేనా యని అడిగెను. ఆయన "అవును" అని చెప్పెను. అప్పుడా కాగితములను కట్టలుగట్టి వార్తాపత్త్రికలో చుట్టఁబెట్టిరి.

మేజిస్ట్రేటు సాక్ష్యమునంగీకరింపవచ్చునాయని అనుమానించెను. అందుపైన మహమ్మదాలీగారిట్లు చెప్పిరి:—అబ్దుల్ కరీమ్ సాక్ష్యమైనను అంగీకరింపవలసినదికాదు. ఆతఁడు పెట్టెను రైలునందే తనిఖీచేసిరని శుద్ధఅబద్ధము చెప్పెను. విశాఖపట్టణము జిల్లా మేజిస్ట్రేటు నన్నెన్నఁడు నేదియు నడుగలేదు. ప్రభుత్వపక్షమునకే లాభములేనిదే యిట్టి నీచమైన యసత్యము నేల చెప్పెనో నాకు తెలియదు.

ప. ప్రా—(సాక్షితో) తరువాత నేమి జరగెను ?

సాక్షి—అప్పుడు జిల్లా మేజిస్ట్రేటు కాగితములను పట్టుకొంటిమని చెప్పగా మహమ్మదాలీ కొన్ని కాగితములను బేగం మహమ్మదాలీగారికి పంపుమని చెప్పెను.

ప. ప్రా—ఆ కాగితముల నేమిచేసిరి ?

సాక్షి—అవి వార్తాపత్రికలలో చుట్టఁబెట్టి జిల్లా మేజిస్ట్రేటు యెదుటనే సీలుచేసిరి. సాక్షికి సీళ్ళలోనున్న కాగితము (Ex. 70) ను చూపించి ఆకాగితమేనా యని అడిగిరి.

సాక్షి—ఆ కాగితమువలెను ఆసీళ్ళవలెనే యున్నది.

ప. ప్రా—కాఁగితముల నేమి చేసిరి?

సాక్షి—మహమ్మదాలీని అరెస్టుచేసిన సి. ఐ. డి. యినస్పెక్టరునకా కాగితముల నిచ్చి రసీదును పుచ్చుకొనిరి.

—:మౌలానా మహమ్మదాలీగారి స్టేటుమెంటు తరువాయి:—

మౌలానా మహమ్మదాలీగారు కోర్టువారి యనుమతిమీద నీదిగువ తరువాయి స్టేటుమెంటు చెప్పగా కోర్టువారు వ్రాసికొనిరి:—

"మే మసహాయవాదులమగుటచే ప్రభుత్వము తరఫు సాక్షుల నెవ్వరిని సవాళ్ళు వేయలేదు. మాస్థితినిగూర్చి స్టేటుమెంటుల నిచ్చుటయు మాపై నీయఁబడిన సాక్ష్యములను తెలిసికొనుటయుఁదక్క విచారణయందేవిధమగు జోక్యమును కల్గించుకొనదలచలేదు. కనుకనే యీకోర్టులో సాక్ష్యమిచ్చిన మదరాసు సి. ఐ. డి. యినస్పెక్టరు అబ్దుల్ కరీమ్‌గారు నాపెట్టెలోనున్న కాగితములనుగూర్చి యాడిన పచ్చియబద్ధమును నేను ఋజువుపరచగలిగినను అట్లు చేయుటకుఁ బ్రయత్నించలేదు. నా కోరికపైననే నాబట్టలును, పరుపును, నావెనుక జెయిలుకు పంపఁబడెననియు, అవి యెన్నఁడును నాయెదుట నెట్టి సోదా వారంటుపైనను, ఏపోలీసు ఉద్యోగిగాని, ఏమేజిస్ట్రేటుగాని వెదకియుండలేదనియు నాతోఁజెప్పి యేచట్ట ప్రకారమునుగూడ వానిని పట్టుకొనలేదని యిప్పుడు నేను స్పష్టపరుపదలచితిని.

నాపరుపును బట్టలనుగూర్చి నేను వాకబుచేయగా జెయిలరు శంకరుగారు నానౌకరు వానిని జెయిలునకు గొనివచ్చెననియు నేనుండు గదిలోనికి తేబడెననియు కావలసిన బట్టలు తెచ్చుకొనవచ్చుననియు బట్టలపెట్టె యక్కడ చోటులేనందున జెయిలరు ఆఫీసులోనే యుంచబడెననియు చెప్పిరనియు నాకు జ్ఞాపకము. పెట్టెలోని కాగితములన్నిటికి నొకజాబితా తయారు చేయవలెనని మేజిస్ట్రేటు ఉత్తరు విచ్చెననికూడ జెయిలరు నాతో చెప్పెను. ఆయన జాబితాను తయారుచేయుటకు నేను తోడ్పడి ఆయన కార్యభారముం తగ్గించితిని. కాని బహుశః ఆమరునాడో మూడవనాడో సెప్టెంబరు 17 వ తేదీని నన్ను అరెస్టుపైని కరాచీతీసికొని పోవునపుడు జిల్లా మేజిస్ట్రేటు ఆకాగితములను కరాచీ జిల్లా మేజిస్ట్రేటునకు పంపంబోవునపుడు నేను జాబితా తయారుచేయు తరుణమున జెయిలరు నడిగినట్లే అందు ఖిలాఫతు రసీదులు మొదలగు కొన్ని మిగుల ముఖ్యమగు కాగితములున్నవనియు వానిని నాభార్యకు నంపుమనియు కోరితిని. జిల్లామేజిస్ట్రేటు వానిని కరాచీజిల్లామేజిస్ట్రేటుద్వారా నాభార్యకు పంపవచ్చునని చెప్పగా నేను ఏచట్టము ననుసరించి నాదగు ఆస్తిని నేనుపయోగించుటకు నిరాకరింపవచ్చునని అడిగితిని. ఆయన ప్రయత్నించియు చట్టమును చూపంజాలకపోయిరి. పోలీసు డి. ఐ. జి. కన్నింగ్హాంగారు అరెస్టుచేయబడిన వానికాగితములను పోలీసువారు పట్టుకొనవచ్చుననికూడ సూచించిరి.

అప్పుడు నేనీకాగితములు నన్నరెస్టు చేయునపుడు నాయొద్దలిమీాద లేవనియు నేను నానౌకరును నాబట్టలు, పరుపు తెమ్మని కోరినపుడు నానౌకరు తెచ్చిన పెట్టెలోనున్నవనియు సూచించితిని. నాకక్కఱలేని పెట్టెనేదేని నాభార్యకు పంపదలచుకొంటినేని, నాక్కఱలేని కాగితములనుగూడ నేను పంపగలిగియే యుందును. మేజిస్ట్రేటుగాని పోలీసుఉద్యోగిగాని యేదైన సోదావారంటు జారీచేయంబడెనని చెప్పియుండలేదు. ఇంతేగాక మేజిస్ట్రేటైన స్వయముగ నీకాగితములను వెదకి సక్రమముగ పట్టుకొని యుండలేదు. ఈకాగితములను బట్టుకొనినయావద్వృత్తాంతముగాని యీసోదాగాని కేవల కల్పితమే.

ఆకాగితములను పోలీసువారి యొక్కగాని మేజిస్ట్రేటు యొక్కగాని పాపిష్టకండ్లం బడకుండం జేయుటకు నే నాతురపడితినని యనుకొనుచో అవి నాకెంతమాత్రమును ముఖ్యము గావు. నేను వానిని మూడు కారణములవలన తలపెట్టితిని. మొదట నాయాస్తి నేచట్టప్రకారము దొంగిలించిరో నేను తెలిసికొనవలెను. రెండవది జమాఖర్చుకాగితములును ఇంకను అమ్ముడుకాని ఖిలాఫతు రశీదులును, నాభార్యకు చేరవలెననియు మూడవది నేను విచారణలో చాలముందుగనే కోర్టువారితో చెప్పినట్లు ఈకేసులోని నాస్టేటుమెంటునందుదహరించుటకు గోకాల్ తీర్మానపు పదసందర్భము నాకుం గావలసియుండెను. ఈకాగితములనుగూర్చి నన్ను కోర్టువారడిగినప్పుడు

అవి నావనియు నాపెట్టెలోనుండెననియు, అందొకటి కొంత వఱకును, రెండవది పూర్తిగను, సార్థస్వారి చేయుననియు, నా స్వకపోలకల్పితములేయనియు నేను తరువాత చెప్పినప్రకారము చెప్పుటకు సంసిద్ధుడనయియే యున్నప్పుడు గోక్నాల్ తీర్మానపు కాగితము లీకేసులో దాఖలు చేసికొనబడుననియు ఇంత స్వల్ప కార్యమున కొంతమంది సాక్షులు బాధ నందుదురనియు ఇంత దారుణముగ నబద్ధము చెప్పుదురనియు నేనెఱుగకపోతిని. ఈ సాక్ష్యము లిట్లున్నను ఒకడబద్ధములు చెప్పినను ఈకాగితము లన్నియు నాకు రావలెననియే నేనింకను దలచుచున్నాను వానిని నాకీయనిచో నిద్దఱు జిల్లా మేజిస్ట్రేటులను ద్రోహులుగ నేను భావింతును"

ఈసందర్భమున పబ్లిక్ ప్రాసిక్యూటరు 3 వ సాక్షి సకాలములో కోర్టునకు రాజాలనందున నాతని స్టేటుమెంటు ప్రతులు ఒకటి ముద్దాయీలకును ఒకటి కోర్టువారికిని యిచ్చెను. మౌలానా మహమ్మదాలీగారు అభ్యంతరము చెప్పినపిదప కోర్టు వారు దానిని సాక్ష్యముక్రింద మంజూరు చేసకొనలేదు.

పబ్లిక్ప్రాసిక్యూటరు తాను వానిని ముద్దాయీల యుప యోగమునకును కోర్టువారి ప్రయోజనమునకును యిచ్చితినని చెప్పెను. మౌలానామహమ్మదాలీగారు ఆయనముద్దాయీల యెడ జూపిన సౌజన్యమునకు కృతజ్ఞతజూపుచు అనవసరముగ కోర్టువారికిలాభముకల్గించుటవలనప్రయోజనము లేదనిచెప్పెను.

అప్పుడు మేజస్ట్రేటు విచారణగ్రంథమును చదివెను. మౌలానా మహమ్మదాలీగారంతట మేజస్ట్రేటు అనుమతిపై నిట్లు చెప్పిరి:—ఈకోర్టులో విచారణ పూర్తియగుచున్నది గావున నేనుగాని నాతోడి ముద్దాయీలుగాని మిమ్ముల నేవిధ ముగ నెన్నడును దూషింపదలచి యుండలేదని చెప్పుచు న్నాను. ఈకోర్టులోమాకు సరిపడని సంగతులనేకములుగలవు. కాని మీయెడ కించుక మాకు దూషణాభావములేదు. నిశ్చ యముగ హైందవసోదరులగు మీయందుమేము సర్వవిధముల నభిమానమును, గౌరవమును కనబరచితిమి. మీవ్యక్తివిష యమున నేమైననొచ్చి రేని హైందవులగు మీకట్టివి మనసులో నుంచుకొనకుందురుగాక!

ఇచ్చట డాక్టరుకిచ్లూగారు పబ్లిక్ప్రాసిక్యూటరుతో నిట్లు చెప్పెను:— ప్రభుత్వ న్యాయవాదిగారూ, మీవిషయము నను అట్లే.

అందులకు ప్రభుత్వ న్యాయవాది కృతజ్ఞతగనబరచుచు నాయనకు నమస్కరించెను.

యస్. యమ్. టాలతీగారు మిక్కిలి వాత్సల్యముతో నిట్లు ప్రత్యుత్తర మొసగిరి:—"లేదు. నేనెందులకును నొచ్చు కొనలేదు. అంతేగాక దయాపూర్వకముగ మీరు సద్భావ ముతో చెప్పినమాటలకు మీకనేకవందనములు" విచారణ సాయంకాలము గ 4 లకు ముగిసెను.

ఖిలాఫతుమహాసభలో శ్రీ శంకరాచార్యులవారిచ్చిన యుపన్యాసము.

(నిదర్శనముగ దాఖలు చేసికొనఁబడెను.)

ప్రపంచమందలి రాజకీయోద్యమములును వివిధములగు సమస్తప్రయత్నములు నాధ్యాత్మిక రాజ్యాంతర్గతములే యని నాయభిప్రాయమగుటచే నేతీర్మానము మీయెదుటనుంపఁబడెనో, ఏతీర్మానమునుగూర్చి మాట్లాడుట నా కానందదాయకమగు స్వాతంత్ర్యమో, అయ్యది యాధ్యాత్మికముగను రాజకీయముగను అత్యంతప్రాముఖ్యమైనది. ఆధ్యాత్మికదృష్టి ననుసరించి నేను నేడిచ్చట నీతీర్మానమున కనుకూలముగ మాట్లాడనుంటిని. రాజకీయదృష్టియును తప్పక నాధ్యాత్మికదృష్టి యందంతర్లీనమే. ఖిలాఫతుసమస్య మిగుల ధర్మ ప్రాముఖ్యత గన్నదని తలచి సనాతన మతాచార్యదృష్టితో నేను మాటలాడుచున్నాను. ఖిలాఫతు విషయమట్టిదగుట యట్లుండ దానియందలి పారమార్థిక దృష్టితో మాత్రమే చూచిన నీప్రకారమొక మతసంబంధమగు పుణ్యస్థలముల యెడ దౌర్జన్యము చేయఁగలవారు రేపటిదిన మితరమతములవిషయమునను అట్లు చేయుటకు వెనుదీయరు కావున—హిందువులందరు తప్పక విధికృతముగ నట్టి యేమతవిషయములందైనను సుఖదుఃఖ సమభాగములు గావలెను. (వినుఁడు వినుఁడు) ఇస్లామునకు

రానున్న యాపత్తునందువారును (ముసల్మానులు) హిందువులు నేకీభవించి దానిని ప్రతిఘటింపనిచో నయ్యాపద హిందూమతమునకే సంభవించుట సహజము. ఆపారమార్థికదృష్టిచేనైనను కేవల స్వార్థపరాయణత్వముననైనను హిందువులు హృదయపూర్వకముగా ఖిలాఫతు ఉద్యమము నెడల సానుభూతి చూపవలసినదే. అదియట్లుండ నేను ఖిలాఫతు సమస్యనుగూర్చి విపులముగఁ జర్చించి యది మనమతధర్మములతో నెంతయన్యోన్యానుబంధము గల్గియున్నదో నేనిచ్చట వ్యక్తీకరింపవలసియున్నది. శ్రీమతి సరోజినిదేవి తీర్మానమునుగూర్చి నేడిచ్చిన యుపన్యాసములో హిందువులకు మక్కా, కాశీ, రామేశ్వరములవంటిదని చెప్పియుండెను. ఆమెచెప్పినది స్వకీయాభిప్రాయమాత్రమే కాదు. దానిని నామతాధికారి ధర్మప్రకారము హిందూశాస్త్రరీత్యా సహేతుకముగ ధృవపరచెను. మనపురాణములయందును, వివిధశాస్త్రములందును, హిందువులకు మక్కా—కాశీవంటి పుణ్యక్షేత్రమని చెప్పఁబడి యున్నది. ప్రపంచప్రళయవర్ణనలలో లోకమంతయు ధర్మహీనమై వినాశస్థితిలోనున్నపుడు రెండుస్థలములు—కాశీ, మక్కా—మాత్రమే మిగిలియుండునని యున్నది. భగవానుఁడగు శ్రీకృష్ణుఁడట్టి యవసానకాలమున నవతరించి భక్తులను రక్షించుననియు, ఆయన దక్షిణపాదము మక్కాయందును, వామపాదము కాశీయందు నుండుననియుఁ జెప్పఁబడి యున్నది. ప్రపంచ ప్రళయము

నుండి యీరెండుస్థలముల యందలి శిష్టరక్షణను గూర్చియు వారి నుద్ధరించుటనుగూర్చియు ప్రపంచభావిచరిత్రమున నిట్లు చెప్పఁబడియున్నది. మక్కానివాసులును కాశీవాసులును మాత్రమే మిగిలి యుందురని యున్నది. హిందువులగు భక్తులు కాశీయందును ఇస్లాముభక్తులు మక్కాయందును రక్షణనందుదురు. నేనేమహానీయుని పీఠాధికారి పరంపరలోనివాడ నయ్యెడిభాగ్యము నాకు గలిగెనో అట్టియాదిశంకరాచార్యులవారి చరిత్రమందు ఆయన మక్కాయాత్రచేసినప్పుడు స్వదేశీయులాయనను బెట్టిన బాధలను వారుచేసిన దురంతములనుగూర్చి యిట్లున్నది. ఆయనకు మార్గమధ్యమున ననేక కష్టములు సంభవించినను యాత్రను పూర్తిగావించిరి. మక్కా హిందువులకు కాశీవంటి పరమపవిత్ర స్థలమని నేనెంచనిచో నేడు నాకొసఁగబడిన పదవికి విరుద్ధముగా వర్తించినవాడ నగుదును. ఈవిధముగ శాస్త్రదృష్టిచేతను మతాధికారి దృష్టిచేతను చూచిననుగూడ వేదములను నమ్ము ప్రతిహిందువునకును ఖిలాఫతు సమస్యయుత్కృష్టప్రాముఖ్యతగన్నదే.

ఖిలాఫతు అవస్థయెట్లున్నది? బ్రిటీషు ప్రభుత్వమువలననే ముఖ్యముగ ఖిలాఫతు చిక్కులలో బడెనని మనమెఱుగుదుము. ఖిలాఫతున కనేక శత్రువులున్నట్లు మనమెఱింగియున్నను ఆంగ్లేయ ప్రభుత్వమే యన్నిటికన్న కృత్రిమశత్రువు. ఖిలాఫతు సందర్భమున మనకు నేడు గల్గిన విపత్తునకు ములఁగుబామును

మించిన చంచలస్వభావముగల లాయిడు జార్జిగారు తమకేమియు నొప్పిలేదుగావున నాయననయునికి నెవరును గుర్తింప వీలుగాకుండునట్లు రాజ్యాంగరంగమున పలువిధముల పల్టీలుగొట్టుచున్న లాయిడు జార్జిగారే ముఖ్యముగ నుత్తరవాదులు. కాన్స్టాంటినోపిలు నగరమందలి తుర్కీ ప్రభుత్వము ఖిలాఫతు విషయమున నెట్టిసహాయముచేయుటకును ప్రత్యక్షముగ నసమర్థమయ్యెనని మనమెఱుగుదుము. అనేకమంది ముసల్మానులు తమరున్న క్లిష్ట పరిస్థితులందిప్పటి ముసల్మానులును ప్రపంచమందితర భాగములందలి ముసల్మానులును తమకు సహాయము చేయుట విడిచినను హిందువులు విజయము చేకూరువఱకు నీపోరాటము సాగించుట వశ్యమనియు గ్రహించిరి. స్వార్థపరులకును సత్వర[illegible] లాభములనందగోరువారికిని వారిహృదయములు చంచలములు గావున నవియు చంచలములుగనే కన్పట్టును. కాని మనకు విశ్వాసముగలదు. ధర్మమెచ్చటనుండునో తుదకు విజయమచ్చట నిశ్చయము. కావున ధర్మాచరణమునకేది నిశ్చయముగ ఫలితమో అట్టి విజయమునందు, సంపూర్ణ విజయమునందు నమ్మికయుంచి మనము పోరాటమును కొనసాగించి ఖిలాఫతును సక్రమస్థితికి దేవలసియున్నది, ప్రధాన నైతిక సిద్ధాంతముల్లైన నెఱుఁగని ప్రబుద్ధులు కొందఱు తుర్కీప్రభువుల ఖిలాఫతుహక్కు లీమధ్యవచ్చినవేయని చెప్ప సాహసించుట మనమెఱుఁగుదుము. వారు ప్రాచీన చారిత్రక

విషయముల బట్టి మతస్థలముల యాదిప్రభువులను నిర్ణయింపఁగడఁగుచున్నారు. ఈచరిత్రవింగుల శ్రవణసౌభాగ్యము, నాచరణాయోగ్యమునైనదే.

అది కపట చింతతోఁగాక సదంతఃకరణతోఁ జూచిన వింగుల సంతోషకరమును, జ్ఞానాభివృద్ధికరమునగును. ఏలనన నిశ్చయముగ నది నీతియే. కాని, యాంగ్లేయుడు ఎక్కడనో తక్క సాధారణముగ నేదో యొకటి మనసున నుంచుకొని తన దొంగతనములను కప్పిపుచ్చుటకే కొన్ని నైతికాధారములను జూపునని మీరు జ్ఞాపకముంచుకొనవలయును. నేటి యింగ్లాండునందు కొన్ని ప్రదేశములు విక్రయముకాక కొంతకాలమునందైన నాంగ్లేయ కరగతములై యుండవలయును. లేదా యాయనద్వారా నీకుటుంబలకు రానిచో నింగ్లాండులో హాస్రిచేసిన దోపుడువలననైన వచ్చియుండవలయును. ఈప్రకారము మీ యాంగ్లదేశ చరిత్రమునంతటిని విభజింతురేని దాని నాక్రమించిన వారెవరో మీకుఁ దెలియగలదు. ప్రాచీనచారిత్రముపై నాధారపడి యాంగ్లదేశము లాయిడ్ జార్జి ప్రభృతుల ముఖతః న్యాయనిర్ణయము చేయఁదలచెనేని భారతదేశము నేగాక నింక నట్టి న్యాయదృష్టితోడనే యాంగ్లదేశమును కాళీ చేసి శాక్సనీ, హాలెండు, డెన్మార్కు నార్వే దేశములకుఁబోయి యాదర్శకులగుదురేని ఖిలాఫతు యీమధ్యవచ్చినదేయని మనము నమ్మవచ్చును. మనమిట్టి మిథ్యావాదమువలన మోసపోఁ

జాలము. ఖిలాఫతుసమస్య కడుతీవ్రమైనది. దానికిని హిందూమతమునకును గల సంబంధమట్టిది. ఖిలాఫతు విషయములో మనమట్టి దోపిడి జరుగుట కంగీకరించితిమేని అది మన మట్టివారికి దోపిడి యత్నమందు తోడ్పడువారమనియు నట్టి దోపిడి కేప్రాయశ్చిత్తమును లేదనియు నిరూపించును. మనకట్టి స్థితి రాకుండఁ గాచికొనవలెను. దీని నిర్వహింప సమర్థమగు ప్రభుత్వ మంగోరాప్రభుత్వమే. మనము మన శృంఖలములను ద్రెంచుకొని స్వేచ్ఛనందుటకు ప్రయత్నించుచుంటిమి. ఖిలాఫతునకు ప్రత్యేకసహాయము చేయగల భౌతికాది శక్తులుగలది యొక్క అంగోరా ప్రభుత్వమేగావున ఖిలాఫతునెడ సానుభూతిగల మనము అంగోరాప్రభుత్వమునెడను సానుభూతిగలిగి దాని కష్టములకు న్యాయప్రభుత్వమునకు విజయము చేకూర్చుటను మన సర్వశక్తులను వినియోగింపవలసియున్నది. ఇట్టి పరిస్థితులలో మన మెట్లుప్రవర్తింపవలయునో నిశ్చయించుకొనవలసియున్నది. బ్రిటీషుప్రభుత్వ హృదయమును మనము సకల ప్రయత్నముల చేతను గరగింపఁజాలక పోతిమి. పంజాబు ఖిలాఫతు అక్రమములు నేటికిని వెనుకటివలెనే పరిహరింపఁబడలేదు. ఈవిషయమున మనమే బాధ్యత వహించి పశ్చాత్తాపము గలుగఁజేయుటయును ఈ యక్రమములను తక్షణమే యించుకయైన కాలహరణము లేక పరిహరించుటయును దక్క వేఱుమార్గము లేదు. శీఘ్రమే ఖిలాఫతు అక్రమము పరిష్కరింపఁబడకయున్నను

ముఖ్యముగ చేసిన యకృత్యములకుఁదోడు ఈప్రభుత్వముం గోరా ప్రభుత్వముపై యుద్ధమును ప్రకటించినను, భారతప్రజాప్రభుత్వమును స్థాపించుటతక్క యన్యపంథ లేదని ప్రపంచమునకు మనము వెల్లడించుచున్నాము. మనము స్వరాజ్యమునకై పోరాడుచుంటిమి. దాని స్వరూపము శీఘ్రముగ నిర్ధారణ కావలసియున్నది.

నాగపురమున స్వరాజ్యము బ్రిటీషు సామ్రాజ్యస్థమా బహిర్గతమా యను విషయము తేలలేదు. దానిని బుద్ధిపూర్వకముగనే నిర్ధారణ చేయకుంటిమి. మనయాత్మగౌరవము నిల్పుటకసాధ్యమగునేని మనమతాభిప్రాయములు నిరాదరింపఁబడునేని నిర్మొగమోటముగ మీకును మాకును నేటితో దీరెననియు నిఁక ముందట్లు జరుగదనియు స్పష్టపఱుపవలెను. మన మీతీరున స్వరాజ్యస్థాపనము గావింపఁబ్రయత్నించునపుడు మనహృదయము నందైనను దౌర్జన్యమను నది లేదు. మనము హింసామార్గమున స్వరాజ్యస్థాపన చేయఁదలచితిమి. ఈవిధముగా మనకుగావలసిన ప్రజాప్రభుత్వమీతీరున నహింసావిధానమున పొందవలసియున్నది. అనగా మిగుల బాధలనందవలసియున్నదని యర్థము ఇంచుకేనియుఁ జోటుమిగులకుండ మనము హిందూదేశమందలి కారాగృహములనన్నిటిని నింపివేయవలయును. దానివలననే మనము విడుదలయగుదుము. అట్టితరుణము వచ్చినపుడు స్వరాజ్యవిషయమున నేకష్టములునుండవు.

మన పూర్వస్వరాజ్యమును పోగొట్టుటకు మనలోని యే పరస్పరానుమానములును, అసహనములును, కారణములయ్యెనో అట్టివి తప్పక నశింపవలయును, అట్టివి పోయెనేని స్వరాజ్యమిదివఱకే యందుబాటులోనున్నది. మనము బహుకష్టముల పాలైనందులకు ప్రతిఫలముగ కడపట మనకు స్వరాజ్యము లభింపగలదు. కష్టములకు భయపడకుఁడు. హిందూపురాణములందలి యొక్కప్రమాణమును చూడుఁడు శ్రీకృష్ణుడు భాగవతమునందు దేవతలమృతముకొఱకు సముద్రము మధించిరని చెప్పియుండెను. ప్రథమమున ఘనరత్నములనేకములు సాగరమునుండి జనించెను, లక్ష్మీదేవియు నందేయుద్భవించెను. అప్పుడైనను దేవతలు తమ గమ్యస్థానమును మరువలేదు. ఇచ్చట భారతదేశమందు దీనికి సాదృశ్యముకలదు గావున మన మీనిదర్శనము గైకొనవలయును. నేడీరాజకీయ సముద్రము మథింపఁబడుచున్నది. ఈరాజకీయాంబుధినుండి మనము స్వరాజ్యామృతమును బొందవలయును. ఆవిధముననే స్వల్పహక్కులవలనను వాగ్దానములవలనను ఇంకనిట్టి తాత్కాలిక లాభములవలనను సంతుష్టినందక నిర్బంధ విధానమువలన నిరుత్సాహులముగాక కలతనొందిన భారతరాజకీయ మహోదధి నుండి స్వరాజ్యామృతమును గ్రహించువఱకు నిట్లు జరిగించుచునే యుండవలెను. మీరు హృదయపూర్వకముగా నాచరణలో పెట్టుడని నేనుమీకొసఁగు సందేశమిదియే ఈమాటలతో

మీరందఱేక గ్రీవముగ నీతీర్మానము నామోదించుడని సూచించుచున్నాను. కేవల రాజకీయదృష్టిని మాత్రమేగాక సంపూర్ణార్షమత దృక్పథమునుండి మీ రామోదింపవలయునని నొక్కిచెప్పుచున్నాను.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

సమాప్తము

కాకినాడముద్రాక్షరశాల, కాకినాడ.

అల్లాహో అక్బర్! వందేమాతరం. గాంధి మహాత్మునకుజై

ప్రకటన.

హిందూముసల్మాను సోదరులారా!

భారతదేశమందలి ప్రస్తుత సహాయనిరాకరణ విధానము నవలంబించుటకుగల మూడుకారణములలో మొదటిదగు రౌలటు చట్టము స్తమించిన సంగతి యందరకుఁ దెలిసినదే. ఖిలాఫతుసమస్య నేటికిని పరిష్కరింపబడలేదు. ఆ మతవిపత్తు యేదేశమున నెవరికేతీరున వాటిల్లెనో దానికిని భారత హిందూ ముసల్మానులకును ఎట్టిబాధ్యతగలదో దానిఁదొలగించుట కొరకు హిందూమహమ్మదీయ మహా నాయకులెట్టిఘనప్రయత్నములను గావించిరో ఎట్లుగా స్వార్థమును త్యజించిరో ఎన్ని యిక్కట్టులను పొందిరో తెలిసికొని ముసల్మాను సోదరుల యెడ సానుభూతి జూపవలెనన్నను, హిందూ మహమ్మదీయ మైత్రి పెంపొందింప వలెనన్నను 'అలీసోదరులవిచారణ' యను పొత్తమును చదివితీరవలెను.

అందు మౌలానాలు మహమ్మదాలీ, షౌకతాలీ, డాక్టరు కిచ్లూ, హుస్సేన్ అహమ్మద్, పీర్ గులామ్ మజిద్, నిజర్ అహమద్, శ్రీశంకరాచార్యులవారు లోనగు మహానాయకులు

కరాచీ, గోకాల్, ఖిలాఫతు మహాసభలలో గావించిన సుప్రసిద్ధతీర్మానములును వారిగంభీరోపన్యాసములును, వారుకోర్టునకిచ్చిన యుపన్యాసములనదగు స్టేటుమెంటులును గలవు. లోకోత్తర పురుషుడగు గాంధీమహాత్ముడు వ్రాసిన యుపోద్ఘాతముతో సహా సులభశైలిని పొక్కులూరి లక్ష్మీనారాయణగారిచే నాంధ్రీకరింపబడినది. సుమారు ...... పేజీలో గ్రంథము ప్రతి దేశభక్తునియొద్దను మతభక్తుని యొద్దను వేయేల ప్రతిస్వాతంత్ర్య ప్రియునియొద్దను ఉండదగిన పుస్తకము. కొరానుధర్మములు గుప్పించబడినది. హిందూమతధర్మములు కొరానుధర్మములు, భిన్నముగావని శ్రీశంకరాచార్యులవారు చూపిన హేతువాదము హిందూ ముసల్మానులెల్లరు జదివితీరవలసినది. వెల రు. 1—0—0 ఒక్కరూపాయిమాత్రమే. ప్రతులు కొలదిగనే కలవు. తరుణము పోగొట్టుకొనకుడు.

వలయువారు.

కాంగ్రెస్ పుస్తకశాలయొద్దగాని

పొక్కులూరి లక్ష్మీనారాయణగారు,

కరప.

కాకినాడ తాలూకా అని వ్రాసినగాని పడయగలరు.

28907

END OF
TITLE